రీసెర్చ్ రిపోర్టు ఐడిసి - 16
ఇక్రిశాట్ డెవలప్‌మెంట్ సెంటర్

# ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ పరిధి - అధ్యయనం

## రైతు కోసం ప్రాజెక్ట్



ICRISAT
INTERNATIONAL CROPS RESEARCH INSTITUTE FOR THE SEMI-ARID TROPICS

IDC
ఇక్రిశాట్ :
అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ

**Citation:** Raju KV, Kumar R, Vikraman S, Moses Shyam D, Srikanth R, Kumara Charyulu D and Wani SP. 2017. Farmer Producer Organization in Andhra Pradesh: A Scoping Study. Rythu Kosam Project. Research Report IDC-16. Patancheru 502 324. Telangana, India: International Crops Research Institute for the Semi-Arid Tropics. 172 pp.
ISBN 978-92-9066-592-2

This report is available at http://oar.icrisat.org/9870

## ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ పరిధి-అధ్యయనం

**రచయితలు**

కె.వి.రాజు, రంజిత్ కుమార్, సూర్జిత్ విక్రమన్, మోసెస్ శ్యామ్, శ్రీకాంత్ ఆర్, కుమారచార్యులు డి, సుహాస్ పి. వాణి

**అనువాదం**

కె. రాజారెడ్డి, కె. గురవారెడ్డి, యం. సురేష్ కుమార్, పి. పున్నారావు

ICRISAT అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

**Cover page photos:**
Prawns, Turmeric, Jasmine flowers and Banana: KV Raju, ICRISAT
Groundnuts: Rajesh Nune, ICRISAT

© International Crops Research Institute for the Semi-Arid Tropics (ICRISAT), 2017. All rights reserved.

ICRISAT holds the copyright to its publications, but these can be shared and duplicated for non-commercial purposes. Permission to make digital or hard copies of part(s) or all of any publication for non-commercial use is hereby granted as long as ICRISAT is properly cited. For any clarification, please contact the Director of Strategic Marketing and Communication at icrisat@cgiar.org. Department of Agriculture, Government of India and ICRISAT's name and logo are registered trademarks and may not be used without permission. You may not alter or remove any trademark, copyright or other notice

# ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ పరిధి-అధ్యయనం

**రచయితలు**

కె.వి.రాజు, రంజిత్ కుమార్, సూర్జిత్ విక్రమన్, మోసెస్ శ్యామ్,
శ్రీకాంత్ ఆర్, కుమారచార్యులు డి, సుహాస్ పి. వాణి

**అనువాదం**

కె. రాజారెడ్డి, కె. గురవారెడ్డి, యం. సురేష్ కుమార్, పి. పున్నారావు

**ఇక్రిశాట్ : అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ**

**ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం**



శ్రీ నారా చంద్రబాబునాయుడు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

# సందేశం

ఆంధ్రరాష్ట్ర ప్రజల జీవితాలలో ఆనందం, అందరికీ అవకాశాలు మరియు ప్రపంచ పోటీలో నిలబడే విధంగా రూపుదిద్దడానికి సూర్యుడు ఉదయించే ఆంధ్రప్రదేశ్ విజన్ 2029ను సాధించే ప్రణాళికను తయారుచేయడం జరిగింది. దీనికనుగుణంగా ఏడు మిషన్‌లను గుర్తించడం జరిగింది. దీనిలో ప్రాథమిక రంగ మిషన్ ఒకటి. మొదటగా అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థ, ప్రాథమిక రంగంలో రాష్ట్రం రెండంకెల అభివృద్ధికి విధానపత్రం రూపొందించడం జరిగింది. రైతుల సంక్షేమం, ఆదాయాలు మరియు జీవన ప్రమాణాల మెరుగుకు రాష్ట్రంలో తగిన పరిస్థితులు కల్పించడం, కొన్ని రకాల ఉత్పత్తులు విలువ జోడింపు చేయడానికి తగిన ప్రోత్సాహకాలు అందించటం. ఈ విధానంలో నూతనత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థను తయారుచేయడం. దీనికనుగుణంగా వివిధ సంస్థలు రైతులతో అనేక దఫాలుగా చర్చల అనంతరం “రైతు ఉత్పత్తిదారుల సంస్థ”ల ఏర్పాటుకు కావలసిన విధానాల రూపకల్పన చేయడం జరిగింది. అంతేకాకుండా, రాష్ట్రంలో పనిచేస్తున్న “రైతు ఉత్పత్తిదారుల సంస్థల పరిధి”పై అధ్యయనం చేయవలసినదిగా అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థను కోరడం జరిగింది. దాని ఫలితమే ఈ అధ్యయన పత్రం.

ఈ అధ్యయనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు వివిధ ఇతర శాఖలకే కాకుండా భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు మరియు ఇతర దేశాలకు, రైతు ఉత్పత్తి సంస్థలను అభివృద్ధి చేయాలనే ప్రతి ఒక్కరికీ ఉపయుక్తంగా ఉంటుంది. తగిన సమయంలో రాష్ట్ర రైతుల ప్రయోజనార్ధం ఈ ప్రచురణ తీసుకొచ్చిన ఇక్రిశాట్ బృందాన్ని అభినందిస్తున్నాను.



(నారా చంద్రబాబునాయుడు)



శ్రీ ఎస్. పి. టక్కర్
ప్రధాన కార్యదర్శి

## సందేశం

కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బహుముఖ అభివృద్ధి కోసం గత రెండు సంవత్సరాలుగా అలుపెరుగని కృషి చేస్తుంది. వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పాల, పశుగణాభివృద్ధి రంగాలలో కొత్త సాంకేతికత, ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెంపు, మౌలిక వసతులు, విజ్ఞానం, సమాచార సాంకేతిక వినియోగం, విపణి పోకడలు, సంబంధాలు, రుణాలు తదితర విషయాలలో అనేక విధాల కృషి జరుగుతుంది. కాని రైతులు అసంఘటిత రంగంలో ఉన్నారు. దీని వలన గిట్టుబాటు ధర లభించక పోవటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య సమన్వయ లోపం ఈ సమస్యకు మరింత దోహదం చేస్తుంది. రాష్ట్రంలో విస్తృతమైన సాంఘిక నిధి ఉన్నప్పటికీ, వస్తువులతో సంబంధాలు దాదాపు లేనట్లుగానే భావించాలి. ఈ పరిస్థితులను అధిగమించి రైతులకు అధిక లాభదాయకత కోసం, రైతులు సభ్యులుగా ఉండే సంస్థలను ఏర్పాటు చేయడం ప్రాథమిక రంగ అభివృద్ధికి ప్రధానం. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు "రైతు ఉత్పత్తిదారుల సంస్థల" ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి.

రైతు కోసం పథకం క్రింద ఇక్రిశాట్ బృందం "రైతు ఉత్పత్తిదారుల సంస్థల పరిధి అధ్యయనం" అనే సమగ్ర నివేదిక రాష్ట్రంలో ఈ సంఘాలపై అవగాహనకు దోహదం చేస్తుంది. అనుబంధ శాఖలు, పరిశోధకులు, ప్రభుత్వేతర సంస్థలు తమ అవగాహన పెంచుకునేందుకు ఈ నివేదిక తప్పకుండా ఉపయోగపడుతుందని నా ప్రగాఢ విశ్వాసం.

(సత్యప్రకాశ్ టక్కర్)

శ్రీ చిరంజీవి చౌదరి, ఐ.ఎఫ్.ఎస్.
ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ కమీషనర్



డిపార్ట్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
టి.టి.పి.సి. బిల్డింగ్, ఫస్ట్ ఫ్లోర్,
ఓల్డ్ మార్కెట్ యార్డ్, రైతు బజార్ దగ్గర,
చుట్టుగుంట, గుంటూరు – 522007
ఫోన్ : +91-0863-2216477
ఫ్యాక్స్ : +91-0863-2216470
ఈ-మెయిల్ : horticulturedept@yahoo.co.in
వెబ్ : www.horticulture.ap.nic.in

## సందేశం

ప్రాథమిక రంగంలో భారతదేశంలోనే ప్రథమంగా నిలవడం కోసమై పది లక్షల మంది రైతులను, 1000 రైతు ఉత్పత్తి దారుల సంస్థల రూపంలో సంఘటిత పరిచే ధ్యేయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనిచేస్తుంది. దీనికి సంబంధిత రంగాలు మరియు వాటాదారుల సహకారం చాలా అవసరం. అధిక పెట్టుబడులు, సాంకేతికత, విజ్ఞానం, వనరులు మరియు విపణి మార్గాలు చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఉత్పత్తిదారులు సంఘటితమవడం ఉపయుక్త మార్గం.

రైతులను సంఘటిత పరచడానికి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను సంస్థాగత పరిణామంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూస్తుంది. వివిధ రాష్ట్ర మరియు కేంద్ర ప్రోత్సాహక పథకాల ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం అందిస్తుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ ఉపరంగాలలో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పనిచేస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల గురించిన సమాచారం ఉపయోగకరంగా ఉంటుంది.

సంఘాల ఏర్పాటులో వివిధ దశలలో, వివిధ రైతు సమూహాలకు ఎదురైన కష్టనష్టాలను అవగాహన చేసుకోవడం ప్రధానం. ఇక్రిశాట్ బృందం చేసిన శాస్త్రీయ అధ్యయనం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరియు సంబంధిత రంగాల వారికి చాలా ఉపయోగకరం. ఈ అధ్యయన ఫలితాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు నిర్ణయాధికారులకు మార్గనిర్దేశికంగా ఉంటాయనడంలో నాకెలాంటి సందేహం లేదు.

చిరంజీవి

(చిరంజీవి చౌదరి)

## విషయసూచిక


బొమ్మల జాబిత ........ xii

పట్టికల జాబిత ........ xiii

అనుబంధాల జాబిత ........ xv

నిర్వచనాల జాబిత ........ xvi

ముందుమాట... ........ xix

రచయితల, అనువాద రచయితల వివరాలు ........ xx

నిర్వహణ సారాంశం (ఎగ్జిక్యూటివ్ సమ్మరీ) ........ 01

**అధ్యాయం-1 : పరిచయం ........ 04**

1.1 నేపథ్యం ........ 04

1.2 ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ........ 04

1.3 ఈ అధ్యయనం దేనికి? ........ 05

1.4 ముందుగా అధ్యయన ప్రణాళిక ........ 05

1.5 ప్రభుత్వ విభాగాలతో సంప్రదింపులు ........ 06

1.6 నివేదిక అంశాలు ........ 06

**అధ్యాయం-2 : సాహిత్యం సమీక్ష ........ 08**

2.1 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటుచేసే అవసరం ........ 08

2.2 రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రస్తుత స్థితి ........ 09

2.2.1 ప్రపంచ అనుభవాలు ........ 09

2.2.2 భారతదేశంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ........ 10

2.3 రైతు ఉత్పత్తిదారుల సంస్థల విజయం మరియు వైఫల్యంనకు కారణాలు ........ 13

2.4 జాతీయ విధానం సమీక్ష మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రక్రియలో మార్గ దర్శకాలు........ 16

2.5 ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రస్తుత వ్యూహ విధానం సమీక్ష........ 17

2.6 క్లిష్టమైన పాఠాలు నేర్చుకున్నవి మరియు నేర్చుకోవలసినవి ........ 18

**అధ్యాయం-3 : పద్ధతి ........ 20**

3.1 పరిశోధన రూపకల్పన ........ 20

3.2 పద్ధతులు ........ 20

3.3 రైతు ఉత్పత్తిదారుల సంస్థల వర్గీకరణ ........ 21

3.4 శాంప్లింగ్ ఫ్రేమ్ వర్క్........ 22

3.5 సమాచార విశ్లేషణ ........ 26

3.6 అధ్యయనం యొక్క పరిమితులు ........ 26

**అధ్యాయం-4 : రైతు ఉత్పత్తిదారుల సంస్థల కోసం రాష్ట్ర వ్యూహం........ 27**

4.1 ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసే రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్మాణం ........ 27

4.2 ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్మాణం ........ 29

4.2.1 వ్యవసాయం ........ 29

4.2.2 ఉద్యానవన శాఖ ........ 32

4.2.3 పశుసంరక్షణ ........ 36

4.2.4 మత్స్య శాఖ ........ 37

4.2.5 గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (వెలుగు) ........ 38

**అధ్యాయం-5 : ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే వున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థితి ........ 41**

5.1 అమలులో వున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల పరిధి అధ్యయనం నుంచి మెళకువలు ........ 42

5.1.1 ప్రకృతి మరియు సంస్థాగత నిర్మాణం (ప్రతిపాదిత) ........ 42

5.1.2 పి.ఒ.పి.ఐస్ మరియు ఆర్.ఎస్.ఎస్ ........ 43

5.1.3 రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు దశ ........ 43

5.1.4 సభ్యత్వ నమూనా మరియు సహకారం వాటా ........ 44

5.1.5 రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యుల కూర్పు ........ 45

5.1.6 భౌగోళిక మరియు వస్తువు విస్తరణ (కవరేజ్) ........ 46

5.1.7 ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల కార్యాచరణ ........ 46

5.1.8 ఆర్థిక మూలాలు మరియు అందే విధానం ........ 46

5.1.9 మౌళిక వసతుల ఏర్పాటు ........ 47

5.1.10 రైతుల శిక్షణ మరియు అవగాహన సృష్టి ........ 47

5.1.11 ముందస్తు ఆదాయ మరియు వ్యయాల అంచనా ........ 47

5.1.12 ప్రధాన అడ్డంకులు మరియు పరిమితులు ........ 47

5.1.13 స్థిరత్వం మరియు ప్రమాద తగ్గింపు ప్రణాళికలు ........ 48

5.2 పనిచేసే రైతు ఉత్పత్తిదారుల సంస్థల నుండి మెళకువలు ........ 48

5.3 విజయవంతమైన రైతు ఉత్పత్తిదారుల సంస్థల అధ్యాయనం (కేస్ స్టడీస్) ........ 54

**అధ్యాయం-6 : ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య గుర్తింపు (మ్యాపింగ్) ........ 67**

6.1 సమర్ధ పంటలు మరియు ప్రాంతాల గుర్తింపు (మ్యాపింగ్) ........ 67

6.2 ఒకే పంట లేదా వివిధ పంటల రైతు ఉత్పత్తిదారుల సంస్థలను గుర్తించడం ........ 68

6.2.1 అనంతపురము జిల్లా ........ 69

6.2.2 చిత్తూరు జిల్లా ........ 70

6.2.3 తూర్పు గోదావరి జిల్లా ........ 72

6.2.4 గుంటూరు జిల్లా ........ 73

6.2.5 వై.ఎస్.ఆర్. కడప జిల్లా ........ 76

6.2.6 కృష్ణ జిల్లా ........ 77

6.2.7 కర్నూలు జిల్లా ........ 79

6.2.8 నెల్లూరు జిల్లా ........ 81

6.2.9 ప్రకాశం జిల్లా ........ 82

6.2.10 శ్రీకాకుళం జిల్లా ........ 84

6.2.11 విజయనగరం జిల్లా ........ 86

6.2.12 విశాఖపట్నం జిల్లా ........ 87

6.2.13 పశ్చిమ గోదావరి జిల్లా ........ 88
6.3 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశుసంపద సామర్థ్యం (పొటెన్షియల్స్) ........ 91
6.3.1 సమర్ధ పశుసంపద ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సమూహాలు ........ 92
6.3.2 సమర్ధ గేదెల ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సమూహాలు ........ 93
6.3.3 సమర్ధ గొర్రెల మరియు మేకల ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సమూహాలు ........ 93
6.4 సమర్ధ మత్స్య లేదా రొయ్యల సమూహాలు........ 96
6.5 ఆంధ్రప్రదేశ్‌లో ఎ.పి.ఎం.సి నియంత్రణ మార్కెట్‌ల విస్తరణ ........ 97
6.6. సారాంశం మరియు ముందు దారి ........ 105
**అధ్యాయం-7 : సమస్యలు మరియు పరిష్కారాలు ........ 106**
7.1. ముఖ్య సమస్యలు మరియు పరిష్కారాలు ........ 106
7.1.1 ప్రభుత్వ సంస్థ మధ్య సమన్వయం లేకపోవడం........ 106
7.1.2 వినియోగించని సామాజిక/సంఘ వనరులు........ 106
7.1.3 వ్యాపార ప్రణాళిక లేకపోవడం ........ 107
7.1.4 వనరుల సంస్థలపై పరిమిత జ్ఞానం ........ 107
7.1.5 తదుపరి ఏమిటి అనే అనిశ్చితి ........ 108
7.1.6 వ్యాపారులే రైతు ఉత్పత్తిదారుల సంస్థల ముఖ్య కార్యకర్తలుగా ఉండటం ........ 108
7.1.7 కొద్ది మంది కార్యవర్గ సభ్యుల చేతులోనే అన్ని బాధ్యతలు ........ 108
7.1.8 మార్కెట్‌ను గుర్తించడం మరియు నిజమైన ధర అంచనా వేయడం........ 109
7.1.9 ప్రాధమిక స్థాయి ప్రాసెసింగ్ లేకపోవడం........ 109
7.1.10 ముందు మరియు తిరోగమన సమన్వయం లేకపోవడం........ 109
7.1.11 ఎగుమతి సామర్థ్యం ........ 110
7.1.12 వాణిజ్య లోటు మరియు మార్కెట్ మిగులు........ 110
7.1.13 క్రెడిట్‌కు పరిమిత యాక్సెస్ ........ 110
7.1.14 ప్రమాద నిర్వహణ ఫండ్........ 110
7.1.15 రైతు ఉత్పత్తిదారుల సంస్థల వైఫల్యం ........ 111
ప్రస్తావనలు........ 112
అనెక్జర్స్ ........ 115-146

## బొమ్మల జాబిత


2.1 భారతదేశంలో ఉత్పత్తిదారుల కంపెనీల వర్గీకరణ విధానం ........ 13

3.1 కార్యాచరణ మరియు మూలం ఆధారంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థల వర్గీకరణ ........ 21

5.1 స్నేహంజలి లోతట్టు మత్స్య భాగస్వామ్య సర్టిఫికేట్........ 55

5.2 అరటి సాగు చేసే చాగంటిపాడు రైతు ఉత్పత్తిదారుల సంస్థతో ముఖాముఖి (ఇంటర్వ్యూ) ........ 56

5.3 సంయుక్త చేపల ఉత్పత్తి సంస్థతో ఇక్రిసాట్ సిబ్బంది ........ 57

5.4 కృష్ణా జిల్లాలో మల్లె ఉత్పత్తిదారుల సంస్థ ........ 58

5.5 ప్రకాశంలో వేరుశనగ రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క రైతులచే వేరుశనగ యాంత్రిక నూర్పిడి ........ 59

5.6 నోవీల్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ వద్ద కొబ్బరి ఉత్పత్తుల ప్రదర్శన ........ 60

5.7 పశ్చిమ గోదావరిలో విత్తన రైతు ఉత్పత్తిదారుల సంస్థ బోర్డు సభ్యుల వివరాలు ........ 61

5.8 కర్నూలులో పాల రైతు ఉత్పత్తిదారుల సంస్థ వద్ద పాల ఉత్పత్తిదారులలో పరస్పర సంభాషణ........ 62

5.9 రిలయన్స్ ఫౌండేషన్ మద్దతుతో అపరాలు మరియు చిరుధాన్యాల రైతు ఉత్పత్తిదారుల సంస్థ ........ 63

5.10 బి.పి.ఎఫ్.పి.సి బ్యాంక్ ఎకౌంట్ వివరాలు ........ 64

5.11 గుంటూరులో పసుపు ప్రాసెసింగ్‌లో ఆధునిక సాంకేతిక వాడుక........ 65

6.1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని భౌగోళిక ప్రాంతం మరియు జనాభా ........ 67

6.2 అనంతపురం జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం........ 70

6.3 చిత్తూరు జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం........ 71

6.4 తూర్పుగోదావరి జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం........ 72

6.5 గుంటూరు జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం........ 75

6.6 కడప జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం........ 76

6.7 కృష్ణా జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం........ 78

6.8 కర్నూలు జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం ........ 80

6.9 నెల్లూరు జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం........ 81

6.10 ప్రకాశం జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం ........ 83

6.11 శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం........ 85

6.12 విజయనగరం జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం ........ 87

6.13 విశాఖపట్నం జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం ........ 88

6.14 పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం ........ 89

6.15 రాష్ట్రంలో పశుసంపద భౌగోళిక వ్యాప్తి ........ 92

6.16 రాష్ట్రంలో గేదెల భౌగోళిక వ్యాప్తి........ 93

6.17 ఆంధ్రప్రదేశ్‌లో గొర్రెల వ్యాప్తి ........ 93

6.18 ఆంధ్రప్రదేశ్‌లో మేకల వ్యాప్తి ........ 94

## పట్టికల జాబిత


1.1 రాష్ట్ర అనుబంధ విభాగాలతో సంప్రదింపుల సారాంశం ........ 07
2.1 సహకార సంఘాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థల మధ్య ముఖ్యభేదాలు ........ 11
2.2 వివిధ స్థాయిలో రైతు సంఘాల సమస్యలు ........ 15
2.3 రైతు ఉత్పత్తిదారు సంస్థల సాహిత్య సమీక్షలో ఉద్భవించిన సమస్యలు ........ 18
3.1 స్ట్రాటా-1 లో ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల కవరేజి కొరకు శాంప్లింగ్ ఫ్రేమ్ ........ 23
3.2 స్ట్రాటా-2 లో ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల కవరేజి కొరకు శాంప్లింగ్ ఫ్రేమ్ ........ 25
3.3 స్ట్రాటా-3 లో ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల కవరేజి కొరకు శాంప్లింగ్ ఫ్రేమ్ ........ 25
4.1 ఆంధ్రప్రదేశ్‌లో యస్.యఫ్.ఎ.సి.చేత నెలకొల్పబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల జాబిత ........ 27
4.2 ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీగా నాబార్డ్ చేత మంజూరు చేయబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు........ 28
4.3 ఉపరంగాలలో విడదీయబడిన ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ........ 29
4.4 రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ద్వారా విడదీయబడిన ప్రతిపాదిత ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు.... 30
4.5 ప్రాథమిక రంగం మిషన్ క్రింద యస్.యఫ్.ఎ.సి ప్రతిపాదించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ........ 31
4.6 చిరుధాన్యాల పునరుద్ధరణ కార్యక్రమం క్రింద ఎంపిక చేయబడిన మండలాలు మరియు ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ........ 32
4.7 ఉత్పత్తి నిధి క్రింద జిల్లా వారీగా రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థితి ........ 32
4.8 2014-15 మరియు 2015-16లో జిల్లా మరియు ఉత్పత్తుల వారీగా నాబార్డ్ నమోదు చేయబడిన లేదా ప్రతిపాదించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ........ 33
4.9 పశువుల రంగంలో జిల్లావారీగా ప్రతిపాదింపబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు........ 36
4.10 మత్స్యశాఖలో ప్రతిపాదించబడినరైతు ఉత్పత్తిదారుల సంస్థలు ........ 37
4.11 ఆంధ్రప్రదేశ్‌లో సెర్ప్(యస్.ఇ.ఆర్.పి) ప్రతిపాదించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు........ 38
5.1 అధ్యయనంలో ప్రాథమిక సర్వే కవరేజ్ ........ 41
5.2 ప్రతిపాదించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రకృతి మరియు సంస్థాగత నిర్మాణం........ 42
5.3 పి.ఓ.పి.ఐ మరియు ఆర్.యస్.ఎ చేత ప్రారంభించబడిన కార్యకలాపాల ఆధారంగా విభజించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ........ 43
5.4 రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు దశలు ........ 44
5.5 లక్ష్యం సభ్యత్వం నమూనా మరియు యూనిట్ వాటా విలువలు ........ 45
5.6 రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యుల కూర్పు మరియు స్వభావం........ 45
5.7 భౌగోళిక మరియు వస్తువు కవరేజ్........ 46
5.8 రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటులో ప్రధాన అడ్డంకులు........ 47
5.9 ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న వాటిలో ఎంపిక చేయబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రాథమిక ప్రొఫైల్........ 50
5.10 ఎంపిక చేయబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల పనితీరు మరియు ఆర్థిక స్థితి........ 51
5.11 ఎంపిక చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఉత్పాదక పెంచటానికి లేదా ప్రోత్సాహక వ్యూహాలు ........ 52
5.12 ఎంపిక చేసిన రైతు ఉత్పత్తిదారు సంస్థలకు ఎదురయ్యే సవాళ్ళు మరియు నష్టాలు ........ 53
5.13 చిన్న మరియు సన్నకారు ఉత్పత్తిదారుల మీద రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రభావం........ 54
6.1 ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీగా ముఖ్యమైన వివిధ పంటలు ........ 69
6.2 అనంతపురము జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు........ 70

6.3 చిత్తూరు జిల్లాలోపంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 71
6.4 తూర్పుగోదావరి జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 72
6.5 గుంటూరు జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 74
6.6 కడప జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 76
6.7 కృష్ణా జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 77
6.8 కర్నూలు జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 79
6.9 నెల్లూరు జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 81
6.10 ప్రకాశం జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 82
6.11 శ్రీకాకుళం జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 84
6.12 విజయనగరం జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 86
6.13 విశాఖపట్నం జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 88
6.14 పశ్చిమ గోదావరి జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య (పొటెన్షియల్) సమూహాలు మరియు మండలాలు ........................................ 89
6.15 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిల్లాలలో వ్యవసాయ వస్తువుల ఆధారంగా సాధ్యమైన రైతు ఉత్పత్తిదారులసంస్థల పంపిణీ ... 90
6.16 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిల్లాలలో వివిధ పశువుల పంపిణీ శాతం ........................................ 91
6.17 పశువుల రకాన్ని బట్టి సామర్థ్య(పొటెన్షియల్) మండలాల వారీగా-జిల్లా సారాంశం ........................................ 94
6.18 ఆంధ్రప్రదేశ్, 2014-15లో జిల్లావారీగా చేపల ఉత్పత్తి ........................................ 96
6.19 ఆంధ్రప్రదేశ్‌లోని నియంత్రణ మార్కెట్‌లో 2014లో ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులు లావాదేవీలు ........................................ 97
6.20 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా వారీగా విక్రయించబడుతున్న వరి మరియు వరి మార్కెట్ మిగులు ........................................ 99
6.21 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా వారీగా విక్రయించబడుతున్న మొక్కజొన్న మరియు మొక్కజొన్న మార్కెట్ మిగులు ........................................ 100
6.22 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా వారీగా విక్రయించబడుతున్న జొన్న మరియు జొన్న మార్కెట్ మిగులు........................................ 101
6.23 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా వారీగా విక్రయించబడుతున్న రాగి మరియు రాగి మార్కెట్ మిగులు ........................................ 102
6.24 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా వారీగా విక్రయించబడుతున్న కంది మరియు కంది మార్కెట్ మిగులు ........................................ 103
6.25 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా వారీగా విక్రయించబడుతున్న మినుము మరియు మినుము మార్కెట్ మిగులు ...... 104
7.1 ఎంపికలు, సమస్యల సారాంశం మరియు వీలు కల్పించే (ఎనేబిలింగ్) సంస్థలు ........................................ 111

## అనుబంధాల జాబిత


అనుబంధం 2.1 : రైతు ఉత్పత్తిదారుల సంస్థలను స్థాపించడానికి పాటించిన పద్ధతి .................................... 115

అనుబంధం 2.2 : 1000 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించడానికి వాణిజ్య ప్రణాళికలు ........... 116

అనుబంధం 2.3 : 2000 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు నాబార్డ్ ద్వారా పూర్తి చేయడం ................................ 117

అనుబంధం 3.1 : పనిచేస్తున్న ఎఫ్.పి.ఓ.లు – ప్రశ్నలు ....................................................................... 118

అనుబంధం 3.2 : ప్రాథమిక ప్రశ్నావళి .............................................................................................. 119

అనుబంధం 3.3 : జిల్లా – మండల Commodity Matrix for Strata 1 ........................................................ 124

అనుబంధం 4.1 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు యొక్క ప్రతిపాదనలు ............................................ 132

అనుబంధం 5.1 : పి.ఓ.పి.ఐ ద్వారా చేపట్టవలసిన కార్యక్రమాలు/పనులు............................................... 133

అనుబంధం 5.2 : ఆర్.ఎస్.ఎ ద్వారా చేపట్టవలసిన కార్యక్రమాలు/పనులు ............................................ 135

అనుబంధం 6.1 : ఆంధ్రప్రదేశ్‌లో కార్యరూపం దాల్చిన మరియు ప్రతిపాదిత రైతు ఉత్పత్తి సమాఖ్యలు ................ 136

అనుబంధం 6.2 : గోదాముల సంఖ్య మరియు సామర్థ్యం.......................................................................... 138

అనుబంధం 6.3 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా రంగం మరియు వస్తువుల ప్రకారం శీతలీకరణ గిడ్డంగులు .... 139

అనుబంధం 6.4 : సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి ప్రాధికార సంస్థ ఆధారంగా గిడ్డంగుల వివరాలు (ఆంధ్రప్రదేశ్‌తో సహా) ........................................................................... 140

అనుబంధం 6.5 : జిల్లాల వారీగా గిడ్డంగుల వివరాలు మరియు సామర్థ్యం ............................................ 141

అనుబంధం 6.6 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ సంస్థ వారి గిడ్డంగుల సంఖ్య మరియు సామర్థ్యం ........................................................................................... 142

అనుబంధం 6.7 : జిల్లాల వారీగా పశు సంవర్ధక సౌకర్యాలు.................................................................. 143

అనుబంధం 6.8 : జిల్లాల వారీగా పశువుల వధ కేంద్రాలు (అనుమతించబడిన పశు వధ కేంద్రాలు)................ 144

అనుబంధం 6.9 : జిల్లాల చిత్రాలు (మండలాలతో సహా)........................................................................ 145

## నిర్వచనాల జాబిత

| | |
|---|---|
| ఎ.సి.డి.ఐ | అంతర్జాతీయ వ్యవసాయ సహకార అభివృద్ధి సంస్థ |
| ఎ.హెచ్ | పశు సంరక్షణ |
| ఎ.ఎల్.సి | ప్రాప్తి జీవనోపాధి కన్సల్టింగ్ |
| ఎ.ఒ/హెచ్.ఒ | వ్యవసాయ అధికారి/ఉద్యాన అధికారి |
| ఎ.పి | ఆంధ్రప్రదేశ్ |
| ఎ.పి.ఇ.డి.ఎ | వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ |
| ఎ.పి.ఎం.ఎ.ఆర్.కె.ఎఫ్.ఇ.డి | ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ ఫెడరేషన్ |
| ఎ.పి.ఎం.సి | వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ |
| ఎ.పి.ఎసి.ఎ.సి | ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ |
| ఎ.టి.ఎం.ఎ (ఆత్మ) | వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ |
| సి.బి.ఒ | సంఘం ఆధారిత సంస్థ |
| సి.ఇ.ఒ | ముఖ్య ఎగ్జిక్యూటివ్ అధికారి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) |
| సి.ఐ.ఎ.టి | ఉష్ణమండల వ్యవసాయ అంతర్జాతీయ కేంద్రం |
| సి.ఆర్.ఎస్ | కేథలిక్ ఉపశమన సేవలు |
| సి.ఎస్.ఆర్ | కార్పోరేట్ సామాజిక బాధ్యత |
| డి.ఎ.సి | వ్యవసాయ మరియు సహకార శాఖ |
| డి.ఎ.ఒ | జిల్లా వ్యవసాయ అధికారి |
| డి.పి.ఎం.యు | జిల్లా పేదరిక చొరవ ప్రాజెక్ట్ |
| డి.పి.ఐ.పి | జిల్లా ప్రాజెక్ట్ నిర్వాహణ యూనిట్ |
| ఎఫ్.ఎ.ఒ | ఆహార మరియు వ్యవసాయ సంస్థ |
| ఎఫ్.జి.డి | అభికేంద్ర సమూహ చర్చ |
| ఎఫ్.ఐ.జి | రైతు ఆసక్తి సమూహం |
| ఎఫ్.ఒ | రైతుల సంస్థ |
| ఎఫ్.పి.సి | రైతు ఉత్పత్తి కంపెనీలు |
| జి.సి.ఎ | స్థూల పంట విస్తీర్ణం |
| జి.డి.పి | స్థూల దేశీయ ఉత్పత్తి |
| జి.ఐ.ఎస్ | భౌగోళిక సమాచార వ్యవస్థ |
| జి.ఒ.ఎ.పి | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం |
| జి.ఒ.ఐ | భారతదేశ ప్రభుత్వం |
| జి.ఎస్.డి.పి | స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి |
| హెచ్.హెచ్ | గృహం (హౌస్ హెూల్డ్) |
| ఐ.సి.ఎ.ఆర్ | భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ |

| | |
|---|---|
| ఇక్రిసాట్ | అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థ |
| ఐ.సి.టి | సమాచార మరియు ప్రసార సాంకేతిక విజ్ఞానం |
| ఐ.జి.ఎస్ | భారతీయ గ్రామీణ సేవలు |
| ఐ.పి.ఎం | సమగ్ర సస్యరక్షణ యాజమాన్యం |
| ఐ.టి | సమాచార సాంకేతిక పరిజ్ఞానం |
| ఐ.టి.సి | భారతీయ పొగాకు కంపెనీ |
| జె.ఎల్.జి | ఉమ్మడి బాధ్యత సమూహం |
| ఎం.ఎ.సి.ఎస్ | పరస్పర ఎయిడెడ్ సహకార సంఘం |
| ఎం.బి.టి | పరస్పర ప్రయోజనం ట్రస్ట్ |
| ఎం.ఇ.డి.పి | సూక్ష్మ వ్యాపారవేత్త అభివృద్ధి ప్రాజెక్ట్ |
| ఎం.ఐ.ఎస్ | సమాచార వ్యవస్థ యాజమాన్యం |
| ఎం.ఎం.టి | మిలియన్ మెట్రిక్ టన్నులు |
| ఎం.ఒ.ఎ | వ్యవసాయ మంత్రిత్వ శాఖ |
| ఎం.పి.ఇ.డి.ఎ | సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి అధికార సంస్థ (అథారిటీ) |
| ఎం.ఆర్.పి | గరిష్ట చిల్లర ధర |
| ఎం.ఎస్ | మైక్రోసాఫ్ట్ |
| ఎం.ఎస్.ఆర్ | విక్రయించబడుతున్న (మార్కెటెడ్) మిగులు నిష్పత్తి |
| ఎన్.ఎ.బి.ఎ.ఆర్.డి (నాబార్డ్) | వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంకు |
| ఎన్.ఎ.బి.సి.ఒ.ఎన్.ఎస్ | నాబార్డ్ కన్సల్టెన్సీ సేవలు |
| ఎన్.ఎ.ఎస్.ఎఫ్.ఎ.ఎం | మాలవీ జాతీయ చిన్న రైతుల సంఘం |
| ఎన్.సి.డి.ఇ.ఎక్స్ | జాతీయ వస్తువు మరియు ఉత్పన్న మార్పిడి |
| ఎన్.ఎఫ్ | ప్రకృతి వ్యవసాయం |
| ఎన్.ఎఫ్.ఎస్.ఎం | జాతీయ ఆహార భద్రత మిషన్ |
| ఎన్.జి.సి | కొత్త తరం సహకార సంఘాలు |
| ఎన్.జి.ఒ | ప్రభుత్వేతర సంస్థ (స్వచ్ఛంధ సేవా సంస్థ) |
| ఎన్.పి.ఎం | పురుగు మందులు లేకుండా సస్యరక్షణ యాజమాన్యం |
| ఎన్.ఎస్.ఎస్.ఒ | జాతీయ నమూనా సర్వే సంస్థ |
| ఒ.సి.ఎఫ్.సి.యు | ఒరోమియా కాఫీ రైతుల సహకార యూనిట్ |
| పి.ఎ.సి. స్ | ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం |
| పి.సి | ఉత్పత్తిదారుల కంపెనీ |
| పి.డి.ఎస్ | ప్రజాపంపిణీ వ్యవస్థ |
| పి.ఎం.యు | ప్రాజెక్టు యూనిట్ యాజమాన్యం |
| పి.ఒ | ఉత్పత్తిదారుల సంఘం |
| పి.ఒ.డి.ఎఫ్ | ఉత్పత్తిదారుల సంఘ అభివృద్ధి నిధి |

| | |
|---|---|
| ఎన్.ఎఫ్ | ప్రకృతి వ్యవసాయం |
| పి.ఒ.పి.ఐ | ఉత్పత్తిదారుల సంస్థను ప్రోత్సహించే సంస్థ |
| పి.ఆర్.ఒ.డి.యు.సి.యు | ఉత్పత్తిదారుల అభివృద్ధి మరియు అభ్యున్నతి కార్పస్ |
| పి.ఎస్.యు | ప్రాజెక్ట్ మద్దతు యూనిట్ |
| ఆర్.సి.ఇ | గ్రామీణ సమాజరాఆధారిత సంస్థ |
| ఆర్.ఐ | వనరుల సంస్థలు |
| ఆర్.కె.వి.వై | రాష్ట్రీయ కృషి వికాస్ యోజన |
| ఆర్.ఒ.సి | కంపెనీ రిజిస్ట్రార్ |
| ఆర్.ఒ.ఐ | పెట్టుబడిపై రాబడి |
| ఆర్.ఎస్.ఎ | వనరుల సహాయక ఎజెన్సీ |
| ఎస్.ఎ.డి.పి | చిన్నకారు రైతుల వ్యవసాయ స్థాయిలో చేయబడే వ్యాపార అభివృద్ధి ప్రాజెక్ట్ |
| ఎస్.ఎ.యు | రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం |
| ఎస్.ఎఫ్.ఎ.సి | చిన్నరైతుల వ్యాపార స్థాయిలో చేయబడే కన్సార్షియం |
| ఎస్.ఎం.ఎఫ్ | చిన్న మరియు సన్నకారు రైతులు |
| యు.ఎస్.ఎ.ఐ.డి | అంతర్జాతీయ అభివృద్ధి కొరకు సంయుక్త రాష్ట్రాల సంస్థ |
| వి.ఎఫ్.ఎ | గ్రామీణ రైతుల సంఘం |
| డబ్ల్యు.ఎ.ఎస్.ఎస్.ఎ.ఎన్ (వాసన్) | పరివాహక మద్ధతు సేవలు మరియు కార్యాకలాపాల నెట్‌వర్క్ |
| జెడ్.బి.ఎన్.ఎఫ్ | సున్నా బడ్జెట్ ప్రకృతి వ్యవసాయం |

## ముందుమాట

సంతోషకరమైన, కలుపుకొని మరియు ప్రపంచ వ్యాప్తంగా పోటి సమాజంను ప్రోత్సహించబడానికి "సూర్యుడు ఉదయించే ఆంధ్రప్రదేశ్ : విజన్ (దృష్టి) 2029 ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యోచిస్తుంది. దీని కోసం రాష్ట్రం స్థాపించిన ఏడు మిషన్‌లలో, ప్రాథమిక రంగం ఒకటి. దీన్ని ప్రారంభించడానికి, రాష్ట్రం, అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థతో, కలిసి రాష్ట్రంలోని 13 జిల్లాలలోని ప్రాథమిక రంగం అధిక మరియు త్వరిత అభివృద్ధి కొరకు వ్యూహాన్ని అభివృద్ధి చేసింది. రైతులు ముఖ్యంగా చిన్న రైతుల జీవన పరిస్థితులు మరియు సంక్షేమంను పెంచటానికి, ప్రభుత్వము రాష్ట్రంలో తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాలనుకుంటుంది. విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ మరియు మొత్తం ఉత్పత్తులకు అవసరమైన మద్దతువ్యవస్థను అందించడానికి, కొన్ని ఉత్పత్తులను గుర్తించారు. ఈ మొత్తం ప్రక్రియలో, ఈ పరివర్తనకు మద్ధతు అందించడానికి రైతుల కొరకు వినూత్నమైన సంస్థను ప్రోత్సహించడం ఒక ముఖ్యమైన మూలకం. దీనిని పరిగణలోనికి తీసుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు, నిపుణులు, స్వచ్ఛంద సేవాసంస్థలు మరియు రైతులతో సంప్రదింపులు జరిపి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను (ఎఫ్.పి.ఓ) ప్రోత్సహించడానికి విధానం మరియు కార్యచరణ మార్గదర్శకాలను తీసుకువచ్చింది. ఇంకా రాష్ట్రంలో పనిచేసే రైతు ఉత్పత్తిదారుల సంస్థలను సమగ్ర అధ్యయనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇక్రిసాట్‌ను అభ్యర్థించింది. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో ప్రతిపాదిత మతరియు పనిచేసే రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో చర్చల ఫలితమే ఈ అధ్యయనం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు వివిధ శాఖలతో పాటు భారతదేశంలోని మిగతా రాష్ట్రాలకు మరియు ఇతర దేశాలకు, ఎవరైతే రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సహించడానికి ప్రణాళికలు తయారుచేసుకున్నారో వారికి ఈ అధ్యయనం మంచి విలువైన సమాచారాన్నిస్తుంది అని మేము ఖచ్చితంగా భావిస్తున్నాము.

ఈ అధ్యయనం చేయటానికి అవకాశాన్ని ఇచ్చినందుకు ఆంధ్రపదేశ్ ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు. ముఖ్యంగా, మద్ధతు ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు గారు, వ్యవసాయ, అగ్రిప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు వేర్‌హౌసింగ్, పశుసంపద, పాల అభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారికి మరియు ముఖ్య కార్యదర్శి ఎస్.పి.టక్కర్ గారికి ధన్యవాదాలు. అపారమైన మద్ధతు ఇచ్చిన ముఖ్యకార్యదర్శులు లేదా కార్యదర్శులకు ముఖ్యంగా మాజీ ప్రత్యేక కార్యదర్శి, వ్యవసాయ శాఖ, టి. విజయ్‌కుమార్ గారికి, ప్రధాన కార్యదర్శి, పశుసంపద మరియు మత్స్యశాఖ డా॥మన్మోహన్‌సింగ్, ఉద్యాన మరియు పట్టుశాఖ కమీషనర్ చిరంజీవి చౌదరి, మత్స్యశాఖ కమీషనర్ రామ్‌శంకర్ నాయక్ గారికి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల పైస్థాయి అధికారులందరికి, నాబార్డ్, స్వచ్ఛంద సేవాసంస్థలు ప్రత్యేకంగా బేసిక్స్, వృత్తి, ఎ.ఎల్.సి, నేస్తం, నీలగిరిస్‌కు మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. క్షేత్ర సందర్శనలలో సహకరించిన పనిచేసే రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్వహణ కమిటి సభ్యులను, ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారు సంస్థల నిర్వహణ కమిటి సభ్యులను మరియు జిల్లా అధికారులను అభినందిస్తున్నాము. ఈ నివేదిక ప్రముఖ విశ్లేషకులైన ప్రొఫెసర్. సుఖ్‌పాల్ సింగ్, ఐ.ఐ.ఎం.ఎ, ప్రొఫెసర్ గోపాల్ నాయక్, ఐ.ఐ.ఎం.బి మరియు డా॥ కె. రాజారెడ్డి, ఎ.ఎన్.జి.ఆర్.ఎ.యు, సూచనలకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అధ్యయన జట్టును ప్రోత్సహించిన డైరెక్టర్ జనరల్, ఇక్రిసాట్ డా॥ డెవిడ్ బెర్గ్‌విన్సన్‌కు మా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ అధ్యయనాన్ని పూర్తి చేయటానికి ఖచ్చితమైన సెక్రటేరియల్ సాయం అందించిన సుచిత వితలానికి మా ధన్యవాదాలు.

**రచయితలు**

## రచయితల వివరాలు :

| | | |
|---|---|---|
| **కె.వి.రాజు** | : | థీమ్ లీడర్, పాలసీ & ఇంపాక్ట్, రీసెర్చ్ ప్రోగ్రామ్-ఆసియా, ఇక్రిశాట్, ఇండియా. |
| **రంజిత్ కుమార్** | : | హెడ్, అగ్రి బిజినెస్ డివిజన్, నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్), హైదరాబాద్. |
| **సుర్జీత్ విక్రమన్** | : | సైంటిస్ట్, పాలసీ & ఇంపాక్ట్, రీసెర్చ్ ప్రోగ్రామ్-ఆసియా, ఇక్రిశాట్, ఇండియా. |
| **డి. మోజెస్ శ్యామ్** | : | విజిటింగ్ సైంటిస్ట్, ఇక్రిశాట్ డెవలప్‌మెంట్ సెంటర్, రీసెర్చ్ ప్రోగ్రామ్-ఆసియా, ఇక్రిశాట్, ఇండియా. |
| **ఆర్. శ్రీకాంత్** | : | సైంటిస్ట్, డిజిటల్ అగ్రికల్చర్, ఇక్రిశాట్, ఇండియా. |
| **డి. కుమార చార్యులు** | : | సీనియర్ సైంటిస్ట్ (అగ్రికల్చరల్ ఎకనామిక్స్), పాలసీ & ఇంపాక్ట్, రీసెర్చ్ ప్రోగ్రామ్-ఆసియా, ఇక్రిశాట్, ఇండియా. |
| **సుహాస్ పి. వాణి** | : | రీసెర్చ్ ప్రోగ్రామ్ డైరెక్టర్, ఆసియా & డైరెక్టర్, ఇక్రిశాట్ డెవలప్‌మెంట్ సెంటర్, ఇక్రిశాట్, ఇండియా. |

## అనువాద రచయితల వివరాలు :

| | | |
|---|---|---|
| **కె. రాజారెడ్డి** | : | ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు. |
| **కె. గురవారెడ్డి** | : | ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు. |
| **యం. సురేష్ కుమార్** | : | ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు. |
| **పి. పున్నారావు** | : | ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు. |

## నిర్వాహణ సారాంశం (ఎగ్జిక్యూటివ్ సమ్మరీ)

భారతదేశంలో గ్రామీణ జనాభా జీవన పరిస్థితులను మెరుగుపరచటానికి వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలలో తగ్గుతున్న లాభదాయకత, పెరుగుతున్న ప్రమాదం ప్రధాన సవాళ్ళు, భారత వ్యవసాయంలో చిన్న మరియు సన్నకారు రైతులు సాగు చేసే రైతులలో 85% వున్నారు. వీరు 2 హెక్టార్ల సాగు భూమి కన్నా తక్కువ కలిగి ఉన్నారు. వీరి కుటుంబాలను దాడిచేసే వాటిలో ప్రధాన కారణాలుగా చెప్పదగినవి – తక్కువ సాగు భూమిని కలిగి ఉండటం, సమాచారం లేకపోవటం, చౌకరుణం అందుబాటులో తక్కువగా ఉండటం, వినియోదారుల మార్కెట్‌లో తక్కువగా పాల్గొనడం, ఇన్‌పుట్స్ పొందడంలో మరియు ఉత్పత్తి మార్కెట్ చేయడంలో మధ్యవర్తుల దోపిడికి గురవడం.

ఈ సమస్యలను పరిష్కరించడానికి గత సంవత్సరాలలో రకరకాల విధానాలు వచ్చినాయి. సహకార క్రెడిట్ సొసైటీస్ యాక్ట్, 1904 క్రింద ఏర్పడిన వ్యవసాయ సహకారాలు, అయినప్పటికీ, పాల రంగంలో విజయవంతమైన కొన్ని మినహా, సహకార సంఘాలు చాలా పరిమితులను కలిగి వున్నాయని అనుభవాలు చెప్పుచున్నాయి. ఇటీవల సంవత్సరాలలో వ్యవసాయంలోని సవాళ్ళను పరిష్కరించడానికి ఉత్పత్తిదారులను ఒకటిగా చేర్చడం ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులను ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పరచడం సమర్ధవంత దారిగా ఉంది. కనుక, హై–పవర్ కమిటీ సిఫార్సుల మేరకు, భారతదేశ ప్రభుత్వము కంపెనీస్ (అమెండుమెంట్) యాక్ట్ 2002 ప్రవేశ పెట్టింది, ఇది ఉత్పత్తిదారుల కంపెనీల ఏర్పాటుకు వీలు కల్పించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధమిక రంగంలో రెండు అంకెల పెరుగుదల సాధించాలనుకుంటుంది మరియు రాష్ట్రంలోని 13 జిల్లాలలో ప్రాధమిక రంగంలో అధిక మరియు త్వరిత వృద్ధి రేటును సాధించడానికి అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థతో కలిసి వ్యూహాన్ని అభివృద్ధి చేసింది. ఈ మిషన్‌కు ఇంకా ఉత్సాహం ఇవ్వటానికి, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహించటానికి విధానం మరియు కార్యాచరణ మార్గదర్శకాలను తీసుకువచ్చింది మరియు వ్యవసాయం మరియు అనుబంధ అవసరాల కొరకు రాష్ట్రంలోని 13 జిల్లాలలో 1000 మంది రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసేందుకు ఆధారంగా రాష్ట్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థలను సమగ్ర అధ్యయనం చేయటానికి ఇక్రిసాట్‌ను అభ్యర్థించింది. ఈ అధ్యయనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపాదిత మరియు పనిచేస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మరిము ఇతర భాగస్వాములతో లోతైన చర్చల ద్వారా వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకొని, ఈ అధ్యయన విస్తృతి మరియు అవసరాన్నిబట్టి, ప్రపంచం మరియు భారతదేశంలోని గత కొన్ని సంవత్సరాలుగా నేర్చుకున్న పాఠాలు మరియు అనుభవాల సాహిత్యాన్ని సమీక్షించడం జరిగినది. ఈ అధ్యయనంలో రాష్ట్రంలో ఉత్పత్తి చేసే వివిధ పంటల ఉత్పత్తులను గుర్తించడం, వాటి వినియోగం, నియంత్రణ మార్కెట్ పరిధి మరియు విస్తృతి మరియు మార్కెట్ మిగులు మరియు ఎంపిక చేసిన ప్రతిపాదిత మరియు పనిచేసే రైతు ఉత్పత్తి దారుల సంఘాల విధులు మరియు పనులను డాక్యుమెంట్ చేయడం జరిగినది. ఈ అధ్యయనం రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పరచడానికి వివిధ పంట ఉత్పత్తుల సామర్థ్య సమూహాలను గుర్తించడం జరిగినది. చివరగా ముందుకు సాగటానికి ప్రధాన సమస్యలు మరియు సాధ్యమైన పరిష్కారాలను ఎంపిక చేయడం జరిగింది.

ద్వితీయ మూలాల సమాచారం ఆధారంగా రాష్ట్రంలో పనిచేస్తున్న మరియు అధికారంగా నమోదు చేయబడిన 98 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఉన్నాయి. అవి రెండు నిధుల ఆధారంగా ఏర్పాటు చేయబడినవి అవి 1) ఎస్.ఎఫ్.ఎ.సి 2) నాబార్డ్ యొక్క ఉత్పత్తి నిధి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలోని విభిన్న వస్తువులను మరియు మండలాలలోని 45 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను (ప్రతిపాదిత 30 మరియు పనిచేసేవి 15) ఈ అధ్యయనంలో విస్తృతంగా సర్వే చేయబడింది.

ప్రస్తుతం, ఎస్.ఎఫ్.ఎ.సి సహాయంతో 5 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు నమోదు చేయబడినవి, ఇంకా నాబార్డ్ 93 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను స్థాపించింది. ఇంతేకాకుండా, ఉపరంగాలైన వ్యవసాయం, ఉద్యానం, పశుసంపద, మత్స్య మొదలగు వాటిలో వివిధ రాష్ట్ర శాఖలు మరియు సెర్ప్ (ఎస్.ఇ.ఆర్.పి) 689 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయటానికి ప్రణాళికలు చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో లేదా నాన్–పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ స్కీమ్ క్రింద వ్యవసాయ శాఖ 131 రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు మద్దతు పలకటానికి ప్రతిపాదించింది. ఎస్.ఎఫ్.ఎ.సి 56 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రతిపాదించింది.

రాష్ట్రంలో చిరుధాన్యాల పునరుజ్జీవనం కింద 47 రైతు ఉత్పత్తిదారు సంస్థలకు ప్రణాళిక చేసింది. ఇదేవిధంగా ఉద్యానశాఖ నాబార్డ్ యొక్క ఉత్పత్తి నిధితో 105 రైతు ఉత్పత్తి దారు సంస్థలను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో ఇప్పటికే 26 నమోదు చేయబడినవి. అయితే, పశుసంపద శాఖ 246 పాల లేదా గొర్రెలు మరియు మేకలు లేదా కోళ్ళు లేదా పశుగ్రాసం రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటితో పాటు, మత్స్య శాఖ 65 మంచినీటి చేప, రొయ్యలు, సముద్ర చేపలు లేదా బురదపీత రైతు ఉత్పత్తిదారుల సంస్థలను స్థాపించాలని ప్రతిపాదించింది. ఈ ప్రక్రియలో భాగంగా, చాలా స్వతంత్ర సంస్థలు లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలను, ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సహించే సంస్థల (పి.ఒ.పి.ఐ) జాబితాలలోకి చేర్చినారు.

ప్రతిపాదిత మరియు పనిచేసే రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఫీల్డ్ సర్వే నుంచి ఆసక్తికర విషయాలు వచ్చినాయి. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఫీల్డ్ పంటలు, ఉద్యాన, పశుసంపద మరియు మత్స్య(చేపలను)కు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఇవి వివిధ ఏర్పాటు దశలలో ఉన్నవి. వీటిలో సగం ప్రాధాన్యత వస్తువులను గుర్తించినవి మరియు ఇవి సమూహం ఏర్పడే ప్రక్రియలో వున్నవి. వీటిలో సభ్యత్వం 50 నుంచి 500 వరకు ఉన్న, 17శాతం సమూహాలు 'ఉత్పత్తి కంపెనీలు'గా నమోదు చేయబడినవి. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ప్రారంభ ఆర్థిక మద్దతే ప్రధాన సమస్య. చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో వ్యాపార ప్రణాళిక లేకపోవడం వలన ఆశించిన ప్రయోజనాలను నిగూఢంగా ఉంచబడటం వలన సభ్యులు ఈక్విటీని ఇవ్వటానికి ఆసక్తి చూపటం లేదు. అయినప్పటికి చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు తక్కువ మూలధనం అయ్యే శిక్షణాకార్యక్రమాలు, క్షేత్ర సందర్శనలను కొంత బాహ్య సంస్థల ఆర్థిక మద్దతుతో ప్రారంభించినాయి. నిపుణుల మార్గదర్శకం లేకపోవటంవలన మరియు ఆచరణాత్మకం కాని వ్యాపార ప్రణాళికల వలన గ్రామీణ గృహాలలో ఈ భావనను అంగీకరించేందుకు ప్రధాన అడ్డంకులుగా తయారవుతున్నాయి. ముఖ్యంగా ప్రారంభ దశలో ఈ కొత్త సంస్థలకు ప్రాథమిక మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడానికి ఉదార ఆర్థిక మద్దతు కావాలి. కొన్ని పనిచేసే రైతు ఉత్పత్తి సంస్థల విషయంలో వ్యాపార సేవలను ప్రారంభించడానికి కొంతమంది పెద్ద రైతులు వ్యక్తి గతంగా పెట్టుబడి పెట్టారు. మొత్తంగా, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను స్థాపించడానికి ప్రస్తుత ప్రయత్నాలకు కార్యక్రమాలు, మార్కెట్ పొటెన్షియల్స్‌కు మద్ధతు పలకటానికి ఇంకా వివిధ వస్తువుల ఉత్పత్తి ఆధారంగా ఉన్న పర్యావరణ వ్యవస్థను క్రమబద్ధంగా విశ్లేషించాలి.

ఈ ఆందోళనలను పరిష్కరించటానికి, ప్రస్తుత అధ్యాయనం, ప్రతి జిల్లాలోని మండల స్థాయిలలో సామర్థ్య (పొటెన్షియల్) వ్యవసాయ ఉత్పత్తులు మరియు పశుసంపదను గుర్తించి, ఉత్పత్తి కంపెనీని ఏర్పాటు చేసి మండలాలలోని అమోదయోగ్యమైన సమూహాలు సభ్యత్వం తీసుకోవడానికి ప్రయత్నించింది. 657 మండలాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలో ఉన్నాయి. 2013-14 సంవత్సరములో వివిధ పంటల విస్తీర్ణంను పరిగణలోనికి తీసుకొని (మండల స్థాయిలో ఉత్పత్తి సమాచారం లేనందువలన) ప్రతి పంట లేదా వస్తువు కింద రైతు ఉత్పత్తిదారుల సంస్థను స్థాపించటానికి, కనీసం 10,000 హెక్టార్ల పంట లేదా వస్తువు విస్తీర్ణంతో 4-5 మండలాలను ఒక క్లస్టర్ (సమూహం) గా భావించారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో, ఎక్కువ విలువ వస్తువులలో మరియు లేదా కొన్ని వివక్త (ఐసోటేటెడ్) మండలాలో ఇవి ఎక్కువగా ఉన్నపుడు ఈ నియమావళిని సడలించారు. తదనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలను స్థాపించటానికి 174 వివిధ వ్యవసాయ వస్తువు సంభావ్య క్లస్టర్స్ మంచి సంఖ్యగా కనిపించినాయి. ఈ సంభావ్య రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వివిధ జిల్లాలలో వివిధ వస్తువులతో నడిపేటట్లుగా విస్తరించి వున్నాయి. ఇక్కడ సంవత్సరం పొడవునా రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిరంతరంగా పనిచేయుటకు మిగతా వస్తువులను చేర్చవచ్చు. దీని ప్రకారం 55 ఎఫ్.పి.ఓలు వరి ఆధారంగా, 25ఎఫ్.పి.ఓలు పండ్లకు, 15-20 ప్రతి ఎఫ్.పి.ఓలు ప్రత్తి మరియు వేరుశనగకు, 10-13 ప్రత్తి ఎఫ్.పి.ఓలు శనగ మరియు మొక్కజొన్నకు సూచించారు. వీటితోపాటు, మినుము మరియు పెసర కలిసి 12 ఎఫ్.పి.ఓలు కంది మరియు కంది-మినుముతో కలిపి 2-3 ఎఫ్.పి.ఒలుకు మంచి స్కోప్ (పరిధి) ఉంది. ఇదే విధంగా, మిరప మరియు కొబ్బరి లాంటి పంటలలో 5-6 క్లస్టర్స్‌గా చేయటానికి సంభావ్యం (పొటెన్షియల్) ఉంది. ఇంకా, జొన్న, సజ్జలు, రాగి, నువ్వులు, ఆముదం లాంటి పంటలలో ఎఫ్.పి.ఓలను స్థాపించడానికి అవకాశం (స్కోప్) ఉంది. అంతేకాక, వరి ఆధారిత ఎఫ్.పి.ఓలలో విలువను అదనంగా చేర్చడానికి పరిమిత స్కోప్ ఉండటం వలన విలువ చెయిన్‌ను పెంచడానికి తీవ్రమైన సవాళ్ళు ఎదుర్కోవాలి మరియు సాధారణ వస్తువులకు వున్న సమస్యలు వుండవచ్చు. పైవన్నిటి మీద, ఎ.పి.యం.సి. మండిలకు వచ్చే

వస్తువుల మార్కెట్ సమాచారం ద్వారా నియంత్రణ మార్కెట్‌లలో జరిగే లావాదేవిలు చాలా తక్కువ(2%కన్నా తక్కువ) అని తెలుస్తుంది. కనుక, నియంత్రణమార్కెట్లను మరియు వాటి కార్యకర్తలను బలపరచాల్సిన అవసరం ఉంది.

పశువుల రంగం విషయంలో పాలు, పాల ఉత్పత్తులు మరియు పశుగ్రాసంకు చిత్తూరు, ఆవు పాలకు కర్నూలు, శ్రీకాకుళం,విశాఖపట్నం మరయు విజయనగరం జిల్లాలు, అయితే గేదె పాలకు తూర్పు గోదావరి, గుంటూరు, కడప, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం మరియు పశ్చిమ గోదావరి లాంటి ఎక్కువ సాంద్రత వున్న జిల్లాలలో ఎఫ్.పి.ఓలను స్థాపించడానికి మంచి సంభావ్యం (పొటెన్షియల్) ఉంది. ఇదేవిధంగా, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాలలో చిన్న నెమరవేయు గొర్రె మరియు మేకలకు ప్రయత్నాలు చేయవచ్చు. అంతేకాకుండా, ఈ జిల్లాలు మరియు మండలాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పాల కంపెనీలు, వాటి పాలసేకరణ కేంద్రాలు గూర్చి సమాచారం అవసరం.

మత్స్యలో, రాష్ట్రంలో మొత్తం మంచినీరు చేపల ఉత్పత్తిలో దాదాపు 81 శాతం కృష్ణా మరియు పశ్చిమగోదావరి జిల్లాల నుండి వస్తుంది. అయితే రాష్ట్రంలో సముద్ర చేపల ఉత్పత్తిలో తూర్పు గోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం మరియు విశాఖపట్నం మొదటి నాలుగుగా వున్నాయి. తూర్పు గోదావరి, కృష్ణ, నెల్లూరు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉప్పునీటి చేపల ఉత్పత్తి ప్రధానంగా కేంద్రీకృతమై ఉన్నది. మొత్తంగా, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రకాల చేపల ఉత్పత్తిలో 80% తూర్పు గోదావరి, కృష్ణా నెల్లూరు మరియు పశ్చిమగోదావరి జిల్లాల నుండి వస్తుంది. కనుక మత్స్య రంగంలో ఎఫ్.పి.ఓ.లను స్థాపించడానికి పటిష్టమైన అవకాశాలు ఉన్నాయి.

కనుక, ప్రస్తుత అధ్యాయనం భవిష్యత్‌లో రాష్ట్ర ఆర్థిక స్థితి పెరుగుదలకు ఇంజెన్‌గాను, గ్రామీణ పరివర్తనకు వాహనంగాను పనిచేయుటానికి పెద్ద సంఖ్యలో ఎఫ్.పి.ఓలను స్థాపించాలనే దృష్టి (విజన్), ప్రధాన సమస్యలను ముఖ్యాంశాలుగా మరియు వీలుపడే ఎంపికలు వస్తున్న సవాళ్ళను ఎదుర్కోవడానికి అనువదిస్తుంది. ఏ జిల్లాలో అయినా ఉత్పత్తి కంపెనీలను స్థాపించటానికి ఒంటరిగా లేదా సహచర ఏజెన్సీలతో కలిసి వివిధ ప్రభుత్వ ఏజెన్సీల మధ్య అధికార పరిధి వివరించటానికి ఏకీభవనం లేకపోవటం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వయం సహాయక బృందాలు, జె.ఎల్.జి.లు, సహకార సంఘాలు, ఎం.ఎ.సి.ఎస్ (మాక్స్), రైతు మిత్ర గ్రూపులు ద్వార బలమైన సామాజిక కాపిటల్‌ను నిర్మించింది. తప్పనిసరిగా ఈ సామాజిక సంస్థల మీద ఎఫ్.పి.ఓలు లేదా ఉత్పత్తిదారు కంపెనీలను నిర్మించేటట్లుగా ప్రయత్నించాలి. ఉత్పత్తిదారుల కంపెనీని విజయవంతం చేయటానికి నిజమైన మద్ధతు ఏజెన్సీలను గుర్తించడంతో పాటు తగిన సాంకేతిక నిపుణుల మరియు కొలవ లేని వ్యాపార ప్రణాళిక మరియు యాజమాన్య బృందం అవసరం. అతి ముఖ్యంగా, ఉత్పత్తిదారుల కంపెనీ అవసరాలకు అనుగుణంగా గుర్తించిన లేదా ఎంపిక చేసుకున్న క్లస్టర్‌లను పెంచటానికి సామాజిక సమీకరణ సమయం నుంచి ఆర్థికంగా మద్ధతుని ఇవ్వాలి.

# అధ్యాయం-1 : రైతు ఉత్పత్తిదారుల సంస్థలు

## పరిచయము

### 1.1 నేపథ్యం :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక రంగములైన వ్యవసాయము మరియు సంబంధిత రంగములకు అత్యంత ప్రాధాన్యము ఇవ్వడమైనది. ప్రాథమిక రంగములైన వ్యవసాయము, ఉద్యానవన, మత్స్య, పాల ఉత్పత్తి, మాంసము మరియు పశుసంవర్ధక మొదలైన రంగాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము, దిగుబడిలో అభివృద్ధి సాధన, మౌళిక సదుపాయములు, విషయ పరిజ్ఞానము, సమాచార పరిజ్ఞాన అభివృద్ధి, మార్కెటింగ్ మెళకువలు, అనుసంధానము, ఆర్థిక పర లావాదేవీలు (GoAP2014, GoAP2015) మొదలగు అంశములపై దృష్టి సారించడమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగము యొక్క జీవనస్థాయి మెరుగు పరచడానికి ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని రైతు సర్వేతో ముఖాభివృద్దే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రైతుల అవసరాలకు అనుగుణంగా, అధిక దిగుబడులు సాధించే విధంగా సహాయపడే సంస్థలను గుర్తించి సహాయ సహకారాలు అందించడంలో ముందడుగులో ఉంది.

### ఆంధ్రరాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు (ఎఫ్.పి.ఓస్)

ప్రాథమిక రంగాలకు ఇటువంటి సంస్థల సంయుక్త కృషి, వ్యాపార సరళి, మార్కెటింగ్ వ్యవస్థ, బ్యాంకులలో సమన్వయం, సభ్యుల సంఖ్యపై ఆధారిత సంస్థలు, పరిశోధన, మౌళిక సదుపాయాలతో సమీకృత సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత నమూనాలతో రైతాంగానికి అత్యధిక ఆర్థిక పరిపుష్టి కలిగే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘం(ఎఫ్.పి.ఓ) కృషి చేయడమైనది. సంయుక్తంగా ఈ సంస్థల తోడ్పాటు, సహకారం వ్యాపార మరియు మార్కెటింగ్ రంగాల్లో జరిగే ప్రక్రియలకు కొలబద్దలైనాయి. ఇటువంటి వ్యవస్థల విధానాలు, అంశాలు ఉదా: అధిక సంఖ్యలో సభ్యుల చేరిక మొదలగునవి ప్రాథమిక రంగానికి వెన్నెముక అయినది. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి సంస్థల పనితీరును పురష్కరించుకొని రైతుల అభ్యున్నతికి, రైతాంగాన్ని లాభాల బాటలో నడిపించేందుకే రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్.పి.ఓ.లు) ఏర్పాటుకు నాంది పలికింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక విభాగము వారు అనేక తర్జనభర్జనల అనంతరము మేధోమదనము చేసి, పౌర సంఘముల సహకారంతోఈ అంశంపై దిశానిర్దేశము చేసింది. ఈచర్చలు ఫలవంతమై రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్.పి.ఓస్) దిశానిర్ధేశము, పనిచేయు మార్గదర్శకాలను రూపొందించడమైంది. ఈయుక్తి/తంత్రమే సాధకమై గౌ॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులచే ఆగష్టు నెల 6వ తేది, 2016న రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్.పి.ఓలు) మార్గదార్శనికత పొందిక"ను అధికారికంగా విడుదల చేయడమైనది.

### 1.2. ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు :

ప్రాథమిక ఉత్పత్తిదారులు ముఖ్యంగా చిన్న, సన్న కారు రైతులు సంఘటితమై రూపుదిద్దుకొన్న ఈ సంఘాలు వ్యవసాయంలో మరి ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుట ద్వారా అనేక సమస్యలు సవాళ్ళను ఎదుర్కొని అభివృద్ధి దిశగా సాగడానికి మార్గం సుగమం అయ్యింది. వ్యవసాయ మరియు సహకార విభాగము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు రైతు ఉత్పత్తిదారుల సంఘాలను "ప్రత్యేక కంపెనీ ఆర్ట్, 2013" క్రింద రిజిస్టరు చేసుకొని సరియైన సంస్థ ద్వారా రైతులు తమ పరిజ్ఞానాన్ని పెంచుకొని ఉత్పత్తి మార్కెటింగ్‌లను సమతూకంగా చూచుకొంటూ ప్రణాళికలను సిద్ధపరుచుకొని అధిక లాభాల బాటలో సాగేందుకు ప్రణాళికలను సుగమనం చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము దృఢ నిశ్చయంతో రైతు ఉత్పత్తుల సంస్థలను (ఎఫ్.పి.ఓలు) పోత్సహించేందుకు కారణములు.

ఎ. అధిక సంఖ్య రైతులకు మార్గదార్శకత/దార్శనికత లేకపోవుట వలన ప్రతి రంగంలోనూ అనగా వ్యవసాయ, ఉద్యానవన, కూరగాయలు, మత్స్య, పాలు, మాంసము, పూలు మొదలగు వాటిని ఉత్పత్తిదారులు, పండించే దగ్గర నుండి అమ్మేదాక ప్రతి విషయంలోనూ, ప్రతి అడుగులోనూ, (అడుగడుగునా) దోపిడికి గురవుతున్నారు.

బి. రాష్ట్ర ప్రభుత్వం యొక్క వివిధ విభాగాలు ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయుటకు తగిన, సహాయ, సహకారాలు అవసరం. మరీ ముఖ్యంగా పనితీరు మెరుగుపరుచుటకు, వివిధ విభాగాల మధ్య సమన్వయం ఎంతో కీలకం. సమన్వయంతో ప్రణాళికలు రూపొందిచినట్లయితే సమస్యలను సులభంగా అధిగమించవచ్చు.

సి. క్రొత్తగా పుట్టుకొచ్చే (ఉత్పన్నమయ్యే) రైతు ఉత్పత్తిదారుల సంస్థల మధ్య సయోధ్య/పరస్పర సహకారం పెంపొందించడానికి రాష్ట్రంలో/ ప్రసుత్తం నెలకొన్న సామాజిక పెట్టుబడులు (స్వయం సహాయక బృందాలు మరియు ఇతర ప్రాజెక్టు) మొదలుగు వాటి మధ్య చక్కటి సయోధ్య సత్సంబంధాలను కలిగి ఉండాలి.

డి. రైతు ఉత్పత్తుదారు సంస్థల (ఎఫ్.పి.ఓలు) పనితీరును, దారి మళ్ళించకుండా, సంయుక్త సాంకేతిక మాధ్యమాలు, లక్ష్యిత విత్త పనితీరు, అంతర్జాల/చరవాణి సంబంధిత సహకారాలతో, క్రొత్త పుంతలలో, అవకాశాలు అంది పుచ్చుకొని, అభివృద్ధి బాటలో పయనించాలి.

ఇ. వివిధ యంత్రాంగములు (ఏజెన్సీస్) మరియు సంస్థల సహకారము మరియు భాగస్వామ్యము, అనుసరణీయమైన నియమాల ప్రకారం, లక్ష్యముంచిన, లాభదాయకమైన వ్యాపార నమూనాలను చేపట్టి, సుస్థిర ఉత్పత్తి మరియు పెరుగుదలలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ముందుకు నడిపించేందుకు ప్రధానమైన అంశం కావాలి.

## 1.3. ఈ అధ్యయనం దేనికి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రణాళిక విభాగం వారు ఉత్పత్తిదారులతో చర్చలు, సమావేశాలను 2015వ సంవత్సరము నుంచి నిర్వహించారు. అంతేకాకుండా, మార్చి 18, 2016వ తేదిన వ్యవసాయ సంబంధిత కంపెనీల సి.ఇ.ఓలతో గౌ॥ ముఖ్యమంత్రి అధ్యక్షతన భేటి జరిగి పిపిపి (ప్రభుత్వ ప్రవైట్ రంగ సహకారం) ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధి, అనే అంశంపై దృష్టి కేంద్రీకృతం చేశారు. ఈ సమావేశంలో గౌరవనీయులు ముఖ్యమంత్రి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము) మరియు ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) వారు 55 వ్యవసాయ సంబంధ కంపెనీల నిర్వాహకుల నుంచి సలహాలను రాబట్టారు. ఇక్రిసాట్ మరియు 'ప్రపంచ వాణిజ్య విఫణి' (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) వారు కలిసి సదస్సులు నిర్వహించి ప్రవేటు కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారు సంఘాలను ప్రోత్సహించేలా దీర్ఘకాలిక ఒప్పందాలను ఏర్పరచుకొనటం జరిగింది. ఈ సమావేశంలో తుదిమెరుగుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రతిపాదనలో ఉన్న రైతు ఉత్పత్తి సంఘాల (1000) పనితీరును పరిశీలించి దిశానిర్ధేశం చేసే విధంగా ప్రతిపాదించారు. దీనికనుగుణంగా ఇక్రిసాట్ సంస్థవారు అన్ని అనుబంధ విభాగాలను సంప్రదించి ఈ అధ్యయనం చేయటం జరిగింది. రైతు ఉత్పత్తిదారుల సంఘాలపై భారతదేశంలో చాలా అధ్యయనాలు జరిగినప్పటికీ, ఎక్కువ శాతం సహకార సంఘాలు, పరస్పర రుణ సహకార సంఘాలు, ప్రభుత్వేతర సంస్థల(ఎన్.జి.ఓ.ల)పై చేయడం జరిగింది. ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘాలపై సమాచారము, శాస్త్రీయ అధ్యయనాలు చాలా తక్కువనే చెప్పాలి సుమా.

### రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై (ఎఫ్.పి.ఓల) అధ్యయనం చేయుట యందు ఉద్దేశ్యము

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్.పి.ఓ) స్థితి, ప్రమాణాలు, సంస్థాగత నిర్వహణ మొదలైనవి ఇతోధికంగా అర్ధం చేసుకోవడం.
2. రైతు ఉత్పత్తిదారుల సంస్థల పనితీరు, సమస్యలు, స్థితిగతులు మెరుగపరచే ప్రతిపాదనలు (ప్రస్తుతం ఉన్న ఎఫ్.పి.ఓ.లు మరియు భవిష్యత్తులో ఏర్పడబోయే ఎఫ్.పి.ఓలు)పై దృష్టి సారించుట.
3. రాష్ట్రమంతటా రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటుపై వివిధ అనుకూల ప్రాంతాలను గుర్తించుట
4. పై అంశాలను పరిగణలోనికి తీసుకొన్న కీలక అంశాలపై చర్చ ముందుకు సాగేందుకు మెరుగుపరచే అవశాలను వెలితీయుట

## 1.4 ముందుగా అధ్యయన ప్రణాళిక :

వ్యవసాయ శాఖ, ఉద్యానవనశాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ మరియు ఎస్.ఇ.ఆర్.పి మొదలగు శాఖలు 2016–17 సంవత్సరముకై ప్రతిపాదనలు పంపాయి. ఏప్రిల్ 1 మరియు 2వ తేదీలు, 2016 సంవత్సరంలో సమావేశమయి ఈ శాఖలన్నీ

రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్.పి.ఓలు) పనితీరును అవగాహన చేసుకొని ప్రతిపాదనలను పరిశీలించడమైనది. ఈ సమావేశము అధికారులతో చర్చల ద్వారా తెలంగాణాలోని ఇక్రిసాట్ అనుబంధ సంస్థ అయిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల గురించి విస్తారమైన అభ్యాపనముగా, జరిపించడానికి ఒక క్రియారూపకముగా తయారు చేయడానికి ఎంతో ప్రాముఖ్యత వహించింది.

**అనుబంధశాఖల అధికారుల ద్వారా ప్రథమ చర్చా ఫలితాల ఆధారంగా సాధన అంశాల పరిశీలన**

1. అనుబంధ సంస్థల ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థల పరిధిని ఏ రీతిగా నిర్ణయిస్తాం ?
2. ఉత్పత్తుల/సరకుల వ్యాపార బేరం సమాచారము సమీకరించబడినదా/లేదా?
3. ప్రాథమిక సమాచారము సంగ్రహించడానికి ఏదైన రూపకమును గానీ/ప్రశ్నా పత్రము గానీ వున్నదా !
4. ఎస్.ఎఫ్.ఎ.సి గానీ నాబార్డ్ వారి మార్గదర్శకాలు ఆయా శాఖలకు ఉపయోగకరంగా ఉన్నాయా !
5. రాష్ట్రస్థాయి/జిల్లా స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు వీలు కల్పించడానికి ఎవరు బాధ్యత వహిస్తారు?
6. ఏవైన ప్రామాణిక మౌళిక సదుపాయాలున్నాయా !
7. సంబంధిత శాఖ ఏ రీతిగా రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటుకు నిర్వాహకత్వానికి కృషి చేస్తుంది.
8. వీటి ఏర్పాటుకు/నిర్వహణకు ఏమైనా సాధ్యాసాధ్యాలు నిర్వీర్యం చేసే అవకాశాలు వున్నాయో అని పరిశీలించటం

ఈ ప్రాథమిక చర్చలు, ఇక్రిసాట్ బృందం వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో ఒక క్రియారూపకమును ఏర్పాటు చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయి. వీటి గురించి తదుపరి విభాగాల్లో క్షుణ్ణంగా వివరించడమైనది.

## 1.5 ప్రభుత్వ విభాగాలతో సంప్రదింపులు :

2016వ సంవత్సరము ఏప్రిల్ మొదటి వారంలో అధ్యయన బృందం వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్యశాఖలతో క్షుణ్ణంగా చర్చించింది. ఈ క్రింద విషయం తేల్చి చెప్పినది(పట్టిక1.1).

1. రాగల 3సం॥ లలో 1000 రైతు ఉద్యానవన సంస్థలను బలపరచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.35,260 లక్షలు కేటాయించింది.
2. 689 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది.
3. వ్యవసాయం, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖలు వాటి ఉత్పత్తులు/ సరుకుల వారీగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పని చేసే విధంగా, ఒక దాని పని మరొకటి మరలా మరలా చేయకుండా నియంత్రణ కలిగి ఉండుట.
4. మత్స్య శాఖ ఎన్నుకున్న ఆధునిక పరిజ్ఞానం అందరికీ ఆదర్శప్రాయము.
5. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఆద్యంతము ఉత్పత్తులు/సరుకుల ప్రాధాన్యతకు అవకాశమిస్తే పనితీరు మెరుగవుతుంది.
6. వ్యవసాయ శాఖ ఆర్.కె.వి.వై నుంచి విధులపై ఆధారపడగా మిగతా శాఖలన్ని విధులపై తగిన స్పష్టతను కోరాయి.

## 1.6 నివేదిక అంశాలు :

ఈ నివేదిక 7 అధ్యాయాలు (చాప్టర్స్) కలిగి ఉంటుంది. 1. మొదటి అధ్యాయం (చాప్టర్) సంఘాల ఏర్పాటుకు కావలసిన స్థితిగతులు సదుపాయాలను పరిశీలించగా, 2వ చాప్టర్ సంవత్సరాల తరబడి లభ్యమైన సాహిత్యము ఆధారంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు నిలదొక్కుకొనుటను గూర్చి ప్రతిపాదిస్తుంది (వివరిస్తుంది). మూడవ పరిచ్ఛేదనము మూల సిద్ధాంతాలు, అనుసరణీయ నమూనాలు మాదిరి మొదలగునవి ఉపయోగించి ఏ పద్ధతిలో అధ్యయనం చేయాలో విశీకరిస్తుంది. ప్రస్తుతం ఏ పద్ధతిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పనిచేస్తున్నాయి. పనితీరు, పద్ధతులు, చాప్టర్ 4లో సవివరంగా క్రోడికరించబడింది. భాగస్తులను విచారించి, ప్రస్తుతం జరుగుతున్న, ప్రవేశపెట్టబడుచున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల పనితీరు చాప్టర్ 5లో ప్రస్తావించడమైనది.ఒక్కో రైతు ఉత్పత్తిదారుల సంస్థల పనితీరును సంక్షిప్తంగా అధ్యయనం చేసిన ఫలితాలు చాప్టర్ 5లో కనుగొనవచ్చు (కేస్ స్టడీస్). చాప్టర్ 6లో

## పట్టిక 1.1 : రాష్ట్ర అనుబంధ విభాగాలతో సంప్రదింపుల సారాంశం

| వ. నెం. | రైతు ఉత్పత్తిదారుల సంస్థల పద్దు | వ్యవసాయము | పశు సంవర్ధక శాఖ | ఉద్యానవన శాఖ | మత్స్య శాఖ | ఎస్.ఇ.ఆర్.పి |
|---|---|---|---|---|---|---|
| 1 | రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రదిపాదిత మొత్తం సంఖ్య | 234 | 246 | 105 | 65 | 39 |
| 2 | రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటుకు ఆధారం | ప్రశ్నావళి | ప్రశ్నావళి | ప్రశ్నావళి | గ్రూపుల వర్తింపు | మూల్యం ఆధారితం |
| 3 | వస్తు/ఉత్పత్తుల సూచనల లభ్యత | అవును | అవును | అవును | అవును | వికసించుట |
| 4 | ముందస్తు ప్రామాణికాలు ఉపయోగపడ్డాయా | వేర్వేరు ప్రామాణికాల వాడకం | ప్రామాణికాల వాడకం | ప్రామాణికాల వాడకం | ప్రామాణికాల వాడకం | ప్రామాణికాల వాడకం |
| 5 | ఎస్.ఎఫ్.ఎ.సి/నాబార్డ్ మార్గదర్శకాల వాడకం | లేదు | లేదు | గతంలో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల కొరకు నాబార్డ్ సహకారం | లేదు | లేదు |
| 7 | రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటుకు అధికారిక మార్గదర్శకాలు ఉన్నాయా | లేదు | లేదు | లేదు | ప్రామాణిక పత్రం | లేదు |
| 8 | రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా ఎదురు చూచు | గతంలోని రైతుమిత్ర గ్రూపులను ఉపయోగం లోనికి తెచ్చుట | సహకార సంఘముల మార్పుదల కొరకైన స్పష్టత | రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు కొరకైన నిధుల సమీకరణ | నిర్దేశిత మార్గదర్శకాలు | సంబంధించిన శాఖలను సంయుక్త పరచుట |
| 9 | సంభావన మరియు ఆటంకముల అవగాహన | రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు కొరకైన వ్యాపార వలయం (Market linkages) | రైతు ఉత్పత్తిదారుల సంస్థల శక్తిసామర్థ్యాల పటిష్టత కొరకైన సాధకము కొరత | రైతు ఉత్పత్తిదారుల సంస్థల వ్యాపార వలయాలు, నిల్వలు మరియు స్థిరమైనవిగా చేయడం | రైతు ఉత్పత్తిదారుల సంస్థల శక్తిసామర్థ్యాల పటిష్టత కొరకు సన్న, చిన్నకారు స్థలాల గుత్త కొరకైన నిధుల ఆవశ్యకత | వ్యాపార/బజారు వెలల సమీకరణ, పెట్టుబడుల వాడకం, సంపాదకీయత |

## అధ్యాయం-2 : సాహిత్యం సమీక్ష

స్వాతంత్ర్యం సాధించినప్పటి నుండి భారత వ్యవసాయ పరిశ్రమ దీర్ఘకాలిక ఆహార కొరత నుండి ఆహార సమృద్ధి సాధించే వరకుచాలా ప్రయాణం సాగించింది. భారత వ్యవసాయ పరిశ్రమ ప్రస్తుతం మొత్తం జనాభాలో 48.9 శాతం మందికి ఉపాధి కల్పిస్తూ (ఎన్.ఎస్.ఎస్.ఓ 2011-12), స్థూల జాతీయోత్పత్తి (జి.డి.పి.) లో 17.4 శాతం వాటా కలిగి ఉంది (2014-15) (ఎకనామిక్ సర్వే, 2016). థియోడర్ స్ఛుల్జ్ అనే నోబెల్ బహుమతి విజేత 1979 లో చేసిన ప్రసంగంలో వ్యవసాయేతర కార్యకలాపాలు ముఖ్యమైనప్పటికీ, ప్రపంచ జనాభాలో ఎక్కువ శాతం మంది వ్యవసాయం ద్వారా వారి జీవనోపాధిని పొందుతున్నారు. కావున మనం వ్యవసాయంలోని లాభ నష్టాలను అంచనా వేస్తే పేద ప్రజల జీవన విధానాన్ని అంచనా వేయవచ్చు. భారత దేశ రైతు భవిష్యత్తు వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ రంగాలలోని కార్యకలాపాలైన వ్యవసాయ అవసరాలైన కొనుగోలు, పంటలయాజమాన్యం, విలువ జోడింపు, వ్యవసాయ ఉత్పత్తుల ఆధునికీకరణ మొదలైన అంశాలలో ఎంత వరకు మార్పు చెందారు అనేఅంశంపై ఆధారపడి ఉంటుంది. (చాంద్ మొదలైన వారు, 2011లో వ్యవసాయ రంగ, బిర్తాల్ మొదలైన వారు, 2011. దేవ్, 2012, స్వామినాథన్ మరియు రంగలక్ష్మి, 2016) చేసిన పరిశోధనల ప్రకారం భారత వ్యవసాయ పరిశ్రమ మార్పు చెందడం లో చాలా అడ్డంకులున్నాయి. వాటిలో ముఖ్యమైనవి భూ కమతాల పంపకాలలో అసమానతలు, చిన్న సన్నకారు రైతులు ఎక్కువగా ఉండటం, వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాలలో పేదరికం ఎక్కువగా ఉండటం, సంస్థాగత బలహీనతలు, అధిక మార్కెట్ లావాదేవీ ఖర్చువల్ల తక్కువ లాభం పొందటం, పేద రైతులకు మార్కెట్ అందుబాటు తక్కువగా ఉండటం.

### 2.1 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసే అవసరం :

రైతులను సంఘటిత పరచడం వల్ల చిన్న సన్నకారు రైతులను మార్కెట్‌కు అనుసంధానించడానికి, వ్యవసాయ విలువ ఆధారిత గొలుసులో వారి స్థానాన్ని బలపరచుటకు, రైతులు వ్యవసాయ సంబంధ అవసరాల కొనుగోలులో బేరమాడే శక్తి పెరుగుటకు మరియు వారు పండించిన పంటల అమ్మకపు శక్తి పెరగటానికి అత్యంత ఆవశ్యకమని గుర్తించారు. ఈ భావన భారతదేశంలో ఎఫ్.పి.ఓ. లు ఏర్పాటు చేయడానికి నాంది పలికింది. దేశంలోని వ్యవసాయ సంస్థల గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వాటికిపూర్తి స్వేచ్ఛనివ్వడం వలన అవి విపణిలో మనుగడ సాగిస్తాయనే ఉద్దేశ్యంతో వై.కె.అలఘ్ కమిటీ 2002 లో చేసిన సిఫారుసులమేరకు కంపెనీ చట్టం, 1956 లోని సెక్షన్ 581 కి సవరణలను చేసారు. ఈ చట్టం ఫిబ్రవరి 6 వ తేదీ 2003 నుండి అమలులోనికి వచ్చింది. దీని ప్రకారం ఒక ప్రొడ్యూసర్ కంపెనీ కంపెనీల చట్టం 1956 లోని పార్ట్ IX-A(సెక్షన్ 581 A నుండి 581 ZT) నమోదు చేయవచ్చు. ఈ విధంగా నమోదు చేయబడ్డ కంపెనీ లక్ష్యం పంట ఉత్పత్తి, కోత, సేకరణ, గ్రేడింగ్, పూలింగ్, నిర్వహణ, మార్కెటింగ్, అమ్మకం మరియు/లేదా సభ్యుల యొక్క ఉత్పత్తులు, వస్తువులను లేదా సేవలను వారి ప్రయోజనం కోసంఎగుమతి చేయడం. ఈ ఉత్పత్తి సంస్థలలో సభ్యుల సంఖ్య 10 కంటే ఎక్కువగానూ, అదే సంస్థలు అయితే రెండు కంటే ఎక్కువగానూ ఉండాలని నిర్ణయించారు. ఇది ప్రైవేటు లిమిటెడ్ సంస్థగా పరిగనింపబడినప్పటికీ సభ్యత్వంపై ఎటువంటి పరిమితి లేదు.ఇది ఒక లిమిటెడ్ లైబిలిటీ కంపెనీయే గానీ, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ కాదు (సింగ్ మరియు సింగ్ 2013). ఈ చట్టంలో నమోదు చేయబడ్డ కంపెనీల పేర్ల చివర "ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్" అనే అక్షరాలు ఉండాలి. చిన్న సన్నకారు రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా ఏర్పడటం వల్ల, వారి యొక్క బేరమాడే శక్తి పెరిగి ఉత్పత్తి కారకాలను, సేవలను మరియు సాంకేతికతను సులభంగా అందుకునే వీలు కలుగుతుంది. (బ్రవిర్మాన్ తదితరులు 1991, ఎస్.ఎఫ్.ఎ.సి.,2014). వీటిని ఏర్పాటు చేయడం వల్ల రైతుఆదాయం పెరగడమే కాక, ఉత్పత్తి కారకాల ఖర్చు మరియు లావాదేవీల ఖర్చు తగ్గడం, విలువ జోడింపు అవకాశాలు మెరుగుపరచడం, పంపిణీ మరియు మార్కెటింగ్ వంటి అవకాశాలు కల్పిస్తుంది(వెల్ష్ 1997, అగర్వాల్ 2010). ఇప్పటికీ వినియోగదారుల ధరలో రైతు వాటా గణనీయంగా తక్కువ. మనం వ్యవసాయ రంగంలోను, చిన్న సన్నకారు రైతుల్లో గణనీయమైనమార్పులు తీసుకురావాలంటే కోత అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తలు, మార్కెటింగ్, మరియు పండిన పంట వ్యవసాయ గేట్ నుండి వినియోగదారుల మార్కెటింగ్ వరకు జోక్యం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది(షెపర్డ్, 2007). ఫలితంగా అభివృద్ధి అనే అంశం పై మన దృష్టి ఉత్పత్తి పెంచడం నుండి మార్కెట్ అనుసంధానం వైపుకు మరల్చబడింది. ఫలితంగా

మార్కెట్ ఆధారిత అభివృద్ధి అనే వ్యూహం ప్రతిధ్వనిస్తుంది. ఇది చిన్న సన్నకారు రైతుల యొక్క అభివృద్ధి కొరకు మార్కెట్ పై నియంత్రణ కలిగి ఉండటం మరియు పరిశోధనా ఆవశ్యకతను నొక్కి చెపుతుంది (ఇక్రిసాట్, 2011).

ఈ సంస్థాగత ఆవిష్కరణలు ఎ) వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మరియు వ్యవసాయ అవసరాల కొనుగోలును సమన్వయ పరచడానికి అవసరమైన కొలమానాలను సృష్టిస్తాయి. బి) బేరసారాలు సాగించు స్థానాన్ని మెరుగుపరుస్థాయి. సి) ఉత్పత్తిలో సాంకేతిక మద్ధతు, సమర్ధవంతమైన కొనుగోలుదారులను గుర్తించడం, ధరలు, వస్తువుల పరిమాణం మరియు నాణ్యత అంశాలను గుర్తిస్తాయి. డి) పంట ఉత్పత్తి, మార్కెటింగ్ మరియు లావాదేవీ వ్యయాలు తగ్గించేందుకు అవసరమైన సమాచారం సేకరిస్తాయి. ఇ) ఉత్పత్తి మరియు మార్కెటింగ్ లలో అనిశ్చితులు మరియు ప్రమాదాల నిర్వహణకు ఉపయోగపడతాయి. (త్రెబ్బిన్, 2014:షా2016).

## 2.2 రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రస్తుత పరిస్థితి :

ఐ.ఎఫ్.ఎ.డి (2004) అభిప్రాయ ప్రకారం రైతు ఉత్పత్తి సంస్థలనేవి గ్రామీణ ప్రాంతాలలో పేదరిక చక్రాన్ని చేధించుటకు, రైతులకు అవసరమైన నిత్యావసర వస్తువులు మరియు సేవలు అందించేందుకు సమీపంలో ఉన్న ఒకే ఒక సంస్థలు. రైతు సంస్థలు సీజనల్ అవరోధాలు వివిధ సమయాల్లో రైతులు ఎదుర్కొనే ప్రమాదాలు తగ్గిస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రాథమిక ఉత్పత్తి సంస్థలు చాలా వైవిధ్యమైనవి. ఈ వైవిధ్యం ఉత్పత్తి వ్యవస్థలు, సంస్థాగత ఏర్పాట్ల స్వభావం, సాంకేతికత అవలంభించే విధానం, సరఫరా గొలుసులో వివిధ నటుల సమాంతర మరియు లంబ విలీనము, విలువ జోడింపు మరియు మిగులు పంపిణీపై ఆధారపడిఉంటుంది. అయితే, క్రమేపి సహకార సంస్థ వ్యవస్థలు (మిగులు పంపిణీపై ఆధారపడే) సాంప్రదాయ సహకారము నిష్ణతమైన పరిశ్రమలుగా రూపాంతరం చెందుతాయి (త్రెబ్బిన్ 2014, సింగ్ మరియు సింగ్ 2013).

### 2.2.1 ప్రపంచ అనుభవాలు:

కచులే మొదలైనవారు (2005) జాతీయ చిన్న సన్నకారు రైతుల సంఘం, మలావి (ఎన్.ఎ.ఎస్.ఎఫ్.ఎ.ఎమ్) పనితీరును అధ్యయనం చేసారు. దీనిలోని 1,00,000 రైతు సభ్యులు 1 హెక్టారు కంటే తక్కువ విస్తీర్ణం కలిగి ఉన్నారు. యు.ఎస్.ఎ.ఐ.డి. ధన సహాయంతో నడిచే స్మాల్ హోల్డర్స్ అగ్రిబిజినెస్ ప్రాజెక్ట్ (ఎస్.ఎ.డి.పి) వారి ఆధ్వర్యంలో ఎన్.ఎ.ఎస్.ఎఫ్.ఎ.ఎమ్ 1997వ సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది. ఎన్.ఎ.ఎస్.ఎఫ్.ఎ.ఎమ్ రైతులకు రుణసదుపాయం, విస్తరణ మరియు శిక్షణ అందిస్తుంది.అంతేకాక రవాణా ఖర్చులు తగ్గించడం, సరుకుకు బాహ్య మార్కెట్ పొందేలా ప్రయత్నిస్తుంది. ఇది ఒక బహుళ ఉపయోగ, బహుళ రంగ సంస్థగా పని చేస్తుంది. ఇది ఒక కంపెనీగా మరియు ప్రభుత్వేతర సంస్థగా నమోదు చేయబడింది. దీని యొక్క పనులు వాణిజ్య మరియు అభివృద్ధి రంగాలుగా విభజించబడ్డాయి. ఎన్.ఎ.ఎస్.ఎఫ్.ఎ.ఎమ్ సహకార నమూనా యొక్క ఒక క్లిష్టమైన పరిణామం. ఈ సంస్థ క్రింది స్థాయిలో సహకార, వాణిజ్య మరియు ఇతర లక్షణాలు కలిగి ఉండి సాధారణంగా సంప్రదాయ సహకార నిర్మాణం ద్వారా వాణిజ్య మరియు వ్యాపార సేవలు నిర్వహించడానికి రూపొందించారు.

ఒరోమియా కాఫీ రైతులు సహకార యూనియన్ (ఒ.సి.ఎఫ్.సి.యు) అనే సంస్థ ఇథియోపియా లో 1999లో స్థాపించబడింది. ఈ సంస్థ పరిధిలో 22,503 చిన్న భూస్వాములు ప్రాతినిధ్యం వహిస్తున్న కాఫీ సహకార సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థ స్వేచ్ఛ వాణిజ్య మరియు సేంద్రీయ ఒప్పందాలు వచ్చిన ఆదాయాలు కాఫీ నిల్వ మరియు ప్రాసెసింగ్ వంటి భౌతిక మౌళిక సదుపాయాలపై పెట్టుబడి పెట్టడమే కాక, సామాజిక సమస్యలైన త్రాగునీటి ప్రాజెక్ట్లు, పాఠశాలలు మరియు వైద్యశాలలు ఏర్పాటు చేయుటకు ఉపయోగించారు (పూలే మరియు ఫ్రీస్, 2010).

డోనోవన్ మరియు ఇతరులు (2008) వాదన ప్రకారం గ్రామీణ కమ్యూనిటీ ఆధారిత ఎంటర్ప్రైజెస్ (ఆర్.సి.ఇ) ఘనా వారి మాదిరిగా సామూహిక చర్యల ద్వారా ప్రజల యొక్క ఆర్థిక మరియు సామాజిక స్థితి పెరుగుతుంది. దీని ద్వారా ఖర్చులు తక్కువ కావడం, మార్కెట్ లో బేరసారాలు సాగించే శక్తి పెరగడం, ప్రజాస్వామ్య నిర్ణయాధికార హక్కులు మరియు రాజకీయ మరియు చట్టపరమైన రంగాలలో చేరిక కావడం, మరియు సేవలను పొందడం పెరుగుతుంది. బాహ్యదాతలు మరియు ప్రభుత్వేతర సంస్థలు దీనిలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. అయితే బహిర్గతంగా నడిచే సంస్థలు సాధారణంగా వైఫల్యం చవిచూడగా, అదే

సమయంలో అంతర్గతంగా నడిచే సంస్థలు నిధుల లేమి మరియు అవసరం అయినంత సామర్థ్యం లేక ఇబ్బంది పడేవి. ఆర్.సి.ఇలో బాహ్య నటుల యొక్క పాత్ర చాలా అవసరం కానీ వాటిపై ఆధారపడటం, పరిపాలన మరియు యాజమాన్యం సమస్యలు దృష్టి పెట్టడం అనేది ఆర్.సి.ఇలో దీర్ఘకాలిక విజయవంతంలో చాలా కీలకం.

2004-05 నుండి, అంతర్జాతీయ ఉష్ణమండల వ్యవసాయ సంస్థ (సి.ఐ.ఎ.టి), ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్(ఎఫ్.ఏ.ఓ) అగ్రో పైంప్రాజెక్ట్ ఆఫ్ స్విస్ కాంటాక్ట్ మరియు కాథలిక్ రిలీఫ్ సర్వీసెస్ (సి.ఆర్.ఎస్) చిన్న రైతులను సూపర్ మార్కెట్లను అనుసంధానించడం ద్వారా వారిని కూరగాయల సరఫరా గొలుసులోనికి తీసుకురావడానికి అవసరమైన వ్యూహాలను గురించి పరిశీలించారు. దీని కొరకు మూడు ఎఫ్.పి.ఓ లను ఒకటి ఎల్ స్లావేడార్, రెండు హొూండురాస్‌లో గుర్తించారు. సి.ఓ.హెచ్.ఓ.ఆర్.ఎస్.ఐ.ఎల్. అనేది హొూండురాస్లోని ఒక రైతు సహకార సంస్థ. ఇది 1980 లో స్థాపించబడింది మరియు సంప్రదాయబద్ధంగా కాఫీ ఉత్పత్తి, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ పై దృష్టి పెట్టింది. దీని కొరకు స్విస్ సంస్థ నిధులతో రెండు శాఖలను ఏర్పాటు చేసి తాజా కూరగాయల ఉత్పత్తి మరియు మార్కెటింగ్ పై దృష్టి సారించింది. ఈ సంస్థ వారి సభ్యులకు రుసుము చెల్లింపు ద్వారా గ్రీన్ హౌస్‌లో కూరగాయల నారు పెంపకం గిడ్డంగులు, ప్యాకేజింగ్ మరియు మార్కెటింగ్ సదుపాయాలను అందిస్తుంది. హెల్లిన్ మొదలైనవారు(2007) కనుగొన్నదాని ప్రకారం ఈ ఉత్పత్తిదారుల సంస్థలపై ఆర్థిక వనరులు, గణనీయమైన పెట్టుబడులు, సమయం వెచ్చిస్తున్నప్పటికీ రెండు దేశాలలో మొత్తం ఉద్యాన రైతుల్లో వీరి సంఖ్య 5% కన్నా తక్కువగా ఉన్నది.

ఎల్ సాల్వడార్ మరియు హొూండురాస్ దేశాల్లోని రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై హెల్లిన్ మొదలైనవారు (2007) లో చేసిన పరిశోధనల ప్రకారం ఈ సంస్థలు తక్కువ పురోగతి సాధించడానికి ప్రధాన కారణాలు, తక్కువ వ్యాపార నైపుణ్యం కలిగి ఉండటం, చిన్న రైతులను మర్కెట్‌కు అనుసంధానించడానకి అవసరమైన సంస్థాగత నమూనాలు ఖరీదైనవి కావడం సూపర్ మార్కెట్‌లకు అనుసంధానించడం ద్వారా వచ్చే లాభాలపై అనిశ్చితి. దానికి భిన్నంగా, మెక్సికోలో మొక్కజొన్న రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు వల్ల ఏ విధమైన ప్రయోజనం పొందడం లేదు. దీనికి కారణం మొక్కజొన్న ధరలను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. కానీ ఈ దేశంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం ప్రభుత్వపరంగా రాయితీపై అందిస్తున్న విస్తరణమరియు సాంకేతిక సేవలను మరియు రాయితీపై విత్తనాలను పొందడానికి మాత్రమే.

### 2.2.2 భారతదేశంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు:

1995 వ సంవత్సరంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గారు బ్రహ్మ కమిటీ సిఫారసుల మేరకు పరస్పర సహకార సంస్థల చట్టాన్ని ప్రవేశ పెట్టారు (షా, 2016). కానీ ఈ చట్టం సరిగా అమలు కాలేదు. మార్చ్ 31వ తేదీ 2016 నాటికే 783 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఉండగా, వాటిలో 513 సంస్థలు స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం (ఎస్.ఎఫ్.ఎ.సి,2016) వారి ద్వారా నమోదుచేయబడి, నిర్వహింపబడుతున్నాయి. కానీ ఇతర సమాచారం ప్రకారం ఈ సంస్థల సంఖ్య 2000 వరకు ఉన్నది (సింగ్, 2015). ప్రాథమికంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయడానికి రెండు సంస్థాగత విధాన సదుపాయాలు ఉన్నాయి. ఇందులో మొదటిది స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం (ఎస్.ఎఫ్.ఎ.సి.) వారు, రెండవది నాబార్డ్ ద్వారా అమలౌతున్నాయి. స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం (ఎస్.ఎఫ్.ఎ.సి.) అనేది డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు కో ఆపరేషన్ వారి ఆధ్వర్యంలో పని చేస్తుంది. ఈ సంస్థసింగిల్ విండో విధానం ద్వారా పని చేస్తూ రైతులకు సాంకేతిక సలహాలు, శిక్షణ, పరిశోధనా మరియు జ్ఞాన నిర్వహణ, సాంకేతికత, మార్కెట్లకు, పెట్టుబడికి అవసరమైన మార్గాలను ఏర్పాటు చేయడం వంటి సహకారాలు అందిస్తుంది (భారత ప్రభుత్వం, 2013).

నాబార్డ్ రైతు ఉత్పత్తిదారుల సంఘంలోని సభ్యుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చొరవ తీసుకుంది. ప్రాథమికంగా ఈ సంస్థ “ప్రొడ్యూసర్స్ కార్పస్ ఫండ్” అనే నిధిని ప్రాథమికంగా 50 కోట్ల రూపాయలతో రైతుల అవసరాలు తీర్చడానికి ఏర్పాటు చేసింది. ఏదైనా నమోదు చేయబడిన (కంపెనీల చట్టంలోని సెక్షన్ 581 A-పార్ట్ IXA ప్రకారం) ఉత్పత్తిదారు సంస్థలు పారిశ్రామిక సహకార, రైతు ఫెడరేషన్‌లు సహకార సంస్థలు, ఇతర నమోదు, సంస్థలు చేయబడిన ఫెడరేషన్లు, ప్రాథమిక

వ్యవసాయ సహకార సంస్థలు ఈ నిధి పొందడానికి అర్హులు. నిజానికి నాబార్డ్ 2015-16 నాటికి 2000 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

సింగ్ మరియు సింగ్ (2013) వంటి వారు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లోని కొత్త తరం సహకార సంఘాలు మరియు సహకార కంపెనీల అనుభవాలను పూర్తి స్థాయిలో సమీక్షించారు. ఈ సమీక్షలు డెన్మార్క్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, ఫిలిప్పైన్స్ మరియు ఇండియా దేశాల్లోని ప్రాథమిక నిర్మాతల సంస్థల కొరకు ఏర్పాటు చేయబడ్డ సంస్థాగత ఏర్పాట్లలో వారికున్న అనుభవం ఆధారంగా జరిగాయి. ఈ సమీక్షల ద్వారా ఎ) విలువ ఆధారిత గొలుసుల ఏర్పాటు కొరకు వారు అనుసరించిన ప్రాథమిక వ్యూహం బి) ఒక సభ్యునికి ఒక ఓటు అనే అంశాలు ప్రధానమైనవిగా గుర్తించారు. వారు ఉత్పత్తి సరఫరా హక్కును ఉత్పత్తిదారుని ఈక్విటీకి అనుసంధానించడం, మూల ధనాన్ని సభ్యుల ఈక్విటీ షేర్ ద్వారా సమీకరించారు. సభ్యుల పరస్పర ఒప్పందం ద్వారా ఉత్పత్తిని పంపిణీ చేయడం, వచ్చిన డబ్బుని వారికున్న సభ్యులకున్న ఈక్విటీ ద్వారా పంచడం చేసారు. అంతేకాక ఈ డబ్బుని ఉత్పత్తులకు ప్రాసెసింగ్ ద్వారా అదనపు విలువ జోడింపు మరియు సమాచారాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి ఉపయోగించారు.

**పట్టిక 2.1 : సహకార సంఘాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థల మధ్య ముఖ్యభేదాలు**

| లక్షణాలు | సహకార సంఘం | ఉత్పత్తి కంపెనీ |
|---|---|---|
| నమోదు | సహకార చట్టం | కంపెనీల చట్టం |
| సభ్యత్వం | వ్యక్తిగత లేక సహకార సంఘం | ఉత్పత్తిదారు సభ్యులు మరియు వారి ఏజెన్సీలు |
| బోర్డులో నిపుణులు | సంకూర్చబడలేదు | ఎన్నుకున్నవారు |
| పని చేయు ప్రాంతం | పరిమితం | భారతదేశంఅంతా |
| ఇతర సంస్థలతో సంబంధాలు | లావాదేవీలకు సంబంధించి | భాగస్వామ్యాలు, పొత్తులకు సంబంధించి |
| షేర్స్ | వాణిజ్యానికి అనువైనవి కావు | సభ్యుల మధ్య వాణిజ్యానికి సంబంధించినవి మాత్రమే |
| సభ్యులు తీసుకునే | షేర్ల సంఖ్యతో సంబంధం లేదు | షేర్ల సంఖ్య మరియు బట్వాడా హక్కుల ఆధారంగా |
| ఓటింగ్ హక్కు | ఒక సభ్యునికి ఒక ఓటు మాత్రమే కానీ ప్రభుత్వానికి వీటో హక్కుఉన్నది. | ఒక సభ్యునికి ఒక ఓటు మాత్రమే |
| నిలువలు | లాభాలను ఆశిస్తే నిలువ చేయవచ్చు | నిలువలు తప్పనిసరి |
| లాభాల్లో భాగం | మూలధనం ఆధారంగా | ప్రాపకం ఆధారంగా కానీ నిలువలు తప్పనిసరి |
| ప్రభుత్త విధి | ముఖ్యమైనది | తక్కువ |
| బహిర్గతపరిచే మరియు ఆడిట్ అవసరాలు | వార్షిక నివేదికలు | కంపెనీల చట్టం ప్రకారం చాలా కఠినమైనవి |
| పరిపాలనా నియంత్రణ | అధికము | లేదు |
| ఋణాలు తీసుకునే శక్తి | పరిమితం | అనేకం |
| వివాదాల పరిష్కారం | సహకార వ్యవస్థ ద్వారా | మధ్యవర్తిత్వం ద్వారా |

**మూలం: కుమార్ (2007), మండల్ (2009) మరియు ఎన్.ఎ.బి.సి.ఓ.ఎన్.ఎస్(2011), సింగ్ మరియు సింగ్(2013)**

ట్రెబ్బిన్ మరియు (2012), సింగ్ మరియు సింగ్ (2013) మరియు ట్రెబ్బిన్ (2014) అనే వారు భారతదేశంలో ఉత్పత్తితదారుల సంస్థల ఏర్పాటులో ఉన్న సామాజిక, ఆర్థిక నేపథ్యాలు మరియు నిర్దిష్ట ప్రతీకూలతలను అంచనావేశారు. అవి

- రైతు ఉత్పత్తిదారుల సంస్థల యొక్క నియమావళిలో సాంప్రదాయ సహకార సంస్థ మరియు నిర్దిష్టమైన మార్కెట్ కలిగిన ప్రైవేటు సంస్థల మేలుకలయికగా రూపొందించబడ్డాయి.
- ఇది ఒక ప్రజాస్వామ్యబద్ధంగా నడపబడుతున్న సంస్థ మరియు సభ్యులచే నడపబడుతున్న సంస్థ. దీనిలో ఇతర వ్యాపార సంస్థల మాదిరిగా స్వేచ్ఛాయుత నియంత్రణా వ్యవస్థ కలిగి, దానితో పాటు సహకార సంస్థ లక్షణాలు కలిగి ఉంది.
- ఇది వ్యాపార విపణిలో ఉంటూ, ఒక వ్యాపార సంస్థ సంస్కృతి కలిగి, దానితో పాటుగా తక్కువ లావాదేవీల వ్యయం మరియు ఎక్కువ బేరమాడే శక్తి కలిగి ఉంటుంది.
- రిటైల్ రంగంలో వచ్చిన పరిణామాల కారణంగా రైతు ఉృత్తిదారుల సంస్థ సరఫరా గొలుసులో ఎక్కువ మంది స్వతంత్రమధ్యవర్తులకు (టోకు వ్యాపారులు, దళారులు, కమీషన్ దారులకు) ఒక ప్రత్యామ్నాయంగా మారింది.

అయితే సింగ్ మరియు సింగ్ (2013) లో భారతదేశంలోని మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ మరియు గుజరాత్‌కు చెందిన 24 ఉత్పత్తిదారుల కంపెనీలను పరిశీలించి ఈ క్రింది విషయాలను కనుగొన్నారు.

- చాలా వరకు ఈ కంపెనీలు ప్రభుత్వ పథకాల క్రింద ఏర్పాటు చేయబడి, వాటి ప్రచార ఖర్చులను ఒక ప్రభుత్వేతర సంస్థ నిర్వహించింది.
- భారతదేశంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థల వ్యాప్తి ఎక్కువగా పశ్చిమ మరియు దక్షణ భాగంలో ఎక్కువ, కానీ ఎక్కువ ఉత్పత్తిదారుల సంస్థలు మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్ర లో ఉన్నాయి.
- మధ్యప్రదేశ్ లో ఎక్కువ ఉత్పత్తి కంపెనీలు జిల్లా పేదరిక ఇనిషియేటివ్ (డి.పి.ఐ.పి) క్రింద స్థాపించబడ్డాయి. ఇవి ఎక్కువగా విత్తన వ్యాపారంలో ఉన్నాయి. దీనిలో తక్కువ మంది సభ్యులే కాక ఎక్కువ వ్యాపారం కలిగినవి. వీటి యొక్క దృష్టి సభ్యుల అభివృద్ధిపై కాకుండా వ్యాపార భాగస్వామ్యంపై ఉండటం వలన చాలా సంస్థలు నష్టాలలోకి వెళ్లిపోయాయి.
- గుజరాత్‌లోని ఉత్పత్తి కంపెనీలు మిశ్రమ ప్రవృత్తి కలిగి ఉన్నాయి. వాటిలో అధిక విలువ కలిగిన ఉత్పత్తులను వ్యాపారం చేస్తున్న కంపెనీలు బాగుండగా, వ్యవసాయ ఆధారిత మార్కెట్ పై దృష్టి సారించిన సంస్థలు బాగాలేవు.
- రాజస్థాన్‌లో ఎస్.ఎఫ్.ఎ.సి ఆధ్వర్యంలో చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయగా, వాటిలో చాలా వాటికి సరైన వ్యాపార నమూనా లేదు. చాలా సంస్థలు ప్రభుత్వం ఇచ్చే నిధులపైన ఆధారపడ్డాయి. నిధులను ఆపివేసిన తరువాత చాలా సంస్థలు మూతపడ్డాయి.
- ఆశ్చర్యకరంగా మహారాష్ట్రలో చేసిన పరిశోధనలో నిజమైన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు అధిక విలువ కలిగిన ఉత్పత్తులను నిర్వహిస్తూ కార్పోరేట్ రిటైల్ వ్యాపారులతో బలమైన సంబంధాలు ఉన్నప్పటికీ నష్టాలను చవిచూశాయి.

ట్రెబ్బిన్ (2014) లో దేశంలోని వివిధ భాగాలకు చెందిన రైతు ఉత్పత్తి సంస్థల యొక్క వర్గీకరణను తయారు చేశారు. ఈ వర్గీకరణ 1) రైతు ఉత్పత్తి సంస్థ ప్రమోటర్ ఆధారంగా 2) వారు చేసే వ్యాపారం అంతర్గతమైనదా లేక బహిర్గతమైనదా అనే దాన్ని బట్టి నాలుగు విభాగాలుగా విభజించారు. ట్రెబ్బిన్ ప్రకారం భారతదేశంలో ఉన్న చాలా వరకు ఉత్పత్తిదారుల సంస్థలు ఎ మరియు బి విభాగాలకు చెందినవి.




**పట్టిక 2.1 : భారతదేశంలో ఉత్పత్తిదారుల సంస్థల వర్గీకరణ విధానం(మూలం: ట్రెబ్బిన్, 2014)**

పాల విభాగంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంస్థలు (డి.సి.ఎస్) భారతదేశంలో కీలకమైన భూమిక పోషించాయి. పాల సహకార కేంద్రాలు మొత్తం 1.6 లక్షల గ్రామాలలో 154 లక్షల సభ్యులను కలిగి ఉన్నాయి. 2014-15 నాటికి పాల అమ్మకంరోజుకు 29.4 లక్షల లీటర్లకు చేరింది(ఎన్.డి.డి.బి,2014). పాల ఉత్పత్తిదారుల సహకార సంస్థలు సరిగా లేని లేక తక్కువ సేకరణ ఉన్న ప్రాంతాలలో ఎన్.డి.డి.బి పాలఉత్పత్తి కంపెనీలను పెట్టడానికి తగు సదుపాయాలు కల్పిస్తుంది. రాజస్థాన్ లోని "ప్యాస్" మరియు గుజరాత్‌లోని "మాహి" అనే రెండు పాల ఉత్పత్తి కంపెనీలు ఎన్.డి.డి.బి వారి సహకారంతో ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి వారి కంపెనీ పేరు పై పాలు, పాల ఉత్పత్తులను విక్రయిస్తాయి.

## 2.3 రైతు ఉత్పత్తిదారుల సంస్థల విజయం మరియు వైఫల్యంనకు కారణాలు :

భారతదేశంలో సహకార సంస్థ అనేదాన్ని తక్కువగా ఉన్న వనరులను సమీకరించి రైతుల యొక్క ఋణ, సరఫరాలు, మార్కెటింగ్ సంబంధిత సమస్యలను తీర్చే ఒక ఆకర్షణీయమైన సంస్థగా చెప్పవచ్చు. నిజానికి అభివృద్ధి చెందుతున్న దేశాలలో చాలా వరకు సహకార సంస్థలు విజయానికి బదులు అపజయాలను నమోదు చేశాయి (ఇబ్రహీం, 2000). నిజానికి భారతదేశంలో పాల మరియు పంచదార సహకార సంఘాలు తప్ప మిగిలిన అన్నీ కూడా అపజయాలను చవి చూసాయి (భవిస్కార్ మరియు అట్టవుడ్,1991). వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని మహిళా సహకార సంఘాలు, గుజరాత్‌లోని గంభీర అనే సంస్థ మరియు దక్షిణ ఆసియాలోని కొన్ని దేశాలకు చెందిన సహకార సంస్థలు విజయం సాధించాయి. (కుమార్, 1990 మరియు అగర్వాల్, 2010). సహకార సంస్థలు లేక ఇతర సంఘాల ద్వారా సాగించే సామూహిక చర్యల ద్వారా చిన్నరైతులు తమ ఉత్పత్తులను సరసమైన ధరలకు అమ్మడం లేక కొనడమే కాక నూతన నమూనాలను స్వీకరించడం మరియు పోటీతత్వం పెరగడం వంటి లక్షణాలు పెంపొందుతాయి. (ఫరీనా, 2002). భారతదేశంలో సామూహిక చర్యలకు ప్రత్యామ్నాయంగా సొసైటీలు,

ట్రస్ట్‌లు, సహకార సంఘాలు, పరస్పర సహకార సంఘాలు (ఎమ్.ఎ.పి.ఎస్), ప్రైవేట్ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థలు మరియు ఉత్పత్తిదారుల కంపెనీలను చెప్పవచ్చు. ఈ సంస్థలు అన్నీ ట్రస్ట్ చట్టంలోని మ్యూచ్‌వల్ బెనిఫిట్ ట్రస్ట్ (ఎం.బి.టి) కింద ఉండవచ్చు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థల విజయం అనేది వ్యక్తిగతమైనది. వీటి విజయానికి సూచించబడిన నమూనా గానీ, కారణాలు గానీ లేవు. కాని వీటి విజయం "సంస్థాగత అమరిక" పై ఆధారపడి ఉంటుంది. వీటి విజయం రైతు యొక్క జోడింపు సామర్థ్యం, నైపుణ్యాలఅభివృద్ధి, ఉత్పత్తి అభివృద్ధి, వ్యాపార అభివృద్ధి, మూలధనం అభివృద్ధి పై ఆధారపడి ఉంటుంది. సంఘ ఆధారిత సంస్థల యొక్కఆర్థిక మరియు సామాజిక శక్తి పలు మార్గాలపై ఆధారపడి ఉంటుంది.

- పొదుపులలో పరివర్తన (ఉత్పత్తి, పంపిణీ, ఆవిష్కరణలు, ఫైనాన్స్)
- లావాదేవీల వ్యయాలలో పొదుపు (అగ్రిగేషన్ మరియు రవాణా)
- మూలధనం మరియు బాహ్య సేవలకు అందుబాటు (మౌళిక సదుపాయాలు, ఆర్థిక, వ్యాపార అభివృద్ధి మరియు సాంకేతికత)
- పరస్పర విశ్వాసం/మనది అనే భావన/ఏకాభిప్రాయం
- సామాజిక అభివృద్ధి మరియు నైపుణ్యం పెంపు.

ఎన్.ఎ.బి.సి.ఓ.ఎన్.ఎస్ (2011) ప్రకారం ఉత్పత్తి కంపెనీలలోని నిపుణులు తక్కువ నైపుణ్యం కలిగి ఉండటం, బోర్డ్ అధికారుల ద్వారా సరైన దిశా నిర్దేశం మరియు ముందు చూపు లేకపోవడం, తక్కువ వాటా మూలంగా తక్కువ ఈక్విటీ వంటి (అన్ని ఉత్పత్తిదారుల సంఘాలలోనూ మూలధన వాటా 1 నుండి 5 లక్షల వరకు), బయట నుండి మూలధనం లేక ఋణం సమీకరించ లేకపోవడం, తక్కువ మార్కెటింగ్ మరియు విలువ జోడింపు నైపుణ్యం, సరైన వ్యాపార ప్రణాళిక లేకపోవడం వంటివి ఉత్పత్తి సంస్థలు అపజయం పొందటానికి కారణాలుగా ఎత్తిచూపింది.

పూలే మరియు ఫ్రెస్ (2010) అనే వారు కనుగొన్న దాని ప్రకారం సామూహిక సంస్థల అపజయానికి, నిర్వాహక ఆర్థిక వ్యవస్థల దోపిడీకి, విఫణి ప్రవేశ అడ్డంకులను అధిగమించి లావాదేవీల వ్యయాలను తగ్గించడానికి, సరఫరాను పెంపొందించే గొలుసు సంబంధాల కోసం సిద్ధాంతపరమైన వివరణలు ఉన్నాయి. ఈ పరిణితి మార్గము దూరమైనది. దీనికి ప్రణాళికాబద్ధమైన వ్యాపారసేవలు అవసరము. దీనికి వ్యక్తిగత విజయాలను అధికం చేసే శక్తి గాని "అన్నిటికీ ఒకే పరిణామం" అన్న సిద్ధాంతం సరిపోదు.

కోర్టన్ (1980) లో సూచించిన దాని ప్రకారం అభ్యాస ప్రక్రియ మూడు దశలు కలిగి ఉంది. దానిలో మొదటగా సంస్థలు సమర్థవంతమైనవిగా తెలుసుకోవడానికి (నైపుణ్యాలు మరియు విజ్ఞానం అభివృద్ధి), అప్పుడు సమర్థవంతమైన (సేవలు మరియు ఉత్పత్తులకు సంబంధించిన ఇన్పుట్లను తగ్గించుట) మరియు చివరిగా విస్తరించేందుకు (పరిణితి వృద్ధి). దీనిని ఆయన "అభ్యాస ప్రకియ విధానం" గా పిలిచారు. విస్తరణకు సంబంధించి ఒక సంస్థ యొక్క సరైన పరిణామం అనేది ప్రజలు, ఉత్పత్తులు సేవలు మరియు పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. దీనితో పాటూ ప్రయోజనాలు మరియు అప్రయోజనాల స్థాయిని పరిగణలోకి తీసుకోవాలి. చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు విలువ ఆధారిత గొలుసులను ప్రభావితం చేయడం అనేది అంతు చిక్కని లక్ష్యంగా ఉంది. బెచెక్, 2010 లో కనుగొన్న దాని ప్రకారం మొజాంబిక్ లో 80% రైతులు చిన్న రైతులు, 2005 నాటికి వారిలో 7.5% మాత్రమే ఏదొక రైతు సంస్థలలో సభ్యులుగా ఉన్నారు. వీరి ప్రకారం చిన్న రైతులు రైతు సంస్థలలో సభ్యులుగా చేరడం వల్ల వారి లాభాలు 50% పెరుగుతాయి. అయితే ఎన్.ఎ.ఎస్.ఎఫ్.ఎ.ఎమ్., ఘనా వారి విజయానికి కారణం. వారి సభ్యుల వాణిజ్య సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, సభ్యుల ఉత్పాదకత పెంచే కార్యక్రమాలను చేపట్టడం, గట్టి సంస్థాగత నిర్మాణం, వారి వ్యాపార వాణిజ్యాన్ని, శిక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాలను వేరు చేయడం, వారి దాత అయిన యు.ఎస్.ఎ.ఐ.డి నుండి సుస్థిరమైన మద్దతు. (ఫ్రాస్, 2008).

మలావిన్ లోని 10 చిన్న రైతు సంఘాలను విశ్లేషించి కచులే మొదలైనవారు, 2005 లో సంస్థ వివిధ స్థాయిల్లో వివిధ సమస్యలు ఉంటాయని కనుగొన్నారు.

| పట్టిక 2.2 : వివిధ స్థాయిలో రైతు సంఘాల సమస్యలు | |
|---|---|
| స్థాయి | సమస్య |
| స్థాయి 1: అంతర్గత మేనేజ్‌మెంట్ వాతావరణం | ● కింది స్థాయిలో సంస్థ నిర్వహణ మరియు ఆర్థిక వనరులు |
| | ● కింది స్థాయి సిబ్బందిలో తక్కువ స్థాయి నైపుణ్యాలు ఉండటం |
| స్థాయి 2: సభ్యుల వాతావరణం | ● సరైన ప్రజాస్వామ్యం మరియు నిర్వహణ లేకపోవడం |
| | ● సభ్యులలో సరైన కట్టుబాటు లేకపోవడం |
| | ● ఉత్పత్తుల్లో నాణ్యత తక్కువగా ఉండటం |
| | ● ఆస్తులు మరియు మౌళిక వసతులు సరిగా లేకపోవడం |
| స్థాయి 3: దగ్గరి మార్కెట్ వాతావరణం | ● సరైన రవాణా మరియు కమ్యూనికేషన్ వ్యవస్థలు లేకపోవటం |
| | ● మద్ధతు సంస్థలో నైపుణ్యం లేకపోవడం |
| స్థాయి 4: చుట్టూ ఉన్న స్థూల వాతావరణం | ● ఉత్పత్తులకు తక్కువ మార్కెట్ రేటు పలకడం, అధిక మూలధనం |
| | ● రాజకీయ మరియు న్యాయ వాతావరణంలో అనిశ్చితి |

**మూలం: కచులే, పూలే మరియు డోర్‌వార్డ్ (2013)**

సింగ్ మరియు సింగ్ (2013), ఇషం మరియు ఉషామి (2007) చేసిన అధ్యయనం ఉదహరించుచు శ్రీలంకలో వివిధ పంటల వ్యవసాయ వ్యాపారీకరణ వేగవంతం అవుటకు ఏర్పాటు చేసిన చిన్న రైతు కంపెనీలు వాటి ఏర్పాటు యొక్క ఉద్ధేశాలను సాధించడంలో విఫలమవుటకు వివిధ కారణాలను చూపించారు. అవి (1) రైతు కంపెనీలు రాజకీయాలతో నిండటం (2) సిబ్బంది నియామకాలు (3) నిపుణుల సలహాలు తీసుకోని కారణంగా అసమర్ధ బోర్డు సభ్యులు సరైన ప్రణాళికలు చేయ లేకపోవడం మరియు నిర్వహణ సరిగా లేకపోవడం (4) పర్యవేక్షణకు మరియు పరీక్షించుటకు సరైన యంత్రాంగం లేకపోవడం (5) రైతు కంపెనీ యాజమాన్యమునకు మరియు రైతులకు మధ్య అపనమ్మకం (6) రైతు కంపెనీ అంటే కేవలం సేవా కేంద్రమని రైతులు తలంచుట (7) రైతు సంస్థ మరియు వాటాదారుల మధ్య అవగాహన అంతరం, మరియు (8) మూలధనం యాజమాన్యం హక్కులపైమీద పరిమితులు మొదలైనవి.

ఘనాలో గ్రామీణ కమ్యూనిటీ ఆధారిత వ్యాపారములను (ఆర్.సి.ఇ) నడిపించుటలో దాతలు ఎన్.జి.ఓలు వంటి బాహ్య శక్తుల ప్రమేయం అధికముగా ఉంటుందని డోనోవన్ మొదలైనవారు (2008) వాదిస్తున్నారు. అయితే, బాహ్య శక్తుల ప్రమేయముతో నడిచే సంస్థలు సాధారణంగా వైఫల్యాలు నమోదవుతున్నాయి. అదే సమయంలో, అంతర్గత వ్యక్తుల ప్రమేయముతో నడిచే సంస్థలు నిధుల లేమి మరియు సరిపోని సామర్థ్యంతో బాధపడుతున్నాయి. అందువలన, దీర్ఘకాలంలో ఈ భాగస్వాములు విజయవంతమవుటకు బయటి వారిపై ఆధారపడటం పరిపాలన మరియు యాజమాన్యం వంటి అంశాలపై శ్రద్ధ పెట్టాలి.

ఇథియోపియాలోని ఒరోమియా కాఫీ రైతులు సహకార యూనియన్ (ఓ.సి.ఎఫ్.సి.యు) యొక్క విజయాన్ని గురించి పూలే మరియు ఫరీస్ (2010) తెలుపుతూ అనేక నిర్మాణాత్మక మరియు సంస్థాగత పరివర్తనలు చేపట్టడము వలన ఆ సంస్థ విజయం సాధించినదని వివరించారు. అంతేకాకుండా అనుభవం మరియు అంకితభావంగల నాయకత్వం కలిగి ఉండటం, రైతులు ప్రభుత్వఅధికారుల నందరి చర్చలలో భాగస్వామ్యులుగా చేయడం కూడా యూనియన్ యొక్క విజయానికి సహాయపడింది.

గుజరాత్‌లో మొదటి ఎఫ్.పి.ఓ అయిన అవిరాట్ ఆగ్రో వ్యాపారం ఉత్పత్తి కంపెనీ లిమిటెడ్ పై నళిని మొదలైనవారు (2015) కేస్ స్టడీ నిర్వహించారు. నీటి పరివాహక ప్రాంత అభివృద్ధి కొరకు ఈ కంపెనీ ఏర్పాటు చేసిన ఎన్.జి.ఓ 1980 నుండి పనిచేసినప్పటికీ, పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, పరీవాహక ప్రాంతములోని 16 గ్రామాలకు చెందిన 1600 రైతులతో

2005 సంవత్సరంలో పరివాహక ప్రాంత అభివృద్ధి సమూహాలను ఉత్పత్తిదారుల కంపెనీ చట్టంక్రింద నమోదుచేయబడమైనది. తక్కువ ధరలకే ఉత్పత్తి కారకాలను సరఫరా చేయగలగడం, రైతు ఉత్పత్తులను సమీకరించి అధిక ప్రతిఫలాన్నిలేదా అధిక ధరను వాటికి పొందడం, మరియు వినూత్న పద్ధతుల ద్వారా శిక్షణ మరియు సమాచారం అందుబాటులోకి తేవడంవంటి చర్యల ద్వారా సభ్యులకు వారి అదాయాలను పెంపొందించడం వంటి ముఖ్యమైన ప్రయోజనాలు ఒనగుదారు. అయితే రైతులను సంఘటితపరుచుట వలన వచ్చే లాభమైన మూలధనమును ఎక్కువగా పెంపొందించలేకపోవడం వంటివి ప్రధాన సవాలుగా ఉన్నాయి. అవిరంట్ యొక్క ఉదాహరణ ఎఫ్.పి.ఓలో రైతులను సంఘటితపరుచుట వలన అధిక లాభమును పొందుటకు అవసరమైన మూలధనాన్ని పెంపొందించు కొనుటకు ఒక వ్యాపార నమూనాను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను సూచిస్తుంది. పరీవాహక అభివృద్ధి కమిటీలు వంటి ఉనికిలో ఉన్న చిన్న కింద స్థాయి వ్యవసాయ సంస్థలను సంఘటిత పరచి ఉత్పత్తి సంస్థలుగా ఏర్పరచడం వంటి చర్య ప్రయోజనాత్మకం కావచ్చు అని అరవింట్ యొక్క పాక్షిక విజయం సూచిస్తుంది.

చిన్న ఆధారంతో ఉన్న సముదాయాలను పెద్ద ఆర్థిక శక్తులు తీర్చిదిద్దుటకు ఇప్పటికే చిన్న సమూహాల నుండి సంస్థల మార్గాలనుఅవలంబించవచ్చు (బెబ్బింగ్‌టన్, మార్కిలోవ మొదలైనవారు, 1996, అగర్వాల్ 2010, షలార్, 2012). ఎఫ్.పి.ఓ.ల విజయానికి సభ్యుల శిక్షణ అవసరతల అంచనా మరియు అవసరమైన సమాచారం వ్యాప్తి ప్రధాన భూమిక వహిస్తాయి. నిరంతర క్షేత్ర సందరర్శనలు మరియు సమావేశములు నిర్వహించుట, నిరంతరం సమాచారం అందుబాటులో ఉంచుట ద్వారా సభ్యులందరి భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకునే పద్ధతిని వ్యవస్థీకృతం చేస్తాయి.

అత్యంత ఉదారవాద పరస్పరం ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీల చట్టం ద్వారా లేదా బహుళ విధ సహకార సొసైటీ చట్టం లేదాకంపెనీల చట్టం 1956లోని ఉత్పత్తిదారుల కంపెనీ నింబధనలు గత 10 సంప్సతరములలో అముల్ లేద బర్దిలి చక్కర సహకార సంఘము పరిమణములని నాణ్యమైన రైతు ఉత్పత్తిదారుల సంఘమును ఏర్పాటు చేయుటలో విఫలమైనాయని షా (2016) నమ్ముచున్నారు. క్రొత్త చట్టం క్రింద ఏర్పాటు చేయబడ్డ రైతు ఉత్పత్పిదారుల సంఘములకు విలువ ఆధారిత ఉత్పత్తులను అందించే నిర్వహణ వ్యవస్థ లేదని ఆయన వాదించారు. అందరు వ్యాపారులు చేసినట్టే కొంత ఎక్కువ మోతాదులో పారదర్శకత మరియు నైపుణ్యముతో వ్యాపారము చేయుటకు ఇవి ప్రారంభించబడ్డాయి. ఇవన్నీ కూడా ప్రాథమికముగా ప్రభుత్వ లేదా ఇతర ఎన్.జి.ఓల ప్రోద్భలములతో వారు అందించే సాయముతో ఏర్పాటు చేయబడ్డాయి. రైతు ఉత్పత్తిదారుల సంఘములు జయప్రదము గావటానికి షా కనీసం నాలుగు మెట్టులను సూచించారు. మొదటగా ఒక సమర్ధవంతమైన విజయవంతమైన సంస్థ ద్వారా రైతులకు వచ్చే గణనీయమైన లాభములను చూపిస్తూ ఒక బలమైన ప్రణాళిక/ఊహ/చిత్రమును సృజించి దానిని రైతులకు కనపరుచుట, రెండవదిగా ఊహను/ప్రణాళికను వాస్తవికతలో అమలుపరుచుటకు సభ్యులతో సంస్థ నిర్మాణం, మూడవదిగా, సంస్థ నెలకొల్పిన తొలి విజయం ఉపయోగించుకుని నియమాలు నిబంధనలను/ఏర్పరచి సభ్యుల మధ్య సమన్వయ బలోపేతం చేయుట, ప్రభావ పరిపాలన మరయు నిర్వహణ సామర్థ్యము కనపరుచుట మరియు చివరకు సంస్థ విస్తరణ ద్వారా లభించు బలమును, పెంపుదలకు సభ్యుల, ప్రాపకానికి మరియు విషయ పరిజ్ఞానము పెంపుదలకు ఉపయోగించాలి.

## 2.4 జాతీయ విధానం సమీక్ష మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రక్రియలో మార్గదర్శకాలు :

వై.కె. అలఘ్ కమిటీ, సూచనల ప్రకారం 2002 భారత ప్రభుత్వం పరిశ్రమల చట్టం, 1956ని సవరించి పార్ట్ '9ఏ' చేర్చి ఉత్పత్తిదారు సంఘాలు కూడా పరిశ్రమ మాదిరి పనిచేసే అవకాశాన్ని కల్పించారు. 2011-12 వ్యవసాయ శాఖవారు రాష్ట్రాల సహకారంతో రైతు ఉత్పత్తిదరారుల సంస్థల ప్రోత్సాహానికి చిన్న రైతుల వ్యవసాయాభివృద్ధి సంఘం(ఎస్.ఎఫ్.ఎ.సి) ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. 2014 'రైతు ఉత్పత్తిదారు సంఘాల' సంవత్సరంగా నిర్ణయించి రాష్ట్రాలలో విధివిధానాలు పంపి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు పెద్దఎత్తున ఏర్పాటుకు నిర్ణయించడం జరిగింది. ఈ విధంగా అన్ని రాష్ట్రాలలో ఒక విధమైన విధివిధానాలు ఉండునట్లు చూసారు.

ఎస్.ఎఫ్.ఎ.సి ప్రకారం ప్రస్తుతం ఇండియాలో 783 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఉన్నాయి కాని చాలా వరకు రిజిస్టర్ కాబడలేదు. అత్యధికంగా మధ్యప్రదేశ్ 153, తరువాత ఉత్తరప్రదేశ్‌లో 103 రైతు ఉత్పత్తిదారు సంస్థలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 5 సంస్థలు మాత్రమే ఉన్నాయి.

నాబార్డ్ కూడా "ఉత్పత్తిదారుల సంస్థ అభివృద్ధి నిధి" ని ఏర్పరచి దేశ వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉత్పత్తిదారుల సంఘాలను అనగా ఉత్పత్తి కంపెనీ, ఉత్పత్తి సహకార సంస్థ, నమోదిత రైతుల సమాఖ్యలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మొదలైనవి సహాయం పొందడానికి అర్హులు. ఉత్పత్తి అవసరాలకు, సామర్థ్య పెంపుకు మరియు మార్కెట్ అనుసంధానానికి నాబార్డ్ ఆర్థిక సహకారాన్నిస్తూ కాలపరిమితి ఉన్న రుణాలను అందిస్తుంది.

## 2.5 ఆంధ్రప్రదేశ్‌లో రైతుఉత్పత్తిదారుల సంస్థల ప్రస్తుత వ్యూహ విధానం సమీక్ష:

రాష్ట్రంలో క్షీణిస్తున్న వ్యవసాయ లాభదాయకతను, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో పెరుగుతున్న నష్టాల ప్రభావ ముతో రాష్ట్ర రైతుల దుస్థితి పరిగణలోకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (జి.ఓ.ఎ.పి) సరియైన వాతవరణమును నెలకొల్పుట ద్వారా వ్యవసాయం, చేపలసాగు, ఉద్యాన, పాడి, మరియు పశుపోషణ రంగాలను బలోపేతం చేయడం యొక్క ఆవశ్యకతను గుర్తించారు. పెట్టవలసిన అవసరం రాష్ట్రంలో తగిన పర్యావరణ వ్యవస్థ సృషించడానికి చివరగా అనేక సార్లు వివిధ భాగస్వామ్యులతో చర్చలతర్వాత, ఇక్రిసాట్ (ఐ.సి.ఆర్.ఐ.ఎస్.ఎ.టి) సహాయంతో ప్రభుత్వం రాష్ట్రములో ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయుటలో తోడ్పడుటకు 'రైతు కోసం: ఆంధ్రప్రదేశ్ రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రోత్సాహక విధానమును-2016 నిర్వహణ మార్గదర్శకాలు' (జి.ఓ.ఎ.పి, 2016) వ్యూహం పత్రంను అభివృద్ధి చేయడం జరిగినది.

ఈ నిర్వహణా మార్గదర్శకాలలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఏర్పాటు చేయుటకు మరియు నిర్వహించుటకు అవసరమైన అన్ని వివరములను పొందుబరచడమైనది. ఈ మార్గదర్శకాలు 14 అధ్యాయాలు కలిగి మూల సూత్రాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల సుస్థిరతకు సూత్రాలు, సంస్థాగత ఏర్పాట్లు, ప్రభుత్వ శాఖలు పాత్ర, ఎఫ్.పి.ఓలను ఏర్పరచు ఎన్.జి.ఓల పాత్ర, ప్రాజెక్ట్ మద్ధతు యూనిట్, ఇప్పటికే ఉన్న ఉత్పత్తి సంస్థలతో సమన్వితపరచడం, బడ్జెట్ మరియు ఆర్థిక అంశాలు మరియు ఉండవలసిన వివిధ వ్యవస్థలను తెలియచేస్తుంది. ఈ విధి విధానముల ద్వారా ప్రభుత్వం దాదాపు 10 లక్షలమంది రైతులను 1000 ఎఫ్.పి.ఓ ద్వారా ప్రాథమిక రంగంలో రాష్ట్రంలో అంతటా సంఘటితము చేయాలన్న లక్ష్యమును పెట్టుకున్నది. (వివరాలకు అనుబంధంలో 2లో ఇవ్వబడింది)

- ఈ సూచనలు రైతు ఉత్పత్తిదారుల సూత్రాలు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఇంతక ముందు పరస్పర సహకార సంఘ చట్టం క్రిందకాని/కంపెనీల చట్టం క్రిందగాని/ ఏ రాష్ట్ర మరియు జాతీయ స్థాయి సహకార సంఘ చట్టాల క్రింద ఏర్పడిన అన్నిటికి వస్తాయి.
- రైతు ఉత్పత్తిదారుల సంస్థలో 500-1000 సభ్యులుంటారు. (కొన్ని షెడ్యులు తెగల ప్రాంతాలలో మినహాయించి)
- రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటున ప్రధాన పురోగామి లక్షణాలలో మంచి వ్యాపార ధృక్పధం, మార్కెట్ అవకాశాలు ముఖ్యమైనవి.
- రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో ప్రతి కుంటుంబానికి ఒక ఓటు మాత్రమే ఉంటుంది.
- సలహా మండలిలో నిపుణులు సభ్యులుగా ఉంటారు.
- రాష్ట్ర స్థాయిలోని వివిధ శాఖలు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటున సహకారం అందిస్తాయి.
- రాష్ట్ర స్థాయిలో పథక సహకార యూనిట్ ఇక్రిసాట్ సారథ్యంలోని శాఖల బృంద సహయంతో ఈ సంఘాల అభివృద్ధి ప్రణాళికలు రచిస్తుంది.
- ప్రతి మూడు నెలలకొకసారి పర్యవేక్షణ ఉంటుంది.
- జిల్లా స్థాయిలో పథక సహకార యూనిట్ ఏకగవాక్ష విధానంలో సహకారం అందిస్తుంది.
- రాష్ట్ర మరియు జిల్లా స్థాయి సహకార యూనిట్‌లు తగిన ఎన్.జి.ఓలను ఎంపిక చేసి రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు సహకారం మరింత ఏర్పాట్లు చేస్తాయి.
- రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు తయారు చేసి అమలుచేస్తాయి.

- పథక సహకార యూనిట్ ఇక్రిసాట్ ఆధ్వర్యం నడుస్తూ వివిధ సాంకేతిక నైపుణ్యత కలిగిన సంఘాల సహకారం తీసుకుంటుంది.
- భారత ప్రభుత్వ విధివిధానాల ప్రకారం రైతు ఉత్పత్తిదారుల సంస్థల సహకారం తీసుకుంటుంది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటుకు చేయబడిన విధాన సూచనలు ప్రతి విషయాన్ని కూలంకషంగా అధ్యయనం చేసి ఇవ్వబడినది.
- ఇలాంటి బృహత్ పథకానికి అన్ని శాఖల సమన్వయం చాలా అవసరం.
- ప్రస్తుత విధాన సూచనలు సంఘం, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణకు అవకాశం కల్పిస్తున్నాయి.
- ఎన్.జి.ఓలో పాత్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో నిర్వహణలు మరియు అభివృద్ధిలో చాలా ప్రముఖమైనది.
- చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయబడి విజయవంతంగా నడపడుచున్న అంతే మొత్తంలో నడవలేని సంస్థలకే ప్రధాన కారణం నిర్వహణ, వనరుల నందించే సంస్థల నైపుణ్యత లోపం.

## 2.6 క్లిష్టమైన పాఠాలు నేర్చుకున్నవి మరియు నేర్చుకోవలసినవి :

ఈ విభాగంలో భారతదేశంలో అందుబాటులో ఉన్న ఎఫ్.పి.ఓలు సమాచారాన్ని సమీక్షించుట ద్వారా తెలిసే ప్రధాన సమస్యల జాబితా విభాగాల వారీగా దృష్టి పెట్టినట్లయితే ఎ) ఎఫ్.పి.ఓలు ఏర్పాటు చేయబడ్డ ఉద్దేశము బి) వివిధ రంగాల్లో మరియు ప్రాంతాలు ఎఫ్.పి.ఓ ఏర్పాటు ప్రక్రియ (అనుబంధం 2.1లో వివరాలు), మరియు సి) ఎఫ్.పి.ఓ.ల యొక్క పనితీరు సూచికలు.

**పట్టిక 2.3 : రైతు ఉత్పత్తిదారుల సంస్థల సాహిత్య సమీక్షలో ఉద్భవించిన సమస్యలు**

| ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేయబడ్డ ఉద్దేశము | ఎఫ్.పి.ఓ. ఏర్పాటు ప్రక్రియ | ఎఫ్.పి.ఓ. ల యొక్క పనితీరు సూచికలు |
|---|---|---|
| • ఉత్పత్తి కారకములను, ఉత్పత్తులను మరియు వివిధ ప్రక్రియలను పెద్ద మొత్తంలో చేపట్టుట ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలను పొందుట<br>• లావాదేవీల ఖర్చులను కనీస స్థాయిలకు తగ్గించుట మరియు లాభముల శాతమును, గ్రామీణ కుటుంబ ఆదాయం పెంచుట<br>• చిన్న రైతులు ఎదుర్కొనే మూలధన మరియు అప్పు అవసరతలను సమర్థ వంతముగా పరిష్కరించుట<br>• చిన్న రైతులు సామూహికంగా ఉత్పత్తి కోత అనంతర విలువ పెంపొందించు మరియు ఉత్పత్తుల అమ్మకంలో ఉన్న నష్టాలు మరియు అనిశ్చితి వంటి సమస్యలను ఎదుర్కొనుటలో సహాయం చేయుట<br>• సమాజానికి నాణ్యమైన ఉత్పత్తుల సరఫరాకు దోహదపడుట | **ఎఫ్.పి.ఓ నిర్మాణానికి ముందు దశ**<br>• ఏకరీతి సమూహముల గుర్తింపు<br>• ఒకే ఆశక్తి ఉన్న రైతు సమూహాలను సంఘటితపరచి ఎఫ్.పి.ఓ కార్యక్రమాలను మరియు వచ్చే ప్రయోజనాలు తెలుపుట<br>**నిర్మాణం దశ**<br>• సభ్యత్వం పెంపొందించుటకు చర్యలు మరియు నిర్వహణ పద్ధతి<br>• ఎఫ్.పి.ఓ గా సమకూర్చుట, నమోదు మరియు వివరముల నమోదు<br>**వ్యాపార ప్రణాళికల అమలు**<br>• ఉత్పత్తి, అదనపు విలువల జోడింపు, మార్కెటింగ్ మొదలైన వాస్తవ కార్యక్రమాలు చేపట్టుట<br>• వ్యాపార కార్యకలాపాలు చేపట్టుటకు (అవసరమైతే), ఉదా ఎరువులు లేదా వ్యవసాయక రసాయనాలు అమ్మకం కోసం చట్టపరమైన అనుమతి తీసుకొనుట | **అభివృద్ధి మరియు ప్రభావం యొక్క మదింపుకు సూచికలను అభివృద్ధి చేయుట**<br>• పెరిగిన ఉపాధి అవకాశాలు<br>• పెరిగిన మెరుగైన ఆదాయ స్థాయిలు<br>• సామాజిక హోదాలో ఉన్నతి<br>• వ్యవసాయ మరియు వ్యవసాయేతర రంగాల అనుసంధానాల ప్రభావాలు<br>• వివిధ సంస్థలలో పారదర్శకత, జవాబుదారీతనము తీసుకు వచ్చుట ద్వారా పెరిగిన పనితీరు<br>• ఆ ప్రాంతములో సామాజిక పెట్టుబడి వచ్చిన అభివృద్ధి<br>• ఆ ప్రాంతంలో విద్య, ఆరోగ్య మరియు పరిపూర్ణ శ్రేయస్సులో వచ్చిన అభివృద్ధి |

**విజయానికి కారణాలు**

- సభ్యులకు తగిన ప్రోత్సాహకం కల్పించటం
- ప్రాధమికంగా విధివిధానాలకు బద్ధులై సంఘటితంగా పనిచేస్తూ నిర్వహణ నైపుణ్యత చూపడం
- సాంఘిక మరియు ఆర్థిక ఉద్దేశాలు ప్రస్ఫుటంగా ఉండాలి.
- ప్రాధమిక దశలో అనుభం కలిగిన బయట సంస్థల సహకారం ముఖ్యం
- పాక్షికంగా లభించే మానవవనరుల సద్వినియోగం ప్రధానం

**బలహీనతలు**

**అంతర్గతంగా**

- చిన్న, పేద రైతులు సంఘాలతో భాగస్వాములుగా చేయకుండా పోయే అవకాశం
- కొన్ని సార్లు మిశ్రమ మరియు అర్థంకాని ఉద్దేశాలు
- మొదటి దశ పెట్టుబడులు లేకపోవడం
- నైపుణ్యత లేని నిర్వహణ

**బహర్గత సమస్యలు**

- మార్కెట్ అంచనాలు (నాణ్యత మొదలైనవి) విషయాలలో ఇబ్బందులు
- మౌళిక సదుపాయాలు లేకపోవడం
- ప్రభుత్వ విధానాలు తగిన సహాయకారిగా లేకపోవడం

ఇంతవరకు చర్చించిన విధంగా రైతులు సంఘటితంగా (రైతు ఉత్పత్తిదారు సంఘాలుగాని/ రైతు ఉత్పత్తిదారు కంపెనీలుగాని) ఉన్నట్లైతే అభివృద్ధి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## అధ్యాయం-3:పద్ధతి

### 3.1 పరిశోధన రూపకల్పన :

ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ) యొక్క పరిధిని అర్థం చేసుకోవడానికి, ముందు అధ్యాయంలో పేర్కొన్న లక్ష్యాలను పరిశోధన డిజైన్‌గా రూపొందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ యొక్క అన్ని డిపార్ట్‌మెంటులతో విస్తృతంగా చర్చలు జరిపి రీసెర్చ్ రూపొందించాము. మొత్తం అధ్యాయంను మూడు దశల ప్రక్రియగా రూపకల్పన చేయడం జరిగినది.

1. ప్రణాళిక డిపార్ట్‌మెంట్ యొక్క మార్గదర్శకత్వంలో, వివిధ గవర్నమెంటు డిపార్ట్‌మెంటులతో టీమ్ అనేక చర్చలు జరిపింది. ప్రాథమిక సెక్టార్ డిపార్ట్‌మెంటులతో జరిగిన చర్చలలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల యొక్క కార్యకలాపాల గురించి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. జాతీయ వ్యవసాయ గ్రామీణ బ్యాంక్ (నాబార్డ్) అధికారులతో కూడా ఎఫ్.పి.ఓ.ల కార్యకలాపాల గురించి చర్చించడం జరిగినది.

2. వివరంగా అధ్యయనం చేయడానికి వివిధ ఎఫ్.పి.ఓ.లు ఏ ఏ విభాగాలకు చెందుతాయో వాటి వివరాలను సేకరించడంజరిగింది. సేకరించిన తరువాత ఎంచుకున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బృందం సందర్శించి క్షుణ్ణంగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో కలిసి క్షేత్ర సందర్శనలు మరియు బృంద చర్చలు కూడా నిర్వహించారు. ఈ విధమైన అధ్యయనంలో రైతులు, రైతుల బృందాలు, వివిధ డిపార్టుమెంటు అధికారులు మరియు జాతీయ గ్రామీణ వ్యవసాయ బ్యాంకు అధికారులు అందరూ పాల్గొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషణ చేయడానికి పరిమాణాత్మక మరియు గుణాత్మక పద్ధతులను ఉపయోగించడం జరిగింది. ఫలితాలను అధ్యయన నివేదికను ఆరు అధ్యాయాలుగా తయారు చేయడం జరిగింది. ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా నివేదిక తయారు చేయటం జరిగింది. ఎఫ్.పి.ఓ.ల పరిధిని అంచనా వేయటానికి పరిమాణాత్మక మరియు గుణాత్మక పద్ధతులను ఉపయోగించడం జరిగింది. పరిమాణాత్మక పద్ధతుల ద్వారా ద్వితీయ సమాచారాన్ని (సెకండరీ డేటా) విశ్లేషించడం జరిగింది. ప్రభుత్వ డిపార్టుమెంట్‌లు మరియు పరిశోధనా సంస్థల నుండి ద్వితీయ సమాచారాన్ని(సెకండరీ డేటా) సేకరించడం జరిగింది. ప్రాథమిక డేటాని తయారు చేసిన ఇంటర్వ్యూ షెడ్యూల్ వివరాలు రైతు ఉత్పత్తిదారుల సంఘం నుండి స్వయంగా సేకరించడం జరిగింది.

### 3.2 పద్ధతులు :

* వివిధ లైన్ డిపార్టుమెంట్స్‌తో జరిపిన పరస్పర చర్చలు సరియైన శాంప్లింగ్ ఫ్రేమ్ వర్క్ ఎంచుకోవడంలో సహాయపడ్డాయి. వస్తువు/ఉత్పత్తి ఆధారంగా శాంప్లింగ్ చేయడం జరిగింది.
* సేకరించిన డేటాను సాధారణ పట్టికల ద్వారా విశ్లేషించడం జరిగింది.
* పంటల విస్తీర్ణం, ఉత్పత్తి, పశువుల జనాభా, నిల్వ చేసే సదుపాయం మరియు రూరల్ మార్కెట్ మొ॥ అంశాలలో సెకండరీ (ద్వితీయ డేటా)ను సేకరించడం జరిగింది. దీని వల్ల ఏ ఏ మండలాల్లో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయచ్చో అంచనా వేశారు.
* ప్రతి జిల్లాలో జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (జి.ఐ.ఎస్) సాధనాలను కూడా ఉపయోగించి అనువైన మండలాలను వివిధ ఉత్పత్తులను ఆ పంట విస్తీర్ణంను కీలక అంశంగా ఎన్నుకొని పంట విస్తీర్ణం అంచనా వేశారు. పంట ఉత్పత్తి ఉన్న విస్తీర్ణంలను ఒక క్లస్టర్‌గా ఏర్పరిచారు. అలా వివిధ పంటల యొక్క క్లస్టర్‌లు ఏర్పడ్డాయి. ఎఫ్.పి.ఓ.లు ఏర్పడడానికి అనువైన ప్రాథమిక మరియు ద్వితీయ వస్తువుల/ఉత్పత్తులను పేర్కొనడం జరిగినది. ఈ విధానం వల్ల 70% వరకు పంటల ఉత్పత్తి ఉన్న క్లస్టర్స్ ప్రతి జిల్లాలో గుర్తింపబడ్డాయి.
* వివిధ సబ్ సెక్టార్‌లలో ఎఫ్.పి.ఓ.లను ప్రత్యేకంగా పేర్కొనడానికి "కేస్ స్టడీ" పద్ధతిని ఉపయోగించడం జరిగినది.
* ఫలితాలను నిపుణులు చర్చించి మరియు విశ్లేషించి సిఫార్సులు చేయడం జరిగినది.
* అధ్యాయం చివరలో అధ్యయనం యొక్క పరిమితులు పేర్కొనడం జరిగింది.

## 3.3 రైతు ఉత్పత్తిదారుల సంస్థల వర్గీకరణ :

ఎఫ్.పి.ఓ.లను శాంప్లింగ్‌కు ముందే వర్గీకరించడం జరిగినది. ప్రాథమిక మరియు ద్వితీయ డేటాలను విశ్లేషించి మరియు అధ్యయనం లక్ష్యాలను కూడా దృష్టిలో పెట్టుకుని శాంప్లింగ్ యూనిట్‌ను నిర్ణయించడం జరిగినది. అందుబాటులోఉన్న సమాచారం ప్రకారం 1000 ఎఫ్.పి.ఓల ఏర్పాటు టార్గెట్ అయితే, 311 ఎఫ్.పి.ఓలు ఏర్పాటు ప్రతిపాదన కంటే తక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా, కొన్ని ఎంచుకున్న ప్రదేశాలలో కొన్ని ఎఫ్.పి.ఓ.ల కార్యకలాపాలు/ఉత్పత్తులు వేరొక ఎఫ్.పి.ఓలతో విలీనం లేదా ఏకీకృతం చేయడం అనే అవకాశం కూడా లైన్ డిపార్ట్‌మెంట్లు పేర్కొనడం జరిగినది. ఎఫ్.పి.ఓ.ల ప్రతిపాదనలో ఉత్పత్తి ఆధారిత విధానంను ఎంచుకున్నాయి. ప్రారంభ దశ నుంచి కూడా డిపార్ట్‌మెంట్‌ల యొక్క సామర్థ్యాన్ని అనుసరించి ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటు మాత్రమే కాకుండా వాటిని కొనసాగించడానికి కావలసిన నిధుల సమీకరణ గురించి కూడా క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పరిశీలించబడాలి. పైన పేర్కొన్న వివిధ అంశాలను పరిగణలోకి తీసుకుని, ప్రతిపాదింపబడిన అధ్యయనం రిజిస్టర్ చేయబడి పనిచేస్తున్న ఎఫ్.పి.ఓ.లను మరియు ప్రతిపాదిత ఎఫ్.పి.ఓ.లను (రిజిస్టర్ కాకుండా పనిచేయడం మొదలుపెట్టిన ఎఫ్.పి.ఓ.లను) కూడా పరిగణలోకి తీసుకోవడం జరిగింది. ఎఫ్.పి.ఓ.ల యొక్క ప్రస్తుత స్థితి, సామర్థ్య అవసరాలు, వాటికి ఎదురయ్యే అవరోధాలు మరియు ముఖ్యంగా ఎఫ్.పి.ఓ.లకు అనుగుణంగా ఉండేలా విధివిధానాలు రూపొందించబడ్డాయి. ఎన్నుకున్న సమగ్ర స్టడీ డిజైన్ పటం 3.1లో విపులీకరించబడినది.

**పటం 3.1 కార్యాచరణ మరియు మూలం ఆధారంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థల వర్గీకరణ**




సెకండరీ డేటాను పరిశీలించినట్లయితే 98 ఎఫ్.పి.ఓలు రిజిస్టర్ అయ్యి పనిచేస్తున్నవి. 98 ఎఫ్.పి.ఓలకు నిధులు 1) ఎస్.ఎఫ్.ఎ.సి 2) జాతీయ గ్రామీణ వ్యవసాయ బ్యాంకు యొక్క ప్రొడ్యూస్ ఫండ్ నుండి విడుదల అయ్యాయి. ప్రతి జిల్లా నుండి విజయవంతంగా నడుస్తున్న లేదా వైఫల్యం చెందిన ఒకటి లేదా రెండు పనిచేస్తున్న ఎఫ్.పి.ఓ.లను 'రాండమ్ శాంప్లింగ్ పద్ధతి' ద్వారా ఎన్నుకోవడం జరిగినది. పటం 3.1లో ఉన్న 'కేస్ స్టడీస్' అనుసరించి ఈ వర్గాన్ని విశ్లేషించడం జరిగినది. ఈ విధానం వల్ల అధ్యయనం చేయబడ్డ ప్రతి ఎఫ్.పి.ఓ. యొక్క విజయం లేదా వైఫల్యం వెనుక ఉన్న కారణాలు సరిగ్గా అంచనా వేయడం జరిగింది. అంతేకాకుండా, వివిధ ఎఫ్.పి.ఓ.ల యొక్క ప్రస్తుత పరిస్థితి మరియు అవి ఆర్థికంగా నిలదొక్కుకోగలవోలేదో కూడా తెలుసుకోవడం జరుగుతుంది. ప్రతిపాదిత ఎఫ్.పి.ఓ.ల విషయంలో ప్రతి సబ్‌సెక్టారుకు గాను 'బేస్‌లైన్ సర్వే' ప్రణాళిక రూపొందించబడినది. 13 జిల్లాలలోను ప్రతి సబ్ సెక్టార్‌కు 'శాప్లింగ్ ఫ్రేమ్ వర్క్' నిర్ణయించడం జరిగినది. అనుబంధం 3.2 లో పేర్కొన్న ఐదు పేజీల సర్వే ఫార్మాట్‌ను ఉపయోగించి అన్ని ఉత్పత్తుల యొక్క విషయ సేకరణ చేయడం జరిగింది. ప్రతిపాదిత 689 ఎఫ్.పి.ఓ.లను అధ్యయనం చేయడం

అనేది ఖర్చుతో కూడుకున్న పని. అందువలన ప్రతిపాదిత ఎఫ్.పి.ఓలను మూడు అంచెల కింద విభజించి సబ్ సెక్టారు యొక్క స్పెషలైజేషన్‌ను ఆధారంగా అధ్యయనం చేయడం జరిగింది. అందుకుగాను, 689 ఎఫ్.పి.ఓల నుండి 10% ఎఫ్.పి.ఓలు ఎన్నుకోబడ్డాయి.

అంచె 1 : వ్యవసాయ రంగం, ఉద్యానరంగం మరియు సెర్ప్ (ఎస్.ఇ.ఆర్.పి) ఉత్పత్తులు (ధాన్యాలు, పండ్లు మరియు కూర గాయలు)

అంచె 2 : పశుపోషణ రంగం (డైరీ, గొర్రెలు, మేకలు, కోళ్ళు మరియు పశుగ్రాసాలు)

అంచె 3 : మత్స్య శాఖ సంబంధిత ఉత్పత్తులు (మంచినీటి ఉత్పత్తులు, ష్రింప్, సముద్ర నీటి ఉత్పత్తులు, సీబాస్ మరియు బురద పీత మొదలైనవి)

### 3.4. శాంప్లింగ్ ఫ్రేమ్ వర్క్ :

ప్రతి అంచెలోను, మొత్తం జనాభాలో కనీసం, 10% ఎన్నుకోవడానికి 'సింపిల్ రాండమ్ పద్ధతిని' అనుసరించడం జరిగినది. అంచె-1 కొరకు జిల్లా-మండలం-పంట మ్యాట్రిక్స్‌ను రూపొందించి ఆ జిల్లాలోని ప్రతిపాదిత ఎఫ్.పి.ఓలను విలీనం చేయడం జరిగినది. నిధులు ఏర్పాటు చేసే సంస్థల ఆధారంగా (ఎన్.ఎఫ్/ఎస్.ఎ.ఎఫ్.సి/ఎన్.ఎఫ్.ఎస్.ఎం/ఉద్యాన రంగం/సెర్ప్) విలీనం చేయడం జరిగింది. డేటా మ్యాట్రిక్స్‌ను ఉపయోగించి, బేస్‌లైన్ సర్వేకు కావలసిన 'సబ్-శ్యాంపిల్'ను వ్యవసాయం, ఉద్యాన రంగం మరియు సెర్ప్ ప్రతిపాదిత ఎఫ్.పి.ఓల కోసం ఎన్నుకోవడం జరిగినది. అనుబంధం 3.3లో డేటా మ్యాట్రిక్ వివరాలను చూడగలరు.

అనుబంధం 3.4 లోని సమాచారం ఉపయోగించి అంచె-1లోని ఉత్పత్తుల యొక్క "రాండమైజ్డ్ శ్యాంప్లింగ్ ఫ్రేమ్‌వర్క్" రూపొందించబడింది. జిల్లా అధికారుల యొక్క లభ్యత మరియు సహకారం ఉన్న ఎఫ్.పి.ఓలను అధ్యయనం కొరకు ఎన్నుకొనే అవకాశం కల్పించబడింది. నిధులను విడుదల చేసే సంస్థల క్రింద ఉన్న ఎఫ్.పి.ఓలలో అన్నింటి నుండి శ్యాంపిల్ ఎన్నుకోబడింది.

అంచె-1 క్రింద మొత్తం 49 ప్రతిపాదిత ఎఫ్.పి.ఓల అధ్యయనం కొరకు ఎన్నుకోబడ్డాయి. సర్వేలోని వివరాలను ఆ ఆ జిల్లాలోని ప్రభుత్వేతర సంస్థలు, జిల్లా వ్యవసాయ అధికారులు, జాతీయ గ్రామీణ వ్యవసాయ బ్యాంకు మెంబర్లు మరియు కార్పోరేట్ సామాజిక బాధ్యత (సి.ఎస్.ఆర్) అధికారులను కలిసి సమాధానాలు పొందడం జరిగింది. మండలంలోని ఒక ప్రదేశంలో పలు రకాల పంటలు ఉన్నట్టు అయితే, వాటిని ఒకటే ఎఫ్.పి.ఓ క్రింద జమ చేసి రిపోర్టులో వివరాలను పొందుపరచడం జరిగింది. టేబుల్ 3.1లో అంచె-1 యొక్క శ్యాంప్లింగ్ ఫ్రేమ్ వర్క్ పేర్కొనబడింది.

**పట్టిక 3.1 : స్ట్రాటా-1 లో ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల కవరేజీ కొరకు శాంప్లింగ్ ఫ్రేమ్**

| జిల్లా పేరు | మండలము | వ్యవసాయ శాఖ | | | | | ఉద్యానవన శాఖ | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | యస్.ఎఫ్.ఎ.సి | | | | | | |
| | | | ఐ.జి.యస్ | వృత్తి | ఎ.యల్.సి | యస్.ఎఫ్.యస్.ఎమ్- చిరుధాన్యాలు | ఉద్యాన పంటలు | యస్.ఇ.ఆర్.పి | మొత్తము |
| అనంతపురము | గార్లదిన్నె | | ** | ** | | చిరుధాన్యాలు | | కంది, వేరుశనగ | 2 |
| | రాప్తాపాడు | వేరుశనగ, కంది, కొర్ర | | | | చిరుధాన్యాలు | | | 2 |
| చిత్తూరు | రామకుప్పం | వరి, వేరుశనగ | | | | చిరుధాన్యాలు | | కూరగాయలు | 3 |
| | శ్రీకాళహస్తి | | | | | | మామిడి | | 1 |
| తూర్పు గోదావరి | ఏలేశ్వరము | వరి, పప్పులు, మొక్కజొన్న, నువ్వు | | | | | జీడిపప్పు, మామిడి, కొబ్బరి, అరటి | | 2 |
| | రంపచోడవరం | వరి, పప్పులు, మొక్కజొన్న, నువ్వు | | | | | | జీడిపప్పు | 2 |
| గుంటూరు | మంగళగిరి | పప్పులు, ప్రత్తి, జొన్న, మొక్కజొన్న | | | | | పసుపు, మిరప | | 2 |
| | ఎడ్లపాడు | పప్పులు, ప్రత్తి, జొన్న, మొక్కజొన్న | | | | | మిరప | | 2 |
| కడప | వేంపల్లి | వరి, పప్పులు, వేరుశనగ | | | | | అరటి | | 2 |
| | మైదుకూరు | వరి, పప్పులు, వేరుశనగ | | | | | | | 1 |
| కృష్ణా | ముసునూరు | వరి, మినుము | | | | | అరటి, పామాయిల్, కూరగాయలు | | 2 |
| | మైలవరము | | | | | | మల్లి, కూరగాయలు | | 1 |
| కర్నూలు | ఢోన్ | వరి, ప్రత్తి, మొక్కజొన్న, శనగ, వేరుశనగ, కంది, మినుము | ** | ** | | చిరుధాన్యాలు | | | 2 |
| | ప్యాపల్లి | వరి, ప్రత్తి, మొక్కజొన్న, శనగ, వేరుశనగ, కంది, మినుము | | | | | ఉల్లి, మిరప | | 2 |

| జిల్లా పేరు | మండలము | వ్యవసాయ శాఖ | యస్.ఎఫ్.ఎ.సి | | | ఉద్యానవన శాఖ | | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ఐ.జి.యస్ | వృత్తి | ఎ.యల్.సి | యన్.ఎఫ్.యస్.ఎమ్- చిరుధాన్యాలు | ఉద్యాన పంటలు | యస్.ఇ.ఆర్.పి | |
| నెల్లూరు | ఓజిల్లి | వరి, వేరుశనగ, మినుము,పెసలు, కూరగాయలు, నిమ్మ | | | | | మామిడి, సపోట | | 2 |
| | నాయుడుపేట | వరి, వేరుశనగ, మినుము, పెసలు, కూరగాయలు, నిమ్మ | | | | | | | 1 |
| ప్రకాశము | యర్రగొండపాలెం | శనగ, వరి, మిరప, కూరగాయలు | | | | | మామిడి, సపోట, జామ | | 2 |
| | నాగులపాపాడు | శనగ, వరి, మిరప, కూరగాయలు | | | | | | | 1 |
| శ్రీకాకుళము | సీతంపేట | వరి, చక్కెర, మొక్కజొన్న, పెసలు, మినుము, రాగి | | | ** | చిరుధాన్యాలు | ఉసిరి, కొబ్బరి, పసుపు, జీడిపప్పు, కొబ్బరి | | 3 |
| | రణస్థలం | వరి, చక్కెర, మొక్కజొన్న, పెసలు, మినుము, రాగి | | | | | | | 1 |
| విశాఖపట్నము | పాడేరు | బీన్స్, చిరుధాన్యాలు, మొక్కజొన్న | | | | చిరుధాన్యాలు | ఔషధ మొక్కలు | | 3 |
| | జి. మడుగుల | | | | | | ఔషధ మొక్కలు, పసుపు | పసుపు, కాఫీ | 2 |
| విజయనగరము | గుమ్మలక్ష్మీపురం | | | | | చిరుధాన్యాలు | మామిడి, సపోట | జీడిపప్పు | 3 |
| | పార్వతీపురం | చిరుధాన్యాలు, వరి, మొక్కజొన్న | | | | | | జీడిపప్పు | 2 |
| పశ్చిమ గోదావరి | యలమంచిలి | వరి, మొక్కజొన్న, పామాయిల్, మినుము | | | | కొబ్బరి | | | 2 |
| | కొవ్వూరు | వరి, మొక్కజొన్న, పామాయిల్, మినుము | | | | | | | 1 |
| మొత్తము | | | | | | | | | 49 |

****ఆయా జిల్లాలలో రిసోర్స్ సంస్థల యొక్క ఆధిపత్యం**

అంచె-2లో కూడా పశుపోషణ విభాగంలో పై విధానాన్ని అనుసరించి సబ్-శ్యాంపిల్ యూనిట్స్‌ను ఎంచుకోవడం జరిగింది. ప్రతి జిల్లాలోను, కనీసం ఒక ప్రతిపాదిత డైరీ ఎఫ్.పి.ఓ.ను అధ్యయనం కొరకు ఎన్నుకోవడం జరిగినది. ప్రాధ్యానతను బట్టి, ఇతర రకాల ఎఫ్.పి.ఓలను కూడా ఎన్నుకోవడం జరిగినది. అంచె-2 క్రింద మొత్తం 23 ప్రతిపాదిత ఎఫ్.పి.ఓ.లు అధ్యయనం కొరకు ఎంచుకోబడ్డాయి. టేబుల్ 3.2 లో అంచె-2 యొక్క శాంప్లింగ్ వివరాలు విశదీకరించబడ్డాయి.

**పట్టిక 3.2 : స్ట్రాటా-1లో ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల కవరేజీ కొరకు శాంప్లింగ్ ఫ్రేమ్**

| క్ర.సం | జిల్లా పేరు | పాడిరైతు ఉత్పత్తిదారుల సంస్థ | గొర్రె మరియు మేకల రైతు ఉత్పత్తిదారుల సంస్థ | కోళ్లరైతు ఉత్పత్తిదారుల సంస్థ | పశుగ్రాస రైతు ఉత్పత్తిదారుల సంస్థ | మొత్తము |
|---|---|---|---|---|---|---|
| 1 | అనంతపురం | 1 | 1 | | 1 | 3 |
| 2 | చిత్తూరు | 1 | | 1 | 1 | 3 |
| 3 | తూర్పు గోదావరి | 1 | | 1 | | 2 |
| 4 | గుంటూరు | 1 | 1 | | | 2 |
| 5 | కడప | 1 | 1 | | | 2 |
| 6 | కృష్ణా | 1 | 1 | | | 2 |
| 7 | కర్నూలు | 1 | 1 | | | 2 |
| 8 | నెల్లూరు | 1 | | | | 1 |
| 9 | ప్రకాశం | 1 | | | | 1 |
| 10 | శ్రీకాకుళం | 1 | | | | 1 |
| 11 | విశాఖపట్నం | 1 | | | | 1 |
| 12 | విజయనగరం | 1 | | | | 1 |
| 13 | పశ్చిమ గోదావరి | 1 | | 1 | | 2 |
| | మొత్తము | 13 | 5 | 3 | 2 | 23 |

అంచె-3లో మత్స్య విభాగంనకు సంబంధించిన ఎఫ్.పి.ఓలు ఎన్నుకోబడ్డాయి. టేబుల్ 3.3లో శాంప్లింగ్‌లో వివరాలు విశదీకరించబడ్డాయి.

**పట్టిక 3.3 : స్ట్రాటా-1లో ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల కవరేజీ కొరకు శాంప్లింగ్ ఫ్రేమ్**

| క్ర.సం. | జిల్లా పేరు | మంచినీటి చేప | రొయ్యలు | సముద్రపు | బురదపీత | మొత్తము |
|---|---|---|---|---|---|---|
| 1 | తూర్పు గోదావరి | | 1 | | | 1 |
| 2 | గుంటూరు | | 1 | | | 1 |
| 3 | కృష్ణా | 1 | 1 | | 1 | 3 |
| 4 | నెల్లూరు | | | | | |
| 5 | ప్రకాశం | | | 1 | | 1 |
| 6 | శ్రీకాకుళం | | | | | |
| 7 | విశాఖపట్నం | | | | | |
| 8 | విజయనగరం | | | | | |
| 9 | పశ్చిమ గోదావరి | | 1 | | | 1 |
| | మొత్తము | 1 | 4 | 1 | 1 | 7 |

ప్రస్తుత అధ్యయనానికి గాను ముందుగా మొత్తం 13 పనిచేస్తున్న ఎఫ్.పి.ఓలు మరియు 79 (అంచె1-49+అంచె 2-23+అంచె 3-7) ప్రతిపాదిత ఎఫ్.పి.ఓ.లు ఎన్నుకోబడ్డాయి. ఈ ఎఫ్.పి.ఓ.లు రాష్ట్రంలోని వివిధ మండలాల్లో పలు రకాల ఉత్పత్తులకు చెందినవి. అయితే, సమయాభావం మరియు ఖర్చు తగ్గించడానికి ప్రాథమిక సర్వేకు గాను 45 ఎఫ్.పి.ఓ.లు (30 ప్రతిపాదిత ఎఫ్.పి.ఓ.లు మరియు 15 పనిచేస్తున్న ఎఫ్.పి.ఓ.లు) 12 జిల్లాలలో ఎన్నుకోబడ్డాయి (వివరాలు అధ్యాయం 5లో). సర్వే టీమ్‌లోని మెంబర్లు విస్తృతంగా పర్యటించి రైతులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు మరియు ప్రభుత్వేతర సంస్థల నుండి ప్రతిపాదిత ఎఫ్.పి.ఓ.ల సాధ్యత గురించి గుణాత్మక వివరాలు సేకరించారు. ఎఫ్.పి.ఓ. బోర్డ్‌మెంబర్లు, పి.ఓ.పి.ఐ.లు మరియు ఆర్.ఐ.ల నుండి సేకరించిన ఫీడ్‌బ్యాక్ కూడా రిపోర్టులో జతచేయబడినది. వివిధ ప్రదేశాలు మరియు పలురకాల పంటల సమగ్ర అధ్యయనం వల్ల ముఖ్యమైన సమాచారం పొందడం జరిగింది. విధానం సిఫార్సులు చేయడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది.

### 3.5 సమాచార విశ్లేషణ :

జి.ఐ.ఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి వివిధ ఉత్పత్తుల యొక్క ఉత్పత్తి ప్రదేశాలను స్పేషియల్ విశ్లేషణ చేయడం జరిగినది. ఎం.ఎస్. ఆఫీస్ ఎక్సెల్‌ను ఉపయోగించి వివిధ ఉత్పత్తుల యొక్క ద్వితీయ డేటాను ప్రాథమిక గణాంకాలు ఉపయోగించి విశ్లేషించడం జరిగినది. సర్వే ప్రశ్నలులోని ప్రాథమిక డేటాను 'పరిణాత్మక విశ్లేషణ' ద్వారా పరిశీలించడం జరిగినది. నిర్దిష్ట ఉదాహరణలుగా చర్చల ద్వారా రాబట్టిన గుణాత్మక డేటాను పేర్కొనడం జరిగినది. 'కేస్ స్టడీలు' కూడా అధ్యయనం విశ్లేషణలో పేర్కొనబడ్డాయి.

### 3.6 అధ్యయనం యొక్క పరిమితులు :

* వివిధ సబ్‌సెక్టారుల నుండి యాధృచ్ఛికంగా ఎన్నుకోబడిన శ్యాంపిల్ ప్రాతినిధ్యం నుండి రిజల్ట్స్ పేర్కొనబడ్డాయి. ఫలితాలు ఆయా మండలాలు మరియు జిల్లాలకు మాత్రమే వర్తిస్తాయి. రాష్ట్రం మొత్తం వర్తించాలంటే ఫలితాలను తదనుగుణంగా మార్చవలసి ఉంటుంది.
* సమయానుభావం వల్ల ఎఫ్.పి.ఓ.లను తిరిగి సందర్శించడం వీలుకాలేదు. ఆర్థిక విషయాలకు సంబంధించిన వివరాలు పాక్షికంగా మాత్రమే లభ్యమవడం వల్ల వాటి విశ్లేషణ ఇంకా చేయవలసిన అవసరం ఉన్నది.
* వరుసగా కరువు ఏర్పడడం వల్ల సాధారణ సంవత్సరంలో సేకరించిన సమాచారం కంటే కరువు సంవత్సరంలో ప్రాంతాలు మరియు ఉత్పత్తి యొక్క సమాచారం విభిన్నంగా ఉండవచ్చు.
* టైప్ 2 లోపాలను తగ్గించడానికి తగినంత జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది. కేస్ స్టడీలను అధ్యయనంలో పొందుపరచడం వలన పరిశోధనా శ్యాంపిల్ నుండి ఆసక్తికరమైన విషయాలు నేర్చుకోవచ్చు.
* ద్వితీయ డేటాను శాస్త్రీయమైన విధానాలలో సేకరించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది.
* ఇంటర్‌నెట్ నుండి సేకరించిన రిఫరెన్సస్ సంవత్సరాలు మారిపోవడానికి అవకాశం ఉంది.

## అధ్యాయం-4 : రైతు ఉత్పత్తిదారుల సంస్థల సంస్థల కోసం (F.P.Os) రాష్ట్ర వ్యూహం

మొదటి అధ్యయనంలో చెప్పిన విధంగా ఈ అధ్యయనం ముఖ్య ఉద్దేశ్యము ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక రంగంల రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థితిగతులు క్లుప్తంగా అర్ధంచేసుకోవడమే. ముఖ్యంగా, రాష్ట్రంలో రెండంకెల సంఖ్య అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వము "రైతుకోసం మిషన్"ను భారీ పెట్టుబడులతో 5 ఏళ్ళ కాలానికి రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ అనుసంధానంతో ప్రారంభించారు. రాష్ట్రంలో చిన్న మరియు సన్నకారు రైతుల జీవనోపాధిని మెరుగుపరిచే దిశలో, అనేక చర్యలు రూపొందాయి రైతులలో మార్కెట్, టెక్నాలజీ, నగదు మరియు మౌళిక సదుపాయాల పరిజ్ఞానాన్ని పెంచుతూ, వారి ఆర్ధిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ఇటువంటి సంస్థల ఏర్పాటు ఎంతో అవసరం. వీటిని బలపరిచే దశలో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి రైతు సంక్షేమాన్ని వృద్ధి చేస్తున్నది. ఈ నిర్మాణం వల్ల, రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇవ్వడమే కాకుండా మధ్యవర్తులను అధిగమిస్తూ ఇన్‌పుట్ మరియు అవుట్‌పుట్ మార్కెట్లను అనుసంధానించి రైతులకు లాభాలు అందించవచ్చును. రైతుల అనుసంధానం ద్వారా వారి సామర్ధ్యాన్ని మరియు సాధికారతను గణనీయంగా పెంచవచ్చును. ఇటీవలె తీర్మానించిన (ఎఫ్.పి.ఓ) పాలసీ గైడ్‌లైన్‌లను అనుసరించి ప్రభుత్వం 1000 ఎఫ్.పి.ఓ.లను ఏర్పరచి కనీసం ఒక మిలియన్ రైతులకు లాభం చేకూర్చాలనే ఉద్ధేశంతో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లానింగ్ ద్వారా అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌ల సహాకారంతో ప్రతి జిల్లాలలో ఈ సంస్థల ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ సమాచారం ఆధారంగా ప్రస్తుత అధ్యయనం చేకూర్చబడినది.

### 4.1 ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసే రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్.పి.ఓ) నిర్మాణం :

మనదేశంలో అనేక రాష్ట్రాలలో ఎఫ్.పి.ఓ.లు చిన్న రైతుల వ్యవసాయ వ్యాపార కన్సోర్షియం (Small Farmers Agri-Business Consortium) (ఎస్.ఎఫ్.ఎ.సి) ద్వారా గాని, నాబార్డ్ ద్వారా గాని నిర్మించబడ్డాయి. 2011 నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వము, సివిల్ సొసైటీలు సాంకేతిక సంస్థలు మరియు ప్రవేటు సంస్థల సంయుక్తంతో ఎస్.ఎఫ్.ఎ.సి ద్వారా ఈ ప్రాజెక్ట్‌ను 25 రాష్ట్రాలలో అమలు చేసింది. ఈ ప్రాజెక్ట్ సహకారంతో 6.95 లక్షల మంది రైతులు, 694 ఎఫ్.పి.ఓలు (425 రిజిస్టర్ అయినవి మరియు 266 రిజిస్టర్ కాబడుతున్నవి) లబ్ధిపొంది ప్రొడ్యూసర్ కంపెనీలుగా, కంపెనీల చట్టం 1956, క్రింద రిజిస్టర్ అవ్వబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో 31.3.2016 నాటికి 5 ఎఫ్.పి.ఓలు రిజిస్టర్ అయ్యాయి (వాటి గురించి 4.1 పట్టికలో సంక్షిప్తంగా ఇవ్వబడినది).

**పట్టిక 4.1 : ఆంధ్రప్రదేశ్‌లో ఎస్.ఎఫ్.ఎ.సి. చేత నెలకొల్పబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల జాబిత**

| ఎఫ్.పి.ఓ. పేరు | చట్టపరమైన రూపం ఎఫ్.పి.ఓ. | ఎఫ్.పి.ఓ.ల స్థానం | ప్రధాన పంటలు |
|---|---|---|---|
| శ్రీ రాంమజనేయ అగ్రిబిజినెస్ సెంటర్ | కో-ఆపరేటివ్ | దర్శి, ప్రకాశం | కంది, ప్రత్తి, మరియు పొగాకు |
| చింతల చెరువు నీటి వినియోగదారుల సంఘం | కో-ఆపరేటివ్ | పోలవరం, తూర్పు గోదావరి జిల్లా | పొగాకు, వరి, మరియు ప్రత్తి |
| తుంగభద్ర కో-ఆపరేటివ్ | కో-ఆపరేటివ్ | కోడుమూర్, కర్నూలు | వరి, వేరుశనగ మరియు క్యారెట్ |
| శ్రీ సీతారామంజనేయ రైతు వ్యాపార కేంద్రం | కో-ఆపరేటివ్ | దర్శి, ప్రకాశం | కంది, ప్రత్తి మరియు పొగాకు |
| శ్రీ శ్రీనివాస అగ్రి-బిజనెస్ సెంటర్ | కో-ఆపరేటివ్ | దర్శి, ప్రకాశం | కంది, ప్రత్తి మరియు ఎండు మిర్చి |

**మూలం :** http://sfacindia.com/PDFs/List-of-FPOidentified-by-SFAC/ListofFPOsinthestateofandhrapradesh.pdf

అలాగే నాబార్డ్ ద్వారా నిర్మించబడిన ఉత్పత్తిదారుల సంస్థలు (ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) ఏర్పడి ఇన్‌పుట్ వనరులు, టెక్నాలజీ మరియు మార్కెట్ బేరసారాలు బలపరిచి రైతుల సామర్థ్యాన్ని పెంపొందించడం జరుగుతుంది. నాబార్డ్‌తో భారత ప్రభుత్వం ఏర్పరిచిన "రైతు ఉత్పత్తిదారుల సంస్థల అభివృద్ధి మరియు అభ్యున్నత కార్ప్స్ – (producers organizations development and upliftment corpus fund) (పి.ఆర్.ఓ.డి.యు.సి.ఇ) ఫన్డ్, 200 కోట్ల రూపాయలు రెండేళ్ళ కాలంలో అంటే డిసెంబర్ 2016 నాటికి, 2000 వేల ఎఫ్.పి.ఓ.లను బలపరిచేందుకు ఉపయోగించేలా ఏర్పరచారు. ఆంధ్రప్రదేశ్‌లో 105 ఎ ఫ్.పి.ఓలు ఈ 2 ఏళ్ళ కాలంలో ఏర్పాటుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే నాబార్డ్ ద్వారా 93 ఎఫ్.పి.ఓలు (జూలై, 2016) ఏర్పడి వాటికి కావలసిన సాంకేతిక మరియు నిధుల సహకారం ఇవ్వబడినది. వాటి వివరాలు ఈ క్రింది 4.2 పట్టికలో ఇవ్వబడినవి.

**పట్టిక 4.2 : ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీగా నాబార్డ్ చేత మంజూరు చేయబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు**

| **జిల్లా** | **జూలై, 2016 నాటికి ఎఫ్.పి.ఓ.లు** | ***పి.ఓ.పి.ఐ వివరాలు** |
|---|---|---|
| అనంతపురము | 5 | సి.ఓ.ఓ, ఎ.బి.ఐ, ఐ.సి.ఆర్.ఎస్.ఎ.టి |
| చిత్తూరు | 6 | ధన పౌండేషన్, మాస్, ప్రగతి, ఆర్.ఎస్.ఎస్. మరియు ఓరిగో కమోడిటీస్ ఇండియా లిమిటెడ్ |
| తూర్పు గోదావరి | 3 | సాస్ |
| గుంటూరు | 10 | కెర్, నీలిగిరి ఫౌండేషన్, సెర్ప్, ఎఫర్ట్ మరియు సర్వీస్ |
| కడప | 7 | డి.బి.జి., హెచ్.ఆర్.డి.ఎస్., సి.డి.డి., మరియు ఆర్.హెచ్.జి.బి.ఎం.ఎం.ఎస్ |
| కృష్ణా | 16 | ఎ.ఇ.ఎస్, సి.సి.టి, జి.యు.ఐ.డి.ఇ, నేస్తం, స్నేహ, విమ్మాక్ట్స్ మరియు వి.ఎం.ఎం |
| కర్నూలు | 9 | ఎ.పి.ఆర్.డి, ఆర్.ఎ.ఎం.కె.వై షౌండేషన్, ఎస్.పి.ఇ.ఎస్, వృద్ధి |
| నెల్లూరు | 9 | సి.డి.పి, సి.డి.డి, ఎస్.ఎ.ఆర్.డి.ఎస్, సి.జె.డబ్ల్యూ.ఎస్, నవజీన్ ఆర్గనైజేషన్, ఆర్.ఆర్.డి.ఎస్ మరియు సన్నిహితి |
| ప్రకాశం ఎస్.ఎస్.ఇ.ఎస్ | 7 | ఎఫోర్ట్, ఎస్.ఎ.ఆర్.డి.ఎస్, సి.ఆర్.డి.ఓ, ప్రేరణ, శ్రీకారం, |
| శ్రీకాకుళం | 3 | ఆర్ట్స్ మరియు యుత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం |
| విశాఖపట్నం | 9 | జి.ఎస్.ఎస్, జి.వి.ఎస్.ఎస్, కోవెల్ ఫౌండేషన్, ఓ.ఆర్.ఆర్.సి, ఎస్.వి.డి.ఎస్ మరియు వికాస్ |
| విజయనగరం | 5 | ఎ.ఎ.ఎస్.ఆర్.ఎ., డి.డబ్ల్యూ. ఎమ్.ఎస్, జట్టు ట్రస్ట్ మరియు సబల |
| పశ్చిమ గోదావరి | 4 | ఆర్.ఎస్.ఎస్.ఎస్. మరియు సేవా |
| మొత్తం | 93 | – |

***పి.ఓ.పి.ఐ:** ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ప్రమోటింగ్ ఇన్‌స్టిట్యూషన్స్.

పై పట్టిక ప్రకారం అనేక ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సహించే ఇన్‌స్టిట్యూషన్‌లు (ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ప్రమోటింగ్ ఇన్‌స్టిట్యూషన్స్–పి.ఓ.పి.ఐ), జిల్లాలో రైతులను చైతన్యపరచడంలో సఫలమయ్యాయి. ఇండియన్ గ్రామీణ సర్వీసెస్ (ఐ.జి.ఎస్)

రాష్ట్రంలో ఏర్పడిన 93 ఎఫ్.పి.ఓ.లకు సహకరించే ఏజెన్సీగా (రీసోర్స్ పసోర్టింగ్ ఏజెన్సీ)గా పనిచేస్తుంది. వీటిలో 1/4 ఎఫ్.పి.ఓ.లు హార్టికల్చర్ సబ్ సెక్టార్ పంటలోను మిగతావి ధాన్యాలు, చిరుధాన్యాలు మరియు మత్స్యశాఖగా రిజిస్టర్ అవ్వబడ్డాయి.

## 4.2 ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్మాణం :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం అనుసారం అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌లు ఒక ప్రణాళిక ప్రకారం ఉత్పత్తుల వారీగా ఎఫ్.పి.ఓ.లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించేందుకు ఒక ప్రణాళిక తయారు చేసారు. వారు అందజేసిన సమాచారం ప్రకారం ఈ క్రింది తెలిపిన శాఖలలో 689 ఎఫ్.పి.ఓలు 2016-17 నాటికి తాత్కాలికంగా ప్రతిపాదించబడ్డాయి.

**పట్టిక 4.3 : ఉపరంగాలలో విడదీయబడిన ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థలు**

| సబ్ సెక్టార్ | నెం. ఆఫ్ ప్రపోజడ్ ఎఫ్.పి.ఓ. |
|---|---|
| వ్యవసాయం | 234 |
| ఉద్యాన విభాగం | 105 |
| జంతు విభాగం | 246 |
| చేపల విభాగం | 65 |
| ఎస్.ఇ.ఆర్.పి | 39 |
| మొత్తం | 689 |

### 4.2.1 వ్యవసాయం

2016-17 నాటికి రాష్ట్ర వ్యవసాయ శాఖకు లైన్ డిపార్ట్‌మెంట్‌లు అందించిన సమాచారం ఆధారంగా 234 ఎఫ్.పి.ఓ.లు ఏర్పరించేందుకు ప్రతిపాదించారు. వీటిలో పళ్ళు, కూరగాయల ఎఫ్.పి.ఓ.లు కూడా ఉన్నాయి. ఈ ఎఫ్.పి.ఓ.లు మూడు భాగాలుగా ఏర్పడ్డాయి. 1. ప్రకృతి వ్యవసాయం ( నాచురల్ ఫామింగ్/ఎన్.పి.ఎం) 2. చిన్న రైతుల అగ్రి బిజినెస్ కన్‌సోర్షియం -(Small Farmers Agribusiness Consortium) (ఎస్.ఎఫ్.ఎ.సి) మరియు 3. చిరుధాన్యాలు పునరుత్పత్తికై జాతీయ ఆహారభద్రత మిషన్ (ఎన్.ఎఫ్.ఎస్.ఎం). రాష్ట్రీయ కృషి వికాస యోజన (ఆర్.కె.వి.వై) నిధులు ఎఫ్.పి.ఓ.ల నిర్మాణం మరియు వాటియాజమాన్యంపై కేటాయించబడ్డాయి.

**1. ప్రకృతి వ్యవసాయం :**

ఈ విభాగంలో సుస్థిర వ్యవసాయ దిశలో జీవనోపాధి ప్రోత్సహించేందుకు 116 మండలాలు మరియు 13 జిల్లాల నుండి 130 క్లస్టర్లు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నది. రైతు మిత్ర సంఘాలు, స్వయం ఉపాధి సంఘాలు మరియు ఎన్.జి.ఓల వంటి సంస్థల ద్వారా 725 గ్రామాలలో 1,25,000 హెక్టార్లు టార్గెట్ చేశారు. రెండవ ఫేస్‌లో 566 క్లస్టర్ల ద్వారా 5,00,000 హెక్టార్లు టార్గెట్ చేసి రసాయనాలు లేకుండా పంటల సాగును ప్రోత్సహించనున్నారు. మొత్తంగా రాబోయే మూడు సంవత్సరాలలోఈ కార్యక్రమములో క్రింద 10 లక్షల మంది రైతులు భాగం కానున్నారు. ఆర్.కె.వి.వై నిధుల ద్వారా సాగు ఖర్చు తగ్గించడం మరియు నేల ఆరోగ్యం పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యములు. క్రింద పట్టికలో 13 జిల్లాలలో, 130 క్లస్టర్‌లు, 131 ప్రకృతి వ్యవసాయ ఎన్.జి.ఓ.లు, వాటి వివరాలు ఇవ్వబడ్డాయి.

**పట్టిక 4.4 : రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ద్వారా విడదీయబడిన ప్రతిపాదిత ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు**

| క్ర.సం | జిల్లా | విభాగాలు సంఖ్య | మండలాలు సంఖ్య | క్లస్టర్స్ సంఖ్య | గ్రామాలు సంఖ్య | రైతుల సంఖ్య ఉత్పత్తిదారుల సంస్థలు | ఉత్పత్తులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | అనంతపురం | 6 | 8 | 10 | 53 | 10 | వేరుశనగ, కంది, కొర్ర |
| 2 | చిత్తూరు | 7 | 10 | 10 | 48 | 10 | వరి, వేరుశనగ |
| 3 | తూర్పు గోదావరి | 5 | 10 | 10 | 67 | 10 | వరి, అపరాలు, మొక్కజొన్న, నువ్వులు |
| 4 | గుంటూరు | 8 | 9 | 10 | 50 | 10 | అపరాలు, ప్రత్తి, జొన్నలు, మొక్కజొన్న |
| 5 | కృష్ణా | 4 | 8 | 10 | 51 | 10 | వరి, మినుములు |
| 6 | కర్నూలు | 4 | 6 | 10 | 53 | 11 | వరి, ప్రత్తి, మొక్కజొన్న, శనగ, వేరుశనగ,కంది, మినుము |
| 7 | ప్రకాశం | 5 | 10 | 10 | 50 | 10 | శనగ, వరి, మిరప, కూరగాయలు |
| 8 | ఎస్.పిఎస్.ఆర్ ప్రకాశం | 6 | 8 | 10 | 54 | 10 | వరి, వేరుశనగ, మినుము, పెసలు, కూరగాయలు,నిమ్మ |
| 9 | శ్రీకాకుళం | 6 | 9 | 10 | 77 | 10 | వరి, చెరకు, మొక్కజొన్న, పెసలు, మినుము, రాగి |
| 10 | విశాఖపట్నం | 9 | 10 | 10 | 71 | 10 | రాజ్మా, చిరుధాన్యాలు మరియు మొక్కజొన్న |
| 11 | విజయనగరం | 6 | 9 | 10 | 50 | 10 | చిరుధాన్యాలు, వరి మరియు మొక్కజొన్న |
| 12 | పశ్చిమ గోదావరి | 6 | 10 | 10 | 51 | 10 | వరి, మొక్కజొన్న, పామాయిల్, మినుము |
| 13 | వై.ఎస్.ఆర్ కడప | 8 | 9 | 10 | 50 | 10 | వరి, అపరాలు, వేరుశనగ |
| | మొత్తం | 80 | 116 | 130 | 725 | 131 | |

మూలం : Commissioner of agricultural office: Andhra Pradesh

**2. చిన్నరైతుల అగ్రి బిజినెస్ కన్సోర్సియం (ఎస్.ఎఫ్.ఎ.సి)**

ఈ విభాగంలో మొత్తం 56 ఎఫ్.పి.ఓ.లు వ్యవసాయం (4 పంటలు) మరియు ఉద్యానశాఖ (8 పంటలు), ఏడు జిల్లాల్లో ఏర్పరించేందుకు ప్రణాళిక సిద్ధమయ్యింది. ఆర్.కె.వి.వై నిధులతో నిర్మించబడనున్న ఈ ఎన్.జి.ఓ.లకు మూడు ఎన్.జి.ఓలు (ఐ.జి.ఎస్, వృత్తి మరియు ఎ.ఎల్.సి) సహకార సంస్థలుగా ఎన్నుకోబడ్డాయి. ఈ ఎఫ్.పి.ఓ.లు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి.

**పట్టిక 4.5 : ప్రాథమిక రంగం మిషన్ క్రింద ఎస్.ఎఫ్.ఎ.సి ప్రతిపాదించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు**

| ఉత్పత్తులు | రైతు ఉత్పత్తిదారుల సంస్థలు | ఐ.జి.ఎస్ ప్రతిపాదించిన జిల్లాలు (ఎన్.జి.ఓ సంఖ్య) | వృత్తి ప్రతిపాదించిన జిల్లాలు (ఎన్.జి.ఓ సంఖ్య) | ఎ.ఎల్.సి.ప్రతిపాదించిన జిల్లాలు (ఎన్.జి.ఓ సంఖ్య) | చేరుకోవలసిన రైతులు సంఖ్య |
|---|---|---|---|---|---|
| టమాట | 6 | చిత్తూరు (3) | చిత్తూరు (3) | | 6000 |
| ఉల్లి | 6 | కర్నూలు (3) | కర్నూలు (3) | | 6000 |
| మిరప | 5 | గుంటూరు (3),కర్నూలు (3) | | | 5000 |
| అరటి | 8 | కర్నూలు (2) | కడప (3), అనంతపురం (3) | | 800 |
| వరి | 7 | కర్నూలు (3) | కర్నూలు (3) | శ్రీకాకుళం (1) | 7000 |
| మొక్కజొన్న | 5 | కర్నూలు (2),విజయనగరం (3) | | | 5000 |
| ప్రత్తి | 9 | కర్నూలు (3), గుంటూరు (3) | కర్నూలు (3) | | 9000 |
| వేరుశనగ | 6 | అనంతపురం (30 | అనంతపురం (3) | | 6000 |
| జీడిపప్పు | 1 | | | శ్రీకాకుళం (1) | 1000 |
| పైనాపిల్ | 1 | | | శ్రీకాకుళం (1) | 1000 |
| పసుపు | 1 | | | శ్రీకాకుళం (1) | 1000 |
| చింతపండు | 1 | | | శ్రీకాకుళం (1) | 1000 |
| మొత్తం | 56 | 4 జిల్లాలు (30) | 4 జిల్లాలు (21) | 1 జిల్లా (5) | 56000 |

IGS: Indian Grameen Service

VLRC: Vrutti livelihood Resource center

ALC: Access Livelihood Consulting India pvt.ltd

**3. చిరుధాన్యాలు పునరుత్పత్తి కార్యక్రమము**

జాతీయ ఆహార భద్రత మిషన్ సహకరిస్తున్న చిరుధాన్యాలు పునరుత్పత్తి కార్యక్రమము ద్వారా 41 చిరుధాన్యాలను 15 గిరిజన మండలాలు మరియు 26 ఇతర మండలాలలో, 47 ఎఫ్.పి.ఓల ఏర్పాటుకు సిద్ధమయ్యాయి. చిరుధాన్యాల ఉత్పత్తిని పెంచి రాష్ట్రంలో పోషక భద్రత (ముఖ్యంగా గిరిజన మరియు వర్షాధార మండలాలలో) అందించేందుకు, ఎఫ్.పి.ఓ.లు నిర్మించబడనున్నాయి. వీటి వివరాలు ఈ క్రింద పట్టికలో ఇవ్వబడ్డాయి.

| పట్టిక 4.6 : చిరుధాన్యాల పునరుద్ధరణ కార్యక్రమము క్రింద ఎంపిక చేయబడిన మండలాలు, ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థలు | | |
|---|---|---|
| **జిల్లాలు** | **ప్రాంతాలు** | **మొత్తం మండలాలు/రైతు ఉత్పత్తిదారుల సంస్థలు** |
| అనంతపురం | వర్షాధార | 20 |
| చిత్తూరు | వర్షాధార | 6 |
| తూర్పు గోదావరి జిల్లా | గిరిజన ప్రాంతాలు | 2 |
| కర్నూలు | వర్షాధార | 6 |
| శ్రీకాకుళం | గిరిజన ప్రాంతాలు | 3 |
| విశాఖపట్నం | గిరిజన ప్రాంతాలు | 8 |
| విజయనగరం | గిరిజన ప్రాంతాలు | 2 |
| | మొత్తం | 47 |

పరిశీలిస్తే, ఈ ప్రాజెక్ట్ కలిసికట్టుగా కాకుండా అగ్రస్థానం నుండి క్రిందకు అవ్వడంతో ఎక్కువమంది రైతులు పాల్గొన లేకపోవడంజరగవచ్చును. ఇన్‌పుట్–అవుట్‌పుట్ మార్కెట్ లింకులు బలపరిచి ఎఫ్.పి.ఓ.ల సామర్థ్యం సకాలంలో మెరుగుపరచడం శ్రమతో కూడిన పని, ఆపై ఎఫ్.పి.ఓలను లాభదాయకంగా వృద్ధి చేయడం మరో కీలక చర్య.

### 4.2.2 ఉద్యానవన శాఖ

2014 నాటి నుండి ఉద్యానశాఖ వారు ఎఫ్.పి.ఓలు ఏర్పరచడంలో సాఫల్యత పొందారు. 2014–15 మరియు 2015–16 మధ్యలో 39 ఎఫ్.పి.ఓలు ప్రతిపాదించారు. నాబార్డ్–ప్రొడ్యుస్ నిధుల సహకారంతో 105 ఎఫ్.పి.ఓ.లు ప్రోత్సాహించాలనే నిర్ణయించారు. మరో 66, 2016–17 నాటికి ఏర్పరచి రిజిస్టర్ చేసేందుకు ప్రతిపాదించారు. వీటి నిర్మాణానికి మండల హార్టికల్చర్ ఆఫీసర్లు దగ్గర సమాచారాన్ని సేకరించడం జరిగినది. క్లస్టర్ల గుర్తింపు, శిక్షణ మరియు సందర్శనాల కొరకు రాష్ట్రీయ కృషి వికాస యోజన నిధులు అందజేయడం జరిగింది. క్రింద పట్టికలో జిల్లాల వారిగా ఏర్పడిన ఎఫ్.పి.ఓల వివరాలు.

| పట్టిక 4.7 : ఉత్పత్తి నిధి క్రింద జిల్లా వారీగా రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థితి | | | | |
|---|---|---|---|---|
| **క్ర.సం** | **జిల్లాలు** | **శానక్షన్ అయిన ఎఫ్.పి.ఓలు** | **రిజిస్టర్ అయిన ఎఫ్.పి.ఓలు** | **రిజిస్ట్రేషన్ కానున్న ఎఫ్.పి.ఓ.లు** |
| 1 | అనంతపురం | 5 | – | – |
| 3 | తూర్పు గోదావరి జిల్లా | 3 | – | 3 |
| 4 | గుంటూరు | 10 | 8 | 2 |
| 5 | కడప | 5 | – | – |
| 6 | కృష్ణా | 14 | 10 | 5 |
| 7 | కర్నూలు | 8 | 3 | – |
| 8 | నెల్లూరు | 7 | – | 2 |
| 9 | ప్రకాశం | 5 | – | – |
| 10 | శ్రీకాకుళం | 2 | – | – |
| 11 | విశాఖపట్నం | 8 | – | 1 |
| 12 | విజయనగరం | 5 | – | – |
| 13 | పశ్చిమగోదావరి | 4 | 4 | – |
| | మొత్తం | *79 | *26 | *13 |

*status as on 31-12-2015

మూలం : జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు

**పట్టిక 4.8 : 2014-15 మరియు 20115-16లో జిల్లా మరియు ఉత్పత్తులు వారీగా నాబార్డ్ నమోదు చేయబడిన లేదా ప్రతిపాదించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు**

| క్ర.సం. | జిల్లా పేరు | పి.ఒ.పి.ఐ. పేరు | రైతు ఉత్పత్తి దారుల సంస్థ సంఖ్య | రైతు ఉత్పత్తి దారుల సంస్థ పేరు | మండలము | రైతుల సంఖ్య | ఉత్పత్తులు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | తూర్పు గోదావరి | యస్.ఎ.యస్.యస్. | 2 | నమోదు కావలసి ఉన్నది | ఏలేశ్వరము | 8688 | జీడిపప్పు, మామిడి, కొబ్బరి మరియు అరటి |
| 2. | గుంటూరు | నీలగిరి ఫౌండేషన్ | 1 | మంగళాద్రి అగ్రి ప్రొడ్యూసర్స్ కంపెనీ. | కొల్లిపర, మంగళగిరి మరియు తాడేపల్లి | 500 | పసుపు |
| | | సర్వీసు | 1 | రెడ్ చిల్లీ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ. | మాచవరము | 60 | మిరప |
| | | ఎఫర్ట్ | 1 | స్ఫూర్తి చిల్లీ ప్రొడ్యూసర్స్ కంపెనీ. | ఎడ్లపాడు | 500 | మిరప |
| | | నీలగిరి ఫౌండేషన్ | 1 | స్వమేత ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్. | మంగళగిరి | 85 | మిరప, పసుపు |
| | | యస్.ఇ.ఎ.ఆర్.సి. హెచ్. | 1 | | బాపట్ల | 65 | పుష్పవర్ధనము |
| 3. | కృష్ణా | నేస్తము | 1 | శ్రీ విఘ్నేశ్వర ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | తోటలవల్లూరు | 250 | అరటి |
| | | | 1 | అంకమ్మతల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | మోపిదేవి | 175 | కూరగాయలు |
| | | | 1 | సూర్య సాయి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | ముసునూరు | 275 | అరటి మరియు పామాయిల్ |
| | | | 1 | బాజి బాబా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | నందిగామ | 250 | మిరప |
| | | | 1 | కోడూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | జి. కొండూరు | 225 | మామిడి |
| | | సి.సి.టి. | 1 | యన్.జి.రంగా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | జి. కొండూరు | 200 | కూరగాయలు |
| | | | 1 | శ్రీ వీరాంజనేయ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | మైలవరము | 175 | మల్లి |
| | | | 1 | చిన్న ఓగిరాల ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | వుయ్యూరు | 200 | కూరగాయలు |
| | | | 1 | | ముసునూరు | 52 | కూరగాయలు |
| 4. | కర్నూలు | ఎ.పి.ఎ.ఆర్.డి. | 1 | | పొన్నక్కల్ | 60 | కూరగాయలు |
| | | వృత్తి | 1 | | ప్యాపల్లి | 101 | ఉల్లి, మిరప |
| | | యస్.పి.ఇ.యస్. | 1 | | ఆస్పరి | 82 | ఉల్లి |

| క్ర.సం. | జిల్లా పేరు | పి.ఒ.పి.ఐ. పేరు | రైతు ఉత్పత్తి దారుల సంస్థ సంఖ్య | రైతు ఉత్పత్తి దారుల సంస్థ పేరు | మండలము | రైతుల సంఖ్య | ఉత్పత్తులు |
|---|---|---|---|---|---|---|---|
| 5. | నెల్లూరు | నవజీవన్ ఆర్గనైజేషన్ | 1 | | వెంకటగిరి, దక్కిలి, బాలయపల్లి, గూడూరు మరి యు చిల్లికూరు | 49 | కూరగాయలు |
| | | సి.డి.పి. | 1 | | దొరవారిసత్రము | 45 | మామిడి/సపోట |
| | | సన్నిహిత | 1 | | ఒజిల్లి | 51 | మామిడి/సపోట |
| | | కె.పి.యల్.యమ్.ఎ.సి.టి.యస్. | 1 | | కొవ్వూరు | 52 | మల్లి |
| | | ఆర్.ఆర్.డి.యస్. | 1 | | సిద్ధాపూర్ | 60 | |
| | | కె.పి.యల్. యమ్.ఎ.సి.టి.యస్. | 1 | | ఇందుకూరుపేట మరియు తోటపల్లి గూడూరు | 58 | కూరగాయలు |
| 6. | ప్రకాశం | యస్.యస్.ఇ.యస్. | 1 | | పుల్లలచెరువు, దోర్నాల మరియు యర్ర గొండపాలెం | 52 | మామిడి/సపోట/జామ |
| | | శ్రీకరం | 1 | | తర్లుపాడు, కొనకనమిట్ల మరియు దొనకొండ | 54 | మిరప |
| | | ప్రేరణ | 1 | | కంభం | 52 | మిరప |
| 7. | విశాఖపట్నం | కోవెల్ ఫౌండేషన్ | 1 | డి.గొందూరు గిరిజన రైతు సేవ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్. | పాడేరు | 500 | ఔషధ మొక్కలు |
| | | | 1 | హుకుంపేట గిరిజన మహిళ రైతు సేవ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్. | హుకుంపేట | 600 | ఔషధ మొక్కలు |
| | | | 1 | యమ్.నిట్టపుట్టు గిరిజన రైతు సేవ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్. | జి.మడుగుల | 500 | ఔషధ మొక్కలు |
| | | వికాస | 1 | | డుంబ్రిగూడ | 1000 | మామిడి |
| | | జి.యస్.యస్. | 1 | వారెహా కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ | యస్.రాయవరం | 500 | కొబ్బరి |
| | | ఆర్గనైజేషన్ ఫర్ రీ కన్‌స్ట్రక్షన్ | 1 | | జి.మడుగుల | 150 | పసుపు |
| 8. | విజయనగరం | జట్టు ట్రస్ట్ | 1 | దేశతల్లి ఆరతి ఉత్తపతిదారుల సేవా సంగం | గరుగుబిల్లి | 59 | అరటి |
| | | | 1 | | గుమ్మలక్ష్మీపురం | 63 | మామిడి మరియు స పోట |
| | | ఎ.ఎ.యస్.ఆర్.ఎ | 1 | | పచ్చిపెంట | 58 | మామిడి |
| | | డి.యమ్.డబ్ల్యూ.యస్ | 1 | | బదంగి | 59 | కూరగాయలు |
| | | | 1 | విజయనగరం కోకోనట్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ | పుసపటిరేగ | 57 | కొబ్బరి |
| | | | 1 | శ్రీరామ రైతుమిత్ర సంగం | నెల్లిమర్ల | 56 | కూరగాయలు |

| క్ర.సం. | జిల్లా పేరు | పి.ఒ.పి.ఐ. పేరు | రైతు ఉత్పత్తి దారుల సంస్థ సంఖ్య | రైతు ఉత్పత్తి దారుల సంస్థ పేరు | మండలము | రైతుల సంఖ్య | ఉత్పత్తులు |
|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | శ్రీ మిత్ర రైతు సహకార సంగం | సాలూరు | 57 | అరటి |
| | | | 1 | గిరిజ్యోతి కూరగాయల ఉత్పత్తిదారులసేవా సంగం | కురుపం | 58 | కూరగాయలు |
| | | | 1 | శ్రీ చిన్నమ్మ తల్లి కూరగాయల ఉత్పత్తిదారుల సొసైటీ రాంభద్రాపురము | రాంభద్రాపురము | 62 | కూరగాయలు |
| | | | 1 | రైతు నేస్తం మామిడి ఉత్పత్తి దారుల సొసైటి ఆకులకట్ట | బదంగి | 53 | మామిడి |
| | | | 1 | రైతుమిత్ర కూరగాయల ఉత్పత్తిదారుల సొసైటీ కల్లికోట | కొమరద | 53 | కూరగాయలు |
| | | | 1 | ప్రగతి కూరగాయలు ప్రొద్యూసర్స్ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ థ్రిఫ్ట్ మరియు క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ | రాంభద్రాపురము | 57 | కూరగాయలు |
| | | | 1 | స్వామి అయ్యప్ప రైతు మిత్ర సంగం | వేపాడ | 55 | కూరగాయలు |
| 9. | పశ్చిమ గోదావరి | రాహుల్ సోషల్ సర్వీస్ సొసైటీ | 1 | | యలమంచిలి | 48 | కొబ్బరి |
| | | యస్.ఇ.వి.ఎ | 1 | వెంకటేశ్వర వెజిటబుల్స్ గ్రోవర్స్ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్. ద్వారకా | ద్వారకా తిరుమల | 15 | కూరగాయలు |
| | | | 1 | | జీలుమిల్లి | 26 | జీడిపప్పు |
| 10. | కడప | ఆం.హెచ్.జీ.బి.యమ్.యమ్.ఎస్ | 1 | సాయి సంగమేశ్వర హార్టికల్చర్ ఫార్మర్ ప్రొద్యూసర్స్ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ | వేంపల్లి | 100 | అరటి |
| 11. | చిత్తూరు | ప్రగతి | 1 | | కె.వి.బి. పురము, యెర్రెడు మరియు శ్రీకాళహస్తి | 42 | మామిడి |
| | | | 1 | గుడిపల మండల వయలాగ రైతుల సమాఖ్య | గుడిపల | 397 | కూరగాయలు |
| | | | 1 | పలమనీర్ మండల వయలాగ రైతుల సమాఖ్య | పలమనీర్ | 385 | కూరగాయలు |
| | | | 1 | | వై.వి.పాలెం | 47 | మామిడి |
| | | | 1 | | వయలపాడు | 48 | కూరగాయలు |
| | | | 1 | పుంగనూరు మండల వయలాగ రైతుల సమాఖ్య | పుంగనూరు | 750 | కూరగాయలు |
| 12. | శ్రీకాకుళము | ఎ.ఆర్.టి.ఎస్. | 3 | | సీతంపేట మరియు వీరగట్టము | 5056 | ఉసిరి, కొబ్బరి, పసుపు మరియు జీడిపప్పు |
| | మొత్తము | | 60 | | | 23327 | |

Source: Department of Horticulture, 2016.

### 4.2.3 పశు సంరక్షణ

ఈ విభాగంలో కీలకరంగాలైన డైయిరీ, గొర్రెలు మరియు మేకల పెంపకం, కోళ్ళ పెంపకం, పశుగ్రాసాల సాగు వంటి రంగాలలో ఎఫ్.పి.ఓల ఏర్పాటుకు పశువిజ్ఞాన శాఖ వారు ఒక ప్రక్రియ చేపట్టారు. రైతుల సామూహిక ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు ఈ శాఖ వారు ఆశక్తి ఉన్న రైతు సంఘాలు ఫార్మర్ ఇంట్రస్ట్ గ్రూప్, (ఎఫ్.ఐ.జి)లను ఎన్నుకొని వారికి సాంకేతిక నైపుణ్యత ఇన్‌పుట్‌లు మౌలిక సదుపాయాలు మరియు మార్కెట్ లింకెజ్‌లు అందచేశారు. గ్రామాల వారిగా క్రింద పట్టికలో తెలిపిన సమాచారాన్ని సేకరించి–పశువుల సంఖ్య, రకాలు, పంటలు క్రాప్ రెసిడ్యుడ్జ్/ బై ప్రొడక్ట్స్ లభ్యత వంటి వాటి ద్వారా 246 ఎఫ్.పి.ఓలను రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో ప్రతిపాదించారు. వీటిలో 176 ఎఫ్.పి.ఓలు డైయిరీ, 55 ఎఫ్.పి.లు/గొర్రెలు, మేకలు పెంపకం క్రింద, 10 ఎఫ్.పి.ఓలు కోళ్ళ పెంపకం క్రింద మరియు 5 ఎఫ్.పి.ఓలు పశుదాన, పశుగ్రాసం క్రింద ప్రతిపాదించబడ్డాయి. 176 ఎఫ్.పి.ఓలద్వారా 1.2 లక్ష రైతులను లింక్ చేయ్యడం జరగనుంది.

**పట్టిక 4.9 : పశువుల రంగంలో జిల్లా వారీగా ప్రతిపాదించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు**

| జిల్లాలు | డైయిరీ రైతుల ఉత్తత్పిదారుల సంస్థలు | రైతులు సంఖ్య | గొర్రెలు మరియు మేకలు ఎఫ్.పి.ఓలు | రైతుల సంఖ్య | పౌల్ట్రీ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు | రైతుల సంఖ్య | పశుగ్రాస రైతు ఉత్పత్తిదారుల సంఖ్య | రైతుల సంఖ్య | మొత్తం రైతుల |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అనంతపురం | 13 | 6425 | 11 | 5963 | 0 | 0 | 2 | 214 | 12602 |
| చిత్తూరు | 12 | 6258 | 2 | 1025 | 2 | 981 | 2 | 261 | 8525 |
| కడప | 15 | 7462 | 6 | 3002 | 0 | 0 | 0 | 0 | 10464 |
| తూర్పు గోదావరి | 38 | 18950 | 0 | 0 | 3 | 1475 | 0 | 0 | 20425 |
| గుంటూరు | 9 | 4462 | 6 | 2958 | 1 | 402 | 0 | 0 | 7822 |
| కృష్ణా | 19 | 9462 | 7 | 3468 | 1 | 458 | 1 | 52 | 13440 |
| కర్నూలు | 18 | 9682 | 11 | 5896 | 0 | 0 | 0 | 0 | 15578 |
| నెల్లూర | 5 | 2486 | 2 | 963 | 0 | 0 | 0 | 0 | 3449 |
| ప్రకాశం | 12 | 5998 | 2 | 965 | 0 | 0 | 0 | 0 | 6963 |
| శ్రీకాకుళం | 8 | 4025 | 2 | 952 | 0 | 0 | 0 | 0 | 4977 |
| విశాఖపట్నం | 6 | 3010 | 2 | 905 | 1 | 425 | 0 | 0 | 4340 |
| విజయనగరం | 6 | 3120 | 2 | 920 | 0 | 0 | 0 | 0 | 4040 |
| పశ్చిమ గోదావరి | 15 | 7230 | 2 | 948 | 2 | 918 | 0 | 0 | 9096 |
| మొత్తం | 176 | 88570 | 55 | 27965 | 10 | 4659 | 5 | 527 | 121721 |

Source : Department of Animal Husbandry

పశువిజ్ఞాన శాఖ వారు ప్రస్తుతం ఉన్న కో–ఆపరేటివ్ సోసైటీలను ఎఫ్.పి.ఓలుగా మార్చేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నారు. పాల కో–ఆపరేటివ్‌లు విశాఖ, కృష్ణా, చిత్తూరు జిల్లాల్లో సఫలమైనందున మిగితా 10 జిల్లాలో వీటిని ఎఫ్.పి.ఓలుగా బపరచాలని నిర్ణయించారు. ఈ దశలో, చిన్న మరియు సన్నకారు డైయిరీ రైతుల నుండి పాల సేకరణ, సమూహ శీతలీకరణ మరియు లోకల్‌గా పాల పంపిణీ వంటి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఎఫ్.పి.ఓ.ల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులు ఈ దశలో చేపట్టకూడదని అనుకున్నారు. రైతుల సాధికారతను పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యముగా ఈ ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటు ఒక డిమాండ్‌ను అనుసరించి ఏర్పరచాలని డిపార్ట్‌మెంట్ ఒక ప్రణాళిక సిద్ధం చేసింది.

### 4.2.4 మత్స్య శాఖ

ఎఫ్.పి.ఓల ప్రతిపాదనలో మత్స్య శాఖవారు మిగితా డిపార్ట్‌మెంటల కన్నా ముందు ఉన్నారు. సముద్ర మరియు లోతట్టు సంగ్రహ చేపల పెంపకం ఒక ప్రత్యేక వర్గానికి సాంప్రదాయ వృత్తి. ఈ వృత్తిలో ఉత్పత్తి మరియు ఉత్పాదకత, పర్యావరణంతో ముడిపడి ఉన్నది. సులభముగా పాడైపోయే వస్తువులు అయినందున ఈ శాఖలో మార్కెటింగ్ మరియు ఎక్స్‌పోర్ట్ అంశాలు చాలా కీలకం. కనుక ఎఫ్.పి.ఓలు ఏర్పాటు చేయడంతో అనేక సమస్యలు అధిగమించవచ్చును. డిపార్ట్‌మెంట్ ద్వారా "జోనేషన్ ఆఫ్ అక్వాకల్చర్" అనే ఒక ప్రక్రియ ద్వారా ఆక్వా ఫార్మింగ్‌లో 69 క్లస్టర్లు ఏర్పరచి మరియు రొయ్యల సాగులో కీలక యాజమాన్య పద్ధతులను 11 బృందాలను నిర్మించి వాటి ద్వారా అవలంభించారు. అక్వాకల్చర్‌లో విత్తన ఎంపిక మరియు తెగుళ్ళ యాజామాన్యం, క్లస్టర్ల ద్వారా అవలంభించనున్నారు. ఎఫ్.పి.ఓల నిర్మాణ ఉద్దేశాలు క్రింద స్థాయి నిపుణులు, రైతులు మరియు వాటాదారులకు సరిగ్గా చేరలేదు అని డిపార్ట్‌మెంట్ వారు భావించి వారిలో ఎఫ్.పి.ఓ.ల గురించి సరైన అవగాహన కలిగించడం చాలా అవసరం అని ఉద్దేశించి ఒక ప్రణాళిక ప్రకారం, 65 ఎఫ్.పి.ఓ.లను రాష్ట్ర వివిధ ప్రాంతాలలో ఏర్పాటుకు ప్రతిపాదించారు. వాటి వివరాలు ఈ క్రింద పట్టికలో ఉన్నాయి.

**పట్టిక 4.10 : మత్స్యశాఖలో ప్రతిపాదించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు**

| క్ర.సం. | జిల్లాలు | తాజా నీటి చేప | రొయ్యలు | సముద్రం | మార్కెటింగ్ | ఒకే రకమైన సముద్రచేపలు | పీతలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | తూర్పు గోదావరి | 1 | 11 | 1 | 0 | 0 | 0 | 13 |
| 2 | గుంటూరు | 2 | 4 | 1 | 0 | 0 | 1 | 8 |
| 3 | కృష్ణా | 4 | 10 | 3 | 0 | 1 | 2 | 20 |
| 4 | నెల్లూరు | 0 | 3 | 0 | 0 | 0 | 0 | 3 |
| 5 | ప్రకాశం | 1 | 3 | 3 | 0 | 0 | 0 | 7 |
| 6 | శ్రీకాకుళం | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 7 | విశాఖపట్నం | 0 | 1 | 2 | 0 | 0 | 0 | 3 |
| 8 | విజయనగరం | 0 | 0 | 0 | 1 | 0 | 0 | 1 |
| 9 | పశ్చిమ గోదావరి | 3 | 6 | 0 | 0 | 0 | 0 | 9 |
| | మొత్తం | 11 | 39 | 10 | 1 | 1 | 3 | 65 |

Source: Department of Fisheries

మొత్తం మీద రాష్ట్రంలో 90,853 అక్వా రైతులు ఉన్నారు( 578 గ్రామాలు మరియు 9 కోస్తా జిల్లాలు). కనుక ఒక ఎఫ్.పి.ఓకు 1000 నుండి 1500 సభ్యులు ఉంటారు. 32% చేపలు/రొయ్యలు ఉత్పత్తి ఈ ఎఫ్.పి.ఓల ద్వారా జరుగుతాదని భావిస్తూ, ప్రతిపాదించారు. ఇందులో మార్కెట్ బలపరిచి ఇతర సమస్యలపై కూడా డిపార్ట్‌మెంట్ దృష్టి సారించారు. ఒక సాంకేతిక ప్రణాళిక ప్రకారం డిపార్ట్‌మెంట్ క్లస్టర్లు, క్యాచ్‌మెంట్ ఏరియాలు మరియు కోస్తా గ్రామాలను ఎ.పి.ఎస్.ఎ.సి (ఆంధ్రప్రదేశ్ స్పెస్ అప్లికేషన్ సెంటర్)మ్యాప్‌ల ద్వారా గుర్తించారు. ఈ ఇండస్ట్రీలో ఇప్పటికే బలమైన రైతుల అనుసంధానం ఉన్నప్పటికీ చిన్న మరియు సన్నకారు రైతులను కూడా ఎఫ్.పి.ఓలుగా ప్రతిపాదించాలని నిర్ణయించారు. 65 ఎఫ్.పి.ఓలను ఏర్పాటు చేయడానికి 9.47 లక్షల రూపాయాలు కేటాయించారు.

### 4.2.5. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – (వెలుగు)

ఎస్.ఇ.ఆర్.పి ద్వారా వివిధ సెక్టార్లలలో 79, ఎఫ్.పి.ఓలను ఏర్పరచి చిన్న మరియు సన్నకారు రైతుల జీవనోపాధి పెంపొందించే ప్రణాళిక తయారు చేశారు. ఇందులో 39, ఎఫ్.పి.ఓలు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో ఉన్నాయి. ఎఫ్.పి.ఓల ద్వారా మూడు ముఖ్య ఉద్దేశాలు. 1.ఆదాయం పెంచడం 2. ఖర్చు తగ్గించడం 3. ఉత్పాదకత పెంపొందించడం. ప్రాథమిక సమాచారం ఆధారంగా ఎఫ్.పి.ఓల సంఖ్య నిర్ణయించబడినవి. ముందుగా ఆశక్తి ఉన్న రైతు సంఘాలు (ఎఫ్.ఐ.జి)లను గుర్తించి వాటిని ఎఫ్.పి.ఓలగా బలపరచాలని నిర్ణయంయించారు. పొలాల్లో ప్రదర్శనలు మరియు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ సమాచారాన్ని రైతులకు చేరవేయనున్నారు. రైతుల ఆదాయం 50% పెరగాలనిదే సొసైటి ముఖ్య ఉద్దేశ్యము. వరల్డ్ బ్యాంకు నిధుల సహకారంతో ఈ ఉద్దేశాలను అవలంభించనున్నారు. లైన డిపార్ట్‌మెంట్‌లు మరియు వ్యవసాయ వాటాదారుల మధ్య సరైన సమన్వయ లేకపోవడం పెద్ద సమస్య. దీనిని అధిగమించడమే ప్రధమ లక్ష్యం జిల్లాల వారిగా ప్రతిపాదించిన ఎఫ్.పి.ఓల వివరాలు ఈ క్రింద పట్టికలో ఉన్నాయి. ఇలా రాష్ట్రంలో 8600 రైతులను చేరుకోవడం ఎస్.ఇ.ఆర్.పి లక్ష్యం.

**పట్టిక 4.11 : ఆంధ్రప్రదేశ్‌లో సెర్ఫ్ (ఎస్.ఇ.ఆర్.పి) ప్రతిపాదించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు**

| రైతు ఉత్పత్తి దారుల సంస్థ | ఉత్పత్తులు | జిల్లా పేరు | మండలము | రైతుల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | కంది+వేరుశనగ | అనంతపురం | తనకల్ | 2000 |
| | కంది+వేరుశనగ | అనంతపురం | నల్లచెరువు | 1200 |
| 1 | కంది+వేరుశనగ | అనంతపురం | సింగనమల | 2000 |
| | కంది+వేరుశనగ | అనంతపురం | గార్లదిన్నె | 1200 |
| 1 | వరి+కూరగాయలు | తూర్పు గోదావరి | రౌతులపూడి | 1200 |
| | వరి+కూరగాయలు | తూర్పు గోదావరి | కొత్తనందూరు | 1000 |
| 1 | జీడిపప్పు | తూర్పు గోదావరి | వై. రామవరము | 1200 |
| | జీడిపప్పు | తూర్పు గోదావరి | గంగవరము | 1200 |
| | జీడిపప్పు | తూర్పు గోదావరి | మారెడుమిల్లి | 1400 |
| 1 | జీడిపప్పు | తూర్పు గోదావరి | అడ్డతీగల | 2000 |
| 1 | జీడిపప్పు | తూర్పు గోదావరి | రామచంద్రవరము | 3200 |
| 1 | జీడిపప్పు | తూర్పు గోదావరి | రాజవొమ్మంగి | 2000 |
| 1 | జీడిపప్పు | తూర్పు గోదావరి | దేవిపట్నము | 800 |
| 1 | మిరప | గుంటూరు | అమరావతి | 1000 |
| | మిరప | గుంటూరు | క్రోసూరు | 1000 |
| 1 | మిరప | గుంటూరు | కాకుమాను | 600 |
| | మిరప | గుంటూరు | పెద్దనందిపాడు | 600 |
| 1 | శనగ+మిరప | కడప | మైలవరము | 800 |
| | శనగ+మిరప | కడప | జమ్మలమడుగు | 800 |
| 1 | కంది+వేరుశనగ | కడప | గాలివీడు | 800 |
| | కంది+వేరుశనగ | కడప | చక్రాయపేట | 800 |

| రైతు ఉత్పత్తి దారుల సంస్థ | ఉత్పత్తులు | జిల్లా పేరు | మండలము | రైతుల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | వరి+మినుము | కృష్ణా | ఎ.కొండూరు | 600 |
| | వరి+మినుము | కృష్ణా | గంపలగూడెము | 1000 |
| 1 | మిరప+కూరగాయలు | కృష్ణా | వీరుల్లపాడు | 1000 |
| | మిరప+కూరగాయలు | కృష్ణా | జి.కొండూరు | 800 |
| 1 | కంది | కర్నూలు | వెల్దుర్తి | 1800 |
| | కంది | కర్నూలు | బేతంచెర్ల | 1400 |
| 1 | కంది | కర్నూలు | ఆత్మకూరు | 1000 |
| | కంది | కర్నూలు | కొత్తపల్లి | 1000 |
| 1 | వరి+మినుము | నెల్లూరు | సిద్ధాపురము | 1400 |
| | వరి+మినుము | నెల్లూరు | బాలయపల్లి | 1600 |
| 1 | వరి+మినుము | నెల్లూరు | కలువోయ | 1000 |
| | వరి+మినుము | నెల్లూరు | పొదలకూరు | 1400 |
| 1 | కంది+మినుము | ప్రకాశము | కనిగిరి | 1400 |
| | కంది+మినుము | ప్రకాశము | హనుమంతునిపాడు | 1000 |
| 1 | వరి+కంది | ప్రకాశము | అద్దంకి | 1000 |
| | వరి+కంది | ప్రకాశము | మద్దిపాడు | 1000 |
| 1 | జీడిపప్పు | శ్రీకాకులము | సీతంపేట | 2600 |
| 1 | జీడిపప్పు | శ్రీకాకులము | బామిని | 1000 |
| | జీడిపప్పు | శ్రీకాకులము | పాత్తూరు | 1400 |
| 1 | జీడిపప్పు | శ్రీకాకులము | మెలియపుట్టి | 1200 |
| | జీడిపప్పు | శ్రీకాకులము | మందస | 2400 |
| 1 | జీడిపప్పు | శ్రీకాకులము | హిరమండలము | 800 |
| | జీడిపప్పు | శ్రీకాకులము | పాతపట్నం | 1000 |
| 1 | జీడిపప్పు | శ్రీకాకులము | వజ్రపుకొత్తూరు | 1200 |
| 1 | జీడిపప్పు | విశాఖపట్నము | గొలుగొండ | 2000 |
| | జీడిపప్పు | విశాఖపట్నము | నర్సీపట్నము | 800 |
| 1 | పసుపు+కాఫీ | విశాఖపట్నము | గంగరాజు మడుగుల | 1800 |
| 1 | కూరగాయలు | విశాఖపట్నము | డుంబ్రిగూడ | 1000 |
| | కూరగాయలు | విశాఖపట్నము | అరకు వ్యాలీ | 1000 |
| 1 | పసుపు+కాఫీ | విశాఖపట్నము | చింతపల్లి | 1400 |
| 1 | జీడిపప్పు | విజయనగరము | మెరకముడి డ్యామ్ | 1400 |

| రైతు ఉత్పత్తి దారుల సంస్థ | ఉత్పత్తులు | జిల్లా పేరు | మండలము | రైతుల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | కూరగాయలు | విజయనగరము | రామభద్రాపురము | 1200 |
| 1 | జీడిపప్పు | విజయనగరము | గుమ్మలక్ష్మీపురము | 2200 |
| 1 | జీడిపప్పు | విజయనగరము | కురుపము | 2400 |
| 1 | జీడిపప్పు | విజయనగరము | సాలూరు | 2200 |
| 1 | జీడిపప్పు | విజయనగరము | పార్వతీపురము | 1800 |
| | జీడిపప్పు | విజయనగరము | మక్కువ | 1200 |
| 1 | వరి+మినుము | పశ్చిమ గోదావరి | ద్వారకా తిరుమల | 1000 |
| | వరి+మినుము | పశ్చిమ గోదావరి | నల్లజర్ల | 1000 |
| 1 | కూరగాయలు+వరి | పశ్చిమ గోదావరి | గోపాలపురము | 1000 |
| | కూరగాయలు+వరి | పశ్చిమ గోదావరి | తల్లపుడి | 800 |
| 1 | కూరగాయలు | చిత్తూరు | కుప్పం | 1600 |
| | కూరగాయలు | చిత్తూరు | గుడిపల్లి | 1200 |
| 1 | కూరగాయలు | చిత్తూరు | రామ కుప్పం | 1200 |
| | కూరగాయలు | చిత్తూరు | శాంతిపురము | 1600 |
| 39 | | మొత్తము | | 86600 |

## అధ్యాయము-5 : ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థితి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థితి 4 వ అధ్యాయములో చెప్పబడిన విధంగా ప్రస్తుత అధ్యయనం ఇప్పుడు అమలులో ఉన్నటువంటి మరియు కొత్తగా రూపొందించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలను గురించి వివరిస్తుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు ఇక్రిసాట్ బృందంచే సందర్శించబడ్డారు మరియు ముఖాముఖి సమావేశం జరిగింది. ఇది మన రాష్ట్రం లో మే-ఆగష్టు 2016 లో జరిగింది. మొట్ట మొదటి సర్వేలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 45 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, 12 జిల్లాలను పూర్తి చేసాయి. ఎంపిక చేయబడినటువంటి రైతు ఉత్పత్తిదారుల సంస్థల సమాచారం కొరకు సందర్భ పరిశీలన మరియు ప్రశ్నించే విధానంను ఎంపిక చేసుకున్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ స్థాయిలో సేకరించినటువంటి ప్రథమ సమాచారం మరియు ఇతర సమాచారంను ఈపాఠాన్ని క్లుప్తీకరించడానికి ఉపయోగించడం జరిగింది.

**పట్టిక 5.1 : అధ్యయనంలో ప్రాథమిక సర్వే కవరేజ్**

| క్ర.సం. | జిల్లా | వాటి కింది మండలాలు | రైతు ఉత్పత్తిదారుల సంస్థ ముఖాముఖి సమావేశాలు | | | ఎఫ్.పి.ఓ. క్రింద భాగాలు | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | చేయాలనుకున్నవి | చేస్తున్నవి | మొత్తం | వ్యవసాయ | ఉద్యానవన | పశువులు | చేపలు |
| 1. | కృష్ణా | 5 | 1 | 4 | 5 | 1 | 2 | 0 | 2 |
| 2. | గుంటూరు | 3 | 5 | 1 | 6 | 4 | 0 | 1 | 1 |
| 3. | కడప | 4 | 3 | 1 | 4 | 1 | 1 | 1 | 1 |
| 4. | కర్నూలు | 3 | 2 | 1 | 3 | 2 | 0 | 1 | 0 |
| 5. | ప్రకాశం | 2 | 1 | 1 | 2 | 1 | 0 | 1 | 0 |
| 6. | తూర్పు గోదావరి | 5 | 5 | 1 | 6 | 0 | 3 | 0 | 3 |
| 7. | పశ్చిమ గోదావరి | 3 | 4 | 1 | 5 | 5 | 0 | 0 | 0 |
| 8. | విశాఖపట్నం | 5 | 5 | 0 | 5 | 0 | 3 | 1 | 1 |
| 9. | చిత్తూరు | 3 | 3 | 0 | 3 | 0 | 2 | 1 | 0 |
| 10. | నెల్లూరు | 3 | 0 | 3 | 3 | 0 | 3 | 0 | 0 |
| 11. | విజయనగరం | 2 | 0 | 2 | 2 | 2 | 0 | 0 | 0 |
| 12. | శ్రీకాకుళం | 1 | 1 | 0 | 1 | 0 | 1 | 0 | 0 |
| | మొత్తం | 39 | 30 | 15 | 45 | 16 | 15 | 6 | 8 |

త్వరిత సమాచారం కొరకు 12 జిల్లాలకు సంబంధించిన 39 మండలాలను పూర్తి చేసారు. ఉన్నటువంటి 45 రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో వ్యవసాయం మొదటి స్థానాన్ని, ఉద్యానవనం రెండవ స్థానాన్ని, చేపల పెంపకం, పశువుల పెంపకం తరువాత స్థానాన్నివరుసగా పొందినవి. గుర్తించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థ లలో 1/3వ వంతు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వివిధ భాగాల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నాయి. సర్వే నుంచి సేకరించిన సమాచారం పట్టికలో చేరవేయడమైనది. సర్వే నుంచి సేకరించిన సమాచారాన్ని రెండు ప్రత్యేక విభాలుగా పొందుపరిచారు. అమలు చేయాలనుకున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థ

మరియు అమలులో ఉన్నటువంటి రైతు ఉత్పత్తిదారుల సంస్థ దీని వలన రైతు ఉత్పత్తిదారుల సంస్థ గురించి వాటి కార్యక్రమాల గురించి వివరంగా అర్థమవుతుంది.

## 5.1 అమలులో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల పరిధి అధ్యయనం నుంచి మెళకువలు :

30 ఉద్దేశించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల నుండి ఉత్పత్తి మెళకువలు సమగ్రంగా మరియు క్రింది ఉపభాగాలు వివరంగా చర్చించబడ్డాయి.

### 5.1.1 ప్రకృతి మరియు సంస్థాగత నిర్మాణం (ప్రతిపాదిత) :

ప్రతిపాదించిన/ఉద్దేశించబడిన ఎఫ్.పి.ఓ. ల యొక్క సంస్థాగత నిర్మాణం ఈ క్రింది 5.2 పట్టికలో క్లుప్తంగా విశ్లేషించబడింది. సుమారు 1/3 వంతు ఉద్దేశించబడిన ఎఫ్.పి.ఓ.లు వ్యవసాయ ఆధారిత రంగాలకు సంబంధించబడినవి. తరువాతవి ఉద్యానవన శాఖ (30%), మత్స్య శాఖ (20%), పశుసంవర్ధక శాఖ (17%). సుమారు సగం ఉద్దేశించబడిన ఎఫ్.పి.ఓ.లు (ఇంకా ప్రణాళిక దశ లోనే ఉన్నాయి). ప్రభుత్వ రంగ సంస్థల సహాయంతో నడుస్తున్నాయి (అవి వ్యవసాయం/ఉద్యానవన శాఖ/ పశుసంవర్ధక శాఖ/మత్స్యశాఖ). మిగతా 43% ప్రభుత్వేతర లేదా ఉదార సంస్థలు, పలు మండలాలలో ఉండే వాటి సాయంతో నడుస్తున్నాయి. 6.7% ఎఫ్.పి.ఓ.లు బహుళ ఎయిడెడ్ సహకార సంస్థల సాయంతో నడుస్తున్నాయి.

**పట్టిక 5.2 : ప్రతిపాదించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రకృతి మరియు సంస్థాగత నిర్మాణం**

| ఉపభాగాలు | రైతు ఉత్పత్తిదారుల సంస్థ | సహాయ సంస్థలు | పి.ఒ.పి.ఐ పాత్ర మెళకువ | ఆర్.ఎస్.ఎ పాత్ర యొక్క మెళకువ |
|---|---|---|---|---|
| వ్యవసాయ శాఖ | 10 | ప్రభుత్వ–5<br>ఎన్.జి.వో–5 | తెలుసు | తెలుసు–1<br>తెలియదు–9 |
| ఉద్యానవన శాఖ | 9 | ప్రభుత్వ–4<br>మ్యాక్స్–2<br>ఎన్.జి.వో–3 | తెలుసు | తెలుసు–4<br>తెలియదు–5 |
| పశుసంవర్ధక శాఖ | 5 | ప్రభుత్వ–2<br>ఎన్.జి.వో–3 | తెలుసు | తెలుసు–5 |
| మత్స్య శాఖ | 6 | ప్రభుత్వ–2<br>ఎన్.జి.వో–2 | తెలుసు | తెలుసు–4<br>తెలియదు–2 |

POPI: Producer Organization Promoting Institutions

RSA: resource support agency(Indian Grameen Service is the nodal agency for NABARD promoted FPOs in AP)

సుమారు అన్ని ప్రతిపాదించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో ఉన్న ప్రముఖ వ్యక్తులకు పి.ఒ.పి.ఐ యొక్క పాత్ర మీద అవగాహన ఉంది. కానీ అందులో సగం మందికి రైతు ఉత్పత్తిదారుల సంస్థలు స్థాపించడంలో ఆర్.ఎస్.ఎ యొక్క పాత్ర గురించి మాత్రమే అవగాహన ఉంది. ఫలితాలు పరిశీలించిన మీదట ఎఫ్.పి.ఓ.యొక్క ఉద్దేశ్యం మరియు మిగిలిన రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క పాత్రలు ఇంకా చిన్న, సన్నకారు రైతులకు సరిగా చేరుకోలేదు. ప్రతిపాదించిన 30 ఎఫ్.పి.ఓ.లలో ఒకే ఒక్క ఎఫ్.పి.ఓ. ఇంకా ధృవీకరణ పూర్తి చేసుకోలేదు. ఈ వర్గీకరణ వివిధ ఉపభాగాలకు కొంచెం కొంచెం మార్పులు ఉంటాయి. పెద్ద సంఖ్యలో ఎఫ్.పి.ఒ. లు ఇంకా కనుగొన్న స్థాయిలో ఉండి “ప్రారంభించేస్థాయిలో” వర్గీకరణ చేయబడ్డాయి. ఈ దశలో ఉన్నవి ఇంకా ధృవీకరించి ఆ తరువాత ప్రారంభించాలి. చాలామంది సూచించిన వ్యక్తులు ఈ ధృవీకరణ పూర్తి కావడానికి 6–12 నెలలు పడుతుందని భావిస్తున్నారు. సుమారు 50,000 వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. అది ఒక ఎఫ్.పి.ఒ.కి మాత్రమే

మరికొందరు మాకు అంత డబ్బు లేదా పెట్టుబడి లేదని భావిస్తున్నారు. కచ్చితంగా వారికి వారి యొక్క పాత్రల గురించి అవగాహన కల్పించాలి.

### 5.1.2 పి.ఒ.పి.ఐస్ మరియు ఆర్.ఎస్.ఎ.

పి.ఒ.పి.ఐ మరియు ఆర్.ఎస్.ఎ పాత్ర ఎఫ్.పి.ఓ. స్థాపించిన ప్రారంభ దశలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. పి.ఒ.పి.ఐ. కు మరియు ఆర్.ఎస్.ఎ యొక్క కార్యకలాపాలు వైవిధ్యంగా ఉంటాయి. అవి 5.3 పట్టికలో పొందుపరచబడినది.

**పట్టిక 5.3 : పి.ఓ.పి.ఐ మరియు ఆర్.ఎస్.ఏ చేత ప్రారంభించబడిన కార్యకలాపాల ఆధారంగా విభజించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు***

| ఎన్ని పి.ఒ.పి.ఐ కార్యకలాపాలు పూర్తి అయ్యాయి | ఎన్ని ఎఫ్.పి.ఓ.లు(30) | ఎన్ని ఆర్.ఎస్.ఎ. కార్యకలాపాలు పూర్తి అయ్యాయి | ఎన్ని ఎఫ్.పి.ఓ.లు (30) |
|---|---|---|---|
| 1 | 8 | 0 | 12 |
| 2 | 2 | 1 | 1 |
| 3 | 2 | 2 | 6 |
| 4 | 8 | 3 | 6 |
| 5 | 2 | 4 | 5 |
| 6 | 2 | | |
| 7 | 1 | | |
| 8 | 5 | | |

*Refer check list of activities for POPI/RSA separately in the Questionnaire's (Annexure 3.2)

పలు రకాల పనులు స్థాపించిన తరువాత సూచిత స్థాయి రూపంలో పి.ఒ.పి.ఐ మరియు ఆర్.ఎస్.ఎ కార్యకలాపాలకు సంబంధించిన ప్రతిపాదిత ఎఫ్.పి.ఓ.లను విశ్లేషించారు. మొత్తం నమూనాలను విశ్లేషించిన తరువాత ప్రతిపాదించిన అన్ని ఎఫ్.పి.ఓ.ల నుండి 5 మాత్రమే పి.ఒ.పి.ఐ మరియు ఆర్.ఎస్.ఎ కార్యకలాపాలనుతనిఖీ చేసాయి. 26.7% మొత్తం ఎఫ్.పి.ఓ.లు పలు కారణాల వలన ప్రారంభదశలోనే ఉన్నాయి (పి.ఒ.పి.ఐ కార్యకలాపాలలో). 40% మొత్తం నమూనాలు ఆర్.ఎస్.ఎ కార్యకలాపాలను ఇంకా ఆరంభం చేయలేదు. ఈ ఫలితాల ప్రారంభించిన కార్యక్రమాల ఆధారంగా ఒక సాధారణ సంచిత స్థాయి పి.ఒ.పి.ఐ అంతటా అభివృద్ధి మరియు ఆర్.ఎస్.ఎ జాబితాకార్యకలాపాలు మరియు తదనుగుణంగా ప్రతిపాదిత ఎఫ్.పి.ఓస్ మొత్తం నమూనా నుంచి ప్రశ్నాపత్రం అన్ని చెక్ జాబితా పి.ఒ.పి.ఐ మరియు ఆర్.ఎస్.ఎ కార్యకలాపాలు రెండు ప్రారంభించారు. మొత్తం 30 నమూనాలను సేకరించారు. మొత్తం ఎఫ్.పి.ఓస్ లో 26.7% ప్రారంభ దశలోనే వివిధ కారణాల వలన ఉన్నాయి. మొత్తంగా 40% పి.ఒ.పి.ఐ కార్యకలాపాలు ఇంకా ప్రారంభించలేదు. ఈ పరిశీలన వలన రుజువైనది ఏమనగా ప్రారంభించిన పి.ఒ.పి.ఐ కార్యకలాపాలు చాలా వరకు దుర్భరమైన స్థితిలో ఉన్నాయి.

### 5.1.3 రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు దశ :

పరిశీలిస్తున్న జిల్లాలలో ఎఫ్.పి.ఒ. నమూనా వర్గీకరణ "ఎఫ్.పి.ఓ.ఆరంభ స్థాయి పై" ఆధారపడి ఉంటుంది.పట్టిక 5.4 లో సంగ్రహించిన సమాచార రూపంలో ఈ ఎఫ్.పి.ఓ. యొక్క ఉపభాగాల యొక్క పరిణామ క్రమాన్ని వివరించారు. మొత్తం ప్రతిపాదించిన ఎఫ్.పి.ఒ.లలో 46.7% ఇంకా ధృవీకరణ స్థాయిలోనే ఉన్నాయి. ఇంకా 33.3% ప్రతిపాదించిన ఎఫ్.పి.ఓ.ల పంట సమూహం లేదా రంగాలు ఇప్పుడే కనుగొన్నారు. 16.7% ధృవీకరణ స్థాయిని పూర్తి చేసాయి కాని ఇంకా పని చేయడం

లేదు.ఎఫ్.పి.ఓ నమూనాలు వివిధ దశలలో ఏర్పడిన, ఎఫ్.పి.ఓ జిల్లాల వారీగా వర్గీకరించబడినవి. టేబుల్ 5.4 అందించిన సంగ్రహ సమాచారాన్ని ఉపరంగాలలో ఎఫ్.పి.ఓ ఏర్పాటు వారి దశలలో వర్గీకరించినపుడు దాదాపు సగం నమూనాలు (46.7%) కేవలం ఏర్పాటు మరియు నమోదు ప్రక్రియలు మాత్రమే చేపట్టడం జరిగింది. ప్రతిపాదిత నమూనా యొక్క మరో 33.3% కేవలం ముందుకు తరలించడానికి లేదా పంట సమూహాలను గుర్తించడం జరిగింది. వీటిలో సుమారు 16.7% కేవలం నమోదు ప్రక్రియ పూర్తి చేసిన మిగతాకార్యక్రమాలు జరగడం లేదు. కానీ ప్రతిపాదిత నమూనాలలో 30 వాటాలలో నమోదు ప్రక్రియ కూడా జరగడం లేదు. వర్గీకరణ ఉపరంగానికి–ఉపరంగానికి మారుతుంది. కానీ ఎక్కువ మంది ఎఫ్.పి.ఓ లు ఏర్పాటు చేయడానికి తగిన స్థలాన్ని లేదా పని ప్రారంభించిన వాటిని గుర్తించారు. ఎఫ్.పి.ఓలు ఏర్పాటు చేయటం ఒకటే మార్గంగా దూరదృష్టి కలిగిన వ్యక్తులు ఆలోచించారు. ఈ వ్య క్తులు ఎఫ్.పి.ఓ నమోదు ప్రక్రియ ముగియడానికి ఆరు నుండి పన్నెండు నెలల కనిష్ట సమయం పడుతుందని వ్యక్తం చేశారు. ఒక్కొక్క ఎఫ్.పి.ఓ.ని నమోదు చేయడానికి 50,000 రూపాయలు ఖర్చు అవుతుందని మరియు వారి వద్ద తగినంత నిధులు లేవని అభిప్రాయ పడటం జరిగింది.

**పట్టిక 5.4 : రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు దశలు**

| ఉపభాగం | స్థాయి | ఎన్ని ఎఫ్.పి.ఒ.లు (30) |
|---|---|---|
| వ్యవసాయ శాఖ(10) | ధృవీకరించారు కాని పనిచేయడం లేదు | 1 |
| | ఉన్నాయి కాని ధృవీకరించబడలేదు | 1 |
| | సమూహంగా ఏర్పడటానికి పని ప్రారంభించాయి | 2 |
| | ఇంకా గమనించలేదు | 6 |
| ఉద్యానవన శాఖ(9) | ధృవీకరించారు కాని ఆరంభించలేదు | 2 |
| | ఉన్నయి కాని ధృవీకరించబడలేదు | 0 |
| | సమూహంగా ఏర్పడ్డాయి | 4 |
| | ఇంకా గమనించలేదు | 3 |
| పశుసంవర్ధక శాఖ(5) | ధృవీకరించారు కాని ఆరంభించలేదు | 0 |
| | ఉన్నాయి కాని ధృవీకరించబడలేదు | 0 |
| | సమూహంగా ఏర్పడ్డాయి | 4 |
| | ఇంకా గమనించలేదు | 1 |
| మత్స్య శాఖ(6) | ధృవీకరించారు కాని ఆరంభించలేదు | 2 |
| | సమూహంగా ఏర్పడ్డాయి | 4 |

### 5.1.4 సభ్యత్వ నమూనా మరియు సహకార వాటా

ప్రతిపాదించిన ఎఫ్.పి.ఓ.లు మరియు ఉపభాగాలను అర్థం చేసుకోవడానికి వాటి యొక్క సభ్యత్వ నమూనా మరియు వాటా శాతం తెలుసుకోవడానికి చాలా ఆసక్తి కరంగా ఉంటాయి. పట్టిక 5.5 లో పొందుపరచబడినది.

50% ఎఫ్.పి.ఓ.లు సభ్యత్వం అంచనాగా 51 నుండి 500 మధ్యలో వాటి యొక్క ఉపభాగాలకు ఉంటుంది. 13.3% ఎఫ్.పి.ఓ.ల లక్ష్యం ఒక ఎఫ్.పి.ఓ.కి 500 కి పైగాసభ్యత్వాన్ని ఆశిస్తుంది. 30% ఎఫ్.పి.ఓ.ల సభ్యత్వ లక్ష్యం 50 కంటే తక్కువ. వ్యవసాయశాఖ

ఉపభాగం అయిన ప్రకృతి వ్యవసాయం ఈ ఎఫ్.పి.ఓ.ల ఆధ్వర్యంలో ఉంటుంది. వాటా శాతం విలువ ప్రతి ఉపభాగానికి మరియు ఒక ఎఫ్.పి.ఓ.కి మరో ఎఫ్.పి.ఓ.కి మారుతుంది. అందులో చాలా 10 రూ॥ నుండి ప్రారంభించారు. మరికొన్ని 100 రూ॥ లేదా దాని గుణితాల పెట్టుబడితో ప్రారంభించారు.

**పట్టిక 5.5 : లక్ష్యం సభ్యత్వం నమూనా మరియు యూనిట్ వాటా విలువలు**

| ఉపభాగం | సరాసరి సభ్యత్వ సంఖ్య | ఎఫ్.పి.ఓ.ల సంఖ్య | వాటా శాతం (రూ) |
|---|---|---|---|
| వ్యవసాయ శాఖ(10) | <50 | 5 | 100 |
| | 51-100 | 4 | 10-2500 |
| | >500 | 1 | 1000 |
| ఉద్యానవన శాఖ(9) | <50 | 1 | NA |
| | 51-100 | 3 | 100 |
| | >500 | 3 | 50-100 |
| | NA | 2 | NA |
| పశుసంవర్ధక శాఖ(5) | <50 | 0 | – |
| | 51-100 | 5 | 10-1500 |
| | >500 | 0 | - |
| మత్స్య శాఖ(6) | <50 | 3 | 1500 |
| | 51-100 | 3 | |
| | >500 | 0 | 10-1000 |

NA: Not yet decided

### 5.1.5 రైతు ఉత్పత్తిదారుల సంస్థల సభ్యుల కూర్పు

రై.ఉ.సం తాలుక సుస్థిరత మరియు ముందుకు వెళ్ళడం అనేది సభ్యత్వం మీద ఆధారపడి ఉంటుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థల లక్షణాలు క్రింద పట్టికలో ఇవ్వడం జరిగింది.సుమారు 50% రై.ఉ.సం.లు చిన్న సన్నకారు రైతులను సభ్యులుగా చేర్చుకున్నాయి. మిగతావాటిలో తొమ్మిది 50–99% వరకు చిన్న సన్నకారు రైతులను సభ్యులుగా చేర్చుకుంటున్నారు. మిగతావి 50% తక్కువమంది చిన్న సన్నకారు రైతులను సభ్యులుగా చేర్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న చేపల ఉత్పత్తి సంఘాలలో చాలా వరకు మధ్యతరగతి మరియు పెద్దరైతులనీ సభ్యులుగా చేర్చుకున్నాయి. అందుచేత కొత్తవాటిలో చాలా వరకు చిన్న సన్నకారు రైతులను సభ్యులుగా చేర్చుటకు నిర్ణయించడమైనది.

**పట్టిక 5.6 : రైతు ఉత్పత్తిదారుల సంస్థల సభ్యుల కూర్పు మరియు స్వభావం**

| మొత్తం సభ్యులలో చిన్న సన్నకారు రైతుల శాతం | రైతు ఉత్పత్తిదారుల సంఖ్య (ఎన్=30) |
|---|---|
| 100% | 15 |
| 80–99% మధ్య | 3 |
| 50–79% మధ్య | 6 |
| 50% కన్నా తక్కువ | 4 |
| వేరేరకం | 2 |

### 5.1.6 భౌగోళిక మరియు వస్తువు విస్తరణ(కవరేజ్)

ప్రాథమిక సర్వే ఆధారంగా భౌగోళిక మరియు సరకుల విస్తరణను ఉప విభాగాల వారీగా అధ్యయనం చేయడం జరిగింది. సహజంగా ఈ విస్తరణ అనేది వ్యవసాయ, ఉద్యాన రంగాలలో 500హె కంటె తక్కువగా ఉంది. దీన్ని బట్టి ఈ చిన్న రై.ఉ.సంలు అంత సుస్థిరమైనవి, ఆర్థికంగా నిలదొక్కుకునేవి కావని అర్థమవుతోంది. అదే పశుసంవర్ధక విభాగంలో ఇవి కొంతవరకు సమంజసమైన సంఖ్యలో ఉన్నాయి. చేపల రైతు ఉత్పత్తిదారుల సంస్థలు 100హె కంటే తక్కువ విస్తీరంలో ఉన్నాయి. ఇవన్నీ కూడా భవిష్యత్తులో రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఆర్థిక స్థితిగతుల మీద, సుస్థిరత మీద, సామర్థ్య వినియోగం మీద కూడా ప్రభావం చూపుతాయి. ఇంకొక పెద్ద సమస్య ఏమంటే 90% మంది ఎంత వరకు వనరులను ఉపయోగించుకోవాలో, భవిష్యత్తు ప్రణాళిక ఎంతవరకు బాగుంటుందో నిర్ణయించుకోలేక పోతున్నారు. కాని ఇందులో ప్రధానంగా గుర్తుంచుకోవలసిన విషయం రైతు ఉత్పత్తిదారుల సంస్థల నమోదుకు ముందే వ్యాపార ప్రణాళిక సిద్ధంగా ఉండాలి.

**పట్టిక 5.7 : భౌగోళిక మరియు వస్తువు విస్తరణ**

| ఉపవిభాగము | బౌగోళికవిస్తీర్ణం (హె/జంతువుల సంఖ్య) | రైతు ఉత్పత్తిదారుల సంస్థలు | సరకుల విస్తరణ |
|---|---|---|---|
| వ్యవసాయం(10) | <100 హె | 3 | ఆహర ధాన్యాలు, వాణిజ్య |
| | 101–500 హె > | 2 | పంటలు, కూరగాయలు |
| | 500హె | 5 | |
| ఉద్యానవనం | <100 హె | 2 | మామిడి అరటి, కొబ్బరి, |
| | 101–500 హె | 3 | జీడిపూలు |
| | > 500 హె | 4 | |
| పశుసంవర్ధకం | <1000 పశువులు | 3 | పాలు , పాల ఉత్పత్తులు |
| | >1000 పశువులు | 2 | |
| చేపలు | <100హె | 6 | చేపలు, రొయ్యలు ము॥నవి |

### 5.1.7 ప్రతిపాదిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల కార్యాచరణ

వ్యవసాయానికి సంబంధించిన ఎఫ్.పి.ఓలలో అత్యధికంగా (90% మంది) నియంత్రిత విపణి పరిధిలోనే ఉన్నారు. ఇక్కడ మరో సమస్య ఏమనగా స్థానికంగా ఉన్న నిమంత్రిత విపణి కేంద్రాల కన్నా మెరుగైన సదుపాయాలు కల్పించటం. ఉద్యానవనానికి సంబంధించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఎక్కువగా నియంత్రిత విపణికి దూరంగా ఉన్నాయి. కనుక ఈ సంఘాల అభివృద్ధికి అవకాశం ఉంది. అదే విధంగా మత్స్య రంగంలో నియంత్రిత మార్కెట్‌లు తక్కువగా ఉంటాయి. 90 శాతం అనియంత్రిత విపణిలోనే ఉన్నాయి. కాబట్టి మత్స్య ఎఫ్.పి.ఓలలో అభివృద్ధి అవకాశాలు మెండు.

### 5.1.8 ఆర్థిక మూలాలు మరియు అందే విధానం

సహజంగా ఒక ఎఫ్.పి.ఓ. పెట్టాలంటే చాలా వనరులు ఆర్థిక పరంగా అవసరం. అందరికీ ఈ ఎఫ్.పి.ఓ. గురించి అవగాహన కల్పించడం ప్రాముఖ్యమైనది. సరియైన పద్ధతిలో ఈ వనరులను ఉపయోగించడం ముఖ్యం. సుమారు 60% మంది ఎఫ్.పి.ఓ.లను నడిపించే ప్రధాన వ్యక్తులకు దీనిపై అవగాహన లేదు. కానీ 40% మందికి అవగాహన ఉంది. ఈ సమస్యను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం 12 వ సెషన్‌లో నియమ నిబంధనలను గురించి పొందుపరిచింది. సహజంగా నమోదు చేసుకోవడానికి 50,000/- ఖర్చు అవుతుంది. ఇది రైతులపై చాలా భారాన్ని వేస్తుంది. ఈ ఎఫ్.పి.ఓ.లు పంట ఉత్పత్తుల అమ్మక విక్రయాలలో

ఉంటే పన్ను భారం పడదు. కానీ ఒకవేళ పంట ఉత్పత్తిని ప్రాసెస్ చేసి సంస్థ పేరు మీద విలువ ఆధారిత ఉత్పత్తిగా అమ్మితే 5-14% వరకు పన్ను పడుతుంది.

### 5.1.9 మౌళిక వసతుల ఏర్పాటు

ప్రధాన అవసరాలు అనగా నిల్వ స్థలాలు, వేరు చేసే సదుపాయాలు శాస్త్రీయంగా కోత అనంతర పరిజ్ఞానం రవాణా సౌకర్యాలు మొదలైనవి సహజంగా ఎక్కువ శాతం మంది ఈ రవాణా సదుపాయంలో పాల్గొనాలని ఆలోచిస్తున్నారు. కానీ ఈ రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయటం ఖర్చుతో కూడిన పని మరియు భవిష్యత్తు పై ముందు చూపు ఉండాలి. కేవలం 30% మంది మాత్రమే (ఎఫ్.పి.ఓ.) వాటి యొక్క సేవలను సభ్యులకు అందిస్తున్నాయి. దీనిలో ఆశక్తి పరచే విషయం ఏమిటంటే ఎక్కువ శాతం ఎఫ్.పి.ఓ. లు ఉద్యానవన మరియు చేపల రకాలకు సంబంధించిన వారు. కానీ మిగతా 70% ఎఫ్.పి.ఓ. లు సరైన సదుపాయాలు కల్పించడం లేదు. దీనిని బట్టి మనకు తెలుస్తుందేమనగా ఎక్కువ ఎఫ్.పి.ఓ. లు ఇంకా మొదటి స్థాయిలోనే ఉన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం 12వ సెక్షన్‌లో వాటి యొక్క దిశా నిర్దేశాలను ఆర్థిక పరంగా సూచిస్తుంది.

### 5.1.10 రైతుల శిక్షణ అవగాహన సృష్టి

రైతులకు శిక్షణ మరియు అవగాహన మొదటి దశలో ఇవ్వడం ద్వారా అనేక మంది ఎఫ్.పి.ఓ. లు సభ్యులుగా మార్చవచ్చు. అవసరమైనప్పుడు మాత్రమే తీసుకు వెళ్లి కొత్త విజ్ఞానాన్ని విలువ ఆధారిత జోడింపు అవకాశాలు తెలుసుకోవడం మరియు సరిగ్గా పనిచేస్తున్న ఎఫ్.పి.ఓ. లను సందర్శించడం 90% మంది ఎఫ్.పి.ఓ. లు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నాయి. మిగతా 10% ఇంకా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టుటలేదు.

### 5.1.11ముందస్తు ఆదాయ మరియు వ్యయాల అంచనా

ఖర్చు మరియు ఆదాయం అంచనా వేయడం చాలా ప్రాముఖ్యమైన అడుగు. ఈ అంచనా ద్వారా ఎంత ఖర్చు అవుతుందో ఎంత ఆదాయం వస్తుందో తెలుస్తుంది. ముందు మరియు వెనుక చూపు వ్యాపారం చాలా అవసరం. అలాగే బజారు అవసరాలకు అనుగుణంగా తయారు చేసే వస్తువులను అంచనా వేయడం చాలా ముఖ్యమైనది. ఇవన్నీ చేయడం వల్ల మనకి ఎంత ఖర్చు అవుతుందో ఎంత ఆదాయం వస్తుందో తెలుస్తుంది. కానీ 36.6% మంది మాత్రమే ఈ అంచనాలు వేస్తున్నారు. 2/3 వంతు మంది ఇంకా ఈ వ్యాపార ప్రణాళికలు సిద్ధం చేసుకోలేదు. కానీ ప్రభుత్వం సెక్షన్ 12 లో వీటి దిశా నిర్దేశాలను గురించి పొందుపరచడం జరిగింది.

### 5.1.12 ప్రధాన అడ్డంకులు మరియు పరిమితులు

అనేకమైన సమస్యలు వాటి పరిధులు ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సూచించిన సభ్యులు చెప్పడం జరిగింది. వాటిని పట్టిక 5.8లో చెప్పడం జరిగింది.

**పట్టిక 5.8 : రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటులో ప్రధాన అడ్డంకులు**

| ఉపవిభాగం | అవరోధం |
|---|---|
| వ్యవసాయం : | ఆర్థిక సహాయం అవసరం |
| | భవిష్యత్తు విలువపై అవగాహన లోపం |
| | తక్కువ అవగాహన మరియు ఆశక్తి లేకపోవడం |
| | మధ్యవర్తులు కొనుగోలు విక్రయాలలో ఉండటం |
| | సరైన శాస్త్రవేత్తల సూచనలు లేకపోవడం |
| | సేంద్రీయ వ్యవసాయ ధృవీకరణ మరియు వాటి మార్కెటింగ్ చుట్టూ ఉన్న సదుపాయాలు |
| | సరైన ధృవీకరణ లేకపోవడం వల్ల కలిగే సమస్యలు |
| | సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల ముఖ్యంగా విలువ జోడింపులేకపోవటం |

**ఉద్యానవనం :** సరైన వసతి సౌకర్యాలు లేకపోవడం
ఎక్కువ పెట్టుబడి మరియు తక్కువ రుణ సదుపాయం
తక్కువ పెట్టుబడి సామర్థ్యం కలిగి ఉండటం....తూర్పు గోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు
ధర ఒడిదుడుకులు మరియు వాటి పరిష్కారాలు ఎక్కువ శాతం మధ్యవర్తులు కలిగి ఉండటం
రైతు ఉత్పత్తిదారుల సంస్థల రిజిస్ట్రేషన్ దీర్ఘకాలిక మరియు ఖరారైనది.

**పశు సంరక్షణ :** సరైన దాణా మరియు మందుల సదుపాయం లేవపోవడం
సరైన సదుపాయాలు లేకపోవడం మరియు పాల కేంద్రాల సామర్థ్యం
తక్కువ పాల దిగుబడి మరియు తక్కువ రోజులు పాలివ్వడం
రైతు ఉత్పత్తిదారుల సంస్థల వైపు ఆశక్తి లేకపోవడం
తక్కువ రుణం మరియు నీటి సదుపాయం లేకపోవడం

**చేపల పెంపకం :** ఎక్కువ శాతం మధ్యవర్తులు ఉండటం
శీతల సామర్థ్య నిల్వలు లేకపోవడం
ఎక్కువ శాతం మధ్యవర్తులు ఉండటం
మంచి రకాలైన చేపల రకాలు లేకపోవడం
భీమా సదుపాయం లేకపోవడం
ధర ఒడిదుడుకులు మరియు వాటిని నియంత్రించే చర్యలు

### 5.1.13 స్థిరత్వం మరియు ప్రమాద తగ్గింపు ప్రణాళికలు

ఆపదలను అధిగమించడం మంచి సంస్థకు చాలా కాలం నడపడానికి అవసరం. ముందుగా వచ్చే సమస్యలు మరియు వాటిని అధిగమించే పద్ధతులు చాలా అవసరం. ఇలా ముందే ఉద్దేశించుకొని ఉండటం వలన వాటి సమస్యలను తప్పించుకోవచ్చు. కానీ 26% మంది మాత్రమే దీనిపై ఆలోచన కలిగి ఉన్నారు. మిగతా వారిలో అసలు దీని గురించి ఏమి తెలియదు. పైన సూచించిన పద్ధతులు అనేకమైన సమస్యలు వాటి నివారణ చర్యల గురించి చెప్పడం జరిగింది. సరైన పద్ధతి మరియు దాని గురించి ఆలోచించడం చాలా ప్రధానం. సరైన ప్రణాళికను నిర్దేశించడం చాలా అవసరం. దానికి తగిన కృషి చేయాలి. దాని గురించి మనం ఆ వస్తువు యొక్క కాలం మరియు వాటి విలువ మరియు ఎంత సామర్థ్యం వరకు తయారు చేయగలం అన్న విషయాలు గమనించాలి.

## 5.2 పనిచేసే రైతు ఉత్పత్తిదారుల సంస్థల నుండి మెళకువలు :

ఎఫ్.పి.ఓ. పని ఉపరంగాలలో ఎల్లప్పుడు చాలా ఆసక్తికరంగా ఉంటుంది. మరియు కాలక్రమేణా అవి నేర్చుకున్న పాఠాలు మరియు దాని ముందు సూచించిన, ప్రాథమిక సర్వేని వివిధ జిల్లాలలో నిర్వహించారు. ఇందులో 15 పనిచేస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పాల్గొన్నారు (15 మండలాలు) మరియు 9 జిల్లాలలో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పని, చేస్తున్న అంశాలు, విధానాలు మొదలైనవి. వీరిలో ఎక్కువమంది వ్యవసాయం దాని అనుబంధ ఉపరంగం ఉద్యానవన పంటలలో ఉన్నాయి. చేపల పెంపకం మరియు పశుపెంపకం కూడా ఉండటం జరిగింది. 5.9 నుండి 5.14 వరకు ఇవ్వబడిన పట్టికలో ఈ విషయాలు క్లుప్తంగా చెప్పడమైనది. నమూనాలో ఉన్న అన్ని రైతు ఉత్పత్తిదారుల సంస్థలు స్వచ్ఛంద సంస్థల చేత, సహకార సంస్థల చేత గుర్తింపు పొందును.

- పట్టిక 5.9 ననుసరించి స్వచ్ఛంద సంస్థలన్నీ క్రియాశీలక రైతు ఉత్పత్తిదారుల సంస్థల కొరకు పి.ఒ.పి.ఐ గా పనిచేస్తాయి.
- నాబార్డ్ మరియు భారత గ్రామీణ సేవాసంస్థ, వనరుల సహకార సంస్థలుగా పనిచేస్తాయి.

- రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో 73.3% 2015 లో నమోదుచేసుకున్నారు. పట్టిక 5.9 ప్రకారం మిగతా 16.7% 2013–2014 మధ్య నమోదు చేసుకున్నారు.
- దీన్ని బట్టి 58 రైతు ఉత్పత్తిదారుల సంస్థ కనిష్ఠ సభ్యత్వాన్ని, 1671 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు గరిష్ఠ పొందినట్లు గమనించడమైనది. కాని చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సభ్యత్వం 200–500 మధ్య ఉంది. పట్టిక 5.10 ప్రకారం గరిష్ఠసభ్యత్వం సుమారు 2000 రూపాయిలుగాను ఉంది.
- రెండు భాగాలు నమూనా క్రియాశీలక రైతు ఉత్పత్తిదారుల సంస్థలు 10రూ॥ నుండి 90 లక్షల వరకు ఆర్థిక సహాయం పొందుతున్నాయి. కానీ ఇంకా కొన్ని చాలా వరకు నాబార్డ్ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తునాయి.
- పట్టిక 5.10 ప్రకారం 15 సంస్థలలో 4 మాత్రమే వాటి యొక్క వ్యాపార పట్టికను 2015–2016 సంవత్సరానికి చూపించగలుగుతున్నాయి. మిగతా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఎప్పటికప్పుడు వాటి వ్యాపార పట్టికను చూపించలేదు.
- ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వాళ్ళ సభ్యుల కోసం భవనములను వాటి సదుపాయాలను నిర్మించగల సామర్థ్యం కలిగి ఉన్నారు.
- ఏ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కూడా వాళ్ళ సభ్యులకు పంటపొలాల గురించి, అభివృద్ధి గురించి, వ్యాపార అనుబంధ సంస్థల గురించి సరిఅయిన విషయాన్ని తెలియజేయడానికి ఏ విధమైన సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుటలేదు.
- నమూనాలో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఎక్కువ సవాళ్ళని అధిక సమయం ఎదుర్కుంటున్నాయి. పట్టిక 5.12 ప్రకారం చాలా పెద్ద విషయాలు ఏమిటంటే :
  - దళారులు, వ్యాపారులు మార్కెట్‌ని శాసిస్తున్నారు
  - చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కొత్త సరకులతో వ్యాపారాభివృద్ధి చేయటానికి ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నాయి
  - రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సమస్యలకు బీమా మరియు ఋణ సదుపాయాలు లేవు.
  - రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఋణాలకు సంబంధించి అధిక వడ్డీ రేట్లు వసూలు చేస్తునారు.
  - పశు వ్యాధులు మరియు పసుగ్రాసం అనేవి కూడా పెద్ద సవాళ్ళుగా ఉన్నాయి.
  - నాణ్యమైన విత్తన సరఫరా మరియి ధరల నియంత్రణ, చేపల రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు సమస్యగా ఉంది.
  - రైతులకు చాలా అంశాలపై అవగాహన కల్పించడం అన్నిటికన్నా పెద్ద సవాలుగా ఉంది.

**పట్టిక 5.9 : ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న వాటిలో ఎంపిక చేయబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రాథమిక ప్రొఫైల్**

| సి.నెం. | పేరు ఎఫ్.పి.ఓ | నిర్దేశింపబడిన వస్తువు | ఊరు పేరు | మండలం/జిల్లా | ఎన్.జి.ఓపి.ఒ.పి.ఐ | పరిణామము | ఎఫ్.పి.ఓ నమోదు కొరకు | సి.ఇ.ఓ |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సాంబశివ మల్లి పి.సి. లిమిటెడ్ | మల్లి | సెంట్రేగూడెం | మైళవరం/ కృష్ణా | నేస్తం ఫౌండేషన్ | నేస్తం మొదట సొసైటీ ఆఫ్ జిసిమిన్ 2012 వరకు, తరువాత నాబార్డ్ సహకారంతో ఎఫ్.పి.ఓ క్రింద పరిణామం చెందింది | సెప్టెంబర్ 2015 | కిరణ్ (9866137124) |
| 2 | శ్రీవిఘ్నేశ్వర అరటి రైతు పి.సి.లిమిటెడ్ | అరటి | చాగంటి పాడు | తోట్లవూరు/ కృష్ణా | నేస్తం ఫౌండేషన్ | మొదట మెక్స్ సొసైటీ 2013 వరకు ఉండి తరువాత ఎఫ్.పి.ఓ క్రింద పరిణామం చెందింది | జూన్ 2015 | చంద్రమోహన్ (9491585202) |
| 3 | సంయుక్త నావిక చేపల పి.సి.లిమిటెడ్ | నావికచేప, రొయ్య, ఎండ్రకాయ | ఎటిమండి పల్లె | కైకలూరు/ కృష్ణా | స్నేహ ఫౌండేషన్ | ఎన్.ఎ | సెప్టెంబర్ 2015 | నాగేశ్వరరావు (9908260010) |
| 4 | స్నేహాంజలి లోతట్టు చేపల పి.సి.లిమిటెడ్ | మంచినీటిచేప మరియు రొయ్య | గుమ్మల పాడు | కైకలూరు/ కృష్ణా | స్నేహ ఫౌండేషన్ | ఎన్.ఎ | సెప్టెంబర్ 2015 | ది.మెఖస్ (9989848613) |
| 5 | మంగళాద్రి వ్యవసాయ పి.సి. లిమిటెడ్ | పసుపు | | మంగళగిరి/ గుంటూరు | నీలగిరి ఫౌండేషన్ | ఎన్.ఎ | జూలై 2015 | యు.గౌతమ్ రెడ్డి (9491011113) |
| 6 | నేవియర్ కొబ్బరి పి.సి. లిమిటెడ్ | కొబ్బరి | కొండపల్లె | అమలాపురం/ తూర్పు గోదావరి | | సదుపాయం చేసింది కొబ్బరి అభివృద్ధి సంఘం | మే 2015 | దండులూరి రామచంద్ర రాజు (9866644899) |

PC Ltd: Producers Company Limited

**పట్టిక 5.10 : ఎంపిక చేయబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల పనితీరు మరియు ఆర్థిక స్థితి**

| సి.నెం. | పేరు ఎఫ్.పి.ఒ | ఊర్లు/పంచాయతీల సంఖ్య | వస్తువుల సంఖ్య | ఎస్.ఎమ్.ఎఫ్. శాతం | సరాసరి ఉత్పత్తి | ఒక సేరు ధర | వాటా మూలధనం | ఇతర కారణాల మూలధనం | మూలధనం సమీకరణ ప్రణాళిక |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సాంబశివ మల్లి పి.సి.లిమిటెడ్ | 20 ఊళ్లు/ 2 పంచాయతీలు | 600 | 100% | 3 టన్నులు/ రోజకి | 100 | | 25,00,000 | ప్రవేశ రుసుము, వాటామూలధనం నిర్ణయించబడలేదు |
| 2 | శ్రీ విఘ్నేశ్వర బనాన ఫార్మర్స్ పి.సి. లిమిటెడ్ | 30 ఊళ్లు/ 5 మండలం | 190 | 95% | 1.5టన్నులు/ రోజకి | 100 | 1,00,000 | | ప్రవేశ రుసుము నిర్ణయించబడలేదు వాటా-10/- |
| 3 | సంయుక్త నావిక చేపల పి.సి.లిమిటెడ్ | 30 ఊళ్లు/ 5 మండలం | 190 | 100% | | 100 | 1,60,000 | 30,00,000 | ప్రవేశ రుసుము, నిర్ణయించబడలేదు వాటా-10/-అమ్మినవి 16500 ఇంకా 425 |
| 4 | స్నేహాంజలి లోతట్టు చేపల పి.సి.లిమిటెడ్ | 10 ఊళ్లు/ 1 మండలం | 110 | 65% | 2000 టన్నులు/ సంవత్సర చేపలకి | 100 | 33,000 | 45,000 | ప్రవేశ రుసుము నిర్ణయించబడలేదు వాటా10/- అమ్మినది 3,300 |
| 5 | మంగళాద్రి వ్యవసాయ పి.సి. లిమిటెడ్ | 21 ఊళ్లు/ 4 మండలం | 350 | 100% | 950 టన్నులు/ సంవత్సరం | 10 | 3,50,000 | 27,00,000 | వాటాలు-100, 1వాటా-1000/- సేవారుసుము-200/- |
| 6 | నేవియర్ కొబ్బరి పి.సి.లిమిటెడ్ | | | | | | 5,86,000 | | |

SMF: Small and Marginal Farmers

**పట్టిక 5.11 ఎంపిక చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఉత్పాదక పెంచడానికి లేదా ప్రోత్సాహక వ్యూహాలు**

| సి.నెం | ఎఫ్.పి.ఓ పేరు | ఉత్పాదక సమీకరణ ప్రణాళిక | ఉత్పత్తి సమీకరణ ప్రణాళిక | ప్రచార వ్యూహం | మౌళిక మరియు మానవ శక్తి |
|---|---|---|---|---|---|
| 1 | సాంబశివ మల్లి పి.సి.లిమిటెడ్ | ప్రచార సేవ మాత్రమే మొదలు పెట్టబడింది. ఉత్పాదక అమ్మకాలు లేవు | ఉత్పత్తి-3 టన్నులు/రోజుకు కట్టడం, నీరు వేయడం చెయ్యబడుతుంది. | పువ్వుల పెంపకం పెంచడానికి పంచించి అ నుభవం ఉన్న వారిచే చేయించబడుతున్నవి | ఆఫీస్ ఆవరణం వేరుచేయటం, రవాణా సౌకర్యం, పనిచేయువారికి మద్ధతు తెలుపుతుంది. |
| 2 | శ్రీ విఘ్నేశ్వర బనాన ఫార్మర్స్ పి.సి. లిమిటెడ్ | సమూహ ఎరువులు కొన్నారు. మిక్స్ ద్వారా కణజాల వర్ధనం వల్ల వచ్చిన మొక్కలు ఉన్నాయి. | బజారు తాత్కాలికంగా అందుబాటులో ఉంది. నాబార్డ్ వారు 12,00,000/- ఆర్థిక సాయం అందజేసారు. ఉద్యానవన శాఖ వారు సాయం అందజేసారు. | రైతులను అధిక ధర రావడానికి ప్రోత్సహిస్తుంది | ఆఫీస్ ఆవరణం వేరుచేయటం, రవాణా సౌకర్యం, పనిచేయువారికి మద్ధతు తెలుపుతుంది. |
| 3 | సంయుక్త నావిక చేపల పి.సి.లిమిటెడ్ | రుణాలు అందించటం ద్వారా ట్రే బాక్సులు, కూల్ బాక్సులు, వలల వ్యాపారం, కొనుగోలు చేయడానికి ఉపయోగపడుతుంది. | ప్రమాణాలకనుగుణంగా వర్గీకరించిన చేపలను సేకరించిశీతలీకరణ వాడి నిల్వ చేయడం (ప్రస్తుతం ఉన్నవి-3, ప్రణాళిక ప్రకారం చేయవలసినవి-5 ) | రైతులను చేపల పెంపకం వైపు ప్రోత్సహించడం, ట్రైనింగ్ ప్రోగ్రామ్ అందించటం, చిన్న మరియు మధ్య తరగతి వ్యాపారులను అభివృద్ధి చేయటం | ఆఫీస్ ఆవరణం, సేకరణ కేంద్రం, సహాయక సంఘం |
| 4 | స్నేహాంజలి లోతట్టు చేపల పి.సి.లిమిటెడ్ | విత్తన మరియు పశుదాన తేవటం 3500 రైతుల గోడౌన్ కావాలి. | ఒకే సారి అమ్మేస్తారు లక్కవరపు లేదా ఏలూరు అద్దెకొట్టు విజయవాడ, హైద్రాబాదు | ఫీడ్ క్వాలిటీ పరీక్ష కేంద్రం కైకలూరు | ఆఫీస్ ఆవరణం, సహాయక సంఘం |
| 5 | మంగళాద్రి వ్యవసాయ పి.సి.లిమిటెడ్ | తక్కువ పసుపు రకాలు మంచి విత్తనంతో మార్పు చేస్తున్నారు. | వ్యవసాయపరంగా 20 రోజులు తయారీ విధానం తీసుకుంటుంది | రుణ సాయం నాబార్డ్ ద్వారా అందుతుంది మరియు చైతన్య గ్రామీణ బ్యాంకు సాయం అందిస్తుంది. | ఆఫీస్ ఆవరణం, సహాయక సంఘం, సేకరణ కేంద్రం వారికి మద్ధతు |

**పట్టిక 5.12 ఎంపిక చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ఎదురయ్యే సవాళ్లు మరియు నష్టాలు**

| క్ర.సం. | ఎఫ్.పి.ఓ పేరు | సవాళ్లు మరియు నష్టాలు |
|---|---|---|
| 1 | సాంబశివ జాస్మిన్ పి.సి. లిమిటెడ్ | హైదరాబాదు వర్తకులు రైతుల దగ్గర నుండి రూ 60-70/ కిలోకి కాని వాటిని రూ 150-180/- కిలో చొప్పున అమ్ముతున్నారు. ఎప్పుడైనా రైతులు అసమ్మతి చూపిస్తే అవి వర్తకులు కొనటం ఆపేస్తున్నారు. అది రూ 5 లక్షల విలువ గల మొత్తం<br>కొత్త రైతుల ప్రవేశం మరియు విస్తరణ అరుదు<br>విజయవాడ సమీపంలో బజారు మరియు అంతర్జాతీయ గమ్యస్థానాలు లేవు |
| 2 | స్నేహాంజలి ఇన్ ల్యాండ్ ఫిషరీష్ పి.సి. లిమిటెడ్ | 7 సంవత్సరాలకు చేపల చెరువు మరమ్మత్తుకు రూ॥ 50,000/- అవసరం<br>చేపల భీమా చేయించలేదు మరియు అందుబాటులో కూడా లేదు.<br>మత్స్య శాఖ నుండి ఎటువంటి సహాయం లేదు<br>నాబార్డ్ 3 సంవత్సరాలకు రూ॥ 9 లక్షలు అందించింది. ప్రస్తుత సంవత్సరం అమలవుతున్నది.<br>నీటి సమస్య, తాజా నీరు<br>పెద్ద చెరువులను ఎండబెట్టి, చిన్న చెరువులను చేపల పెంపకానికి ఉపయోగిస్తున్నారు.<br>గొట్టపు బావి 160 అడుగుల లోతు కాని చాలా ఖరీదు.<br>గత కొన్ని సంవత్సరాలుగా 50% విస్తీర్ణం తగ్గింది.<br>తనిఖీదారులు నియమించక పోవటం వలన బ్యాంకు ఖాతా ఇంకా తెరవలేదు.<br>చేపల మరియు ఐస్ కంపెనీలకు విద్యుత్ రాయితీ అవసరం. |
| 3 | సంయుక్త మెరైన్ ఫిషరీష్ పి.సి. లిమిటెడ్ | 2006 లో సునామీ వరదల కారణంగా మత్స్య కారులకు ఇండియా కేర్ ప్రాజెక్ట్ క్రింద 170 ఇళ్ళను కల్పించారు.<br>బ్యాంకు రుణాలు పొందుటకు బ్యాంకులతో అనుసంధానం అవసరం |
| 4 | మంగళాద్రి అగ్రి పి.సి. లిమిటెడ్ | ప్రభుత్వ ఉత్తర్వు కోసం ప్రభుత్వ మార్కెట్ కొరకు పెట్టుబడి రూ.40,000/- దాటుతుంది.<br>6 నెలలకు నిధులు తీసుకొని, సంఘ సభ్యులు సొంత భూములు మరియు భవనాలపై ప్రత్యామ్నాయ భద్రత కల్పిస్తుంది.<br>వ్యవసాయ ఉత్పత్తుల మరియు ఉత్పత్తిదారుల సంస్థకు బ్యాంకు వడ్డీ 13% ఉంది. |
| 5 | నోవీల్ కోకోనట్ పి.సి. లిమిటెడ్ | ఒక ముఖ్యమైన సవాలు ఏంటంటే భౌగోళిక పరిమితిని నిర్వచించటం. ఒక వ్యవసాయ సమాఖ్యకు అవి సామాజికతలను అనుసంధానం చేయాలి.<br>రాజకీయ ఒత్తిడి ఉన్నది |

- ఎంపిక చేయబడిన సమాఖ్య రైతు సంఘాల సభ్యుల ద్వారా ముఖ్యమైన పాఠాలను సేర్చుకొనుటకు రైతు సమాఖ్యలను దాటి ఉపశాఖలు ఉన్నాయి.

  1. కొన్ని ముఖ్యమైన పాఠాల సారాంశం క్రింద ఉంది.
  2. రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క నమోదు ఖరీదు మరియు ఖర్చు అసౌకర్యమైన పద్ధతి.
  3. సరియైన మూల ధనం మరియు ప్రభుత్వ సహాయం లేకుండా శీతల గిడ్డంగుల సదుపాయం, పంట కోత అంతర పరిజ్ఞానం మరియు నాణ్యత కల్పించటం కష్టం
  4. ఎక్కువ కాలం ఎఫ్.పి.ఓ స్థిరత్వంగా ఉండటానికి వైవిధ్యమైన వ్యాపార అవకాశాలు మరియు సభ్యత్వ ప్రోత్సాహకాలు రూపొందించటం కష్టం.
  5. ఎఫ్.పి.ఓ సభ్యులకు భీమా అనేది ఆదేశకము.

కొన్ని ప్రత్యక్ష ఉపయోగాలను క్రింద పేర్కొన్నారు.

**పట్టిక 5.13 చిన్న మరియు సన్నకారు ఉత్పత్తిదారుల మీద రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రభావం**

| రైతు ఉత్పత్తిదారుల సంస్థల పేరు | |
|---|---|
| శ్రీ విఘ్నేశ్వర బనాన ఫార్మర్ పి.సి. లిమిటెడ్ | రైతు అభిప్రాయం మొదట 100/-కు ఒక అరటి గెలను అమ్మితే ఇప్పుడు ఈ ఎఫ్.పి.ఓ వలన ఒక అరటి గెలను రూ.325/-కు అమ్ముతున్నాము. |
| మంగళాద్రి అగ్రి పి.సి. లిమిటెడ్ | చెడ్డరకం వాడటం వలన దుగ్గిరాలలో ధర తగ్గింది. కాబట్టి విత్తనం మార్చడం వలన ధర రూ.1500/- పెరిగింది. |
| | చాన మరియు సాన పెట్టడానికి బాగా సాంకేతిక పరిజ్ఞానం స్వీకరించారు. |
| | ఎండబెట్టే సమయం 24 గంటల నుండి 12 గంటలకు తగ్గింది. |
| | సాంకేతిక పరిజ్ఞానం వలన మరగబెట్టే సమయం 20 రోజుల నుండి 10-12 రోజులకు తగ్గింది. |
| నోవీల్ కోకోనట్ పి.సి. లిమిటెడ్ | అరటి సాగు ద్వారా తలసరి ఆదాయం ఈ సంవత్సరం రూ.15,000/- ఎకరానికి వచ్చింది. |
| | చాలా మంది రైతులు ఎరువుల భీమా పొందుతున్నారు. |
| | ఈ సంవత్సరం కొబ్బరి ధర 20-30% వరకు పెరిగింది. |
| | ఉత్పత్తిదారుల షేర్ 25-30% నుండి 40-50% వరకు పెరిగింది. |

## 5.3 విజయవంతమైన రైతు ఉత్పత్తిదారుల సంస్థల అధ్యయనం (కేస్ స్టడీస్) :

క్లుప్తంగా సంధర్భ పరిశీలనలను రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వివరించాయి.

8 సందర్భాలు ఉపశాఖల ద్వారా క్రింద పేర్కొన్నారు.

## సందర్భ పరిశీలన-1

### మంచినీటి చేప-రైతు ఉత్పత్తిదారుల (ఎఫ్.పి.ఓ) సంస్థ (కృష్ణా జిల్లా)

స్నేహాంజలి ఇన్‌లాండ్ ఫిష్ ప్రొడ్యూసర్ కార్పోరేషన్ లిమిటెడ్. గుమ్మలపాడు గ్రామం, కైకలూరు మండలం, క్రిష్ణా జిల్లాలో ఉంది. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ స్నేహం(ఎన్.జి.ఒ) ద్వారా నాబార్డ్ సహాయంతో అభివృద్ధి చెందింది. మరియు సెప్టెంబరు, 2015లో స్థాపించబడింది. చుట్టు ప్రక్కల 10 గ్రామాల నుంచి 110 మంది రైతులు ఏకమయ్యారు. ఈ ఎఫ్.పి.ఓ కొల్లేరు సరస్సు ప్రక్కనఒక అద్దె భవనంలో ఉంది. చాలా మంది రైతులు చిన్న రైతులు (80%) వారి చెరవు విస్తీర్ణం: 2.5 నుండి 5 ఎకరాలు రొయ్యలు రూ.400/- మరియు చేపలు రూ.120/- కు కిలోకి అమ్మారు. అందరూ కలిసి ప్రతి సంవత్సరం 200 టన్నుల చేపలు మరియు 50 టన్నుల రొయ్యలు అమ్ముతారు. చేపల పెంపకంలో మేత ముఖ్య పెట్టుబడి కాబట్టి, ఈ ఎఫ్.పి.ఓ ఈ చేపల మేతను సమకూర్చుతుంది. తద్వారా పెట్టుబడిని 20% వరకు తగ్గిస్తుంది. రైతులకు అమ్మక షేర్లు చాలా తక్కువ పరిమాణంలో అది రూ.33,000/- మాత్రమే లేవనిత్తినందున, ఈ ఎఫ్.పి.ఓ.తన సభ్యత్వాన్ని పెంచటానికి చుట్టు ప్రక్కల రైతులను ప్రేరేపిస్తుంది. 2016 సంవత్సరానికి 6.5 కోట్ల రూపాయలకు ఒక వ్యాపార ప్రణాళికను రూపొందించారు మరియు నాబార్డ్ నుండి నిధులు కోరారు. వీరు మత్స్య విభాగమును కూడా నిధులు కోరారు. ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘం చేపల చెరువులను పునరుద్ధించింది మరియు ప్రాథమిక చేపల ప్రవర్ధనకు శీతల గిడ్డంగులను నిర్మించింది. ఈ ఎఫ్.పి.ఓ. విజయవాడ మరియు హైదరాబాద్ లలో కూడా ప్రారంభించటానికి ఆశక్తి చూపించింది. ఇది వారి అభివృద్ధికి సూచన.



SNEHANJALI INLAND FISHERIES PRODUCER COMPANY LIMITED
(CIN : U01403AP2015PTC097346)
D.No. 4-21, SC Colony, GUMMALLAPADU, Kolletikota, Krishna District - 521 345, Andhra Pradesh, India

SHARE CERTIFICATE

THIS IS TO CERTIFY THAT the person (s) named in this certificate is / are the registered holder (s) of the within mentioned share(s) bearing the distinctive number (s) herein specified in the above company subject to the Memorandum and Articles of Association of the Company and that the amount endorsed hereon has been paid up on each such share.

EQUITY SHARE EACH OF Rs.
AMOUNT PAID UP PER SHARE Rs.

REGD, FOLIO No. : CERTFICATE No.
NAME (S) OF HOLDER (S) :
No. OF SHARE (S) HELD :
DISTINCTIVE No. (S) :

GIVEN Under Comman Seal of the Company at Gummallapadu this ..........

DIRECTOR DIRECTOR

AUTHORISED SIGNATORY

SNEHANJALI INLAND FISHERIES PRODUCER COMPANY LIMITED
(CIN : U01403AP2015PTC097346)
D.No. 4-21, SC Colony, GUMMALLAPADU, Kolletikota, Krishna District - 521 340, Andhra Pradesh, India

SHARE CERTIFICATE

THIS IS TO CERTIFY THAT the person (s) named in this certificate is / are the registered holder (s) of the within mentioned share(s) bearing the distinctive number (s) herein specified in the above company subject to the Memorandum and Articles of Association of the Company and that the amount endorsed hereon has been paid up on each such share.

EQUITY SHARE EACH OF Rs.
AMOUNT PAID UP PER SHARE Rs.

REGD, FOLIO No. : CERTFICATE No.
NAME (S) OF HOLDER (S) :
No. OF SHARE (S) HELD :
DISTINCTIVE No. (S) :

GIVEN Under Comman Seal of the Company at Gummallapadu this ..........

DIRECTOR DIRECTOR

AUTHORISED SIGNATORY

పటం 5.1 : స్నేహాంజలి లోతట్టు మత్స్య భాగస్వామ్య సర్టిఫికెట్

## సంధర్భ పరిశీలన-2

### అరటి రైతు ఉత్పత్తిదారుల (ఎఫ్.పి.ఓ) సంస్థ (కృష్ణా జిల్లా)

విఘ్నేశ్వర అరటి రైతు ఉత్పత్తిదారుల సంస్థ. చాగంటిపాడు గ్రామం. తోట్లవల్లూరు మండలం. కృష్ణా జిల్లాలో ఉంది. ఈ ఎఫ్.పి.ఓ పరస్పర సహాయ ఋణ సంఘంగా 3 సంవత్సరాలుగా పనిచేస్తుంది. 190 మందితో 2015, జూలైలో నమోదు చేసింది. నేస్తము (ఎన్.జి.ఓ) ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థను రూ. 1,00,000లతో తీసుకుంది. చుట్టప్రక్కల 5 మండలాలలో 30 మంది రైతులు వారి అరటి శిలలను వారులో ప్రతి సోమవారం మరియు గురువారం అమ్ముతున్నారు. ఎఫ్.పి.ఓ 6% అరటి అమ్మకానికి ఖర్చు అయ్యింది. ఈ ఎఫ్.పి.ఓ అరటి సాగుకు కూలీలను సరైన సమయములో సరైన ధరకు సమకూర్చుతుంది. ఒక ముఖ్యమైన సేవ ఏమిటంటే తెంపిన అరటి గెలలకు రవాణా ఖర్చు ఉండదు. ఎఫ్.పి.ఓ వాల్లకి ఉన్న మహీంద్ర వ్యాన్ వలన రైతు సభ్యులకు ఉపయోగపడుతుంది. దీని వలన ఈ ఎఫ్.పి.ఓసభ్యులకు కూలీ ఖర్చు మరియు రవాణా ఖర్చు తగ్గటమే కాక వర్తకుల నుండి అధిక ధర పొందుతున్నారు. ఏలననగా ఈ మధ్యవర్తులే ఈ కొత్త మార్కెట్‌కు వచ్చి రైతుల దగ్గర కొంటున్నారు. ఒక సభ్యుడు శ్రీ ఎస్.నాగిరెడ్డి, ఇలా అన్నాడు. “నేను ఒక అరటి గెలను తోట దగ్గరే అమ్మితే ఒక అరటి గెలకు రూ. 325/– వస్తుంది. ఈ ఎఫ్.పి.ఓలో భాగంగా ఉన్నందువలన నాకు 100% లాభం వస్తుంది.” ఈ ఎఫ్.పి.ఓ వర్గీకరణ మరియు ధర సరైన రీతిలో చేయటం వలనమధ్యవర్తులు ధర విషయంలో చేసే అవకతవకలు రైతులకు తగ్గిస్తుంది. ఇందువలన వివిధ ప్రాంతాలలో కొత్త అరటి రైతులను ఇదిఆకర్షిస్తుంది. నాబార్డ్ (2.లక్షలు) మరియు ఉద్యానవన శాఖ ద్వారా ఎఫ్.పి.ఓ మార్కెట్ యార్డ్‌ను మరియు ఉద్యానవన కట్టడం ప్రారంభించింది. ఎఫ్.పి.ఓ తన శాఖను విస్తరించటానికి వారంలో మిగిలిన రోజులు కూడా పనిచేస్తుంది. (ప్రస్తుతం వారంలో 2 రోజులు పాటు జరుగుతున్నాయి). ఈ క్రొత్త మార్కెట్ యార్డ్‌లో కూరగాయలను కూడా పాట పాటడం వారంలో మిగిలిన రోజులు కూడ పనిచేస్తుంది. ప్రస్తుతం వారంలో 2 రోజులు పాటలు జరుగుతున్నాయి. ఈ క్రొత్త మార్కెట్ యార్డ్‌లో కూరగాయలను కూడా పాట ద్వారా అమ్మటానికి ప్రణాళిక చేపట్టబోతున్నారు. మార్కెట్ ప్రారంభించాక రాగల నెలలో ఎఫ్.పి.ఓ పెరుగుదలలో పునరాలోచనకు త్రోవ చూపించనున్నారు.



పటం 5.2 : అరటి సాగు చేసే చాగంటిపాడు రైతు ఉత్పత్తిదారుల సంస్థతో ముఖాముఖి (ఇంటర్వూ)

## సంధర్భ పరిశీలన-3

### సంయుక్త చేపల ఉత్పత్తి వ్యాపార సంస్థ. ఏటి మండిపల్లెపల్లు, కృత్తి వెన్ను మండలం, కృష్ణా జిల్లా

సంయుక్త చేపల ఉత్పత్తి వ్యాపార సంస్థ. ఏటి మండిపల్లెపల్లు, కృత్తి వెన్ను మండలం, కృష్ణా జిల్లాలో ఉంది. దీనిలో 425 మంది రైతులు సెప్టెంబర్ 2015న నమోదు చేయించుకున్నారు. దీనికి నాబార్డ్ మరియు ఎస్.ఎన్.ఇ.హెచ్.ఎ సహాయం చేయగా, స్థానిక ఎన్.జి.ఓ దోహదకారిగా ఉంది. ఈ సంస్థకు కృష్ణా జిల్లా కోస్తారేఖ నుండి 30 గ్రామాల నుండి వస్తున్నారు రైతులు. ఇందుకోసం ఎన్.జి.ఓ రైతులకు అవగాహన మరియు వివరణ సందర్శనలు చేపల మార్కెట్‌ల దగ్గర (నర్సాపూర్, చెన్నై మరియు భీమవరం) దగ్గర నిర్వహించారు. దీనివల్ల రైతులు సమకూరి అమ్మడం వలన వాళ్ళకు వచ్చే లాభాలు గ్రహించారు. మధ్యవర్తులు 40-50% ధరలు మాత్రమే రైతులకు ఇచ్చేవారు. ఇప్పుడు ఇది అరికట్టబడింది. రైతు ఉత్పత్తి సంఘం 3 సమకూర్చు కేంద్రాలు, ఒక ఐస్ ఫ్యాక్టరీ స్థాపించారు. అలాగే చల్లని డబ్బాలు మరియు తూనిక యంత్రం ఒక్కోటి సమకూర్చు కేంద్రాలలో పెట్టారు. ఈ సంస్థలు చేపలు, రొయ్యలు మరియ పీతలతో లావాదేవీలు జరుపుతున్నారు. ఇండియన్ బ్యాంక్ మరియు సప్తగిరి కార్పోరేట్ బ్యాంక్ ద్వారా ఈ సంస్థ నమోదు చేసుకున్న రైతులకు 30 లక్షలు ఋణం లభించేట్టుగా ఏర్పాటు చేసారు. రైతులకు కావలసిన డబ్బును వడ్డీ వ్యాపారులు ఇస్తునారు. ఈ యొక్క వడ్డీ వ్యాపారులు కూడా రైతు ఉత్పత్తి సంఘంలో సభ్యులే. రైతులకు 5 వేల నుండి లక్ష రూపాయల వరకు ఎటువంటి ఋణం లేకుండా అప్పు ఇస్తుంది. దీని వలన రైతులు మార్కెట్ ధర కన్నా 5 రూపాయాలు తక్కువకు తమ సముద్ర ఉత్పత్తులను వడ్డీ వ్యాపారులకు అమ్మవలసి ఉంటుంది. భాగస్వామ్య అధ్యయనం ద్యారా వచ్చిన ఫలితాల ద్వారా రైతులు ఉత్పత్తి సంఘం చేపల విభాగానికి ఒక కోటి రూపాయల నిధులు అనుమతించమని కోరింది. ఈ సొమ్మును చేపలను ఆరబెట్టు స్థలాలకు, వలలకు, చల్లని పెట్టెలకు, ఆయుధముట్లు ఉంచు స్థలాలలకు, ప్లాస్టిక్ తట్టలకు మరియు సిబ్బంది జీతాలకు ఉపయోగించనున్నారు. ఈ సంస్థ నమోదు చేసుకున్న రైతులకు అదనపు రాబడి కోసమని ఇసుక నేలలో సరుగుడు చెట్లు పెంచడానికి ఆసక్తి చూపిస్తుంది.




పటం 5.3 : సంయుక్త చేపల ఉత్పత్తి సంస్థతో ఇక్రిసాట్ సిబ్బంది

## సంధర్భ పరిశీలన-4

### సాంబశివ మల్లెల ఉత్పత్తి వ్యాపార సంస్థ లిమిటెడ్

సాంబశివ మల్లెల ఉత్పత్తి వ్యాపార సంస్థ లిమిటెడ్, దీనిని మునుపుగా విఘ్నేశ్వర ఎమ్.ఎ.సి.ఎస్. సంఘముగా పేరు ఉండేది. ఇవి సెంట్రయగూడెం: మైళవరం మండలం, కృష్ణా జిల్లాలో ఉంది. ఈ రైతు ఉత్పత్తి సంఘం సెప్టెంబర్ 2015న మొదలైంది. ఇందులో 600 మంది రైతులు, రెండు పంచాయతీలకు చెందిన 20 పల్లెటూళ్ల వారు ఉన్నారు. ఇందులో 5 డైరెక్టర్‌లు వాళ్ళ సొంతంగా 25 లక్షల పెట్టుబడి పెట్టారు. ఈ సంస్థ ప్రతి సంవత్సరం మల్లె మాసంలో (ఫిబ్రవరి నుండి ఆగష్టు) వరకు పని చేయబడుతుంది. ఈ మల్లె నిత్య పంట (7 సం॥) అయినప్పటికీ రైతులు దీనిని తక్కువ స్థలంలో పండిస్తున్నారు. దీనికి కారణం రైతులకు పండ్ల తోటల నుండి ఎక్కువ రాబడి రానుంది. ఈ అంగడి ప్రతి రోజు తెల్లవారుజామున గుడి యొక్క ఆవరణలో తెరువబడుతుంది. అక్కడే తూయడం, సంచులలో సర్దడం, లేబిలింగ్ చేయటం ఆ సంస్థ పెట్టుకొనే సిబ్బందితో చేయబడుతుంది. ఈ సంస్థ వాళ్ల యొక్క సొంత బండిలో హైదరాబాద్ గుడిమల్కాపూర్ బజారుకు చేరేంత వరకు ఈ పువ్వులు తాజాగా ఉండేందుకు నీటితో తడపడం అనేది క్లిష్టమైన పని. ఈ పువ్వులకు త్వరగా చెడిపోయే స్వభావం ఉండడం వలన రైతులు స్థిరము లేని ధరలకు గురౌతున్నారు. ముఖ్యంగా ఈ సంస్థ యొక్క కమిషన్ వర్తకులు సరైన ధర నిర్ణయించలేక పోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క సంస్థలు దగ్గర పట్టణాలలో (విజయవాడలో) బజారులు ఏర్పాటు చేసేందుకు చూస్తున్నారు. ఈ వర్షాల కారణంగా చేయవలసిన కార్యక్రమాలు స్తంభించకూడదు. అందుకు షెడ్ నిర్మించేందుకు యోచన చేస్తున్నారు. ఈ సంస్థలో ప్రస్తుతం భాగస్వాములుగా ఉన్న రైతులకు చెల్లించే వేతనం ఇతర వ్యాపారస్తుల కన్నా ఎక్కువగా ఉన్నది. తక్కువ మంది డైరెక్టర్లతో ఎక్కువ కాలం పని చేయడం ఈ సంస్థకు ఒక సవాలు లాంటిది.



పటం 5.4 : కృష్ణా జిల్లాలో మల్లె ఉత్పత్తిదారుల సంస్థ

## సంధర్భ పరిశీలన-5

### వేరుశనగ ఉత్పత్తి కంపెనీ (ప్రకాశం జిల్లా)

చేతన అనే వేరుశనగ ఉత్పత్తి కంపెనీ కొత్త పట్టణం అనే గ్రామములో ఒంగోలుకు 17 కి.మీ. దూరములో ప్రకాశం జిల్లాలో ఉన్నది. కంపెనీ ఫిబ్రవరి 2016న కంపెనీ చట్టం. 2013 క్రింద నాబార్డ్ ఆర్థిక సహాయముతో ధృవీకరించబడింది. ఎఫక్ట్ ఫౌండేషన్ అనే ఎన్.జి.ఓ సంస్థ దీనికి సాంకేతిక సహాయమును స్థాపించే వారికి ఇస్తుంది. ఎవరు అయితే కంపెనీకి 500/- పెట్టుబడి పెట్టారో వారు ఆ కంపెనీలో ఉన్నారు. వేరుశనగ పంట ఆ మండలంలో ప్రధాన పంట. చాలా మంది రైతులు సంవత్సరములో 2 సార్లు వేరుశనగ పంటను పండిస్తున్నారు. ప్రస్తుతము ఒక గ్రాములో సాగు చేయబడుతుంది. కాని దీనిని 500 వేరుశనగ రైతులకు (6 గ్రామలలో) విస్తరించడానికి అని ప్రణాళిక వేస్తున్నారు. ఆ ఎన్.జి.ఒ వారు గ్రామములో సమగ్ర సస్యరక్షణ గుర్తించి ఎక్కువ మంది రైతులకు చెప్పారు మరియు 250 మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కోసము రాష్ట్ర శాఖకు పంపించారు. ఆ కంపెనీ అద్దెకి తీసుకోబడిన కార్యాలయము మరియు కొంత స్థలములో అవసరాలకు మరియు అంగడికి కేటాయించారు కాని, ఆ పని ఇంకా మొదలుకాలేదు. సహయ సంస్థకు ఇంకా ఈ పని గురించి అవగాహన లేదు. అందువలన ఉత్పత్తి సభ్యులు సదస్సులు నిర్వహించడానికి నిర్లక్ష్యము చూపిస్తున్నారు.




పటం 5.5 : ప్రకాశంలో వేరుశనగ రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క రైతులచే వేరుశనగ యాంత్రిక నూర్పిడి

## సంధర్భ పరిశీలన-6

### నోవీల్ కొబ్బరికాయల ఉత్పత్తి కంపెనీ

కొబ్బరికాయల ఉత్పత్తి కంపెనీ, కంపెనీ చట్టం క్రింద 2013లో ధృవీకరించబడినది. ఈ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమిటంటే, రైతులను కొబ్బరి చెట్లని నాటడం, వాటిని పెంచటం, వచ్చిన దిగుబడిని మార్కెట్‌కి తరలించడంలో వారికి, సహాయం చేసి సులభతరం చేస్తుంది. ఈ కంపెనీ వారు కొబ్బరి కాయల పరిశ్రమల యొక్క విస్తీర్ణాన్ని ఇంకా పెంచి, కొత్త కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకు వచ్చి , కొబ్బరి రైతుల ఆత్మస్థైర్యాన్ని పెంచాలని అనుకుంటున్నారు. ఇప్పటివరకు సంఘం చట్టం క్రింద 247 సంఘాలు ధృవీకరణ చేసుకోబడ్డాయి. దీనిలో 11671 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. సగటున ఒక్కొక్క రైతుకి 0.97 హె. భూమి మరియు 144 కొబ్బరి చెట్లు కలవు. ఈ కంపెనీ మిగతా అభివృద్ధి చెందుతున్న కంపెనీలతో కలసి, ఒక ప్రణాళికతో కొత్త ఉత్పత్తులను తయారు చేసి, జాతీయ మరియు అంతర్జాతీయ పరంగా అమ్ముడు చేయాలనుకుంటుంది.

చిన్న మరియు సన్నకారు రైతులకు ఉపయోగాలు:

- కొబ్బరి సాగు వల్ల తయారీ ఆదాయం పెరుగుతుంది.
- వారికి మంచి ధర లభిస్తుంది.
- ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి.
- ప్రభుత్వం నుంచి ఎరువులు. పనిముట్లు మొదలైన వాటి నుండి సబ్సిడి లభిస్తుంది.






పటం 5.6 : నోవీల్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ వద్ద కొబ్బరి ఉత్పత్తుల ప్రదర్శన

## సంధర్భ పరిశీలన-7

### విత్తన కో ఆపరేటివ్ సొసైటి (పశ్చిగోదావరి)

శ్రీ సీతారామంజనేయ రైతుల విత్తన కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు వరి పరిశోధన స్థానం, వారు పశ్చిమగోదావరి జిల్లా వారి సాంకేతిక సహాయంతో స్థాపించారు. విడిపోయిన తరువాత వరి విత్తనం కొరత మరింత ఎక్కువైంది. ఆ పరిస్థితులలో ఐ.ఎ వరి సహకారంతో రైతు ఉత్పత్తిదారుల సంస్థను స్థాపించారు. ఎం.టి.యు. 1010 మరియు ఎం.టి.యు 1064 విత్తనాన్ని అభివృద్ధి చేసి రైతులకు సరైన ధరలో మేలైన నాణ్యతతో అందించారు. సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసి, రైతులకు విత్తన నాణ్యతపై భరోసా నిచ్చే విధంగా నమ్మకాన్ని కలిగించారు. ప్రస్తుతం సంఘం విత్తన అభివృద్ధికి పెట్టుబడులను ఆశిస్తుంది.




పటం 5.7 : పశ్చిమ గోదావరిలో విత్తన రైతు ఉత్పత్తిదారుల సంస్థ బోర్డు సభ్యుల వివరాలు

## సందర్భ పరిశీలన-8

### పాలకేంద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ (కర్నూలు జిల్లా)

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నంద్యాల మండలంలో (రైతు నగరం గ్రామం) దగ్గరలో పాలకేంద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థని(ఎఫ్.పి.ఓ) ఏర్పాటు చేసింది. ఆ ఎఫ్.పి.ఓ నిర్వహణ ఒక పశుసంవర్ధక సహాయకులు చూసుకుంటారు. 20 గ్రామాల నుండి 20పాల ఉత్పత్తి రైతుల సంఘానికి ప్రణాళిక ఇస్తారు. ప్రతి సభ్యుడికి 5-6 ముర్రా గేదెలు ఉండాలి. ప్రస్తుతం పాలను నంద్యాల మా ర్కెట్ కు 38/- రూపాయలకు అమ్ముతున్నారు. రైతులతో గుర్తించిన తరువాత పాలకేంద్ర ఎఫ్.పి.ఓ తయారీకి కావలసిన సామర్థ్యం ఉందని వాటి ఏర్పాటుతో రైతులు పొందే అధిక ఆదాయాన్ని తెలుసుకున్నారు. కాని సంస్థ యొక్క సామర్థ్యం, సంఘం యొక్క సహకారం ఎంత వరకు ఉంటుందో అని కొన్ని అనుభవాలు ఉన్నాయి. ఎఫ్.పి.ఓ తయారీ ఇప్పటికి కౌమార దశలోనే ఉంది. ఎందుకంటే ఇంకా సంఘం కూడా ఏర్పాటు కాలేదు. గ్రామీణ ప్రజలకు ఎఫ్.పి.ఓ నుండి ఎంత లాభం వస్తుందో రాదో అని అనుమానం ఉంది. పెద్ద మొత్తంలో పశుగ్రాసాన్ని కొనడం, సామూహిక సైలైజ్‌ను తయారు చేయడం, పశువుల మేత చిన్న మొత్తంలో త యారీ చేయడం పాల ఆధారిత విలువ పెంచే పదార్థాలను తయారు చేయడం, మొదలైన వాటిలో ఇప్పటికే అభివృద్ధి సాధించారు. అందువలన ఇలాంటి అనుమానాలకు తావు లేకుండా వారిలో అవగాహన పెద్ద మొత్తంలో కల్పించాలి. ఈ శాఖ ప్రాంతీయంగా వనరులకు ఒక సంస్థతో అనుబంధాన్ని ఉంచుకోవాలి. ఆ సంస్థ నిరంతరం పాల ఉత్పత్తిదారులతో అనుబంధంగా పని చేయాలి.



పటం 5.8 : కర్నూలులో పాల రైతు ఉత్పత్తిదారుల సంస్థ వద్ద పాల ఉత్పత్తిదారులతో పరస్పర సంభాషణ

## సందర్భ పరిశీలన-9

### పప్పుధాన్యాలు మరియు చిరుధాన్యాలపై ఎఫ్.పి.ఓ (కర్నూలు జిల్లా)

ఈ మండలంలో 2013 నుంచి రిలియన్స్ ఫౌండేషన్ పనిచేస్తుంది. గ్రామీణ ప్రజలకు జీవనోపాధిని కల్పిస్తూ ఆ ప్రాంతం యొక్క భూములు అభివృద్ధికి, భూసార పరిరక్షణకు, ఆరోగ్యం మరియు (పోషకాలు) పౌష్టికాహార అభివృద్ధి కోసం పని చేస్తుంది. ఈ ఫౌండేషన్ 3 మండలాలకు చెందిన 16 గ్రామాలను గ్రామ రైతు సంఘాలను ఏర్పరచింది. ఈ ఫౌండేషన్ ఆహార ఉత్పత్తి సంఘాన్ని నమోదు చేసుకోవడంలో ముందంజలో ఉంది. అది పప్పుధాన్యాలు, చిరుధాన్యాలపై ముందంజలో ఇది సాధించింది. ఈ ప్రాంతంలోఉన్న 13 వి.ఎఫ్.ఎ.ల సహాయంతో ఇది సాధించింది. ఈ ప్రాంతం ఉప్పునీటితో, నీటి కొరతతో మంచి నాటి లభ్యత లేక ఇబ్బందులు పడేది. వారికి చిన్న గొర్రెలు, మేకల పెంపకమే ప్రాధమిక జీవనోపాధిగా మారింది. భూమి పరిరక్షణ, నీటి సంరక్షణ పై అవగాహను రైతులకు కల్పించడంతో అభివృద్ధి మొదలైంది. ఖరీఫ్ కాలంలో ప్రత్తి (80%) మరియు వేరుశనగ (20%) ప్రధాన పంటలుగా వేస్తున్నారు. సామలు ఇంటి రోజువారీ వినియోగం కోసం పండిస్తున్నారు. భూమి మరియు నీటి సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం, పౌష్టిహారం తోటలను అభివృద్ధి చేయడం ద్వారా ఆహార పద్ధతులు మారాయి. ప్రస్తుతం 13 వి.ఎఫ్.ఎలో 1330 సభ్యు లు ఉన్నారు. వారి ప్రాథమిక పెట్టుబడి 26 లక్షలకు నమోదు చేసుకున్న తరువాత ఈ సంఘం వ్యవసాయ ఎరువులను, విత్తనాలను మొదలైనవి కొనుగోలు, చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసింది మరియు అమ్మకం.




పటం 5.9 : రిలయన్స్ ఫౌండేషన్ మద్ధతుతో అపరాలు మరియు చిరుధాన్యాల రైతు ఉత్పత్తిదారుల సంస్థ

## సంధర్భ పరిశీలన-10

### బేతంచెర్ల ప్రగతిశీల రైతు ఉత్పత్తుల కంపెనీ (కర్నూల్ జిల్లా)

కర్నూలు జిల్లాకి 53 కి.మీ. దూరంలో ఉన్న బేతంచర్ల మండలంలో ఈ వృత్తి జీవనోపాధి వనరుల కేంద్రం సహాయం ద్వారా పప్పుదినుసుల ఆధారిత ఉత్పత్తి దారుల సంఘం ఏర్పడుతుంది. మార్చి 2015న నాబార్డ్ మరియు వృత్తి జీవనోపాధి వనరుల కేంద్రం ద్వారా, బేతంచర్ల ప్రగతిశీల రైతు ఉత్పత్తుల కంపెనీ మొదలైంది. 12-15 కి.మీ. దూరంలో నున్న 5 ఊర్ల నుంచి 700ల మందిఈ కంపెనీలో ఉన్నారు. అందులో కేవలం 70 మంది 1000/- పెట్టుబడి పెట్టారు. ఈ మండలంలో రైతులు ఎక్కువగా పండించే మొదటి పంటగా కందులు పండిస్తున్నారు. మరికొందరు రైతులు రాగులుని, కందుల పంటలో అంతర పంటగా వేస్తున్నారు. కాబట్టి, ఈ కంపెనీ ముఖ్య ఉద్దేశ్యం కందుల పంట మీద ఉంది కానీ, ఇప్పటి వరకు, ఆ ఊరులో నున్న కుటుంబాలు చేరి, పెట్టుబడి పెట్టారు. కానీ ఈ ముఖ్యమైన ఉద్దేశాలు సమిష్టిగా ఉత్పత్తి, సేకరణ, మార్కెటింగ్ లేదా సామర్థ్యం వివిధ పనుల కొరకు అవ్వలేదు. ఈ కంపెనీ, రెండు నెలల్లో అంచనాగా నమోదు చేసుకోబడుతుంది.




పటం 5.10 : బి.పి.ఎఫ్.పి.సి బాంక్ ఎకౌంట్ వివరాలు

## సంధర్భ పరిశీలన-11

### రైతు ఉత్పత్తిదారుల సంస్థ (గుంటూరు జిల్లా)

మంగళగిరి వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్, గుంటూరు జిల్లాలో నున్న మంగళగిరి అనే ఊరులో నీలగిరి ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి అయ్యింది. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ, జూలై 2015లో 21 ఊర్ల నుంచి 350 పసుపు ఉత్పత్తి చేసే చిన్న రైతుల నుంచి నమోదైంది. ఈ రైతులందరు కలిసి సుమారు 380 హె.ల నుంచి 950 టన్నుల పసుపు పండిస్తున్నారు. పసుపు కోసిన తరువాత, ప్రవర్తను చేయడానికి సుమారు 20 రోజులు పడుతుంది. నీలగిరి ఫౌండేషన్ సభానాయకుడైన శ్రీ రఘరామ్ రెడ్డి గారు నూతనమైన పసుపు ప్రవర్తనం తెలియజేసారు. ఈ నీలగిరి ఫౌండేషన్ వాళ్లు తమిళనాడు, ఎరోడ్ వెళ్లి ప్రత్యేకంగా రైతులుకి చూపించారు. అప్పుడు వాళ్లు చూసిన విజ్ఞానాన్ని నమ్మి, ఎక్కువగా పసుపు శాతం ఉండటం వలన ఈ సాంకేతిక విజ్ఞానాన్ని అంగీకరించారు. అప్పుడు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మూడు బానలు, ఒకటి మెరుగు పెట్టె యంత్రం కొని, వాటిని ఒప్పందించిన కూలీలు ద్వారా ఉపయోగించారు. పంట ఉత్పత్తికి కావలసిన అవసరాలైన విత్తనాలు మరియు సేంద్రియ ఎరువులు ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా సంపాదించారు. దీనిని నూటతీ అనే ఊరులో సంపాదించారు. గౌతమ్ రెడ్డి (సి.ఇ.ఓ) ద్వారా వృత్తిని బట్టి వ్యాపార వ్యవహారాలు నడుస్తున్నాయి. రైతు ఉత్పత్తి సంస్థ ద్వారా దుగ్గిరాల బజారులో పసుపు అమ్మబడుతుంది. పసుపు ఉత్పత్తి అవసరాల ను మరియు అమ్మకాలను కావలసిన ఉత్తర్వులను ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ తీసుకున్నాయి. పసుపు పంట అనేది వర్తక సంబంధమైన పంట, సుమారు 50,000 నుండి 60,000 వరకు ఎకరానికి పెట్టుబడి అవుతుంది. ఉపయోగించడం వలన సుమారు 15 శాతం విత్తన, మరియు పెట్టుబడిని తగ్గించుకుని ప్రయోజనంను పొందవచ్చు. ఇలా చేయటం వలన సుమారు 10 శాతం సమీష్టంగా ఉత్పత్తి వలన ప్రయోజనం పొందవచ్చు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ, పసుపు సాగుబడిలో విత్తనం ఖర్చు, ప్రవర్ధన మరియు అంగడి కలిపే బంధం తగ్గించుకుని, వీటి ప్రభావం చిన్న రైతుల మీదపడి లాభాలను పంచుతుంది. ఇప్పుడు, రైతు సంఘం వర్తకమైన పసుపు పొడిని ఉత్పత్తి చేసి, అందులో ఎక్కువ పసుపు శాతం ఉండేటట్లు చూసుకుంటున్నాయి. కానీ, ఇప్పటి బజారులోపసుపు శాతం వర్గీకరించకుండా, దుంప యొక్క ప్రమాణం బట్టి వర్గీకరించుతున్నారు. కానీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క అధినాయకులు వాళ్ల వ్యక్తిగత ప్రత్యామ్నాయ మార్గంను నిత్యం చేసి బానలను, మరియు మెరుగు పెట్టి యంత్రాలను కొని, వాటి రుణ సహాయం కొరకు స్థానిక బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీరేటుకు ఎదురుచూస్తున్నారు.



పటం 5.11 : గుంటూరులో పసుపు ప్రొసెసింగ్‌లో ఆధునిక సాంకేతిక వాడుక

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపిక చేసిన కొన్ని పనిచేస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల గురించి పరిశీలన ద్వారా తెలుసుకున్న విషయాలు

1. ఈ ఉత్పతిదారుల సంస్థ తక్కువకాలంలో పాడైపోయే పదార్థాలు (ప్రవర్ధనం, కోతలు, ఉత్పత్తి మరియు అమ్మకాలు) కోసం ఇవి ఏర్పడ్డాయి. పదార్ధాలు అనగా చేపలు, సముద్రం నుండి తీసిన ఉత్పత్తులు మరియు పాల నుంచి తీసిన ఉత్పత్తులు, అరటిపండు మరియు మల్లిపువ్వులు. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలో పనిచేస్తున్న వారి ముఖ్యమైన పని ఏమనగా పైన పేర్కొన్న కార్యక్రమాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయడం.

2. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు 2015 వ సంవత్సరం నండి ఏర్పడ్డాయి. మరియు ఒక్కొక్క సంస్థ ఏర్పడి 2 నుండి 3 సంవత్సరాలు మాత్రమే అయ్యింది. ఈ సంస్థ పెరుగుదల మరియు సంస్థాగత ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందిస్తుంది.

3. ఈ ఉత్పత్తిదారుల సంస్థల ముఖ్యమైన సహజలక్షణం ఏంటంటే ఉత్పత్తుల అమ్మకం మరియు కొనుగోళ్ళు. దీని వలన మనకి అమ్మకాలలో ఉన్న అనర్హత తెలిసి, అందుకు కావలసిన కొత్త దారులు తెలుసుకోవచ్చు. దీనివలన రవాణా ఖర్చు తగ్గుతుంది మరియు ఉత్పత్తులు అమ్మే చోట ధర తగ్గుతుంది. దీని వలన ఆర్థికంగా లాభం పొందవచ్చు.

4. ఈ సంస్థల ఉద్దేశం అమ్మకం కార్య క్రమాలపైనే కాకుండా పెట్టుబడుల నియంత్రణ, పెట్టుబడులు పొందటం మరియు పెట్టుబడులు తక్కువ ధరలు అందించటం చేస్తుంది. ఈ పనులు చేయటం వలన అందులో పనిచేసే వారు లాభాలు పొందుతున్నారు. ఈ సంస్థలు ఏర్పడటానికి ఇదే ముఖ్యకారణం.

5. ఈ సంస్థలకు భౌగోళిక విస్తరణ ఎక్కువ. ఇందులో పనిచేస్తున్నవారు 10 గ్రామాలలోకన్నా ఎక్కువ మందే ఉన్నారు. ఈ సంస్థలు ఉత్పత్తుల ఆర్థిక పెరుగుదల, పంటకోత అనంతర పరిజ్ఞానం, ప్రాథమిక రంగంలో ఉన్న అమ్మకాల మీద లాభం పొందటం మరియు ఈ కార్యక్రమాల పెరుగుదలను నిర్ధారిస్తుంది.

అయినప్పటికీ ఈ సంస్థలు ఇంకా మొదటి దశలోనే ఉన్నాయి. పరిపక్వత దశలోకి ఇంకా రాలేదు. ఇంకా మొదటి దశలోనే ఉండటం వలన ఉత్పత్తుల అమ్మకంలో ఉన్న మధ్యవర్తులను తొలగించటం అవలేదు. ఈ సంస్థలు పరిపక్వతదశకు చేరేంతవరకు అందులో పనిచేస్తున్నవారికి ప్రోత్సాహకాలు అందవు.

## అధ్యాయము-6 : ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య గుర్తింపు

రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటులో ముఖ్యమైన కర్తవ్యం మార్కెట్ స్థాయిని నిర్దేశించడం. ఈ సంఘాలను స్థాపించడం ఎంతో ఖర్చుతో కూడిన వ్యవహారం కనుక ఆ సంఘం స్థాపించే ప్రాంతాన్ని బట్టి, ఆ పంట తాలుకా ఉత్పత్తి, వినిమయ విధానం మరియు మార్కెట్ మిగులువంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని, మార్కెట్ స్థాయిని నిర్దేశించడం జరుగుతుంది. ఈ అంశాలన్నీ ఆ ప్రాంతము ఆ పంట పరంగా మిగులు ప్రాంతమా లేదా లోటు ప్రాంతమా అన్నది నిర్ణయించడం జరుగుతుంది. దీనిని బట్టి ఆ ప్రాంతం యొక్క రాష్ట్రీయ మరియు జాతీయ మరియు అంతర్జాతీయ ఎగుమతి, దిగుమతి అవకాశాన్ని నిర్ధారించవచ్చు. ఈ అధ్యాయం ఆ పంటకు సంబంధించిన ప్రాంతాలనీ, పంటలనీ, గుర్తించడంలోనూ వివిధ పంటలలో ఉండే మార్కెటింగ్ అంశాలను అధ్యయనం చేయడంలోనూ,మార్కెటింగ్ మిగులును గుర్తించడంలోనూ తద్వారా మార్కెటింగ్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను (రోడ్లు, రవాణా, గ్రేడింగ్ మరియు గిడ్డంగులు) గుర్తించడంలోనూ దోహదం చేస్తుంది.

### 6.1 సమర్థ పంటలు మరియు ప్రాంతాల గుర్తింపు (మ్యాపింగ్) :

పెరుగుతున్న మార్కెట్ అవకాశాలకు అనుగుణంగా, పంటలను పండించడానికి మరియు మార్కెట్ చేసుకోవడానికి అనువైన ప్రాంతాలను గుర్తించడం ఎంతైనా అవసరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 13 జిల్లాలతో వివిధ భౌగోళిక పరిస్థితులు మరియు జనాభాతో భాసిల్లుతోంది. ఈ 13 జిల్లాలను రెండు వ్యవసాయ వాతావరణ మండలాలుగా (కోస్తా మండలం మరియు రాయలసీమ మండలాలు)గా గుర్తించడం జరిగింది. దీనిలో వివిధ రకాలైన పంటలు, పండ్లు, కూరగాయలు, పశుసంపద, కోళ్ళు మరియు చేపలు వంటి ఎన్నో సహజ వనరులు ఉన్నాయి. అందుచేత ఈ అధ్యయనంలో వివిధ ప్రాంతాల్ని ఆ ప్రాంతంలో ఉండే వివిధ పంటలను వాటి అనుబంధ రంగాలను సమన్వయ పరిచి ఒక సుస్థిరమైన రైతు ఉత్పత్తి సంస్థని ఏర్పరచగలిగే అవకాశాల్ని గమనించడం జరిగింది. జి.ఐ.ఎస్. (జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్) ద్వారా సేకరించే అధిక రిసొల్యూషన్ చిత్రాలను ఉపయోగించి పంట మరియు ప్రాంత కలయికలను నిర్ధారించడంలోనూ, తద్వారా మార్కెట్ సామర్థ్యాన్ని అంచనా వేయడంలోను ఈ అధ్యయనం ఎంతగానో ఉపయోగిస్తుంది. దీని ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను స్థాపించవలసిన ప్రాంతాలు వాటిలో పండించే పంటలను మండల స్థాయిలో గుర్తించడానికి వీలు కలుగుతుంది.




**పటము 6.1 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని భౌగోళిక ప్రాంతం మరియు జనాభా**

పంటల గణాంకాలతో పాటు ప్రధాన ఉత్పత్తి, ఎగుమతి యొక్క తలసరి వినియోగం, పంటల మిగులు వంటి అంశాలను కూడా మార్కెట్ అవకాశాలలో గుర్తించవచ్చు. మార్కెట్ మిగులు అనగా మార్కెట్‌లో అమ్ముడుపోగా మిగిలి ఉన్నటువంటి భాగం. అదే విధంగా ఎగుమతి మిగులు అనగా ఉన్నత వినియోగదారులకు అవసరమైన మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని మార్కెట్ (మిగులు మార్కెట్) నుంచి ఎగుమతి చేయబడే భాగం. దీని ద్వారా పంట మిగులు ఉన్న ప్రాంతాలకు, పంటలోటు ఉండే ప్రాంతాలకు మధ్య మంచి మార్కెట్ సంబంధాలు ఏర్పడతాయి. ఈ అధ్యయనంలో వివిధ ప్రధాన పంటలు వాటి ఎగుమతి సామర్థ్యం, వాటిని మిగులుగా పండించే ప్రాంతాలు, లోటుగా పండించే ప్రాంతాలను గుర్తించడం జరిగింది. ప్రాంతం యొక్క ప్రాధాన్యత మరియు మార్కెట్ మిగులు పై దాని ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని, 30 ప్రధానమైన పంటలను 657 మండలాల్లో ఉత్తమ భౌగోళిక దృశ్య సాధనాలను వినియోగించి, ప్రతి జిల్లాలోనూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పంటలు మరియు ప్రాంతాల సంభావ్యతలను గుర్తించడం జరిగింది.

## 6.2 ఒకే పంట లేదా వివిధ పంటల రైతు ఉత్పత్తిదారుల సంస్థలను గుర్తించడం :

(రాష్ట్ర స్థాయిలో, ఎన్నుకొన్న జిల్లాను) అవరోహణాక్రమం ద్వారా ముందుగా ఒక జిల్లా స్థాయిలో ఉండే వివిధ పంటలను మరియు ప్రాంతాలను వాటి సంభావ్యతలను గుర్తించడం జరిగింది. ఇందులో మొదటిగా జిల్లా స్థాయిలో ఉండే రాష్ట్ర స్థాయి పంటల సమాచారాన్ని సేకరించడం జరిగింది. రెండవ దశలో ఆ పంటకు సంబంధించిన వివిధ మండలాలను గుర్తించడం జరిగింది. దీని ద్వారా ఒక జిల్లాలో ఉండే వివిధ పంటలు వాటిని పండించే సామర్థ్యం ఉన్న వివిధ మండలాలను గుర్తించడం జరుగుతుంది. దీనిని బట్టి ప్రతీ జిల్లాలోను 5000 హె.కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే పంటలను ప్రధాన పంటలుగానూ, 3000 నుండి 5000 హె. మధ్య సాగు చేసే పంటలను అప్రధాన పంటలుగానూ గుర్తించడం జరిగింది. (6.1 పట్టిక)

దీన్ని బట్టి ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థ) ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్న మండల సమూహాలను ఈ క్రింది అంశాలను దృష్టిలో పెట్టుకొని గుర్తించడం జరిగింది.

1. మండల స్థాయిలో పంటకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత లేకపోవుట వలన 2013-2014 పంటల విస్తీర్ణాన్ని ప్రామాణికంగా తీసుకోవడం జరిగింది.

2. కనీసం మండలంలో 3000 హె.లో సాగయ్యే, ఆహార ధాన్య పంటలను, లేదా 1000 హె. సాగయ్యే అపరాలు లేదా వాణిజ్య లేదా అధిక విలువ కలిగిన పంటలను ప్రామాణికంగా తీసుకోవడం జరిగింది.

3. పంటలను సమీకరించడంలో ఉండే వివిధ మండలాల మధ్య భౌగోళిక సామీప్యతను దృష్టిలో పెట్టుకొని ఒక సమూహంగా ఏర్పాటు చేయడం జరిగింది.

4. అలాగే కనీసం 10,000 హె. 4-5 మండలాలు కలిపి అపరాలు/వాణిజ్య పంటలలో ఒక సమూహం గానూ లేదా ఆహార ధాన్యాలైతే లక్ష హె॥ను ఒక సమూహంగానూ ఏర్పాటు చేయడం జరిగింది.

5. కాలక్రమంలో ప్రతి సమూహం ఒక ప్రాధాన్యత పంటతోనూ, దానితో పాటు ఒక్కొక్క పంట జతకూడుతూ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు రూపాంతరం చెందుతాయి.

**పట్టిక 6.1 : ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీగా ముఖ్యమైన వివిధ పంటలు**

| జిల్లా | <5000 హె. కలిగిన పంటలు (ప్రధాన పంటలు) | మధ్యస్థ సాగు పంటలు 3000-5000 హె. |
|---|---|---|
| అనంతపురం | వేరుశనగ, ప్రత్తి, శనగ, వరి, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ | మొక్కజొన్న, జొన్న, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ |
| చిత్తూరు | వేరుశనగ, వరి | ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ |
| తూర్పుగోదావరి | వరి, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ | మొక్కజొన్న, పెసర, కూరగాయలు |
| గుంటూరు | వరి, మొక్కజొన్న, మినుము, ప్రత్తి | మిరప, కంది |
| కడప | ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్, వేరుశనగ, శనగ | కూరగాయలు |
| కృష్ణా | వరి, మినుము, ప్రత్తి | మొక్కజొన్న, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ |
| కర్నూలు | వరి, జొన్న, మొక్కజొన్న, కంది, వేరుశనగ, శనగ, ప్రత్తి | |
| నెల్లూరు | వరి | ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ |
| ప్రకాశం | వరి, కంది, శనగ, ప్రత్తి | ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్, వేరుశనగ |
| శ్రీకాకుళం | వరి | మొక్కజొన్న, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ |
| విశాఖపట్నం | వరి | ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్, శనగ |
| విజయనగరం | వరి, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ | మొక్కజొన్న, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్, ప్రత్తి |
| పశ్చిమగోదావరి | వరి, మొక్కజొన్న, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ | పెసర, ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్, ప్రత్తి |

### 6.2.1 అనంతపురం జిల్లా

అనంతపురం జిల్లా 63 మండలాలు కలిగి ఉంది, ప్రధాన పంటలుగా వేరుశనగ, (65.84%), శనగ (7.76%), కందులు (4.51%), వరి (3.65%) పండ్ల తోటలు (3.53%), అన్నీ కలిపి మొత్తం జిల్లా పంట విస్తీర్ణంలో దాదాపు 80.78% ఆక్రమించింది. జిల్లాలో వేరుశనగ ప్రధాన నూనె పంటగా, 65.84% విస్తీర్ణంలో కళ్యాణదుర్గం, కనగపల్లి మరియు కంబదూరు మండలాల్లో విస్తరించిఉంది. రొద్దం, మడశికర మరియు ఆత్మకూరు మండలాలు కంది సాగులోను బిడవపనకల్, కనేకల్ మరియు వజ్రకకరూర్ మండలాలు పప్పుధాన్యాలు (ప్రధానంగా శనగ) సాగులోనూ, పుట్లూరు, యలనూరు, పెద్ద పాపర్రు, గార్లదిన్నె, తాడిపత్రి మండలాలు పండ్లతోటల్లోనూ సాగవుతున్నాయి. నీటితో సాగు చేసే వరి పంట, కనెకల్ 6496 హె.లోనూ, మిగతా మండలాల్లో 1000కంటే తక్కువత విస్తీర్ణంలో (0.08%)లో విస్తరించాయి. అనంతరపురం డివిజన్‌లో 77% మరియు కళ్యాణదుర్గంలో 23% చిరుధాన్యాలు సాగులో ఉన్నాయి. పంట విస్తీర్ణ పరంగా యాడికి, తాడిపత్రి, పుట్లూరు, బెలకుప్ప సుమారు 68% విస్తీర్ణం ఆక్రమించి ఉన్నాయి. పట్టిక 6.2 మరియు పటం 6.2 అనంతపురం జిల్లా సమర్ధ పంట మరియు ప్రాంతాల కలయికను సూచిస్తుంది. ఈ పట్టిక ద్వారా పంట ఆధారిత సమూహాలను మరియు మండలాల మధ్య భౌగోళిక సారుప్యాన్ని తెలుసుకోవచ్చు. ఈ పట్టిక ద్వారా జిల్లాలో 12 సమూహాలను వేరుశనగ, అపరాలు మరియు పండ్ల తోటలుగా ఏర్పరచవచ్చు.

| పట్టిక 6.2 : అనంతపురము జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య సమూహాలు మరియు మండలాలు | | | |
|---|---|---|---|
| **పంటలు** | **సమూహం** | **మండలాలు** | **విస్తీర్ణం(హె.)** |
| వేరు శనగ | 9 | 1. బ్రహ్మ సముద్రం, సెత్తూరు, కుందుర్పి, గుమ్మగట్ట, కల్యాణదుర్గం, బెలుగప్ప | 112685 |
| | | 2. రాయదుర్గం, ఉరవకొండ, కానేకల్, డి.హిర్చల్, బొమ్మనహల్, విడపనకల్ | 68255 |
| | | 3. కుడైర్, ఆత్మకూరు, అనంతపురం, గార్లదిన్నె, రాప్తపాడు | 71126 |
| | | 4. వజ్రకరూర్, పమిడి, గుంతకల్, గుత్తి, పెద్దపప్పూరు, యొడికి | 81191 |
| | | 5. సింగనమల, పుట్లూరు, బుక్కరాయ సముద్రం, నార్పల, తాడిమర్రి, బత్తలపల్లె | 58431 |
| | | 6. కనగానపల్లె, రామగిరి, ధర్మవరం, చిన్న కొత్తపల్లె | 79529 |
| | | 7. ముదిగుబ్బ, తలుపుల, గాండ్లపెంట, నంబుల పులికుంట, కదిరి, బుక్కపట్నం | 61127 |
| | | 8. అమడగురు, తనకల్, నల్లచెరువు, ఓబుల దేవర చెరువు, నల్లమడ, గోరంట్ల | 63328 |
| | | 9. అగలి, గుదిబండ, రొల్ల, మడసికర, రొద్దం, పుట్టపర్తి, పెనుగొండ | 68747 |
| శనగలు | 2 | 10. బెలుగుప్ప, విడనపనకల్, కానేకల్, వజ్రకరూర్, ఉరవకొండ, బొమ్మనహల్ | 54385 |
| | | 11. ఎల్లనూరు, పుట్లూరు, పెద్దపప్పూరు, తాడిపత్రి | 21806 |
| తాజా మరియు పండ్లతోటలు | 1 | 12 నార్పల్, పుట్లూరు, ఎల్లనూరు, పెద్దపప్పూరు, తాడిపత్రి | 16343 |




**పటము 6.2 అనంతపురము జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం**

### 6.2.2 చిత్తూరు జిల్లా

చిత్తూరు జిల్లాలో 66 మండలాలు ఉన్నాయి. ప్రధాన పంటగా వేరుశనగ 37.18% విస్తీర్ణంలో, కంబాలపల్లె, పెద్ద తిప్ప సముద్రం మరియు మూలకలచెరువు మండలాల్లో సాగు చేయబడుతుంది. రెండవ ప్రధాన పంటగా, వరి 11.95% విస్తీర్ణంలో శ్రీకాళహస్తీ,

తోటంచేడు మరియు ఎర్పేడు మండలాల్లో సాగు చేయబడుతుంది. మూడవ ముఖ్యపంటగా పండ్లతోటలు, 18.12% విస్తీర్ణంలో మామిడి ప్రధాన స్థానంలో బంగారు పాలెం, పులిచెర్ల, ఐరాల మండలంలలో సాగుచేయబడుతుంది. నాల్గవ స్థానంలో కూరగాయలు 5.25% విస్తీర్ణంలో పెద్దతిప్ప సముద్రం, మూలకల చెరువు మరియు రాయకుప్పం మండలాల్లో సాగు చేయబడుతున్నాయి. ఇందులో టమోటా ఒక్కటే 62% విస్తీర్ణం కలిగి ఉంది. పట్టిక 6.3 మరియు పటం 6.3 ఆధారంగా జిల్లాలో వేరుశనగను ప్రధాన పంటగా చేసుకుని 8 సమూహాలను విభజించవచ్చు. భౌగోళిక, సామాజిక ఆర్థిక పరిస్థితులను ఆధారంగా చేసుకుని వేరుశనగతో పాటు ఇతర పండ్ల సమూహాలను కూడా ఏర్పరచవచ్చు. నెల్లూరు జిల్లాకు ఆనుకుని ఉన్న ప్రాంతంలో వరి ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయవచ్చు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయడానికి ఎక్కువ అవకాశం ఉంది.

**పట్టిక 6.3 : చిత్తూరు జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య సమూహాలు మరియు మండలాలు**

| పంటలు | సమూహం | మండలాలు | విస్తీర్ణం(హె.) |
|---|---|---|---|
| వేరు శనగ | 4 | 1. పెద్ద తిప్ప సముద్రం,ములకల చెరువు,తంబలపల్లె,పెద్ద మాంద్యం, బి.కొత్తకోట కురబలకోట | 40861 |
| | | 2. కంబంవారిపల్లె, పీలేరు, కలకడ, కలికిరి, రొంపిచెర్ల, ఎర్రవారిపాలెం | 19928 |
| | | 3. బైరెడ్డిపల్లె, వెంకటగిరి కోట, శాంతిపురం, రామకుప్పం,కుప్పం | 15731 |
| | | 4. పెద్దపంజని, గంగవరం, పలమనేరు, బంగారుపాలెం, తవనంపల్లె | 14787 |
| వరి | 1 | 5. శ్రీకాళహస్తి,ఏర్పేడు, తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ, వరుదైహపాలెం | 25578 |
| ఫ్రెష్ మరియు డ్రైఫ్రూట్స్ | 2 | 6. బంగారుపాలెం, ఎడమర్రి, తవనంపల్లె, పలమనేరు, గంగవరం | 10801 |
| | | 7. ఐర్లా, పుటలపట్టు, పాకల, సోడం, సోమల, తవనంపల్లె, పలమనేరు, గంగవరం | 18015 |
| రాగి | 1 | 8. గుడిపల్లె, కుప్పం | 6133 |




**పటము 6.3 : చిత్తూరు జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం**

### 6.2.3 తూర్పుగోదావరి జిల్లా

తూర్పుగోదావరి జిల్లాలో 64 మండలాలు ఉన్నాయి. ఇందులో వరి, పెసర, మినుము, పండ్ల తోటలు, కొబ్బరి, కూరగాయలు ప్రధానపంటలుగా 85.11 శాతం విస్తీర్ణంలో సాగుచేయబడుతున్నాయి. వరి ప్రధాన పంటగా 57.63% విస్తీర్ణంతో సామర్లకోట, కాజులూరు, రామచంద్రాపురం, మండలాల్లో అగ్రస్థానంలో ఉంది. పెసర మినుము 5.52% విస్తీర్ణంలో తోటంగి, కోరుకొండ, ప్రత్తిపాడు మరియు కోటనందూరు మండలాల్లో ద్వితీయ స్థానంలో ఉంది. పండ్లు 11.43% విస్తీర్ణంలో రాజనగరం, ఆత్రేయపురం, తొండంగి, మండలాల్లో విస్తరించి ఉన్నాయి. ఇందులో మామిడి 24% విస్తీర్ణంతోనూ, అరటి 19.0% విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. కూరగాయలు 3.16% విస్తీర్ణంలో పెద్దాపురం, జగ్గంపేట, రంగం పేట మరియు గంగవరం మండలాల్లో విస్తరించి ఉన్నాయి. 7.36% విస్తీర్ణంతో కొబ్బరి, మామిడికుదురు, ఐనవల్లి, ఐ.పోలవరం, పి.గన్నవరం, మల్కిపురం మరియు అంబాజీపేట మండలాల్లో సాగు చేయబడుతోంది. పట్టిక 6.4 మరియు పటం 6.4 ఆధారంగా జిల్లాలో వరి ఆధారిత 10 సమూహాలను ఏర్పాటు చేయవచ్చు. అంతేకాక ప్రధానంగా పండ్ల చెట్లతోనూ, కొబ్బరితోనూ కొన్ని సమూహాలు, అపరాలు కొన్ని సమూహాన్ని , ఏర్పాటు చేయవచ్చు. జిల్లా మధ్య ప్రాంతంలోనూ, పశ్చిమప్రాంతంలోనూ, తీరప్రాంతంలోనూ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఎక్కువగా చేయడానికి అవకాశం ఉంది. గంగవరం, రంపచోడవరం, అడ్డతీగల వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో జీడి, కర్రపెండలం, మామిడి వంటి రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయవచ్చు.

**పట్టిక 6.4 : తూర్పుగోదావరి జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య సమూహాలు మరియు మండలాలు**

| పంటలు | సమూహం | మండలాలు | విస్తీర్ణం(హె.) |
|---|---|---|---|
| వరి | 5 | 1. బైకవోలు,సామలకోట,పెదపూడి,పెద్దాపురం,రాజనగరం,పిఠాపురం | 76143 |
| | | 2. మండపేట, ఆలమూరు,రావులపాలెం,కపిలేశ్వరపురం,కొత్తపేట | 47055 |
| | | 3. తజులూరు, పామూరు, కడప, తాళ్లరేవు, రామచంద్రాపురం | 69832 |
| | | 4. కొత్తపల్లి, పిఠాపురం,గొల్లప్రోలు, తొండంగి, కాకినాడ(రూరల్) | 43525 |
| | | 5. ఆల్లవరం, అమలాపురం, ఉప్పలగుప్తం, మామిడికుదురు, పి.గంగవరం, రాజోలు | 38408 |
| తాజా పండ్లు మరియు కూరగాయలు | 3 | 6. రాజనగరం, కోరుకొండ, రంగం పేట, గండిపల్లె | 15610 |
| | | 7. తొండంగి, తుని, కొత్త నందూరు, రౌతులపూడి, శంఖవరం | 15803 |
| | | 8. అయినెవెల్లి, కొత్తపేట, పి.గంగవరం, అంబాజీ పేట | 10442 |
| కొబ్బరి | 2 | 9. మామిడికుదురు, రాజోలు, మాలికి పురం, ఆల్లవరం, సఖినేటిపల్లి | 15567 |
| | | 10. అయినెవెల్లి, పి.గంగవరం, మాలికిపురం, అంబాజీపేట, అమలాపురం | 16669 |









**పటము 6.4 : తూర్పుగోదావరి జిల్లాలో ప్రధాన పంటల విస్తీర్ణం**

### 6.2.4 గుంటూరు జిల్లా

జిల్లాలో 57 మండలాలు ఉన్నాయి. వరి 38.03%, ప్రత్తి 22.39%, మొక్కజొన్న 10.09%, మిరప 7.5%, మినుము 4.28%, పెసర 3.48%, పండ్లతోటలు 1.60%, కూరగాయలు 1.51%, విస్తీర్ణంలో సాగు చేయబడుతూ 88.9% విస్తీర్ణం ఆక్రమించుకున్నాయి. వరి ప్రధానంగా బాపట్ల, నకిరేకల్, రొంపిచర్ల మరియు పొన్నూరు మండలాల్లో, మొక్కజొన్న దుగ్గిరాల, వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు మరియు పొన్నూరు మండలాల్లోనూ, పెసర పెదకాకాని, అమృతలూరు, బాపట్ల మరియు చేబ్రోలు మండలంలోను, మినుములు రేపల్లె, పొన్నూరు, నగరం మరియు అమృతలూరు మండలంలోను, పండ్లతోటలు కొల్లిపర, కొల్లూరు, తుళ్లూరు, దుగ్గిరాల మండలంలోనూ, కూరగాయలు మంగళగిరి, తాడేపల్లి, చేబ్రోలు మరియు కొల్లూరు మండలంలోను, మిరప

సత్తెనపల్లి, వెల్దుర్తి, మేడికొండూరు మరియు మాచవరం మండలంలోను, ప్రత్తి వెల్దుర్తి, అమరావతి, దుర్గి మరియు తాడికొండ మండలంలోను సాగు చేయబడుతున్నాయి. తెనాలి డివిజన్‌లో కొద్దిపాటి విస్తీర్ణంలో జొన్న (1.57%) తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల, చుండూరు మండలాల్లో సాగులో ఉంది. పట్టిక 6.5 మరియు పటం 6.5ను బట్టి జిల్లాలో 18 సమూహాలను ఏర్పరచవచ్చు. తూర్పు ప్రాంతంలో నీటి పారుదల పంట సమూహాలను, ఈశాన్య ప్రాంతంలో పసుపు ఆధారిత రై.ఉ.సం.లను ఏర్పాటు చేయవచ్చు.

**పట్టిక 6.5 : గుంటూరు జిల్లాలో పంట ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్య సమూహాలు మరియు మండలాలు**

| పంటలు | సమూహం | మండలాలు | విస్తీర్ణం(హె.) |
|---|---|---|---|
| వరి | 6 | 1.కొల్లిపర, తెనాలి, చేబ్రోలు, పెదకాకాని, దుగ్గిరాల | 35262 |
| | | 2.అమృతలూరు, పొన్నూరు, బాపట్ల, కర్లపాలెం, కాకుమాను, టి.సుండూరు | 69989 |
| | | 3.నిజాంపట్నం, నగరం, పిట్టలవానిపాలెం, చెరుకుపల్లె, రేపల్లె, భట్టిప్రోలు | 46871 |
| | | 4.నరసరావుపేట, ముప్పాళ్ల, సత్తెనపల్లి, రాజుపాలెం, నకరికల్లు | 44733 |
| | | 5.నూజెండ్ల, వినుకొండ, ఐపూరు, బొల్లాపల్లె, రొంపిచెర్ల | 36877 |
| | | 6.రెంటచింతల, గురజాల, కారెంపూడి, పిడుగురాళ్ల | 36748 |
| మొక్కజొన్న | 2 | 7.దుగ్గిరాల, తెనాలి, వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు | 30780 |
| | | 8.పొన్నూరు, కాకుమాను, వట్టిచెరుకూరు | 14079 |
| తూర్పుగోదావరి | 21.11 | 10.31 | 0.489 | 5285824 | 0.26 | 16.49 | 92.91 | -6.18 | 9.58 |
| గుంటూరు | 31.46 | 33.32 | 1.059 | 4887813 | 0.19 | 11.14 | 92.91 | 22.17 | 30.95 |
| కడప | 6.38 | 4.66 | 0.731 | 2882469 | 0.11 | 3.80 | 92.91 | 0.86 | 4.33 |
| కృష్ణా | 125.69 | 146.48 | 1.165 | 4517398 | 0.25 | 13.55 | 92.91 | 132.93 | 136.09 |
| కర్నూలు | 11.17 | 20.29 | 1.817 | 4053463 | 0.08 | 3.89 | 92.91 | 16.40 | 18.85 |
| నెల్లూరు | 20.73 | 17.44 | 0.841 | 2963557 | 0.34 | 12.09 | 92.91 | 5.35 | 16.20 |
| ప్రకాశం | 19.85 | 17.88 | 0.901 | 3397448 | 0.27 | 11.01 | 92.91 | 6.87 | 16.61 |
| శ్రీకాకుళం | 43.10 | 22.56 | 0.523 | 2703114 | 0.21 | 6.81 | 92.91 | 15.75 | 20.96 |
| విశాఖపట్నం | 7.22 | 3.96 | 0.549 | 4290589 | 0.19 | 9.78 | 92.91 | -5.83 | 3.68 |
| విజయనగరం | 18.27 | 10.41 | 0.57 | 2344474 | 0.12 | 3.38 | 92.91 | 7.04 | 9.67 |
| పశ్చిమ గోదావరి | 8.51 | 8.01 | 0.94 | 3995742 | 0.33 | 15.82 | 92.91 | -7.82 | 7.44 |

మూలం: State Average; Source: Agricultural Statistics at a Glance 2014

## 6.6 సారాంశం ముందు దారి :

చర్చల నుండి, వస్తువు ఆధారిత పంట ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు కొరకు సాక్ష్యం ఆధారిత ప్రణాళిక పద్ధతి అవసరమని సుస్పష్టంగా తెలుస్తుంది. చర్చల ద్వారా వెలువడిన ముఖ్య అంశాలు :

- ఏక పంట ఉత్పత్తిదారుల సంఘాల కంటే బహుళ ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు శ్రేయస్కరమని పంట మరియు విస్తీర్ణ కలయిక విశ్లేషణ ద్వారా తెలియుచున్నది.
- కొన్ని మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో ఒక్కో పంట సాగుచేయబడుచున్నది. కానీ చుట్టుపక్కల దగ్గరలో ఉన్న మండలాల్లో ఉత్పత్తి కావలసినంత ఉండటం లేదు. కాబట్టి అటువంటి మండలాల్లో అమ్మకానికి అనువుగా పంట ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలి.
- మన రాష్ట్రంలో అనేక మండలాలలో వరి ముఖ్య పంట. అందువల్ల క్లస్టర్స్‌లో ఉత్పత్తి చేసిన ధాన్యపు నిల్వలను నిశితంగా పరిశీలించాలి. కేంద్ర మరియు రాష్ట్ర పరిశోధనా సంస్థల ఆధ్వర్యంలో ఈ యొక్క విత్తన ఉత్పత్తి సంఘాలు పనిచేసేలా చేయాలి.
- కొన్ని మండలాల్లో గల క్లస్టర్స్‌లో వైవిధ్యభరితమైన కలయికలో వ్యవసాయోత్పత్తులు కలిగి ఉన్నట్లు గమనించడమైనది. ఇలాంటి పరిస్థితుల్లో, జిల్లా స్థాయిలోనే జోన్‌లుగా విభజించి వాటి యొక్క సామర్థ్యాలను గుర్తించాలి.
- కొన్ని ఎంపిక చేసిన మండలాల్లో ఒకే రకమైన ఉత్పత్తిపై ఆధారపడే కంటే, పశువులు-గొర్రెలు-మేకలు వంటి పశుసంవర్ధక ఉత్పత్తులతో కలిపినట్లయితే ఆర్థికపరంగా లాభసాటిగా ఉంటుంది.
- రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి వంటి ఇనిస్టిట్యూట్స్‌తో కలిసి ఈ యొక్క పంట ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా రైతులకు సాంకేతికపరమైన అంశాలపై అవగాహన కల్పించవచ్చు.
- ప్రస్తుత మరియు ఉన్న మార్కెట్ కమిటీ స్థాయి లావాదేవీల్లో పారదర్శకత చాలా తక్కువ (2 శాతం)గా ఉన్నట్టు విశ్లేషణ ద్వారా తెలియుచున్నది. ఈ విషయమై పద్ధతులను బలపరచవలసి ఉంది.
- ఆంధ్ర రాష్ట్రంలో వివిధ వ్యవసాయ మరియు పశు సంవర్ధక ఉత్పత్తులు అధిక మొత్తంలో ఉత్పత్తి అవుతున్నప్పటికీ, మిగతా రాష్ట్రాలతో పోల్చితే ఈ వస్తువుల ఎగుమతి తక్కువగా ఉంది. ప్రభుత్వం చొరవ చూపి ఉత్పాదకతను బట్టి రాష్ట్రాల వారీగా కేటాయించవలసిన అవసరం ఉంది.
- ఆంధ్ర రాష్ట్రంలోని గ్రామాల్లో వ్యవసాయోత్పత్తులు నిల్వ చేసుకొనుటకు గాను అధిక స్థాయిలో గ్రామీణ మౌలిక సదుపాయాలు కలుగచేసినప్పటికీ, వారు దాచిపెట్టుకున్న ఉత్పత్తులకు తగు రీతిలో, ఉప ఉత్పత్తుల తయారీకి మరియు ఎగుమతులకు ప్రాంతాల వారీగా సదుపాయాలు చేకూర్చాలి.
- జిల్లాల మధ్య మరియు రాష్ట్రాల మధ్య మార్కెటింగ్ సయోధ్య బలపరచడం ద్వారా ధరలపై నియంత్రణ కలిగి ప్రయోజనం కలగడమే కాకుండా సరుకులు తక్కువగా ఉన్న చోటికి ఎక్కువగా ఉన్న ప్రదేశాల నుండి రవాణా చేయవచ్చు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ అంతర్జాల ఆధారిత వాణిజ్యాన్ని అభివృద్ధి పరచడం మరియు ఉత్పత్తి ఆధారిత ప్రాంతాలను సమీకరించడం ద్వారా ఉత్పత్తిదారుల్లోనూ, కొనుగోరుదారుల్లోనూ ఆత్మవిశ్వాసం కలిగించవచ్చు.

## అధ్యాయము -7 : సమస్యలు మరియు పరిష్కారాలు

ఈ అధ్యాయములో ముఖ్యంగా విశదీకరించిన సమాచారం, గుర్తించిన ప్రస్తుత సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకత, వినియోగం, తర్వాత రాష్ట్ర స్థాయిలో మార్కెట్ మిగులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల విశ్లేషణ అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసిన వివిధ వడకట్టిన ముఖ్యంశాలను తెలపటం జరిగింది. అదే విధంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పూర్తి స్థాయిలో మార్పు చేసేందుకు, కొత్త సవాళ్లనుఎదుర్కొనేందుకు మరియు జీవన ప్రమాణాలను అభివృద్ధి పరిచేందుకు అవసరాలను గుర్తించటం జరిగింది. ఈ విధమైన మార్పునకు, రైతువ్యవసాయ విధానంలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉంది. విత్తనం మరియు ఇతర కావలసిన వనరుల నుండి ఉత్పత్తి విధానం, ఉత్పత్తి అనంతరం తీసుకోవలసిన యాజమాన్యం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెట్, సమాచారం మరియు ప్రవేశం, ఉత్తమ ధర పొందటం, అదే విధంగా వినియోగదారుని మార్కెట్‌లో నేరుగా ప్రవేశించటం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2016-17వ సంవత్సరం లో 34 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయుటం జరిగింది. ఇది సంవత్సర లక్ష్యం 27 కంటే అధికం (జి.ఓ.ఎ.పి, 2016) ఈ వ్యవస్థలో అందరి వాటాదారులను విచారించి, ద్వితీయ సమాచారం (ప్రచురించిన సమాచారం) విశ్లేషణ చేసి, నేరుగా క్షేత్ర స్థాయిలో పరిశీలనచేసి, ఈ క్రింది తెలుపబడిన విషయాలు గుర్తించి అవసరమైన అవకాశాలను ప్రతిపాదించటం జరిగింది.

### 7.1 ముఖ్య సమస్యలు మరియు పరిష్కారాలు :

#### 7.1.1. ప్రభుత్వ సంస్థ మధ్య సమన్వయం లేకపోవడం

విధుల ఏకీభవించటం జరుగక పోవటం. ప్రభుత్వ, ప్రైవేట్ మరియు స్వచ్ఛందసంస్థలు విధుల ఏకీకరణతోనే రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలకు అంకురార్పణ సాధ్యమౌతుంది. ఏమైనప్పటికీ, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పరిచేందుకు జిల్లాస్థాయిలో వివిధ శాఖలలోను, నాబర్డ్, సెర్ప్, చిన్న రైతుల అగ్రిబిజినెస్ కన్‌సోర్షియం, స్వచ్ఛంద సంస్థలలోను దిశా నిర్దేశం లేని ఉత్సాహంఉంది. ఇది దీర్ఘకాలిక సుస్థిర లేదా గ్రామీణ ప్రజల విలువలను పెంచే అవకాశాన్ని చెరిపేస్తుంది. అంతేకాకుండా, వివిధ సంస్థల ప్రయత్నాలు వృధా అయ్యే అవకాశం ఉన్నది. అలాగే, ఒకే భౌగోళిక ప్రాంతంలో ఉన్న వివిధ సంస్థల ప్రయత్నాలు పూర్తి స్థాయిలో ఒకరికొకరికి తెలియకపోవచ్చు. దీని మూలంగా, రైతు ఉత్పత్తి దారుల సంస్థలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందక చిన్న గ్రూపులుగా ఉండిపోయి ఆశించినంత స్థాయిని అందుకోలేక ఆశించిన ఫలితాలను సాధించలేకుండా పోతున్నాయి.

**అవకాశాలు:** ప్రాంతీయ స్థాయిలో ఒక నియంత్రణ వేదికను నియమించి, వివిధ కార్యకలాపాలకు వారి వారి ప్రత్యేకత, శక్తి యుక్తులను బట్టి వివిధ సంస్థలకు అప్పచెప్పాలి. ఆయా సంస్థలు, దీనికి సంబంధించిన సమాచారాన్ని అందరి దృష్టికి తీసుకురావటం వలన, మిగతా సంస్థలన్ని దీనిలో ఉండే కష్టనష్టాలను, అవకాశాలను తెలుసుకొనే అవకాశం ఉంది. ఆయా సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటులోని తదరుపరి కార్యకలాపాలను ఆటంకం లేకుండా జరుపుకోవచ్చు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖలు పనిచేస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో వున్న ప్రాజెక్ట్ సహాయ సంస్థ వ్యూహాలను ఆవిష్కరిస్తుంది. (కార్యచరణ సూచనలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సెక్షన్-6 మరియు 10) జిల్లా స్థాయి యాజమాన్య సంస్థలు, జిల్లాలో వున్న వివిధ వనరులు కలిగిన శాఖలను గుర్తించి, వారి సేవలను వినియోగించుకొని ఆచరణాత్మకంగా, లక్ష్యాన్ని సాధించవచ్చు.

#### 7.1.2 వినియోగించని సామాజిక/సంఘ వనరులు

ప్రస్తుతం ఏర్పాటులో ఉన్న చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు గ్రామీణ కుటుంబాలను బాంధవ్య సముహాలుగా మార్చటానికి చాలా కష్టపడుతున్నాయి. ఈ ప్రక్రియలో పాల్గొనే వారిలో వున్న దిగులు మరియు సంశయవాదం అనేది రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటులో ప్రధాన అవరోధంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాల మంచి సహజబలం అయినటువంటి కమ్యూనీటి స్థాయి వివిధ సంఘాలు అయిన స్వయం సహాయక సంఘాలు, కో-ఆపరేటివ్‌లు, రైతుమిత్ర సంఘాలు వున్నప్పటికి, వాటిని ఒక దిశలో ప్రసరణ చేసి, ప్రస్తుతం వున్నటువంటి సామాజిక పెట్టుబడిని చాలా వరకు నిర్లక్ష్యం చేయబడింది.

**అవకాశాలు:** రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసే సంస్థలు ప్రధమంగా ఈ సంఘాలనన్ని ఒకే వ్యవస్థగా మార్చటం ద్వారా వారితో జరిపే వివిధ పనులు సులభంకాగలవు. ప్రాంతీయంగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు సామాజిక సమీకరణలో కీలక పాత్ర పోషించే అవకావశం ఉంది కాబట్టి, ప్రాజెక్ట్ యాజామాన్య సంస్థలు ఆయా స్వచ్ఛంధ సంస్థలను జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి జాబితాలో చేర్చాలి. (కార్యాచరణ సూచనలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సెక్షన్-8) ఏమైనప్పటికి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయటంలో, స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, ఉన్నటువంటి వివిధ సంఘాలను పునర్వ్యవస్థీకరించి, ప్రాంతీయంగా వున్న ఉత్పత్తిని గుర్తించి, ఔత్సాహికులను చేర్చుకొని ఒక వ్యాపార ప్రతిరూపంగా మార్చాలి.

### 7.1.3. వ్యాపార ప్రణాళిక లేకపోవటం

రైతు ఉత్పత్తిదారుల సంస్థలు అనేది ఒక వ్యాపార సంస్థగా గుర్తించాలి. అది అభివృద్ధి చెందటానికి కావాల్సిన శక్తి లోపల నుండి కావాలి. దానికి ప్రతి రైతు ఉత్పత్తిదారుల సంస్థకి వ్యాపార ప్రణాళిక అవసరం. ఇప్పటికే చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పనిచేస్తున్నాయి. ఇంకా కొన్ని నమోదు ప్రక్రియలో వున్నాయి. అయినప్పటికి బలమైన వ్యాపార ప్రణాళిక లోపించింది. ప్రస్తుతం ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థల దళారులను తొలిగించే పనిలో మాత్రమే ఉన్నాయి. ఈ నమూనాకు విలువ జోడించన పక్షంలో చిన్న రైతుల అగ్రిబిజినెస్ కన్సోర్షియం ప్రకారం, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు అయిన 24 నెలలలోపు వ్యాపార ప్రణాళిక సమర్పించవలసి ఉన్నప్పటికి, పూర్తి స్థాయి వ్యాపార ప్రణాళిక రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుకు ముందే సమర్పించవలసినదిగా ప్రతిపాదించటం జరిగింది. ఈ విధంగా చేసినట్లయితే, విధులు నిర్వర్తించలేని రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుయ్యే ప్రమాదం నుంచి కాపాడవచ్చు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ నమోదు ప్రక్రియను ముందుగానే, వివిధ వనరులను వాటి ప్రభావాన్ని గుర్తించి పూర్తిగా అర్ధం చేసుకొని, నమోదు చేసుకొన్నట్లయితే విలువైన సమయాన్ని మరియు డబ్బును ఆదా చేసుకోవచ్చు.

**అవకాశాలు :** వ్యాపార ప్రణాళిక వ్యూహంలో భాగంగా, దీర్ఘకాలిక అభివృద్ధి చెందేందుకు, భాగస్వాములకు విలువతెచ్చేందుకు కావలసిన అవకాశాలను గుర్తించాలి. అందువలన, రాష్ట్ర స్థాయి వనరుల సంస్థలు నైపుణ్యత గల వ్యక్తులను (నైపుణ్యత, సామర్ధ్యాలు మరియు పరిజ్ఞానం), ప్రాంతీయంగా దొరికే వనరులనుండి అవకాశాలను సృష్టించే సామర్ధ్యం గల వారిని రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు అందించాలి. రూపొందించిన వ్యాపార ప్రణాళికలో ఉత్పత్తి లేదా సేవల పూర్తి వివరాలు మరియు వ్యూహాలు, మార్కటింగ్ ప్రణాళిక, కార్యాచరణ ప్రణళిక, ఆర్ధిక ప్రణాళిక, యాజమాన్య జట్టులను చేర్చాలి. రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యక్రమాలను దిశానిర్దేశం చేసేందుకు ఈ ప్రణాళిక ఉపయోగపడుతుంది. (కార్యాచరణ సూచనలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సెక్షన్-8) రైతు ఉత్పత్తిదారుల సంస్థ విజయవంతం కావటంలో వ్యాపార ప్రణాళిక కీలక పాత్ర పోషిస్తుంది. జిల్లాలో లభించే వనరుల జాబితాను, వాటి ఉపయోగాలను, మార్కెట్ అవకాశాలను గుర్తించగలిగే నిపుణుల జట్టును నియమించాలి. ఒక పూర్తి స్థాయి ప్రక్రియ పథంను అంటే ప్రక్రియ మొదటి నుంచి చివరి వరకు (ఉత్పత్తి నుండి వినియోగం వరకు) రూపొందించి అందులో మానవ వనరులు, యంత్రాలు, భౌతిక పదార్థాలు, పద్ధతులు మరియు వాతావరణం వంటి అన్నిరకాల వనరులను గుర్తించి ప్రమాద ఉపశమన వ్యూహాలను పొందుపరచాలి.

### 7.1.4. వనరుల సంస్థపై పరిమిత పరిజ్ఞానం

చాలా వరకు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు విధి నిర్వహణలో ఉన్నాయి. ఆయా స్వచ్ఛంద సంస్థలు వివిధ ప్రభుత్వ శాఖలు,చిన్న రైతుల అగ్రి బిజినెస్ కన్ సార్టియం మరియు నాబార్డ్ వంటి సంస్థల సహాయం తీసుకొన్నాయి. చాలా విషయాలలో ఆయా స్వచ్ఛందసంస్థలు, వివిధ రకాల కార్యక్రమాలను ఆయా గ్రామాలలో నిర్వహించి ఉన్నాయి. అందువలన ఆయా స్వచ్ఛంద సంస్థలు ప్రజల విశ్వాసాన్ని పొందగలిగాయి.అయితే ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వివిధ ఉత్పత్తులను, విధులను నిర్వర్తించటంలో పూర్తి స్థాయి అవగాహన లేదు. రైతు ఉత్నత్తిదారుల సంస్థలు ముఖ్యంగా రైతులను, వినియోగదారులను కలపవలసిన బాధ్యత ఉంది. ఐతే ఆయా స్వచ్ఛంద సంస్థల మునుపటి కార్యక్రమాలు వేరుగా ఉన్నాయి.

**అవకాశాలు :** రైతు ఉత్నత్తిదారుల సంస్థలు నిర్వహించే వనరుల సంస్థలో పని చేసే సిబ్బంది యొక్క పరిమితి పరిజ్ఞానం మరియు నైపుణ్యత అనేది ఒక పెద్ద అవరోధం అయ్యింది. ఈ సిబ్బంది యొక్క నైపుణ్యత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుట ద్వారా

దీనిని అధిగమించవచ్చు. ఈ యొక్క నైపుణ్యత అభివృద్ధికి, ఆయా స్వచ్ఛంద సంస్థలకు సరైన చేయూతను ఇచ్చి వారి సామర్థ్యాన్ని పెంచాలి.

### 7.1.5 తదుపరి ఏమిటి అనే అనిశ్చితి

ఈ మధ్య కాలంలో ఏర్పడిన చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఆ తరువాత ఏమిటి అనే అనిశ్చితిలో కొనసాగుతున్నాయి. చిన్న రైతుల అగ్రి బిజినెస్ కన్సార్టియమ్, 36 నెలల ప్రణాళిక మరియు సూచనలను ముద్రించినప్పటికి, అది మండల స్థాయి వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారులకు చేరలేదు. ప్రాంతీయంగా ఉన్న అధికారులు వారికి సాధ్యమైనంత వరకు చిన్న సమూహాలను ఏర్పాటు చేసినప్పటికి వారు కూడా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసేందుకు ముందుకు చూస్తున్నారు (అనిశ్చితిలో).

**అవకాశాలు :** సామర్థ్యం మరియు నైపుణ్యం అభివృద్ధి పరచేందుకు, సలహాలు ఇచ్చేందుకు ఏదైనా ఒక సంస్థను నియమించి ఆయా విధులను అప్పజెప్పాలి. వివిధ సమస్యలను, విషయములను తెలుసుకొని అభివృద్ధి పరచే వ్యవస్థను స్థాపించాలి.

### 7.1.6 వ్యాపారులే రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో ముఖ్య కార్యకర్తలుగా ఉండటం

చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ముఖ్యంగా వ్యాపారులు మరియు దళారులచే ప్రారంభించబడ్డాయి. ఈ వ్యక్తులు ఆయా పంటలు పండించటమే కాకుండా, ఆ పంటల యాజమాన్యం, మార్కెట్ సరళిపై అవగాహన ఉన్నప్పటికి వారి యొక్క స్వార్థ పూరిత పనుల వలన, రైతు ఉత్పత్తిదారుల సంస్థల యొక్క లక్ష్యాలు మారిపోయే పరిస్థితి వచ్చింది. అదే విధంగా ఆయా సభ్యులు కీలక సభ్యులుగా అవతరించటం వలన వారు ఎక్కువగా లబ్ది పొంది మిగతా వారు నష్టపోయే పరిస్థితి వచ్చింది. వారి యొక్క స్వార్థ పూరిత వ్యక్తిగత ఉత్సాహం కారణంగా, ఆర్థిక యాజమాన్యంలో లోపాలు చోటుచేసుకొన్నాయి.

**అవకాశాలు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటులో సభ్యుల విధులు, సూచనలు, సిద్ధాంతాలను రూపొందించి ఈ సంఘాన్ని సమన్వయ పరచాలి. ఉదాహరణకు, తప్పనిసరిగా ఉత్పత్తిని ఇచ్చుట, దానిలో 5 శాతం ఉత్పత్తిను నిల్వవుంచి, దాని ద్వారా పెట్టుబడిని అభివృద్ధి పరచాలి. రైతు ఉత్పత్తిదారుల సంస్థల యొక్క కార్యాచరణ సూచనలను ఆచరించటంలో పారదర్శకత పాటించాలి. నిర్వహణ సూచికల ఆధారంగా జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ యాజమాన్య సంస్థలు రైతు ఉత్పత్తిదారుల సంస్థలను అంచనా వేయాలి.

### 7.1.7 కొంత మంది కార్యవర్గ సభ్యుల చేతులలోనే అన్ని బాధ్యతలు

చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో, వ్యాపారం చేస్తూ చేరిన కార్యనిర్వాహక సభ్యులు లేదా సెక్రటరీ, అన్ని రకాల విధులైన ఉత్పత్తి సేకరణ, రైతుల నమోదు, అకౌంటు పుస్తకాలు వ్రాయటం, కొనుగోలుదారులను సంప్రదించటం, రవాణా, ధరలను చర్చించుట వంటివి నిర్వహిస్తున్నారు. ఈ యొక్క నిధులన్ని వృత్తిపరంగా నిర్వహించవలసి వుండటం వలన ఈ విధులు రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్వహణను ప్రభావితం చేస్తాయి. మొదటి సారి అవటం వలన కార్యనిర్వాహక సభ్యులు, కావలసిన సామర్థ్యం కనబరచకపోవటం వలన, అకౌంటు పుస్తకాలను పూర్తి స్థాయిలో నిర్వహించలేక, పూర్తి స్థాయి వ్యవస్థీకరణ జరగక పోవటం వలన, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది.

**అవకాశాలు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వృత్తిపరంగా నిర్వహించలేకపోవటం అనేది దాని అభివృద్ధికి ఆటంకంగా మారే అవకాశం ఉంది. నైపుణ్యత అభివృద్ధి మరియు యాజమాన్య సంస్థలు ఈ విషయంలో కీలక పాత్రను పోషించగలవు. రైతు సభ్యుల సామర్థ్య పెంపుదల అనేది రై.ఉ.దా.స వ్యాపార అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. కార్యాచరణ సూచనలను ఆచరించటంలో ప్రాజెక్ట్ యాజమాన్య సంస్థ మరియు ప్రాజెక్ట్ సహాయ సంస్థ ఉపయోగపడతాయి. ఈ సంస్థలు సరైన సిబ్బందిని గుర్తించటంలో చేయూతనిస్తాయి. రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు కావలసిన విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయటానికి కావలసిన మౌళిక వసతులు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం నిర్వహణకు కావలసిన నైపుణ్యత వివిధ పద్ధతులు మరియు సాంకేతికత అనేవి ఆర్థిక వనరులు చేకూర్చి నాబార్డ్ మరియు ప్రాంతీయ బ్యాంకుల పై ఆధారపడుతుంది.

### 7.1.8. మార్కెట్‌ను గుర్తించటం మరియు ధరను అంచనా వేయడం

నిర్వహణలో ఉన్న ఏ ఒక్క రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూడా ఇంతవరకు మార్కెట్ సదుపాయాలను పూర్తి స్థాయిలో సమకూర్చుకోలేదు. పాడైపోయే గుణం గల ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన ఏ ఒక్క రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూడా నిల్వ సౌకర్యం కలిగి ఉండలేదు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ సేకరించిన అధిక మొత్తాలలో ఉన్న ఉత్పత్తిని అమ్ముకునేందుకు పెద్ద నగరాలలోని మార్కెట్‌ను గుర్తించాలి. ఈ విధంగా చేసినట్లయితే, రైతు పొలం దగ్గర వచ్చే దళారులను అదే విధంగా గ్రామ స్థాయిలో ఉండే దళారులను నియంత్రించవచ్చు. ఈ విధం గా చేయటం వలన 15-25 శాతం అధిక ధరవచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యులుగా చేరేందుకు ఉత్సాహం చూపిస్తారు. అయితే పెద్ద పెద్ద నగరాలలో(హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ) ఉండే వ్యాపారులు ఉత్పత్తి వారి దగ్గరకు వచ్చే వరకు ధరను ప్రకటించలేకపోవచ్చు. వారు చాలా వరకు 30-40 శాతం తక్కువ ధరకు చర్చలు జరిపే అవకాశం వుంటుంది. చాలాసార్లు ఈ వ్యాపారులు బృందంగా ఏర్పడి, రైతు ఉత్పత్తిదారుల సంస్థ నుంచి తక్కువ ధరకు ఉత్పత్తిని కొనే ప్రయత్నం చేస్తారు. అటువంటి సమయంలో వ్యాపారులు లాభం పొంది, రైతు ఉత్పత్తిదారుల సంస్థ నష్టపోయే అవకాశం ఉంటుంది. ఇది ముఖ్యంగా సముద్రం మరియు మంచినీటి చేపల విషయం లో కొన్ని సార్లు నిజం అవుతుంది.

**అవకాశాలు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఆధునిక ఎలక్ట్రానిక్ మార్కెట్‌లతోను, ఉత్పత్తి మార్పిడి వేదికలతోను, అనుసంధానం చేయాలి. రైతు ఉత్పత్తిదారుల సంస్థ వాతావరణంలో డిజిటల్ వ్యవస్థను, కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని (వాతావరణం, మార్కెట్ మరియు బీమా) వినియోగించుకోవాలి. ప్రాజెక్ట్ యాజమాన్య సంస్థతో పాటు, మార్క్‌ఫెడ్ మరియు మార్కెటింగ్ డిపార్టుమెంటు కీలక పాత్ర పోషించాలి. ఇక్రిసాట్, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు సాంకేతిక పరిజ్ఞానం ఇవ్వటం ద్వారా అధిక ధర కనుగొనే అవకాశం ఉంటుంది.

### 7.1.9 ప్రాథమిక స్థాయి ప్రాసెసింగ్ లేకపోవటం

కొందరు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు గుర్తించినది ఏమనగా ప్రధానమైన కోత అనంతర చర్యలు యొక్క ప్రాముఖ్యత. ఇప్పుడు గుర్తించినది ఏమనగా ప్రధానమైన కోత అనంతర చర్యలు జరిగిన వస్తువుకి లాభసఖ్యమైన ధర మార్కెట్‌లో పలుకుతుంది. సరైన సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం వలన రైతు ఉత్పత్తిదారుల సంస్థ స్థాయిలో సరైన విస్తరణ చర్యలు చేపట్టకపోవడం వలన పంట కోత చర్యలు విఫలం అవుతున్నాయి. ఇదియే కాకుండా ఏమనుకుంటున్నామంటే కొంత ఎదుగుదల తర్వాత విజయవంతమైన రైతు ఉత్పత్తిదారుల సంస్థ విలువ గొలుసులో ముందుకు పయనిస్తున్నారు. మరియు వస్తువు యొక్క విలువను పెంచడం, క్రయ విక్రయాలు అలవరచుకోవాలి. దీర్ఘకాలిక సమయంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ఇవియే భేదం చూపు కారకాలు. ఇవియే భవిష్యత్తులో తయారైన వస్తువులను మరియు కొనుగోలు దారులను దగ్గరకు తీసుకు వస్తాయి.

**అవకాశాలు :** ప్రధాన పంట కోత పద్ధతుల ద్వారా సాంకేతిక పరిజ్ఞానంలో ముఖ్యమైన పాత్రను రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పోషిస్థాయి. మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సరియైన వ్యవసాయ ఉత్పత్తులు అమ్మబడే స్థలాలు గుర్తింపబడతాయి. పరిజ్ఞానం మరియు వ్యవ స్థాపన ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

### 7.1.10 ముందు మరియు తిరోగమన సమన్వయం లేకపోవడం

కొందరు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సరియైన ఆలోచన లేకుండా కొంత లాభం పొందలేకపోతున్నారు. ఈ లాభం ఎక్కడ నుంచి వస్తుందంటే సరైన విత్తనాలు పురుగు మందులు ఇంకా యాంత్రీకరణ వస్తువులు.ఇది ఇలా ఉండగా మార్కెట్‌లో కూడా ఇలాంటి పరిస్థితే కనిపిస్తుంది. ఇది ఎందుకు జరుగుతుందంటే సరైన నాణ్యమైన మార్కెట్ విధులు నిర్వహించే వాళ్లు లేకపోవడం వలన ఎన్.జి.వో వాళ్ల విధులు సరిగ్గా నిర్వర్తించకపోవటం వలన ఈ పరిస్థితి నెలకొంది.

**నివారణ చర్యలు:**

రైతు ఉత్పత్తిదారుల సంస్థల సంఘాలు ముందుగా వాళ్ళకి వచ్చిన అవకాశాలను గుర్తించి మంచి వ్యాపార పద్ధతిని అనుసరించాలి.

### 7.1.11 ఎగుమతి సామర్థ్యం

మన తెలుగు రాష్ట్రం వ్యాపార ఉత్పత్తులను బాగా ఉత్పత్తి చేస్తుంది. కానీ ఎగుమతి ప్రకారం చూడగా ఎగుమతి విలువ చాలా తక్కువగా ఉంది. ఈ వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి, ఎగుమతి చేయడానికి చాలా వ్యత్యాసం ఉంది. ఈ వ్యత్యాసాన్ని ప్రకృతి వ్యవసాయంద్వారా చాలా ఎక్కువ అవుతుంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏమిటంటే చాలా మంది రైతులు పంటలను ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలఉత్పత్తిని పర్యవేక్షిస్తున్నారు. ఇదే కాకుండా పంటల్లో నష్టం, సరైన కొనుగోలు స్థలాలు మార్కెట్ లేకపోవడం రైతు ఎదుర్కొంటున్నాడు. ఇది ఇలా ఉండగా ప్రకృతి వ్యవసాయ పద్ధతి రైతుల్లో అలవర్చుతున్నారు.

**నివారణ చర్యలు:**

దీని కోసం సరైన పద్ధతి మేల్కోవాలి. అది ఎలా ఉండాలంటే ఎగుమతి తగ్గటం యొక్క కారణాలను, ఎగుమతుల్లో కనిపించే ఇబ్బందులు, ఆ పద్ధతి గుర్తించాలి. తరువాత ఎ.పి.ఇ.డి.ఎ., ఎమ్.పి.ఇ.డి.ఎ. సరైన మేల్కొలుపు పద్ధతులను, విషయాలను గుర్తించాలి. దీని వలన ఎగుమతులు పెరుగుతాయి.

### 7.1.12. వాణిజ్య లోటు మరియు మార్కెట్ మిగులు

మన రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో వ్యాపారం ఎక్కువగా ఉంది. కొన్ని జిల్లాల్లో వ్యాపారం తక్కువగా ఉంది. ప్రాంతీయ పరంగా వ్యవసాయ ఉత్పత్తుల యొక్క ధరలు మారుతూ ఉంటాయి. ఉదాహరణకు టమాట యొక్క ధరలు పశ్చిమ గోదావరిలో 3 రెట్లు ములకలచేరు మార్కెట్ కన్నా ఎక్కువ ఉంటాయి.

**నివారణ చర్యలు:**

ఇలాంటి పళ్ళు, కూరగాయలు పంట అమ్మకానికి వచ్చే సరికి రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వాటి ధరని తెలుసుకుంటూ ఉండాలి.

### 7.1.13 క్రెడిట్‌కు పరిమిత యాక్సెస్

చాలామంది రై.ఉ.దా.స లకు తక్కువ వడ్డీతో అప్పు దొరికేది కాదు. దీని వలన వారికి రవాణా చేయడానికి వాహనములను, గిడ్డంగులను నిర్మించడానికి ఇబ్బందిగా ఉండేది. గ్రామీణ బ్యాంకు 13% వడ్డీని కల్పిస్తుంది. ఇది రైతు ఉత్పత్తిదారులకు ఒత్తిడిగా మారింది. రైతు ఉత్పత్తిదారుల సంస్థల యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మధ్యవర్తులను తొలగించాలి. మధ్యవర్తుల వలన చిన్న మరియు మధ్య తరగతి రైతులు ధన సంపాదక అవసరాలకు (ఉత్పత్తి మరియు వ్యక్తిత్వ అవసరాలు) భయపడిపోతున్నారు. వ్యవసాయ ఉత్పత్తి మార్కెటింగ్ మరియు రైతుల నిత్యావసరాలు క్రెడిట్ మార్కెట్ మీద ఆధారపడి ఉన్నాయి.

**అవకాశాలు :** ఇది ఒక ముఖ్యమైన విషయం. ఎందుకంటే ఇది దీర్ఘకాల వ్యవధిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల యొక్క అవసరాలను నిర్ణయిస్తుంది. కాని సంఘాలు రైతు ఉత్పత్తిదారుల యొక్క సామర్థ్యాన్ని నిర్ణయించి, వారి యొక్క భవిష్యత్తు వ్యాపార పద్ధతులను ఎటువంటి భేదము లేకుండా మండలం మరియు జిల్లా వారీగా విభజిస్తుంది. స్వయం శక్తి పథకాలు రైతుల యొక్క ఆర్థిక అవసరాలను తీర్చుట కొరకు బలపడు తుంది. వ్యవసాయ ఉత్పాదకాల సరఫరా కూడా డీలర్లకు మరియు కంపెనీలకు మధ్య ఈ విలువల మీదనే ఆధారపడి ఉంటుంది. స్వయంశక్తి పథకాలు మద్ధతు ధర ద్వారా వచ్చిన ఆదాయ శాతం ద్వారా బలపడుతున్నాయి.

### 7.1.14.ప్రమాద నిర్వహణ ఫండ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ శైశవ దశలో వుండడం వలన మరియు వీటి బహుళ విధులు, ఆర్థిక నిర్వహణలో రైతు సభ్యులు చాలా కష్టాలు ఎదుర్కునే అవకాశం ఉన్నది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్య నిర్వాహక సభ్యుల యాజమాన్య లోపం లేదా మార్కెట్ నిలకడ లేమివలన కూడా అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నది. ఇది చాలా మంది రైతు సభ్యుల జీవనాధారాన్ని ప్రభావితం చేస్తుంది. వారికి ఇటువంటి ప్రమాదాల నుండి రక్షణ కల్పించవలసిన అవసరం వున్నది.

**అవకాశాలు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిధుల నుండి కొంత మొత్తం ప్రమాద యాజమాన్య నిధి రూపంలో తప్పనిసరిగా ఉంచవలసి అవసరం ఉన్నది. ఆయా నిధులను జిల్లా స్థాయిలో గాని, రాష్ట్ర స్థాయిలో గాని నిల్వ ఉంచాలి. అటువంటప్పుడు రాష్ట్రంలోని ఏ యొక్క రైతు ఉత్పత్తిదారుల సంస్థ అయిన అటువంటి నిధులను సంక్షోభ సమయంలో వినియోగించుకోవచ్చు. దీనికి సంభందించి కొన్ని నిబంధనలను రూపొందించాలి.

### 7.1.15. రైతు ఉత్పత్తిదారుల సంస్థ వైఫల్యం

గత కొద్ది సంవత్సరాలుగా, రైతు ఉత్పత్తిదారుల సంస్థ విజయం సాధించడం చాలా తక్కువగానే నమోదయ్యాయి. దీనికి ముఖ్యంగా తగినంత ఆర్థిక వనరులు లేకపోవటం మరియు సరైన వ్యాపార నమూనా లేక పోవటం కారణంగా చెప్పవచ్చు. ఉత్పత్తి పెరుగుదల నిలిచిపోవటం అస్థిరమైన ధరలు, మరియు ఉత్పత్తి ఖర్చు పెరిగిపోవటం వంటివి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వైఫల్యంనకు కారణంగా చెప్పుకోవచ్చు. పంట ఉత్పాదకత 30-40 శాతం స్థిరమైన దిగుబడి పెరుగుదల లేదా 20-30 శాతం సాగుఖర్చు తగ్గింపు లేదా ఉత్పతి ధర 20-30% పెరుగుదల అవకాశం గుర్తించినట్లైతే రైతు ఉత్పత్తిదారుల సంస్థల సామర్థ్యం పెరుగుతుంది. ఈ విధమైన చిన్న చిన్న లాభాలు ఉన్నట్లయితే రైతులు ముందుకు వచ్చి రైతు ఉత్పత్తిదారుల సంస్థలో చేరేందుకు మొగ్గ చూపుతారు. ఇటువంటి లాభాలు చిన్న సన్నకారు రైతులను ఆకర్షిస్తాయి. ఇటువంటి అంశాలున్న ఆయా ప్రాంతాలలో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థ దీర్ఘకాలికంగా, సుస్థిరం విజయాలను నిర్ణయిస్తాయి.

**అవకాశాలు :** ప్రస్తుతం ఉన్న చాలా రైతు ఉత్పత్తిదారుల సంస్థ సంస్థాగత మద్దతు కంటే ఉత్పత్తి సేకరణ పై దృష్టి సారించాయి. వాణిజ్యలేదా ఆర్థిక నమూనాకు ప్రతి దశలోను, ప్రతి పద్దతిలోను నిరంతర, మరియు సుస్థిరమైన సంస్థాగత మద్దతు అవసరమౌతుంది. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ మరియు స్వచ్ఛంద సంస్థల మధ్య సమన్వయం ఉన్నప్పుడు 10-20 శాతం సుస్థిర, దీర్ఘకాలిక పెరుగుదల సాధించవచ్చు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆశించిన 10-20 శాతం పెరుగుదల సాధించటానికి, పరిశోధన సంస్థలు, ఆర్థిక సంస్థలు, సంస్థాగత మద్దతు మరియు వ్యాపార సంస్థలతో ఒప్పందాలు, వాతావరణ అనుకూలత, విధానపరమైన మద్దతు అవసరం.

**పట్టిక 7.1 ఎంపికలు, సమస్యల సారాంశం మరియు వీలు కల్పించే (ఎనేబిలింగ్) సంస్థలు**

| విషయాలు/అంశాలు | అవకాశాలు | సూచించిన సంస్థలు |
|---|---|---|
| ప్రభుత్వ పధకాల మధ్య సమన్వయ లోపం | రాష్ట్ర స్థాయిలోను మరియు జిల్లా స్థాయిలోను సమన్వయం కొరకు సహాయపడటం | పి.యస్.యు/పి.యమ్.యు/వ్యవసాయ శాఖ/ఇక్రిసాట్ పి.యస్.యు/పి.యమ్.యు/ వ్యవసాయ శాఖ/సెర్ప్ |
| గుర్తించని సామాజిక పెట్టుబడి/కమ్యూనిటి వనరులు | అందుబాటులో ఉన్న సి.బి.వో.లైన స్వయంసహాయక సంఘాలు, రైతు మిత్ర సంఘాలు, సంయుక్త అప్పు సంఘాలు, కో ఆపరేటివ్‌లు వంటి వాటిని వినియోగించుకోవాలి. | పి.యస్.యు/పి.యమ్.యు/ వ్యవసాయ శాఖ/సెర్ప్ |
| చాలీచాలని వ్యాపార ప్రణాళిక | సాంకేతికత నిపుణుల సహకారంతో వ్యాపార ప్రణాళిక రూపొందించాలి. | యాజమాన్య పాఠశాలలు/ఇక్రిసాట్, సలహాదారులు |
| వనరుల సంస్థకున్న చాలీచాలని పరిజ్ఞానం | నైపుణ్య అభివృద్ధికి వనరుల సంస్థలను గుర్తించాలి. | ఇక్రిసాట్/రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం |
| వ్యాపారులు కీలక సభ్యులుగా మారటం | రైతు సభ్యుల సంస్థలను రూసొందించటం | పి.యస్.యు/పి.యమ్.యు సంస్థలను గుర్తించాలి. |
| సరికాని మార్కెట్ గుర్తింపు మరియు ధర కనుగొనుట | డిజిటల్ వేదికలను ఉపయోగించుకొని రైతు ఉత్పత్తిదారుల సంస్థ పారదర్శకవర్తక సౌకర్యాలను అనుసంధానం చేయుట. | పి.యస్.యు/పి.యమ్.యు/మార్క్‌పెడ్/ ఎగుమతిదారులు |

| | | |
|---|---|---|
| ప్రాథమిక స్థాయి సరిపడా ప్రోసెసింగ్ సౌకర్యం లేకపోవుట | ఉత్పత్తులపై సాంకేతిక ఆవిష్కరణలను రైతు ఉత్పత్తిదారుల సంస్థ బదిలీ చేయుట | ఇక్రిసాట్/రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం/ఇతరులు |
| వెనుక ముందుకు అను-సంధానం కొరవడుట | వెనుక ముందల అనుసంధానం సులభతరం చేయుట | పి.యస్.యు/పి.యమ్.యు |
| పరిమితి రుణ సదుపాయం | జిల్లా స్థాయి మరియు మండల స్థాయిలో రుణ సదుపాయం అనుసంధానం చేయుట | పి.యస్.యు/పి.యమ్.యు |
| రైతు ఉత్పత్తిదారుల సంస్థ వైఫల్యం | సంస్థాగత మద్దతు సాధించటం మరియు సంస్థలతో బలమైన అనుసంధానం ఏర్పాటు చేయుట | పి.యస్.యు/పి.యమ్.యు/వ్యవసాయ శాఖ/ఇక్రిసాట్ ఎ.పి. మార్కెడ్‌ఫెడ్/ ఎగుమతిదారులు |

## References


**Agarwal B**. 2010. Rethinking agricultural production collectivities. Economic and Political Weekly, 45(9):64-78.

**Bachke ME.** 2010. Are farmers' organizations a good tool to improve small-scale farmers' welfare? Unpublished report. Department of Economics and Resource Management, University of Life Sciences, Norway.

**Bhattacharjee S**. 2010. Experience of producer organizations: A case of five producer companies. Financing Agriculture, 42(7):12-21.

**Birthal PS, Joshi PK,** and **Narayanan AV.** 2011. Agricultural diversification in India: Trends, contribution to growth and small farmer participation, ICRISAT, mimeo.

**Braverman A, Guasch JL, Huppi M** and **Pohlmeier L**. 1991. Promoting rural cooperatives in developing countries: the case of sub-Saharan Africa. World Bank discussion papers (USA). Washington, D.C., World Bank.

**Chamala S.** 1990. Establishing a group: A participative action model. Brisbane: Australian Academic Press. P 13-38.

**Chand R, Prasanna PAL** and **Aruna S**. 2011. Farm size and productivity: Understanding the strengths of smallholders and improving their livelihoods. Economic and Political Weekly, 46(26,27): 5-11.

**Commons JR.** 1934. Institutional economics: Its place in political economy. New York, Macmillan.

**Dev MS.** 2012. Small farmers in India: challenges and opportunities, Indira Gandhi Institute of Development Research, Mumbai. Available at http://www.igidr.ac.in/pdf/publication/WP-2012-014.pdf

**Donovan J** and **Poole ND.** 2008. Linking smallholders to markets for non-traditional agricultural exports: a review of experiences in the Caribbean Basin. Inputs for strategy formulation by 'EU-ACP All Agricultural Commodities Programme'. AAACP Paper Series. No. 2. Rome.

**Government of Andhra Pradesh**. 2014. A strategy paper for mission on primary sector. Agricultural transformation in Andhra Pradesh: Equitable, scientific, prosperous and climate smart. Part of Swarnandhra Vision 2029. Hyderabad. Document released by the Chief Minister on 06 October 2014 in a farmers rally held at Ananthapur.

**Government of Andhra Pradesh**. 2015. Achieving double digit inclusive growth - A rolling plan 2015-16. Accessed at http://apvision.ap.gov.in/pdf/Double%20Digit%20Growth%20Ready%20Reckoner%202015-16.pdf

**Government of Andhra Pradesh**. 2016. Rythu kosam: Andhra Pradesh farmers producers organizations' promotion policy - 2016 Operational guidelines, Hyderabad.

**Government of Andhra Pradesh**. 2016. Andhra Pradesh farmers producers organisation promotion policy –2016: Operational guidelines. Vijayawada. Document released by the Chief Minister on 06th August 2016 in a farmers rally held at Ananthapur.

**Government of India.** 2013. Policy and process guidelines for farmer producer organizations. Department of Agriculture and Co-operation, Ministry of Agriculture.

**Government of India.** 2016. Economic Survey 2015-16.

**Government of India.** 2016. Agricultural statistics at a glance. Directorate of Economics and Statistics, Ministry of Agriculture and Cooperation.

**Government of India.** 2015. Raising agricultural productivity and making farming remunerative for farmers: An occasional paper, NITI Aayog, 16 December 2015 available at http://niti.gov.in/writereaddata/files/Raising%20Agricultural%20Productivity%20and%20Making%20Farming%20Remunerative%20for%20Farmers_0.pdf as on 03/06/2016

**Guarte JM,** and **Barrios EB**. 2006. Estimation under purposive sampling. Communications in Statistics-Simulation and Computation, 35(2):277-284.

**Hellin J, Lundy M** and **Meijer M**. 2007. Farmer organisation and market access. LEISA Magazine, 23 (1):2.

**International Crops Research Institute for the Semi-Arid Tropics**. 2011. Inclusive market oriented development (IMOD). ICRISAT, Patancheru, India.

**International Fund for Agricultural Development.** 2004. IFAD Recommendations for eliminating rural poverty and achieving food security, 36th World Farmers' Congress, 29th May- 4th June 2004, Washington DC.

**Kachule R, Poole ND** and **Dorward A.** 2005. Farmer organizations in Malawi: the organisation study. Final report for 'Farmer organizations for market access', DFID crop post harvest research programme (R2875).

**Korten DC**. 1980. Community organisation and rural development: a learning process approach. Public Administration Review 40(5): 480-511.

**Marsland N, Wilson I, Abeyasekera S,** and **Kleih U.** 2001. Combining quantitative and qualitative survey methods, socio economic methodologies for Natural Resource Research. Best practice guidelines, Chatham, UK: Natural Resource Institute.

**Ministry of Agriculture**. 2013. Policy and process guidelines for farmer producer organizations. Department of Agriculture and Cooperation, Government of India.

**Mondal A**. 2010. Farmers' producer company (FPC) concept, practices and learning: A case from action for social advancement. Financing Agriculture, 42(7):29-33.

**National Bank for Agriculture and Rural Development.** 2015. NABARD Scheme for FPO formation. New Delhi.

**Nalini B, Turaga RMR** and **Bhamoriya V**. 2015. Farmer producer organizations as farmer collectives: A case study from India. Unpublished report, Indian Institute of Management, Ahmedabad. Visited on 15 June 2016 at http://www.iimahd.ernet.in/assets/snippets/workingpaperpdf/10539809132015-01-05.pdf

**National Commodity and Derivatives Exchange.** 2016. Connecting farmers to markets, NCDEX- FPO Update, November.

**National Commission for Enterprises in the Unorganized Sector.** 2008. A special programme for marginal and small farmers. Accessed at http://nceuis.nic.in/Special_Programme_for_Marginal_and_Small_Farmers.pdf

**National Dairy Development Board**. 2014. Annual report 2013-2014. Visited on 26 November 2016 at http://www.nddb.org/sites/ default/files/pdfs/nddb-annual-report-2013-2014.pdf

**Poole N** and **Frece A.** 2010. A review of existing organizational forms of smallholder farmers' associations and their contractual relationships with other market participants in the East and Southern African ACP region. AAACP Paper Series No. 11, Food and Agricultural Organization.

**Prowse M.** 2008. Making contract farming work with cooperatives: Producer organizations and poverty reduction. Capacity.org.

**Ritchie J, Spencer L,** and **O'Connor W.** 2003. Carrying out qualitative analysis. Qualitative research practice: A guide for social science students and researchers: 219-262.

**Schultz TW** and **Lewis A.** 1979. The Economics of Being Poor. The Prize Lecture to the memory of Alfred Nobel, December 8. Accessed on 12 June 2016 from http://www.nobelprize.org/nobel_prizes/economic-sciences/laureates/1979/schultz-lecture.html#not

**Small Farmers Agribusiness Consortium**. 2014. Krishi sutra 2: Success stories of farmer producer organisations. Small farmers agribusiness consortium, New Delhi. Accessed at http://sfacindia.com/PDFs/Krishi-Sutra(Version2).pdf

**Shah T**. 2016. Farmer producer companies fermenting new wine for new bottles. Economic and Political Weekly, 51(8):15-20.

**Sharma AK**. 2015. Transformation in Indian agriculture, allied sectors, and rural India: Is there less krishi in bharat?, NCAER, New Delhi.

**Shepherd A**. 2007. Approaches to linking producers to markets: A review of experiences to date, Accessed on 12 June 2016 from ftp://ftp.fao.org/docrep/fao/010/a1123e/a1123e00.pdf

**Singh S.** 2015. Promotion of milk producer companies: Experience of NDS, presentation in workshop on producer companies organized by National Dairy Development Board, Anand, Gujarat, 8 October

**Singh S** and **Singh T**. 2013. Producer companies in India: A study of organization and performance, Publication No. 246, Centre for Management in Agriculture, Indian Institute Management, Ahmedabad.

**Swaminathan MS** and **Rengalakshmi R**. 2016. Impact of extreme weather events in Indian agriculture: Enhancing the coping capacity of farm families. Mausam, 67(1).

**Trebbin A.** 2014. Linking small farmers to modern retail through producer organizations – Experiences with producer companies in India. Food Policy, 45:35-44.

**Trebbin A** and **Hassler M**. 2012. Farmers' producer companies in India: a new concept for collective action?. Environment and Planning A,44(2):411-427.

**UNDP**. 2014. Financing for FPOs, Policy paper. UNDP and Access Development Services.

**Welsh R**. 1997. Vertical coordination, producer response, and the locus of control over agricultural production decisions. Rural Sociology, 62(4):491-507.

Animal Husbandry- http://dahd.nic.in/sites/default/files/BAH_%26_FS_Book.pdf

Buffalo- https://community.data.gov.in/top-10-states-in-buffalo-meat-production-during-2013-14-2/

Cotton yarn: http://storage.unitedwebnetwork.com/files/21/4309d7da7913fc0f5e166297597b97b1.pdf

Cotton raw http://www.cotcorp.gov.in/statistics.aspx?pageid=5#area1

Cotton production http://www.cotcorp.gov.in/statistics.aspx

Spices http://indianspices.com/sites/default/files/COU14.pdf

Spices production http://indianspices.com/sites/default/files/major-statewise-area-production-web-2015.pdf

http://www.indianspices.com/export/major-itemwise-export

Rice non-basmati http://www.agriwatch.com/getarchreportpath.php?db_product_id=200041&type=f&file=UmljZS1Nb250aGx5LVJlc2VhcmNoLVJlcG9ydC0yMDE1MDcwNS5wZGY=

http://listz.in/top-10-rice-producing-states-in-india.html

Sugar http://www.indiansugar.com/EventDetails.aspx?Nid=144

http://www.statista.com/statistics/273438/principal-sugar-importing-countries/

Coffee http://www.indiacoffee.org/coffee-statistics.html?page=CoffeeData#exp

http://www.indiacoffee.org/ExportInfo.aspx

Cashew http://pib.nic.in/newsite/AdvSearch.aspx

Horticulture- http://nhb.gov.in/PDFViwer.aspx?enc=3ZOO8K5CzcdC/Yq6HcdIxC0U1kZZenFuNVXacDLxz28=

Pulses http://www.iipr.res.in/pdf/3.1_270615.pdf

http://www.iipr.res.in/e-pulse-data-book.html

http://dahd.nic.in/sites/default/files/BAH_%26_FS_Book.pdf

## అనుబంధాలు

### అనుబంధం 2.1 : రైతు ఉత్పత్తిదారుల సంస్థలను స్థాపించడానికి పాటించిన పద్ధతి

మొత్తం రైతు ఉత్పత్తిదారుల సంస్థలను స్థాపించడానికి రెండు నుండి మూడు సంవత్సరాలు పడుతుంది. వివిధ దశలు :

1. రైతు ఉత్పత్తిదారుల సంస్థలను రూపుదాల్చడానికి ముందు పరిస్థితులు
2. రైతు ఉత్పత్తిదారుల సంస్థలను రూపుదాల్చినప్పుడు
3. అమలు చేస్తున్నపుడు
4. పూర్తి అయ్యాక జరుగుతున్న పనులు

**1. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు రూపుదాల్చడానికి ముందు పరిస్థితులు :**

ఎ. **గుర్తింపు :** ప్రాజెక్టును నడపాల్సిన సమూహాన్ని గుర్తించిన తర్వాత రైతులు వారి వివరాలు వారు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు అనువైనవా, కాదా అని గుర్తించాలి.

బి. సంస్థ మరియు రైతుల ఇష్టము మేరకు ఏర్పడిన సమూహాలు 15 నుండి 20 మంది రైతులు ఉండాలి. వారిని సమూహ పరచిన సంస్థ రైతులకు సాంకేతిక పరంగా అవగాహన కల్పించాలి.

సి. **డబ్బును సేకరించడం :** సంస్థలు ఎఫ్.పి.ఓల యొక్క వ్యాపార శైలిని మరియు సభ్యుల యొక్క వాటాకు డబ్బును మరియు వాటాదారుల వివరాలు సేకరించి, తయారు చేయాలి. ఎఫ్.పి.ఓల వాటా కోసం కావలసిన డబ్బును రైతుల నుండి చివరిగా ఒక దగ్గరకి సేకరించాలి.

**2. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు తయారయ్యే దశ: 2 దశలు ఉన్నాయి**

ఎ. **రైతు ఉత్పత్తిదారుల సంస్థ రూపుదాల్చేదశ :** సుస్థిర అకౌంటు నంబరును ఏర్పరచుకోవడము (పాన్), బోర్డును నడిపే దర్శకులను ఎన్నుకోవడము, ముందు రాబోయే రైతులను శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడము. ముఖ్యంగా ఎఫ్.ఐ.జి సభ్యులు ఎఫ్.పి.ఓల సభ్యులుగా మారాలా లేదా అని నిర్ధేశించే అంశం కూడా ఈ దశలో నిర్ణయించబడుతుంది.

బి. **రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మొదలు పెట్టడం :** పద్ధతి ప్రకారంగా స్థాపించడం, దుఖాణాలు తెరుచుకోవడం, షేర్‌లకు సంబంధిచిన ధృవపత్రాలను రైతులకు అందివ్వడము, జనరల్ బాడీ సమూహాలు ఏర్పాటు చేయడం దీనికి నమోదు చేయబడిన ఒక చార్టర్డ్ ఎకౌంటెంట్‌ను కూడా భాగస్వామిగా చేయడం ఈ దశలో ముఖ్యమైన అంశాలు.

**3. వ్యాపార ప్రణాళికలు పాటించడము మరియు రూపు దాల్చడం :**

ఎ. **వ్యాపార ప్రణాళికలను పాటించేలా చేయడం :** వ్యాపార శైలిలోని 25% పనులు ఈ దశలో చేయబడాలి, దీనికి రైతు ఉత్పత్తిదారుల సంస్థల ధృవీకరణను కూడా పూర్తి చేసుకోగలగాలి.

బి. **ఫేస్ అవుట్ :** రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మరియు ఇందులో భాగస్వామ్యమైన సంస్థ యొక్క పరస్పర సహకారము చాలా కాలము కొనసాగిన తర్వాత, చివరగా ఆడిటర్లు ధృవీకరించే దశను ఫేస్ అవుట్ దశ అని అంటారు.

## అనుబంధం 2.2 : 1000 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించడానికి వాణిజ్య ప్రణాళికలు

| క్ర.సం. | విభాగాలు | ఎఫ్.పి.ఓలు | రైతులు | ఉత్పత్తులు | **3 సం॥లకు కావలసిన వాణిజ్య ప్రణాళికలు ఏ 35.26 లక్షలు/ఒక ఎఫ్.పి.ఓ. (దేశ పాలసీల అనుగుణంగ)** |
|---|---|---|---|---|---|
| 1 | వ్యవసాయం | 310 | 3,73,039 | మొక్కజొన్న<br>చిరుధాన్యాలు<br>నూనె గింజలు<br>పప్పుదినుసులు | రూ.11,071.64 లక్షలు |
| 2 | ఉద్యానవనం | 345 | 2,74.153 | పండ్లు, కూరగాయలు,<br>పూలు, సుగంధ పంటలు | రూ.12,164.70 లక్షలు |
| 3 | పశుసంవర్ధకశాఖ | 238 | 2,45,000 | పాలు, మాంసం, గ్రుడ్లు<br>కోళ్ళు మరియు పశుగ్రాసము | రూ.8,391.88 లక్షలు |
| 4 | చేపలు | 103 | 1,07,808 | చేప, రొయ్యలు, శ్రింప్, మొ॥ | రూ.3,631.78 లక్షలు |
| | | మొత్తము | 1,000 | 10,00,000 | రూ.35,260 లక్షలు |

**మూలం: జిఓఎపి (2016)**

## అనుబంధం 2.3 : 2000 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు నాబార్డ్ ద్వారా పూర్తి చేయడం

| క్ర.సం. | రాష్ట్రము | 2014-15 | 2015-16 | మొత్తము |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | 40 | 60 | 105 |
| 2 | అస్సాం | 10 | 20 | 30 |
| 3 | బీహార్ | 40 | 60 | 100 |
| 4 | చత్తీస్ఘడ్ | 25 | 35 | 60 |
| 5 | గుజరాత్ | 50 | 70 | 120 |
| 6 | హర్యానా | 20 | 30 | 50 |
| 7 | హిమాచల్ప్రదేశ్ | 20 | 30 | 50 |
| 8 | జార్ఖండ్ | 20 | 40 | 65 |
| 9 | జమ్ముకాశ్మీర్ | 25 | 8 | 15 |
| 10 | కర్ణాటక | 7 | 105 | 180 |
| 11 | కేరళ | 75 | 60 | 100 |
| 12 | మహారాష్ట్ర | 40 | 80 | 130 |
| 13 | మధ్యప్రదేశ్ | 50 | 95 | 160 |
| 14 | ఒరిస్సా | 65 | 60 | 100 |
| 15 | పంజాబ్ | 40 | 30 | 50 |
| 16 | రాజస్థాన్ | 50 | 85 | 135 |
| 17 | తమిళనాడు | 60 | 90 | 15 |
| 18 | తెలంగాణా | 35 | 40 | 75 |
| 19 | ఉత్తరప్రదేశ్ | 20 | 80 | 130 |
| 20 | ఉత్తరాఖండ్ | 20 | 30 | 50 |
| 21 | వెస్ట్బెంగాల్ | 45 | 70 | 115 |
| 22 | అండమాన్-నికోబార్ | 02 | 3 | 5 |
| 23 | అరణాచల్ప్రదేశ్ | 002 | 3 | 5 |
| 24 | గోవా | 001 | 1 | 2 |
| 25 | మణిపూర్ | 01 | 2 | 3 |
| 26 | మేఘాలయ | 2 | 2 | 4 |
| 27 | మిజోరమ్ | 1 | 1 | 2 |
| 28 | నాగాలాండ్ | 1 | 1 | 2 |
| 29 | సిక్కిమ్ | 1 | 1 | |
| 30 | త్రిపుర | 2 | 3 | 5 |
| | మొత్తం | 800 | 1200 | 2000 |

## అనుబంధం 3.1 : పనిచేస్తున్న ఎఫ్.పి.ఓ.లు - ప్రశ్నలు

1. సంస్థ యొక్క నిర్మాణము మరియు క్లుప్తంగా వివరాలు
2. వ్యాపార శైలి మరియు ఉత్పత్తులు
3. ప్రాథమిక ప్రొఫైల్
4. నమోదు మొదలు చేసిన తేది: ముగింపు తేది :

మొదలు పెట్టినప్పటు నుండి ముగించే వరకు నమోదు అయ్యే ఖర్చు

5. మొదట క్యాపిటల్ ఇచ్చిన వర్గాలు
6. అధికార పూరిత మరియు పంచగా వచ్చిన క్యాపిటల్ మొదలైనపుడు నుండి ఇప్పటివరకు
7. సంఖ్య మరియు భౌగోళిక విస్తీర్ణము – పూర్తిచేసిన వివరాలు
8. కూర్పు మరియు స్వభావము – బోర్డు యొక్క
9. ఎవరి ద్వారా ముందుకు తీసుకురాబడిన
10. వాణిజ్య మరియు సమాజంలో ఎఫ్.పి.ఓ సభ్యుల స్థానము
11. నిర్మాణము మరియు ఉపయోగపడే పద్ధతులు ఇప్పటివరకు
12. వృత్తి పరంగా పాల్గొన్న సభ్యులు
13. వేరే ఇతర భాగస్వామ్యంలో ఇతర ఉద్యోగుస్థులు
14. విలువ ఆధారిత కోణాలు– చేసినవి
15. ఎదర్కొన్న ప్రమాదాలు మరియు చాలెంజ్‌లు
16. ప్రమాదాలు మరియు సుస్థిర పద్ధతులు – ఉపశమనాలు
17. రైతుల అవగాహన/మెరుగైన పద్ధతులు
18. సాంకేతిక పద్ధతులను ముందుకు తీసుకెళ్ళడానికి ఉపయోగపడ్డ వ్యక్తులు ఎలా ఎదుర్కొన్నారు
19. ఇప్పటిదాకా ముందుకు తీసుకెళ్లడానికి మరియు వెనక ఉపయోగపడిన సంస్థలు మరియు సంబంధాలు
20. వ్యాపార ప్రదర్శనలు–పద్ధతులు మరియు సూచనలు
21. వాణిజ్య పరిమితులు ఇప్పటి వరకు
22. ఎఫ్.పి.ఓలు యొక్క సమర్ధత – చిన్న మరియు మార్జినల్ నిర్మాతలు
23. ఎఫ్.పి.ఓలు ముందుకు తీసుకెళ్లడానికి – నేర్చుకున్న పద్ధతులు
24. ఎంతవరకు పాటిస్తున్నాయి
25. మిగిలిన ఏవైన

## అనుబంధం 3.2 : ప్రాధమిక ప్రశ్నావళి

పరిచయకర్త పేరు

రైతు సమాఖ్య ప్రతిపాదిత స్థలము:......... గ్రామం:......... మండలము:....... జిల్లా:........

ప్రతిపాదిత రైతు సమాఖ్య సంబంధితశాఖ : (వ్యవసాయ/ఉద్యానశాఖ, పశుసంవర్ధక శాఖ/వెలుగు/ఇతరత్ర

**బాధ్యత వహించు వ్యక్తి**

| పేరు | వృత్తి | ఫోన్ నెంబర్ |
|---|---|---|
| | | |
| | | |
| | | |

**ప్రతిసాదిత రైతు సమాఖ్య భాగస్వాముల వివరాలు** (పరిశీలనలో వున్నా చేర్చవలెను)

| భాగస్వామి | వివరాలు |
|---|---|
| పి.ఒ.పి.ఐ | |
| ఆర్.ఎస్.ఎ | |
| | |
| | |
| పి.ఒ.పి.ఐ: ఉత్పత్తిదారుల సమాఖ్యను ప్రోత్సహించు సంస్థ<br>ఆర్.ఎస్.ఎ: వనరులను సమకూర్చే సంస్థ (వనరులను సమకూర్చే సంస్థ (ఆంధ్రప్రదేశ్ నందు నాబార్డ్ ద్వారా ఏర్పాటు సమాఖ్యలకు ప్రాంతీయ సంస్థగా భారతీయ గ్రామీణ సంస్థ) | |

**ప్రతిపాదిత రైతు సమాఖ్యను నిర్వహించు/సంస్థ**

| **నిర్వహించు సంస్థ** | **టిక్కు** | **వివరాలు** |
|---|---|---|
| స్వచ్ఛంద సంస్థ | | |
| ప్రభుత్వ సంస్థలు | | |
| రైతు సంఘాలు | | |
| మహిళా సంఘాలు | | |
| సహకార సంఘాలు | | |
| గిరిజనాభివృద్ధి నిధుల లబ్దిదారులు వాటర్ షేడ్ నిధుల లబ్దిదారులు | | |
| నీటి పరివాహక ప్రాంతాల అభివృద్ధి నిధుల లబ్దిదారులు | | |

**ఉత్పత్తిదారుల సమాఖ్యను ప్రోత్సహించు సంస్థలు నిర్వహించు కార్యక్రమాలు**

| కార్యక్రమాలు | అవును/కాదు | చేయలేకపోవటానికి కారణాలు |
|---|---|---|
| అవగాహన కల్పించుట | | |
| శిక్షణా అవసరాలను గుర్తించుట | | |
| మౌళిక సదుపాయాల గుర్తింపు | | |
| క్రయ విక్రయాలను నిర్ధారించుట | | |
| సామర్థ్యాన్ని పెంచు శిక్షణలు/విజ్ఞాన యంత్రాలు | | |
| అనుబంధ అధికారులతో సమాయత్తపరచడం | | |
| వ్యాపార ప్రణాళికను సిద్ధం చేయడం | | |
| ఋణ సదుపాయం | | |
| ఇతరములు | | |

**వనరులను సమకూర్చే సంస్థలు నిర్వహించే కార్యక్రమాలు :** (ఇప్పటివరకు)

| కార్యక్రమాలు | అవును/కాదు | చేయలేకపోవటానికి కారణాలు |
|---|---|---|
| పి.ఓ.పి.ఐ/ఎఫ్.పి.ఓ స్థాయిలో నిర్వహించు సామర్థ్య పెంపు కార్యక్రమాలు | | |
| ఎఫ్.పి.ఓ స్థాయిలో విలువ పెంచే/మార్కెటింగ్ సదుపాయం | | |
| అమలులో ఉన్న ఎఫ్.పి.ఓలను పర్యవేక్షించడం | | |
| సమయానుకూలంగా మార్గదర్శకాలు ఇస్తున్నారా | | |
| ఇతరములు | | |

**ఎఫ్.పి.ఓ యొక్క ప్రస్తుత స్థాయి**

| స్థాయి | టిక్కు | కారకాలు/వివరాలు |
|---|---|---|
| నమోదు కాబడి పనిచేయనటువంటి ఎఫ్.పి.ఓలు | | |
| పనిచేస్తు నమోదు కాని ఎఫ్.పి.ఓలు | | |
| ప్రారంభింపబడినవి | | |
| పైనేవి కావు | | |
| గుర్తింపు మాత్రమే | | |

ఒక వేల నమోదు కాబడితే కంపెనీ చట్టం ప్రకారం/సహకార చట్టం ప్రకారం మరియు సంవత్సరం

కంపెనీ చట్టం ప్రకారం/సహకార చట్టం ప్రకారం ఎందుకు

**సభ్యత మరియు స్థాయి లక్ష్యం** (రాబోవు 3 సంవత్సరములకు)

| సంవత్సరం | లక్ష్యం | ప్రామాణిక భాగస్వామ్య విలువ (రూ॥) | సమీకరణ వ్యూహం ప్రణాళిక |
|---|---|---|---|
| 2016 | | | |
| 2017 | | | |
| 2018 | | | |

**ప్రతిపాదిత సమూనా/సభ్యత వర్గం**

| రైతుల వర్గీకరణ | ప్రతిపాదిత భాగస్వామ్య శాతం |
|---|---|
| చిన్న మరియు సన్నకారు రైతులు | |
| మధ్యస్థ రైతులు | |
| పెద్ద రైతులు | |

**ఒకవేళ వివరాలు తెలపనట్టైతే ఎన్ ఏ కాని..... వ్రాయండి ఎన్.పి = (సంబంధంలేనిది)**

| వ్యవసాయంలోని | ఉద్యాన ఉపశాఖలు | పశు సంవర్ధక ఉపశాఖలు | మత్స్య సంబంధ ఉపశాఖలు | ఇతరములు ఏమైనా |
|---|---|---|---|---|
| | | | | |

**లబ్ధిదారుల సంఖ్య మరియు విస్తీర్ణం**

| వస్తువు | గ్రామాల సంఖ్య | లబ్దిదారుల సంఖ్య | హె/పశువులసంఖ్య/ హెక్టారుకు | లీటర్లకు/ఎంచుకుని సమూ... | మొత్తం |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |

**ప్రధాన నియంత్రిత మార్కెట్లు**

| ప్రధాన నియంత్రిత మార్కెట్లు | ప్రధాన అనియంత్రిత మార్కెట్లు |
|---|---|
| | |
| | |
| | |

**సదుపాయాలు/సంచార ప్రణాళిక పెట్టుబడి**

| సదుపాయం | అవగాహన/ఎన్.ఎ | పెట్టుబడిఇచ్చి ఉంటే (రూ.॥లక్షల్లో) | ఇవ్వకపోయిన కారణాలు |
|---|---|---|---|
| విత్తన మూల ధనం | | | |
| భాగస్వామ్య మూలధనం | | | |
| వర్కింగ్ క్యాపిటల్ | | | |
| సమాన నిధులు | | | |
| నిధుల తయారీపై అవగాహన కల్పించుట | | | |
| సామర్థ్య పెంపు శిక్షకులకు నిధులు | | | |
| సాంకేతిక సహకార శిక్షకులకు నిధులు | | | |
| సాంకేతిక సహకార నిధులు | | | |
| ఇతరములు | | | |

**అందుబాటులో ఉన్న సదుపాయాలు**

| సదుపాయం | అవును/కాదు | వివరాలు (సరాసరి యూనిట్లు) |
|---|---|---|
| కార్యాలయ విస్తీర్ణం | | |
| గ్రేడింగ్ సౌకర్యాలు | | |
| ప్రాసెసింగ్ సౌకర్యాలు | | |
| ఆరబెట్టు కళ్లం | | |
| నిల్వ చేయుటకు నిర్మాణాలు | | |
| శీతలీకరణ గిడ్డంగులు/శీతలీకరణ గదులు | | |
| వాహనాలు/రవాణా సౌకర్యాలు | | |
| సహాయక సిబ్బంది | | |
| ఇతరములు | | |

**ఉత్పాదకత పెంచుటకు/సాంకేతిక విస్తరింపచేసే కార్యక్రమాలు/అవలంబించు వ్యూహం**

| సాంకేతిక పద్ధతి | ప్రచార వ్యూహం | భాగస్వామ్యుల ప్రమేయం |
|---|---|---|
| | | |
| | | |

**గతం మరియు ప్రస్తుత అనుబంధ ప్రణాళికలు (క్లుప్తంగా వివరించండి)**

| వస్తు సమీకరణ ప్రణాళిక<br>(విత్తనాల, ఎరువులు, భీమాలు, ఋణాలు)<br>విస్తరణ సేవలు, ఇతరాలు | ఉత్పత్తుల సమీకరణ ప్రణాళిక<br>(మిగులు వస్తువుల సమీకరణ గ్రేడింగ్,<br>ప్రాసెసింగ్, కొనుగోలుదారులతో పరిచయం |
|---|---|
| | |

**వస్తువు విలువ ఆధారితం అవకాశాలు, ప్రణాళికలు**

| వస్తువు | అవకాశాలు | చేపట్టిన చర్యలు |
|---|---|---|
| | | |

**ముందస్తువ్యయము మరియు ఆదాయము(కనీసం రెండు సంవత్సరాల వ్యవధి రూ॥లక్షల్లో)**

| అంశము/వనరు | వ్యయము | ఆదాయం | ఆదాయము |
|---|---|---|---|
| | | | |

**ఎదుర్కున్న సమస్యలు/అవరోధాలు/అధిగమించు విధానాలు**

| సమస్యలు లేక అవరోధాలు | అధిగమించు విధానాలు |
|---|---|
| | |

**ముందస్తుగా గ్రహించు ప్రమాదాలు మరియు ఉపశమనాలు/స్థిరమైన వ్యూహాలు**

| ముందస్తు ప్రమాదాలు | ఉపమానాలు | స్థిరమైన వ్యూహాలు |
|---|---|---|
| | | |

## అనుబంధం 3.3 : జిల్లా-మండల Commodity Matrix for Strata 1*

| జిల్లా | మండలము | చిరుధాన్యాల (మిల్లెట్స్) పునర్థివనం ఎన్.ఎఫ్.ఎస్.ఎం | సహజ వ్యవసాయం ఎన్.ఎఫ్/ఎన్.పి.ఎం (131) | ఉద్యానపంటలు | వెలుగు (39) |
|---|---|---|---|---|---|
| అనంతపురము | అమడగూరు | చిరుధాన్యాలు | వేరుశనగ, కంది, కొర్ర | | |
| అనంతపురము | ఆత్మకూరు | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | బుక్కపట్నము | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | ధర్మవరము | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | గాండ్లపెంట | చిరుధాన్యాలు | | | |
| **అనంతపురము** | **గార్లదిన్నె** | **చిరుధాన్యాలు** | | | **కంది+వేరుశనగ** |
| అనంతపురము | గుత్తి | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | గుడిబండ | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | కదిరి | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | కంబదూరు | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | నల్లచెరువు | చిరుధాన్యాలు | | | కంది+వేరుశనగ |
| అనంతపురము | నల్లమడ | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | ఎన్.పి.కుంట | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | ఓ.డి.సి | చిరుధాన్యాలు | | | |
| అనంతపురము | పెనుగొండ | చిరుధాన్యాలు | | | |
